సంపుటము–XXI V
సమావేశము–XIII - 14వ శాసన సభ
నంబరు. 6

వెల : రూ. 20–00
01 ఫిబ్రవరి, 2019
శుక్రవారం (రెండవ రోజు)
(శక సంవత్సరము–1940
పుష్యం – 27)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం. 9.00ని.)	....	01–01
2.	సంతాప తీర్మానాలు	....	01–03
3.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	03–03
4.	గౌ. సభాపతిచే ప్రకటన 1. గవర్నర్ గారి ప్రసంగ పాఠపు ప్రతిని సభ సమక్షంలో ఉంచడం గురించి 2. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించిన సవరణల స్వీకరణ గురించి	....	04–04
5.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశం 1.The Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019 2. The Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019	....	04–05
6.	గౌ. సభాపతిచే ప్రకటనలు 1. సభ్యులు శ్రీ రావెల కిషోర్ బాబు, డా.ఆకుల సత్యనారాయణ మరియు శ్రీ మేడా వెంకట మల్లికార్జునరెడ్డి రాజీనామాల గురించి 2. గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మాన ప్రతిపాదన	....	05–06
7.	స్వల్పవ్యవధి చర్చ (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 అమలుకు సంబంధించి)	....	06–146
8.	శాసనసభ తీర్మానం మరియు ఆమోదం (ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్ష పూరిత తీరు పట్ల)	....	146–151
9.	సభ వాయిదా (సాయంత్రం గం. 4.34 ని. లకు)	....	151–151

J.No. 139/19

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	:	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	:	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

శుక్రవారం, తేది 1 ఫిబ్రవరి, 2019

* * *

(ఉ.9.00 గంటలకు సభ ప్రారంభమైనది.
గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ : సంతాప తీర్మానాలు.

1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సివేరి సోమ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ సివేరి సోమ గారు 2009-14 సంవత్సర కాలంలో విశాఖపట్నం జిల్లా అరకు శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీన మరణించారు.
2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ వంకా సత్యనారాయణ గారు 1962-67, 1972-78 మరియు 1994-99 సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం అక్టోబర్ 25వ తేదీన మరణించారు.
3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యురాలు శ్రీమతి జి.కమలా దేవి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీమతి జి.కమలాదేవి గారు 1972-78 సంవత్సర కాలంలో తూర్పు గోదావరి జిల్లా పామర్రు శాసనసభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం నవంబర్ 8వ తేదీన మరణించారు.

4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కె.పున్నయ్యగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కె.పున్నయ్య గారు 1955-62 మరియు 1962-67 సంవత్సర కాలంలో శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి మరియు పొందూరు శాసనసభ నియోజకవర్గాల నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు హైకోర్టు న్యాయమూర్తిగా తమ బాధ్యతలను నిర్వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన మరణించారు.
5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ జి.ప్రకాశరావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ జి.ప్రకాశరావు గారు 1978-83 సంవత్సర కాలంలో తూర్పు గోదావరి జిల్లా ఎల్లవరం (ఎస్.టి) శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2018వ సంవత్సరం డిసెంబర్ 28వ తేదీన మరణించారు.
6. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యురాలు శ్రీమతి వై.అన్నపూర్ణమ్మ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీమతి వై.అన్నపూర్ణమ్మ గారు 1997-99 సంవత్సర కాలంలో విజయనగరం జిల్లా పార్వతీపురం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019వ సంవత్సరం జనవరి 9వ తేదీన మరణించారు.
7. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎమ్.నారాయణరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఎమ్. నారాయణరెడ్డి గారు 1994-99 సంవత్సర కాలంలో కడప జిల్లా రాయచోటి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019వ సంవత్సరం జనవరి 10వ తేదీన మరణించారు.
8. ఉమ్మడి మద్రాస్ మరియు ఆంధ్రరాష్ట్ర శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎస్.శివరామిరెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఎస్.శివరామిరెడ్డి గారు 1952-54 సంవత్సర

కాలంలో కడప జిల్లా కమలాపురం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019వ సంవత్సరం జనవరి 11వ తేదీన మరణించారు.

9. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎ.సుభాష్‌చంద్రబోస్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఎ.సుభాష్‌చంద్రబోస్ గారు 1977-80 సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం ఎంపీగా ఎన్నికయ్యారు. వీరు 1989వ సంవత్సర కాలంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2019వ సంవత్సరం జనవరి 12వ తేదీన మరణించారు.

9.10 AM

మిస్టర్ స్పీకర్: వీరందరి మరణాలకు సంతాప సూచికంగా ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటిస్తుంది.

(ఆ సందర్భంగా సభలోని గౌరవ సభ్యులందరూ వారి వారి స్థానాల్లో నిల్చొని మౌనం పాటించారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

MR.SPEAKER: Paper included in the agenda is deemed to have been laid on the Table of the House. Paper included in the agenda is deemed to have been placed on the Table of the House.

PAPER LAID

"A copy of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2019 (A.P.Ordinance No.1 of 2019), as required under clause 2 (a) of Article 213 of the Constitution of India.

PAPER PLACED

"A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 30th January, 2019."

MR.SPEAKER: I have to make two announcements.

ANNOUNCEMENTS

1. "I have to acquaint to the House that on 30th January, 2019 the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House."

2. "Amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 5.00 p.m. today, the 1st February, 2019."

Now we will take up the Introduction of Government Bills.

GOVERNMENT BILLS

1. DAMODARAM SANJIVAYYA NATIONAL LAW UNIVERSITY (AMENDMENT) BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Transport, B.C.Welfare and Empowerment to move the motion on behalf of Minister for Law & Justice for the introduction of **"The Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019"**

SRI K.ATCHANNAIDU (MINISTER FOR TRANSPORT, B.C.WELFARE AND EMPOWERMENT) (DEPUTISING THE MINISTER FOR LAW AND JUSTICE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Damodaram Sanjivayya National Law University (Amendment) Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

2. THE ANDHRA PRADESH STATE COUNCIL FOR PHYSIOTHERAPY BILL, 2019.

MR.SPEAKER: I shall now request the Minister for Minority Welfare and Medical Education to move the motion for the introduction of the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019.

SRI N.Md.FAROOK (MINISTER FOR MINORITY WELFARE AND MEDICAL EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019".

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh State Council for Physiotherapy Bill, 2019".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: I have another announcement to make.

ANNOUNCEMENT

"I am to announce to the House that I have accepted the resignations of Sri Ravela Kishore Babu elected from 93-Prathipadu (SC) Assembly Constituency and Sri Akula Satyanarayana elected from 50-Rajahmundry City Assembly Constituency and Sri Meda Venkata Mallikarjuna Reddy elected from 125-Rajampeta Assembly Constituency."

This is for the information of the House.

Now, Motion on Address by the Governor, Sri Dhulipalla Narendra Kumar to move the motion.

(ఆ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారు సభలో లేరు. గౌరవ సభాపతి గారు ప్రభుత్వ విప్ శ్రీ కూన రవి కుమార్ గారి పేరు పిలిచారు).

SRI.KUNA RAVI KUMAR: I beg to move:

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the Thirteenth Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 30-01-2019."

MR.SPEAKER: Palle Raghunatha Reddy Garu to second the motion.

SRI.PALLE RAGHUNATHA REDDY: I beg to move:

"That I second the motion."

MR.SPEAKER: We will take up the discussion on Governor's Address later.

Now, Short Discussion on the Implementation of Andhra Pradesh Re-Organization Act, 2014. Alapati Rajendra Prasad garu.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్(తెనాలి): అధ్యక్షా, A.P.Re-Organization Act, 2014 మీద చర్చకు అనుమతించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈనాడు, ఈ రాష్ట్రం ఆంధ్రుల యొక్క మనోభావాలకు వ్యతిరేకంగా ఏర్పడినటువంటి ఈరాష్ట్రాన్ని ఈనాటికి కూడా ఆంధ్రులకు గౌరవం ఇవ్వకుండా, చట్టంలో ఏవైతే పొందుపర్చారో ఆరోజున రాష్ట్ర విభజన చేసేటప్పుడు ఆ పొందుపర్చిన అంశాల్ని అమలు చేసే విషయంలో గానీ, ఆనాడు అత్యున్నతమైన పార్లమెంట్‌లో ఇచ్చిన హామీల్ని అమలు చేసే విషయంలో గానీ పూర్తిగా కేంద్రం వైఫల్యం చెందడమే కాకుండా, ఈనాడు ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో అంతర్భాగమైనటువంటి ఈ రాష్ట్రాన్ని ఫెడరల్ సిస్టమ్‌కు కూడా ఈనాడు values ఇవ్వకుండా ఈ రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కల్పిస్తూ ఇచ్చిన హామీలన్నింటిని కూడా నీటి మూటలుగా మార్చినటువంటి అంశాన్ని ఈనాడు మనం ఈరోజున ప్రస్తావించడమనేది చాలా, చాలా పశ్చాతాపపడే విషయంగా, తెలుగు జాతి అంతా కూడా సిగ్గుపడే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న వైఖరి. ఈరోజున ఈ యొక్క అత్యున్నతమైన అసెంబ్లీలో మేమందరం కూడా నిరసన తెలిపే పరిస్థితి.

అధ్యక్షా, ఎప్పుడు కూడా ఎక్కడ కూడా ఇలాంటి పరిస్థితి భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత వరకు జరగలేదు. ఎందుకు జరుగుతుంది? దేనికి జరుగుతుంది? ఎందుకు ఇట్లా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని మనం ఒకసారి నిశితంగా గమనించవల్సిన అవసరం కూడా ఉంది. ఆనాడు విభజన చేసిన సందర్భాన్ని కూడా మనం అనేక సందర్భాల్లో చెప్పాం. భౌగోళిక ప్రాతిపదికన ఆస్తులు, జనాభా ప్రాతిపదికన అప్పులు అంతే కాకుండా వినియోగం ప్రాతిపదికన

విద్యుత్తు విభజన. అంతే కాకుండా ''మూలిగే నక్క మీద తాటికాయ పడట్లు'' గా జనాభా లెక్కల ప్రకారం మనకు నిధుల కేటాయింపు చేయడం జరిగింది. Devaluation కూడా 42% ఇచ్చిన సందర్భాన్ని ఒకసారి మనం గుర్తుకు తెచ్చుకోవాలి. వీళ్లందరు కూడా గతంలో 32% ఉంటే దాన్ని 42% కు చేశామని చెప్పి మేం చాలా బ్రహ్మాండంగా రాష్ట్రాలకు సహాయం చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం గతంలో ఎప్పుడూ, ఎక్కడ కూడా ఎవరూ చేయలేనటువంటి విధంగా చేస్తున్నామని చెప్పి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది గారు చాలా సందర్భాల్లో ప్రకటిస్తున్నారు. మమ్మల్ని అన్యాయంగా విమర్శిస్తున్నారని చెప్పి వారు చెబుతున్నారు. కానీ, ఎందుకు విమర్శిస్తాం? మీపైన మాకు విరోధమేమిటి? ఈ రాష్ట్రానికి విరోధమేమిటి? ఈ రాష్ట్రం కట్టుబట్టలతో బయటకు పంపించిన రాష్ట్రం. ఈ రాష్ట్రానికి రాజధాని లేనటువంటి రాష్ట్రం. ఈ రాష్ట్రానికి వనరులు లేని రాష్ట్రం. ఈ రాష్ట్రం లోటుతో కూడినటువంటి రాష్ట్రం. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఎవరితో తగాదా పడతాం? ఎందుకు తగాదా పడతాం? దేనికి తగాదా పడతాం? ఇవాళ ''అన్నమో రామచంద్రా'' అని చెప్పి ఈనాడు అలమటించిన ఈ ఆంధ్రుల కోసం చేతులు చాచి ఈ రాష్ట్రం కోసం 26 సార్లు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రిని ఎక్కడ కూడా మనం చూడం. ఇన్ని సార్లు ఢిల్లీ వెళ్లినా కూడా వాళ్లకు కరుణ లేదు, దయలేదు, అసలు ఈ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగమా, కాదా అనే ప్రశ్న ఉదయించే పరిస్థితి ఈ సందర్భంలో ఉత్పన్నమవుతోంది. అంతేకాకుండా రాష్ట్ర హక్కులను ఈనాడు దుర్వినియోగం చేస్తున్నారు. ఆరోజున నాకు తెలిసినంత వరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత మొట్టమొదటిసారిగా స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు రాష్ట్ర హక్కులను హరించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదు అని చెప్పి ఆరోజున చెప్పిన సందర్భాన్ని మళ్లీ గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఈ యొక్క ప్రభుత్వం మీద ఉంది అని నేను భావిస్తున్నాను. అలాంటి పరిస్థితుల్లో ఈరోజున ఈ రాష్ట్రం ఈ రాష్ట్ర విభజన చేసిన తరువాత రూ. 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉంది, ఆ లోటు బడ్జెట్‌కు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన ఆవశ్యకత ఉంటే, ఈనాడు దానికి కేవలం రూ. 3 వేల కోట్ల చిల్లర ఇచ్చి ఈరోజున కేంద్రం చేతులు తుడుచుకున్న విధానాన్ని మనం ఒకసారి గమనించినట్లైతే ఇది న్యాయమా? ఇది ప్రభుత్వం యొక్క తీరా? ఇలాంటి విధానాలు ఎక్కడైనా ఉన్నాయా అని చెప్పి నేను అడుగుతున్నాను. Devaluation 42% చేసి మిగతా రాష్ట్రాలకు ఏ రకమైన కేటాయింపులు వచ్చినాయో, అదే రకమైన కేటాయింపులే మనకు కూడా వచ్చినాయి. ఆ కేటాయింపుల్లో కూడా లోటు వస్తే భర్తీ చేయవల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంటే ఇంతవరకు కేంద్రం యొక్క వైఖరి మారకుండా ఉండే పరిస్థితి ఉంటే, ఇందులో కూడా ఈ రోజున 15 మంది ఎం.పి.లతో మనం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తే, 126 మంది ఎం.పి.లు ఇది అప్రజాస్వామ్యమని చెప్పిన సంఘటన ఈ యొక్క భారతదేశ ప్రజాస్వామిక చరిత్రలో ఇదొక సువర్ణాక్షరాలతో లిఖించుకోవాల్సిన అంశం. ఆరోజున ఎంత బాధతో వాళ్లందరు మద్దతు పలికినా కూడా ఎక్కడ కూడా, ఎవరు కూడా, ఎప్పుడు కూడా జరగనటువంటి నష్టాన్ని ఈ రాష్ట్రానికి ఎందుకు జరుగుతోంది, ఎందుకు చేస్తున్నామని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరిలో మాత్రం మార్పు రావడం లేదు. మధ్యలో మనమందరం కూడా కలిసి ఉన్నాం.

ఎందుకంటే ఎన్నికల ముందర కలిసి ఉన్నాం. ఎన్నికల తరువాత, మరి పెళ్లి చేసుకుంటే వెంటనే కాపురం చెడిపోకూడదనే ఉద్దేశంతో ఏరకంగానైతే కుటుంబ వ్యవస్థలో ఈ భారతదేశ సంస్కృతి, సాంప్రదాయం వర్థిల్లుతూ ఉందో ఆ సంస్కృతి, సాంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈనాడు ప్రజాస్వామ్యంలో కొన్ని పొరపాట్లు జరగవచ్చేమో గానీ ఆ పొరపాట్ల వల్ల వేరే రకమైన పరిణామాలు ఉద్భవించకూడదని చెప్పే ప్రయత్నంలో భాగంగానే ఈ ప్రభుత్వం మూడున్నరేళ్ల కాలం కేంద్రంతో కలిసి ఉంది. ఉన్న సందర్భంలో కూడా మనం గమనించినట్లైతే ఎప్పుడూ, ఎక్కడ కూడా 26 సార్లు ఒక ముఖ్యమంత్రి వివిధ రూపాల్లో, వివిధ శాఖల్లో వారిని కలిసినా కూడా ఎక్కడ కూడా, ఎప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం రెస్పాండ్ కాలేదు. రెస్పాండ్ అవకపోగా వాళ్లు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఒకసారి మనం గమనిస్తే, వాళ్లు చెబుతూ ఉంటారు. మేం బ్రహ్మాండంగా చేశాం. అయిన కూడా చంద్రబాబు నాయుడు గారు దాన్ని వక్రీకరిస్తూ ఉన్నారని వాళ్లు చెబుతున్నారు.

9.20 AM

ఏ రకమైన పరిణామాలు ఉద్భవించకూడదన్న కారణంగా మూడున్నర సంవత్సరాలు ఈ ప్రభుత్వం వారితో కలిసిఉంది. ఉన్న సందర్భంలో మనం గమనించినట్లైతే 26 సార్లు ఒక ముఖ్యమంత్రి వివిధ సందర్భాలలో, వివిధ రూపాల్లో పలు శాఖల వారిని కలిసినా కూడ ఎక్కడా, ఎప్పుడూ కూడా వారు రెస్పాండ్ కాలేదు. రెస్పాండ్ కాకపోగా వారు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఒక్కసారి గమనిస్తే అధ్యక్షా, వాళ్లు చెబుతుంటారు మేము బ్రహ్మాండంగా చేశాము అయినా కూడా చంద్రబాబు నాయుడు గారు దానిని వక్రీకరిస్తున్నారని చెబుతున్నారు. నేను ఒక్కటే ఒకటి చెబుతున్నాను వెనుకబడ్డ జిల్లాలకు ప్యాకేజి ఇచ్చారు అధ్యక్షా, ఏడు జిల్లాలుగా గుర్తించామన్నారు 7 x 50 = 350 మొదటి విడతగా అయిదు సంవత్సరాలు రిలీజ్ చేస్తామన్నారు. రిలీజ్ చేసిన ఆ రూ.350 కోట్లు ఎందుకు తీసుకు వెళ్లారు అధ్యక్షా! వారు అంతకు మునుపు చెప్పారు. మేము కోరాపుట్, బోహంగీర్, కలహండి వంటి విధానంతో ఆ రకమైన ప్యాకేజీని ఈ రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. ఎందుకు ఇవ్వలేకపోయారు అధ్యక్షా, ఎందుకు ఆ యొక్క నిధులను మళ్లీ వెనుకకు తీసుకుపోయే పరిస్థితి ఉద్భవించింది అధ్యక్షా? మళ్లీ ఈ రోజున వాళ్లు ఇంకొకటి చెప్పారు 14వ ఆర్థిక సంఘం ద్వారా కేంద్రం ఈ రకమైన సహాయం చేస్తుందని చెప్పారు. ప్రత్యేక సహాయం ఇస్తామన్నారు, ఆ ప్రత్యేక సహాయానికి అర్థం ఏమిటో మనకు అర్థం కాలేదు. చట్టబద్ధత కలుగజేయమన్నారు ముఖ్యమంత్రి గారు ఆరోజునే... ఏరోజు అయితే అరుణ్ జైట్లీ గారు ఈనాటి ఉపరాష్ట్రపతి అయినటువంటి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు ఆరోజు కేంద్ర ప్రభుత్వంలో పనిచేసిన కాలంలో వీరిద్దరూ కలిసి ఆనాడు చేసిన ప్రకటనకు చట్టబద్ధత ఇవ్వమని ఆరోజున మనం చాలా స్పష్టంగా ఈ ప్రభుత్వము, ముఖ్యంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అడిగారు. అడిగిన విధానానికి ఎక్కడా కూడా స్పందించకపోగా, వారు ప్రత్యే హోదా ఏ రాష్ట్రానికి ఇవ్వడం లేదని ఆరోజు ప్రకటించారు. ఉన్న రాష్ట్రాలకు కూడా 2017తో అయిపోతున్నాయి ఇకముందు కొనసాగించమని చెప్పారు. అయినా కూడా 2017లో మిగతా

రాష్ట్రాలకు పొడిగిస్తూ మనకు మాత్రం మొండి చెయ్యి చూపించిన ఈ కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఒక్కసారి మనం గమనించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రప్రభుత్వం ఏడు జిల్లాలకు సంబంధించిన ప్రతిపాదనను ఆనాడు పంపించడం జరిగింది. రూ.24,350కోట్లు తో ప్రతిపాదనలు మనం పంపిస్తే వీళ్లు కేవలం రూ.350 కోట్లు మాత్రం ఆమోదించి ఆ నిధులను కూడా వెనుకకు తీసుకు వెళ్లిన సందర్భంను కూడా మనం ఒక్కసారి గుర్తు చేసుకుంటే వీళ్ల యొక్క వైఖరి మనకు అర్థమౌతోంది. అంతే కాకుండా ఈ రోజున విశాఖ రైల్వేజోన్ ఇస్తామన్నారు. ఆరోజున ప్రకటించినప్పుడు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో షెడ్యూల్ 13 సెక్షన్ –8 ప్రకారం రాష్ట్ర విభజన ఏదైతే అపాయింటెడ్ డే గా జూన్ 02 అని ఏదైతే మనం ఆరోజున పెట్టుకున్నామో ఆ రెండవ తేదీ నుండి ఆరు నెలలు లోపల వీళ్లు ప్రకటించాల్సిన అవసరం ఉంటే ఈనాటికి కూడా ఆ కొత్త రైల్వే జోన్‌పై కూడా నిర్ణయం తీసుకోకుండా ఇంకా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామనే మాటలు చెప్పుకుంటున్న విధానం మనందరం చూడాలి. అధ్యక్షా, ఈ రైల్వేజోన్ విషయానికి వస్తే, ఈ రోజు దక్షణ భారతదేశంలో మనం చూసుకున్నట్లైతే లేదా ఉత్తర భారతదేశంలో మనం చూసుకున్నట్లైతే, ఈ రైల్వేస్ గురించి మనం ఒక సారి ఎనలైజ్ చేస్తే రైల్వేస్‌లో ఉత్తర భారతదేశంలో నంబరాఫ్ ట్రైన్స్ ఉండి ట్రైన్స్ ద్వారా అందుతున్న రెవెన్యూ రాబడిని మనం గమనించినట్లైతే, దక్షిణ భారతదేశంలో వస్తున్న రాబడిని మనం గమనించినట్లైతే ఆ రాబడులు చాలా ఎక్కువే అధ్యక్షా. ఆ రాబడి అరచేతిలో ఏవిధంగా రేఖలు కనిపిస్తుంటాయో ఆ తరహాలో చూడదగ్గ రైల్వేలైన్స్, రాబడులు మనకున్నాయి. మనకు ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ మనకు ప్రత్యేకమైన రైల్వేజోన్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారనేది మనకు అర్థం కాలేదు అధ్యక్షా. అంతే కాకుండా ఈ రోజు మనం చూసినట్లైతే ఏ రకంగా చట్టాలు చేశారు ఏ రకంగా వాళ్లు హామీలను విస్మరిస్తూ వచ్చారు. లోటును పూడ్చే ప్రయత్నం ఇంత వరకు చేయలేదు. అంతే కాకుండా ప్రత్యేక సహాయం అని చెప్పారు అది చేయ్యలేదు. ఇకపోతే పోలవరం ప్రాజెక్టు అధ్యక్షా, ఒక జాతీయ ప్రాజెక్టుగా నూటికి నూరు శాతం నిధులు ఇస్తామని చెప్పిన ఈ కేంద్ర ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుంది అధ్యక్షా. ఇచ్చిన సొమ్ముకు యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ ఇవ్వలేదంటారు, ఇంకొకటి అంటారు, ఇంకొకటి అంటారు. ప్రతీ రూపాయకు మీరే బాధ్యత వహిస్తామని ఆనాడు విభజన జరిగిన తరువాత బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వారు చెప్పిన మాటలను ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుంటే ఈ పోలవరం అనే జీవనాడిని ఈ పదమూడు జిల్లాలను సస్యశ్యామలం చేయడానికి ఈ చంద్రబాబు నాయుడు గారితో మేము అడుగు వేస్తామని చెప్పిన మాటలు ఎక్కడకు పోయాయి అధ్యక్షా? ఎందుకు ఇవ్వలేకపోతున్నారు? ఎంత ఖర్చు అయినా ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా ఆర్థిక లేమితో బాధపడుతున్నా కూడా 2019 నకు ముందు ఈ రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు ఏదైతే మాట ఇచ్చామో ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకునే నేపథ్యంలో మనం ఒక్క అడుగు కూడా వెనుకకు తిరిగి చూడకుండా నిధులు కేటాయించుకుంటూ ఆ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకునేందుకు ఈ మనం ప్రయత్నం చేస్తుంటే దానిపట్ల ఈనాటికి కూడా సహేతుకమైన ఆలోచన చేయనటువంటి కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఒక్కసారి గమనించాల్సి ఉంది అధ్యక్షా.

ఆ రకంగా మనం పనిచేస్తుంటే, కేంద్రంలో జాతీయ ప్రాజెక్టులు దాదాపు 16 ఉన్నాయి అవి ఇప్పటికి ఎంత శాతం పూర్తి అయ్యాయి అధ్యక్షా, ఈరోజు ఈ రాష్ట్రం యొక్క ఆలోచన, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకునేందుకు అభివృద్ధి వైపు పయనిస్తుంది. ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ముఖ్యమంత్రి గారు సోమవారాన్ని పోలవారంగా మార్చుకుని ప్రతీనిత్యం కూడా పనులను ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేయాలన్న లక్ష్యంలో భాగంగా ఈ పోలవరం ప్రాజెక్టు నిర్మించుకుంటుంటే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జాప్యం జరుగుతుందేమోనని పట్టిసీమను మనం తొమ్మిది నెలలులో పూర్తి చేసుకుంటే, తొమ్మిది నెలల్లో పూర్తి అయితే మేము అసెంబ్లీలోకి అడుగుపెట్టమని ఇదే అసెంబ్లీలో చెప్పిన పెద్ద మనుష్యులు ఈ వేళ ఎక్కడా కనిపించడం లేదు అధ్యక్షా. నిజంగానే.. నాకు అప్పుడప్పుడు సంతోషం వేస్తుంది. ఎందుకంటే అన్నమాట నిలబెట్టుకొని అసెంబ్లీకి రాకుండా, అసెంబ్లీకి రావడం ఇష్టం లేక రోడ్ల వెంట తిరుగుతున్నారు. ఆ రకమైన పరిస్థితిని ఈ రోజు చూస్తున్నాం. పట్టిసీమ ప్రాజెక్టును తొమ్మిది నెలల్లో మనం పూర్తి చేసుకుని ఈరోజు దాదాపు రూ.22500కోట్ల రాబడిని మనం తెచ్చుకున్నాం. ఈ సంవత్సరంతో కూడా కలుపుకుంటే రూ.40వేల కోట్ల ఉత్పత్తిని మనం సాధించుకున్నాం. కేవలం రూ.2000 కోట్లు ఖర్చు చేస్తే ఈవేళ రూ.40వేల కోట్లు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈనాడు వ్యవసాయ రంగానికి అనుబంధ పరిశ్రమలను పారిశ్రామిక రంగానికి నీటి కొరత లేకుండా చేసుకున్న పరిస్థితి ఈనాడు ఉంది. ఈనాటి విద్యుత్ విషయం అధ్యక్షా, 2014కు ముందు విద్యుత్ పరిస్థితి ఏ విధంగా ఉండింది అధ్యక్షా. దూర దృష్టితో వ్యవహరించిన కారణంగా నిరంతర విద్యుత్ సరఫరా పరిస్థితి ఈనాడు నెలకొని ఉంది. అటువంటి నాయకత్వం ఈ రాష్ట్రానికి ఉండబట్టే సంక్షోభాల నుండి బయటకు వచ్చాం. ప్రతి సంక్షోభాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకుని సంక్షోభాలను అధిగమించే విధంగా పనులు చేసుకుంటున్నాము. ఆ రకంగా చేసుకుంటూ ఉన్నా కూడా ఈనాడు కేంద్ర వ్యవహరిస్తున్న తీరు చాలా దుర్మార్గంగా ఉందని చెప్పడానికి వెనుకాడటం లేదు అధ్యక్షా.

అంతే కాకుండా కేంద్రప్రభుత్వం ట్రైబల్ యూనివర్సిటీస్‌కు కేవలం రూ.10కోట్లు ఇచ్చారు. ఆ ట్రైబల్ యూనివర్సిటీకి మనం ఇచ్చిన స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి కావల్సిన సొమ్మే వారిచ్చిన సొమ్ముకన్నా అధికంగా ఉంది అధ్యక్షా. మనం ఇచ్చిన స్థలం విలువ తీసుకుంటే రూ.1100కోట్లకు పైగా ఉంటుంది. అంతే కాకుండా దాదాపు 11 కేంద్ర విద్యా సంస్థలు అనే ప్రకటన అయితే చేశారు, ఇక్కడ ఎట్లా ఉందంటే అధ్యక్షా ఏదో పొమ్మన కుండా పొగ పెట్టినట్లుగా ఉంది అధ్యక్షా. ఆ రకంగా మనలను దూరం చేసుకోవడమే కాకుండా దుర్బుద్ధితో వ్యవహరిస్తూ మనలను నాశనం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అదే విధంగా 11 విద్యా సంస్థల నిర్మాణానికి దాదాపు రూ.9654 రూపాయలు ఖర్చు కాగలదు అయితే ఈరోజున వాళ్లు కేవలం రూ.730కోట్లు రూపాయలు విడుదల చేశారు అధ్యక్షా. ఈ రోజున మనం ఆ భూమిని ఇవ్వడం ద్వారా రూ.11,182కోట్లు విలువ కలిగిన ఆస్తిని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన సందర్భంలో రూ.730కోట్లు విడుదల చేశారంటే ఎంత దుర్మార్గం అధ్యక్షా. ఇది క్షమించరాని నేరం అధ్యక్షా. ఈవేళ ఈ భారత రాజ్యాంగంలో పొందుపరుచుకున్నటువంటి ఈ హక్కులకు భిన్నం

కలిగే లాగా ఈ కేంద్రప్రభుత్వం స్వయంగా వ్యవహరిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి అధ్యక్షా. మన గోడు ఎవరికి చెప్పుకోవాలి ఈనాడు ప్రపంచంలో ఇలాంటి సన్నివేశం, సందర్భం ఎక్కడా కూడా ఉత్పన్నం కాలేదు. అలాంటి పరిస్థితుల్లో ఇక్కడ పాలన కొనసాగిస్తున్నాము. అంతేకాకుండా మంగళగిరి ఎయిమ్స్‌కు కూడా అధ్యక్షా, రూ.54కోట్లు రూపాయలు మాత్రమే విడుదల చేశారు. ఎందుకంటే 2015 నుండి 2019 లోగా ప్రారంభిస్తామన్నారు, తరగతులు ఇప్పటికీ కూడా ప్రారంభం కాలేదు. నిర్మాణాలు ఇంకా పూర్తి కాకుండా నిధులు కేటాయించకుండా కేవలం ఏదో మేము కట్టిస్తున్నామంటూ ఒకే ఒక్క పర్యటన చేశారు. ఎయిమ్స్ నిర్మిస్తున్నామని చెప్పుకోడానికి చేసే కార్యక్రమంలోనే వారు పర్యటించి కడుతున్నాం, కడుతున్నాం అన్న విధానం ఉంది. దేనికి కడుతున్నాం, ఎందుకు మీరు పర్యటనలు చేస్తూ ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు ? ఈ రోజు మేము మీరు ఎక్కడ న్నా అభివృద్ధిని చేస్తే దానిపై మేము అభివృద్ధి జరిగిందని చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. ఈవేళ మీరు ఏది చేస్తే అదే చేశారని చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

9.30 AM

ఇవాళ నేషనల్ హైవే రోడ్లు కనెక్టివిటీ గురించి కూడా మీరు చాలా చాలా చెప్తూ ఉన్నారు. ఎక్కడ ఏ రకంగా చేశారనేది మనం ఒకసారి చెప్పాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా 185 కిలోమీటర్ల అమరావతి అవుటర్ రింగు రోడ్డుకు రూ.20,000 కోట్లు ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు. ఇవాళ ఎక్కడా (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి) వాళ్లు చేయట్లేదు. ఏ రకమైన ప్రగతికి కూడా వీళ్లు సహాయం చేయకుండా ఈరోజున ఉన్నారు.

అదేవిధంగా మెట్రో రైలు, పెట్రో కెమికల్స్, వైజాగ్ స్టీల్‌ప్లాంట్. ఇవాళ కడప స్టీల్ ప్లాంట్. కడప ఈరోజున వెనుకబడ్డ ప్రాంతం. కడపలో అభివృద్ధి జరగాలి, కడప పారిశ్రామికంగా ముందుకు వెళ్లాలి, కడప స్లీల్ ప్లాంట్ గురించి ఆరోజున ప్రకటన చేసినప్పుడు కడప ప్రజానీకం ఆరోజు చాలా సంతోషంగా ఉంటే నాలుగున్నర సంవత్సరాలు అయినా కూడా మీరు ఇంతవరకు రెస్పాండ్ కాకపోగా, అక్కడున్న పార్లమెంట్ సభ్యులు (శ్రీ సి.ఎం. రమేష్ గారు) అమరణ నిరాహారణ దీక్ష చేస్తే మీరు దానికి కూడా నెపాలు, దానిమీద కూడా ఆరోపణలు, దానిమీద కూడా వ్యంగ్య ధోరణితో మీరు వ్యవహరిస్తుంటే ఈనాడు రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా మీరు చేస్తే చేయండి, లేకపోతే మేము చేసుకుంటామనే పరిస్థితికి వెళ్లి శంఖుస్థాపన చేసుకొని ఈరోజున పనులు ప్రారంభించే పరిస్థితికి మీరు దారితీసిన విధానం ఈరోజున సభ్య సమాజం అంతా కూడా సిగ్గు పడేలా వ్యవహరిస్తున్న తీరుని మనం ఎండగట్టాల్సిన అవసరం ఉంది.

ఈరోజున అంతేకాకుండా, గ్రామీణ గృహ నిర్మాణం. అధ్యక్షా ఈరోజున వీళ్లు (అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి) ప్రకటించారు. నిన్నో, మొన్నో పేపర్లో చూశాం, మూడు కోట్ల మందికి, వృద్ధులకు గాని, వికలాంగులకు గాని ఈరోజున ఒక్కొక్కరికి రూ.800లు మేము పింఛను ఇవ్వబోతున్నామని చెప్పారు. దాంట్లో మన భాగమెంత అధ్యక్షా? ఈరోజు మనం ఇచ్చేది ఎంత? 5 కోట్ల ఆంధ్రులున్న ఈ రాష్ట్రానికి 62 లక్షల మంది వృద్ధులకు, వితంతువులకు, సింగిల్ వుమెన్‌కు, అదేవిధంగా నాన్ జెండర్‌కు ఇట్లా మనం చూసుకొని 62 లక్షల మందికి ప్రకటిస్తే, వీళ్లు 125 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో కేవలం 3 కోట్ల మందికి వీళ్లు, అదీ రూ.800లు మేము పెంచామూ అని చెప్పి గొప్పగా చెప్పుకునే పరిస్థితి ఈరోజున కేంద్రప్రభుత్వం ఉందీ అంటే ఇది సిగ్గు కాదా అని అడుగుతున్నాను. ఇదా మనం కోరుకున్న కేంద్రం? ఇదా మనపట్ల ఈ భారతదేశ పరిపాలకులు వ్యవహరించాల్సిన తీరు? అశాస్త్రీయ విభజన, అసమాన విభజన, అన్యాయమైన విభజన, అందరూ కూడా, యావత్తు ఆంధ్రులంతా కూడా ఆక్రోసించి మాకు ఈ విభజన వద్దూ అంటే రాజకీయ లబ్ధి కోసం మీరందరూ కలిసి విభజన చేశారు. ఆనాడు అధికారంలో ఉన్న పార్టీలు (కాంగ్రెస్), ఈనాడు అధికారంలో ఉన్న ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న (బిజెపి) ఆ పార్టీలు, ఆనాటి ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్ గారు 5 సంవత్సరాలు నేను ప్రత్యేక హోదా ఇస్తాను అని అంటే "అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న" అన్నట్టు వీళ్లు పది సంవత్సరాలు కేంద్రంలో ఎవరైతే ఈనాడు అధికారంలో ఉన్నారో (బిజెపి) వాళ్లు పది సంవత్సరాలు ఇస్తామన్నారు. ఏమైపోయాయి ఈ హామీలు? ఎందుకు అమలుపరచలేకపోతున్నారు? ఏమిటీ ఈ నీతి ఆయోగ్? ఆనాడు ప్లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతి ఆయోగ్ అనేది ప్రవేశపెట్టుకుంటే ఆ నీతి ఆయోగ్‌లో నీతి ఉందా అని నేను అడుగుతున్నాను ఈరోజున? ఎవరికోసం ఆ నీతి ఆయోగ్‌ను నువ్వు (గౌరవ ప్రధానమంత్రిని ఉద్దేశించి) ప్రవేశపెట్టావ్? ఎవరి యొక్క హక్కులను హరించడానికి నీతి ఆయోగ్‌ను ప్రవేశపెట్టావు అని అడుగుతున్నాను. దానివల్ల ఎవరికి ఉపయోగపడిందని అడుగుతున్నాను? ఎవరికీ ఉపయోగపడకపోగా నష్టానికి గురిచేసే విధానాన్ని నువ్వు తీసుకొచ్చి ఈనాడు రాష్ట్రాల్ని నీ చేతుల్లో పెట్టుకోవాలన్న ఒక దుర్బుద్ధి. రాజకీయ దుర్బుద్ధితో, అదేదో నీవు చాణిక్య నీతి అనుకుంటే తిరగబడపోతా ఉంది, నీకు తిరగబడబోతా ఉంది అని చెప్పటానికే జరిగిన కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరాం ఎలక్షన్స్ అధ్యక్షా. నాంది పలికింది. ఎందుకంటే ఏ ఆంధ్రుడి జోలికి వచ్చినా కూడా, అన్యాయం చేయటానికి ఆంధ్రులకు ప్రయత్నించినా, ఎవ్వరికైనా కూడా, 175 సీట్లలో 2014వ సంవత్సరం ఎన్నికల్లో జరిగిన సందర్భాన్ని ఒక్కసారి మీ దృష్టికి గుర్తుకు తీసుకొస్తున్నాను. ఆనాడు విభజన వద్దూ అని అంటే అన్యాయంగా విభజించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పిన వైనం ఒకసారి గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. డిపాజిట్లు రాలేదు. 125 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాంగ్రెస్

పార్టీకి ఈ యొక్క రాష్ట్రంలో ఒక్కరికి కూడా డిపాజిట్ రాని సంఘటనను గుర్తు చేస్తున్నాను. వీళ్లని (బిజెపి సభ్యులనుద్దేశించి) కూడా దాంట్లో ఎక్కడా కూడా వేరే రకంగా చూడరు. అంతేకాదు, ఒకపక్కన కేంద్రంతో పోరాడుతున్నాం, ధర్మపోరాట దీక్షలు చేస్తున్నాం, 11సార్లు చేశాం, 26సార్లకు పైగా ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళ్లటం జరిగింది. అంతేగాకుండా ఈవిధంగా మనం ఒక పక్కన పోరాటం చేస్తూ ఉంటే, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాల యొక్క పాత్రను కూడా మనం ఒకసారి గుర్తించాల్సిన అవసరం ఉంది. వీళ్లు ప్రతిఘటించడానికి కేంద్రంతో పోరాడాల్సిన వైఖరి మానివేసి ఇవాళ ఎవరమైతే పోరాడుతున్నామో, న్యాయం కోసం పోరాడి, ధర్మం కోసం పోరాడి, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడి, ఈ రాష్ట్ర హక్కులను హరించే హక్కు మీకు లేదు అని చెప్పి ఒకపక్కన పోరాడుతుంటే, వీళ్లు (ప్రతిపక్షం) మాత్రం నిచ్చెన ఎక్కుతూ ఉంటే కాళ్లు లాగి కింద పడేసే కార్యక్రమం, వాళ్లతో కుమ్మక్కు అయ్యే కార్యక్రమం, అన్యాయమైన ఆలోచనతో చేసే కార్యక్రమం, వక్రీకరించి మాట్లాడే కార్యక్రమం, ఇవాళ కేంద్రం మీద ఎక్కడైనా, ఎప్పుడైనా, ఏ సందర్భంలో అయినా సరే ఈ రెండు ప్రతిపక్ష పార్టీలు ఎక్కడైనా మాట్లాడిన సందర్భం ఏదైనా ఉందా అని చెప్పి మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇలాంటి అన్యాయం జరిగే పరిస్థితులు ఈ రాష్ట్రంలో ఉద్భవిస్తూ ఉన్నాయి. అయినా కూడా ఈరోజున ఈ రాష్ట్ర పరిపాలన చూస్తుంటే చాలా చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే ఒక అంశాన్ని నమ్మిన వ్యక్తిగా ఈనాడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని భావించవచ్చు. "శ్రమ లేని చోట సంపదను ఊహించలేము, శ్రమ సౌందర్యం లేని ప్రపంచం ఒక స్మశానం" అని నమ్మిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రకంగా శ్రమతో కూడినటువంటి అభివృద్ధిని సాధించాలి, నా కాళ్ల మీద నేను నిలబడాలి. నా ప్రజల వ్యక్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని కాపాడాలని చెప్పి నిరంతరం ప్రయత్నించే నాయకుడు ఈనాటి మన నాయకుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అని సగౌరవంగా మనం ప్రకటించుకోవచ్చు. ప్రతీ జీవి, ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో జీవించే ప్రతీ వ్యక్తి కూడా ఈరోజున గర్వపడే విధంగా, ఈనాడు ఆర్థిక లోటు ఉన్నా, ఈనాడు వనరులు లేకపోయినా అన్నింటినీ కూడా మించి ఈరోజున ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలి, కేంద్రప్రభుత్వం యొక్క అభివృద్ధి సూచికకు, మన సూచికకు చూసుకున్నట్లయితే ఎవరి అండదండలు లేకుండా ఒక రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందగలదా అని చెప్పి ఆశ్చర్యపడేలా, ఆర్థిక శాస్త్రవేత్తలు, ఆర్థిక సంస్కరణ వేత్తలు ఈరోజున ఈ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరుగుతోంది, ఏరకంగా అభివృద్ధి జరుగుతోందని చెప్పి ఆలోచన చేస్తున్నారు.

అంతేకాదు, External Aided Project కు ఇవాళ కేంద్రం మేమే పూర్తిగా బాధ్యత వహిస్తామని చెప్పింది. అంతేగాకుండా కేంద్రం తీసుకున్న ప్రాజెక్టులకు మేమే పూర్తిగా పాటిస్తామన్నారు. FRBM అనేది మనకు 3శాతం కంటే ఎక్కువ వెళ్లకూడదు కాబట్టి exception ఇస్తామన్న ఈనాటి కేంద్రప్రభుత్వం ఆ FRBM గురించి కూడా ఇవాళ ఆలోచించని పరిస్థితి ఈరోజున... అంటే "అమ్మా పెట్టనీయదు - అడుక్కు తిననీయదు" అన్నట్టుగా వ్యవహరిస్తున్న తీరు. అంటే ఎంత దుర్మార్గం అధ్యక్షా ఈరోజున? ఇలాంటి పరిస్థితులు ఎక్కడైనా ఉంటాయా? ఇవాళ మనం అప్పు తెచ్చుకోడానికి కూడా వీళ్లు అడ్డు పెట్టటం ఏంటి అధ్యక్షా? వీళ్లు న్యాయం చేయకపోగా వీళ్లు అన్యాయం చేస్తోన్న సందర్భాన్ని మనం ఎన్ని చూస్తే, అసలు ఈరోజున మనం ఏ అంశాన్ని గమనించినా భరోసా ఇవ్వాల్సిన కేంద్రప్రభుత్వం ఇవాళ భరోసా ఇవ్వకపోగా ఇవాళ మనల్ని పర్యశిస్తున్నట్లుగా ఉంది. ఏదో నెపం ఎవరి మీదకో పెట్టి వ్యవహారం చేయాలని చూస్తోంది. సహాయం చేయవలసిన కేంద్రప్రభుత్వం సహాయం చేయకపోగా, మేము ఇన్ని చేశాం, మేము ఇట్లా చేశాం, మేము ఇట్లా చేశాం అని చెప్పి నెపం మన మీదకు నెడుతోంది. మనం ప్రతీ అంశానికి కూడా, ఏ అంశాలను చట్టంలో పొందుపరిచారో, ఏవైతే హామీలు ఇచ్చారో, ఏవైతే సహాయ సహకారాలు ఇప్పటివరకూ అందించారో దాని ప్రతీ అంశానికీ అంశం వైజ్‌గా ఈరోజున సమాధానం చెప్పడానికి ఎక్కడైనా మనం సిద్ధంగా ఉన్నాం. ఈరోజున ఎందుకు ఈరకంగా వ్యవహరిస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఈనాలుగున్నర సంవత్సరాల కాలంలో వీళ్లు అందించిన సహాయం ఎంత? మనకు రావలసింది ఎంత? ఇప్పటికీ కూడా మనం చాలా స్పష్టంగా చెబుతున్నాము. ఇలాంటి ప్రభుత్వాన్ని మనం ఎప్పుడూ, ఎక్కడా కూడా చూడలేదు. ఇవాల్టికి కూడా కేంద్రం నుంచి రూ.90,283 కోట్లు రావాలని చెప్పి మనం లెక్క తేల్చి చెప్పాము. అంతేగాకుండా ఈరోజున చాలా దుర్మార్గం. జాతీయ స్థాయిలో మన యొక్క సమస్యలను ఒక అజెండాగా మార్చే పరిస్థితి ఈరోజున భారతదేశంలో వచ్చిందీ అని అంటే, ఒక చిన్న రాష్ట్రంగా ఏర్పరచి, ఇవాళ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఒక పెద్ద రాష్ట్రాన్ని చిన్న రాష్ట్రంగా విభజిస్తే, మనం మాట్లాడినా కూడా ఎవరూ మన గోడు వినిపించుకోరు అనే దురుద్దేశంతో విభజన జరిగిన సందర్భాన్ని మించి ఇవాళ ఇది ఒక జాతీయ అజెండాగా మారింది. ఈ రాష్ట్రానికి ఎందుకు అన్యాయం జరుగుతోందని ప్రతీ ఒక్కరూ కూడా గమనిస్తున్నారు. అందుకనే ఈరోజున మనకు ప్రత్యేక హోదా ఇవ్వమ్మని అడిగాం. ఎప్పుడైతే మిగతా రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చారో మాకు కూడా ఇవ్వమ్మని చెప్పి అడిగాం. కానీ వాళ్లు చెప్పిన Special Assistance ఇస్తామన్నారు. దానికి చట్టబద్ధత తీసుకురమ్మన్నాం. అది ఇవ్వలేకపోయారు. మిగతా రాష్ట్రాలకు మళ్లీ పొడిగించారు. పొడిగించిన సందర్భంలో ప్రత్యేక హోదా కావాలని చెప్పి మనం కూడా చాలా స్పష్టంగా అడుగుతున్నాం. దానిమీదే మనం పోరాటం కొనసాగిస్తున్నాం.

9.40 AM

ఎవరైతే మనకు ప్రత్యేక హోదాను ఇవ్వగలుగుతారో వారితో మనం స్నేహం చేయడానికి వెనుకాడడం లేదు. ఈరోజు ఈ రాష్ట్రంలోనున్న పరిస్థితులను గమనించాల్సిన అవసరం ఉంది. రైతులకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేసేటప్పుడు కేంద్రాన్ని అడిగాం, ఎన్నికల్లో ఓట్లు రావడానికి, ఎలక్షన్ స్టంట్ కోసం నీవు ఇచ్చావు తప్పితే మా ఎజెండాలో లేదని చెప్పారు.

భారతదేశం మొత్తం మీద, రైతు రుణమాఫీని అమలు చేసే విధానంలో మన రాష్ట్రాన్ని మార్గదర్శకంగా తీసుకున్న అంశాన్ని మనం ఒకసారి గమనించాలి. రైతుకు న్యాయం జరగాలి, రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమని సంపూర్ణంగా విశ్వసిస్తూ భారతదేశ ప్రజలందరూ మనవైపు తిరిగి మనలాగా మిగతా రాష్ట్రాల్లో కూడా రైతులకు రుణమాఫీ చేయాలని లాంగ్ మార్చ్‌లు జరుగుతున్నాయి, గడగడలాడిస్తున్నారు. దానికి ఆదర్శం ఎవరయ్యా అంటే నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన అని మనవి చేస్తున్నాను.

పక్కనున్న రాష్ట్రం, ఆస్తులున్న రాష్ట్రం, అన్నీ ఉన్న రాష్ట్రం వాళ్లు కేవలం లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటిస్తే మన ప్రభుత్వం మాత్రం లక్షన్నర రూపాయలు ప్రకటించి రైతులను కాపాడడమే కాకుండా, ఈ నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క రైతు ఆత్మహత్య కూడా జరగలేదని చాలా గర్వంగా చెప్పుకోవచ్చు. గతంలో ఈ రాష్ట్రాన్ని వ్యవసాయాన్ని పండుగగా చేస్తానన్న రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో కూడా 10,500 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే, ఈవాళ ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రైతు రుణమాఫీ ద్వారా ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోలేదంటే మన ప్రభుత్వ పరిపాలన ఏ రకంగా ఉంది అని అనడానికి ఇదొక నిదర్శనమని మనవి చేసుకుంటున్నాను.

ఆరోజు ఎన్నికల ముందు ఈనాటి ముఖ్యమంత్రి మహిళలకు హామీ ఇచ్చారు. సమాజంలో సగభాగమైన మహిళలు, వారి ఆలోచనలు, వారి శక్తిని, స్త్రీ అబల కాదు సబల అని నిరూపించాలి.

(బెల్)

స్త్రీని అధికారంలో భాగస్వామిగా చేయాలని, స్త్రీకి స్వయం ప్రతిపత్తిని కల్పించాలని, ఆరకంగా ఆర్థిక స్వావలంబన తీసుకురావాలని మహిళా సాధికారతను తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగా, వారి కాళ్లపై వారు నిలబడడానికి, ఆనాడు సంఘాల్లో ఎవరైతే సభ్యులుగా ఉన్నారో, ఆనాడు ఏవైతే సంఘాలు

కుంటుపడి ఉన్నాయో వారికి ఇస్తామన్న ఆర్థిక సహాయం, ఎన్నికల్లో గెలిచిన తరువాత, ఆయన ఆలోచనల్లో మార్పు చేసుకొని, సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్క మహిళకు కూడా రూ.10,000 అందించిన ఘనత ఈనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి గారిది.

అవిధంగా అభివృద్ధిని ఒకవైపు, సంక్షేమాన్ని మరొకవైపు చేసుకుంటూ ముందుకు వెళుతుంటే కేంద్రం మాత్రం ఇది ఎన్నికల స్టంట్ అని చెప్పడానికి ప్రయత్నిస్తోంది. కానీ వారు మాత్రం పది శాతం ఈబీసీ రిజర్వేషన్స్ ప్రకటించొచ్చు. అది మాత్రం ఎన్నికల స్టంట్ కాదు. కానీ మనం మాత్రం దానిని ఆహ్వానిస్తున్నాం. వారు ప్రకటించిన దానిని మనం ఆహ్వానిస్తున్నాం. దానిని ఏరకంగా వినియోగించుకోవాలో మనం వినియోగించుకుంటాం. కానీ నేను మాట్లాడేది ఏమంటే మనం చేసిందేమో ఎన్నికల స్టంట్, వాళ్లు చేసిందేమో ఈ సమాజాన్ని ఉద్ధరించడానికి ప్రయత్నిస్తున్నామని మాట్లాడే ధోరణిని మీ దృష్టికి తీసుకొస్తున్నాను అధ్యక్షా.

కేంద్రం రాష్ట్ర పునర్వవస్థీకరణ చట్టాన్ని పూర్తిగా విఫలం చేసింది. దీనిని మనం జుడీషియల్‌గా క్వశ్చన్ చేయాల్సిన అవసరం ఉంది. కేంద్రాన్ని మనం చట్టసభలో మాట్లాడ వద్దనివేయడం కాదు, దీనికి వారు కచ్చితంగా పరిష్కారం చెప్పాల్సిన అవసరం ఉంది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన చట్టాన్ని, ఆ చట్టానికి ఉల్లంఘన జరుగుతున్నప్పుడు మనం ఇంకో కోణంలో ఆలోచించాల్సిన అవసరం ఉందని నా ఉద్దేశం. ఈ రాష్ట్ర అభివృద్ధిలో మేము చాలా పాలుపంచుకున్నామని కేంద్ర ప్రభుత్వం చాలా సందర్భాలో మాట్లాడుతున్నారు.

నెల్లూరు జిల్లాలో పోర్టుల గురించి చెప్పాలనుకుంటున్నాను. పోర్టులు, ఏయిర్‌పోర్టులు, షిప్‌యార్డులు ఇలాంటివి వారు చెప్పిన మాటలు మనం ఇంకా మర్చిపోలేదు. ఎక్కడ కూడా ఒక పోర్టుకు సహాయం చేయడం లేదు. పోర్టులకు సహాయం చేయకపోగా 2018 సంవత్సరం కల్లా పూర్తిచేస్తామని ఆరోజు చట్టంలో చెప్పారు. కానీ 2018 అయిపోయింది, 2019వ సంవత్సరంలోకి వచ్చాం, మళ్లీ ఎన్నికల్లో వస్తున్నాం కానీ వారి స్పందనలో ఏమాత్రం మార్పులేదని అనడానికి ఇదొక నిదర్శనం.

ఆరోజు న్యాయశాఖా మంత్రి శ్రీ సదానంద గౌడు గారు కడప ఉక్కు ఫ్యాక్టరీ పరిశీలనలో ఉందని చెప్పారు.

(బెల్)

అంతేకాకుండా టీం ఇండియా స్ఫూర్తితో..మేక్ ఇండియా, టీం ఇండియా లేకపోతే ఏదేదో చెబుతున్నారు. మోదీ అంటే different abbreviations ఇచ్చారు, కానీ క్రియలో మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. ఈ ఒక్క రాష్ట్రంలోనే మనకు జరిగిన అన్యాయం మరెక్కడా జరగలేదని ఆఖరుగా ఒక్కటే ఒకటి చెప్పదలచుకున్నాను.

ఈరోజు ఇన్ని నష్టాలు జరిగినా కూడా ఈ రాష్ట్రం ఏరకంగా ఉందంటే పసిపాప ఏవిధంగా కేరింతలు కొడుతూ ఉంటుందో ఆవిధంగా మనం పసికూనలుగా ఉన్నాం. ఎందుకంటే రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్ల అయ్యింది. పసిపాప ఏవిధంగా కేరింతలు కొడుతూ ఉంటుందో నిర్భయంగా, నిశ్చలంగా, నిర్మలంగా ఏరకంగా కేరింతలు కొడుతూ ఉంటుందో ఆరకంగా మనం కేరింతలు కొడుతున్నట్లు కనిపిస్తోంది. ఒకపక్క రాష్ట్ర రాజధాని నిర్మాణం, ఒకపక్కన హైకోర్టు నిర్మాణం, ఇంకొకపక్క సెక్రటెరియేట్ నిర్మాణం, భారతదేశం చరిత్రలో ఈ నిర్మాణాలు పూర్తి అయితే భావితరాలు, ఆనాడు మనం ఉంటామో లేదో ఇలాంటి నిర్మాణాలు చేసిన వ్యక్తులు ఎవరయ్యా అని చెప్పుకొనే రోజులు భారతదేశం చరిత్రపుటల్లో ఒక పుట అనేది నారా చంద్రబాబునాయుడు గారికి కేటాయించబడుతుందని నా భావన.

(సభ్యులు బల్లలు చరిచారు)

అలాంటిది కళ్లు ఉండి చూడలేని వారు, చెవులుండి వినలేని కేంద్రప్రభుత్వం ఈనాడు మన ముందు ఉంది అంటే సిగ్గుపడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మృణాళిని గారూ.

శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురపల్లి) : అధ్యక్షా, ఈరోజు విభజన చట్టంలో హామీలు అమలు కాని నేపథ్యంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన మాటను ఏవిధంగా నిలబెట్టుకోక ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేస్తుందనే దానిపై బాధాతప్తహృదయంతో ఈరోజు శాసనసభ్యులుగా మేమందరం కూడా కేంద్రప్రభుత్వం పట్ల నిరసనను వ్యక్తం చేసుకుంటూ నల్లని బట్టలతో ఇక్కడకు వచ్చి ఆ బాధను వ్యక్తం చేస్తూ, ఈరోజు కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి చేయాల్సిన

విభజన చట్టంలోని హామీలకు అమలు చేయాల్సిందిగా ఈరోజు ప్రస్తావించడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

ఆంధ్ర రాష్ట్ర విభజన అనేది హేతుబద్ధత లేకుండా, అశాస్త్రీయంగా, ఆంధ్ర ప్రజల మనోభావాలకు విరుద్ధంగా, ఆంధ్ర ప్రజలు బాధపడేవిధంగా, ప్రజలందరినీ అవమానపరిచేవిధంగా కట్టుబట్టలతో నడిరోడ్డుపై నడిచేవిధంగా ఆరోజు రాష్ట్ర విభజన జరగడం మనందరికీ బాధకల్గించే విషయం. అలాంటి నేపథ్యంలో పార్లమెంట్ సాక్షిగా అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ గారు ఏదైతే పార్లమెంట్‌లో ఇచ్చిన విభజన చట్టంలోని హామీల అమలుపై మనకు న్యాయం జరగాలి.

ప్రధానంగా ప్రత్యేక హోదా అనేది మొదటి అంశంగా, ఆరోజు ప్రధానమంత్రి గారు ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాలంటే ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ పార్టీ ఐదు సంవత్సరాలు కాదు పది సంవత్సరాలు ఇవ్వాలని పార్లమెంట్ సాక్షిగా పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర బీజెపి మేనిఫెస్టో ఉందో అందులో ప్రత్యేకహోదా పది సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రానికి ఇవ్వాలని మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగింది. అయితే మొదటి సంవత్సరం ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. రెండవ సంవత్సరం స్పెషల్ ప్యాకేజ్ అన్నారు, మూడవ సంవత్సరం ఆలోచిస్తున్నామన్నారు. ఈవిధంగా తాత్సార్యం చేస్తూ నేటికి కూడా ప్రత్యేక హోదాపై మనకు వారు వ్యతిరేకమైన భావాలతో ఉన్నారన్న ఉద్దేశం తెలిసిన తరువాత మన ముఖ్యమంత్రి గారు ఆంధ్ర రాష్ట్ర ప్రజల యొక్క మనోభావాలకు అనుగుణంగా, ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల కోసం 'ధర్మపోరాట దీక్ష' తో ఆంధ్ర రాష్ట్రానికి జరిగిన అన్యాయం పట్ల కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు, విభజన చట్టం హామీల అమలుపై పోరాటం చేస్తున్నారనేది మనకు తెలుసు. ఆ సందర్భంలో 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదా ఇవ్వద్దని అన్నారని, 14వ ఆర్థిక సంఘం చైర్మన్ అలాంటి నివేదిక అందులో లేదని పేర్కొనడం గమనార్హం. అటువంటి నేపథ్యంలో 2017 తరువాత ఈ దేశంలో ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వమని చెప్పిన సందర్భంలో 11 ఈశాన్య రాష్ట్రాలున్నాయో వాటికి 2020 వరకు ప్రత్యేక హోదాను పొడిగించడం జరిగింది. ఆ రాష్ట్రాలకు ప్రత్యేక హోదాను పొడిగిస్తూ కొత్తగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం అనేది ఎంతవరకు న్యాయమనేది ఈ సందర్భంగా మేము ప్రశ్నిస్తున్నాం.

9.50 AM

ఇలాంటి సందర్భంలో మనందరం కలసికట్టుగా ఈ రాష్ట్ర ప్రజల మనోభావాలు ఏవైతే ఉన్నాయో ఈ రాష్ట్ర ప్రజల గుండె చప్పుడు ప్రత్యేక హోదా అనేది. ఈరోజు స్టెతస్కోప్ పెట్టి మానవుడి యొక్క గుండె

చూస్తే లబ్ డబ్ అనేది శబ్దం వినిపిస్తుందో స్టెతస్కోప్ పెట్టి చూస్తే ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అనే నినాదం వినిపిస్తుంది. ఇది నగ్న సత్యం. అలాంటి సందర్భంలో నార్త్ ఈస్టరన్ స్టేట్స్‌కి ఇండస్ట్రియల్ స్కీం కింద మూడు వేల కోట్లు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో ఏడు రకాల రాయితీలు ప్రతీ యూనిట్‌కి రెండువేల కోట్ల వరకు అక్కడ ఇచ్చే అవకాశం ఉంది. అది కూడా మన ఆంధ్ర రాష్ట్రానికి రావాలని కోరుకోవడంలో సమంజసం ఉందని నేను పేర్కొవడం జరుగుతుంది. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టుని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడం జరిగింది. ఎంత నిబద్ధతతో ముఖ్యమంత్రిగారు ప్రతీ సోమవారాన్ని పోలవరంగా గుర్తించి ఆరోజు రెవ్యూ మీటింగు చేస్తూ ప్రోగ్రెస్ పట్ల దృష్టి సారిస్తున్నారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్‌కి అత్యుత్తమ ప్రాజెక్టుగా అవార్డు ఇవ్వడం జరిగింది. ఈవిధంగా పోలవరం ప్రాజె క్టు పనులు 63శాతం పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరి ఈరోజు 2019జూన్ నెలాఖరికి పోలవరం ప్రాజెక్టుని పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీరు ఇవ్వాలనే ఆశయంతో ముఖ్యమంత్రి గారు పనిచేస్తూ మొన్ననే ఏవైతే కాంక్రీట్ పనులు ఉన్నాయో చైనాను కూడా అధిగమించి రికార్డు సృష్టించడం జరిగింది. ప్రపంచ రికార్డును కూడా ఈ జనవరి ఐదవ తారీఖున ఆ రికార్డును బద్దలు కొట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇలాంటి సందర్భంలో మనకు పోలవరం ప్రాజెక్టు ఇంకా 4వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఏదైతే రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఉన్నాయో, ల్యాండ్ ఎక్విజిషన్ గానీ, ఆర్ అండ్ ఆర్ గానీ ఇంకా 58వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి రావాల్సిన అవసరం ఉంది. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి రెండవ డిపిఆర్‌ని కూడా క్వొరీలు వేస్తూ నాన్చుతున్నారంటే మరి ఈ పోలవరం ప్రాజెక్టు పట్ల కేంద్ర ప్రభుత్వానికి జాతీయ ప్రాజెక్టు పట్ల పూర్తి చేయడానికి ఎంత చిత్తశుద్ధి ఉందనేది ఈ సందర్భంగా మనందరికీ అవగతం అవుతుంది.

అదేవిధంగా ఆర్థిక లోటు. విభజన జరిగిన తరువాత కాగ్ నివేదికలో 16వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ ఈ ఆంధ్ర రాష్ట్రానికి ఉంటుందని, అదేవిధంగా రెవిన్యూ కార్యదర్శిగారు 15691కోట్ల రూపాయలు లోటు బడ్జెటు ఉంటుందని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. అప్పటి ప్రధాన మంత్రిగారు పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే లోటు బడ్జెట్ అనేది ఇవ్వాలనేది పేర్కొనడం జరిగింది. కానీ ఈ నాలుగు సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారు మూడు విడతలుగా నాలుగు సంవత్సరాల్లో మనకు ఇచ్చింది కేవలం 3,979కోట్ల రూపాయలు మాత్రమే, ఇంకా 138కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందని పెర్కొనడం చాలా సిగ్గు చేటు. ఇంకా 12వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉంటుండగా ఇంకా 138కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వాలి అనేది

చాలా అన్యాయం. ఆవిధంగా మనకు రావాల్సిన ఆర్థిక లోటు మీద కూడా మరి ఉక్కు పాదం వేసి చేయడం చాలా అన్యాయం.

రాజధాని నిర్మాణం. రాజధాని లేని రాష్ట్రంగా ఏర్పడినటువంటి కొత్త రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం. రాజధాని లేని రాష్ట్రంలో బస్సు మీద మొట్టమొదటిగా ఈ అడ్మినిస్ట్రేషన్ మొదలు పెట్టినటువంటి మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారిని పేర్కొనాలి. ప్రపంచ దేశాల్లో ఎక్కడ రాజధాని లేకుండా బస్సులోనే ఈ అడ్మినిస్ట్రేషన్ మొదలు పెట్టినటువంటి ఏకైక నాయకుడు ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని చాలా సగర్వంగా మేము పేర్కొనడం జరుగుతోంది. రాజధాని నిర్మాణానికి 40వేల కోట్ల రూపాయలు కావాలని చెప్పి డిపిఆర్ ఇస్తే కేవలం 1500కోట్ల రూపాయలు మాత్రమే రాజధాని నిర్మాణానికి ఈ కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం ఎంత సిగ్గు చేటో మనం ఆలోచించాలి. మరి ఢిల్లీని మించిన రాజధాని నిర్మాణం ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతుందని తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని సాక్షిగా చెప్పినటువంటి ప్రధాన మంత్రిగారు ఏవిధంగా 1500కోట్ల రూపాయలతో ఢిల్లీని మించిన రాజధాని ఈరాష్ట్రంలో నిర్మాణం చేయగలం అనేది ఆలోచించాల్సిందిగా ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. మరి ఆరోజు విగ్రహాలకు గుజరాత్‌లో 3వేల కోట్ల రూపాయలు, అదేవిధంగా మహారాష్ట్రలో 4వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ముప్పై మూడు నెలల్లోనే సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని కూడా పూర్తి చేయడం జరిగింది. ఆ విగ్రహాలు చేయడం మేము వద్దూ అని అనము కానీ విగ్రహాలకు ఎంత ఉత్సాహంతో అయితే నిధులు ఇచ్చారో అంతే ఉత్సాహంతో మా కొత్త రాజధాని నిర్మాణానికి కూడా నిధులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేస్తున్నాను. అదేవిధంగా గుజరాత్‌లో నాలుగు పట్టణాలు ఉంటే ఇంకా మహానగరంగా దోలేరో నగరాన్ని నిర్మించడం, ద్వారకాలో 27వేల కోట్ల రూపాయలతో కన్వెన్షన్ హాలు నిర్మించడం మరి చాలా చక్కగా చేస్తున్నారు. కన్వెన్షన్ హాలుకు కేటాయించిన నిధుల్లో సగం నిధులైనా మా రాజధాని నగరానికి ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను. ఇలాంటి నేపథ్యంలో అమరావతి బాండ్ల కోసం సిఎం గారు పిలుపు ఇచ్చిన గంటలోనే 2వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం పట్ల విశ్వసనీయత, నమ్మకంతో ఈ బాండ్లు రావడమనేది గమనార్హం.

అదేవిధంగా వెనుకబడిన జిల్లాలు. మన రాష్ట్రంలో ఉతరాంధ్రలో మూడు జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం. అదేవిధంగా రాయలసీమలో చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపూరం జిల్లాలు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మనం రూ.24వేల కోట్లు అడగడం జరిగింది. జిల్లాకు రెండు వందల కోట్ల రూపాయలు చొప్పున సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం 50కోట్ల

రూపాయలు, సంవత్సరానికి రూ.350కోట్లు. ఆవిధంగా మూడు సంవత్సరాలకి రూ.350కోట్లు ఇచ్చిన తరువాత 4వ సంవత్సరంలో 350కోట్ల రూపాయలు కూడా బ్యాంకులో వేసి వెంటనే విత్‌డ్రా చేశారంటే ఎంత అన్యాయం. ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రజల పట్ల, ప్రభుత్వం పట్ల వాళ్లు ఎంత చిత్తశుద్ధితో ఉందనేది కేంద్ర ప్రభుత్వం నిదర్శనంగా నిలుస్తోంది. వాళ్లు ఏమన్నారంటే ఒడిశాలో కెబికె ప్యాకేజీ గానీ, మధ్యప్రదేశ్‌లో బుందెల్‌ఖండ్ ప్యాకేజీ గానీ ఇస్తామని చెప్పారు. బుందెల్‌ఖండ్ ప్యాకేజీలో సంవత్సరానికి రూ.4015 per head ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా మనకు వీళ్లు ఇచ్చినటువంటి బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్ కేవలం రూ.428 per head మాత్రమే, అంటే పదో వంతు మాత్రమే మనకు ఇస్తున్నారు ఆ విధంగా చూసుకుంటే జాతీయ విద్యాసంస్థల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం రూ.11600కోట్లు విలువైన2909ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. వాటి మౌలిక వసతుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.12వేల కోట్లు ఇవ్వాల్సి ఉంది. ఈ నాలుగు సంవత్సరాల్లో ఇప్పటి వరకు కేవలం మనకు ఇచ్చింది రూ.845కోట్లు మాత్రమే. ఈవిధంగా చూస్తే కేవలం 6శాతం మాత్రమే. ఆరు శాతం ఐదు సంవత్సరాలకు ఇస్తే ఎన్ని సంవత్సరాలకు మనం ఈ సంస్థలను పూర్తి చేసుకోగలుగుతాం. మా జనరేషన్ చూడలేం. మరో ముప్పై, నలబై, యాబై సంవత్సరాలు సంస్థలను పూర్తి చేసుకోవడానికి పడితే తర్వాత జనరేషన్స్ అయినా ఈ విద్యాసంస్థలను చూసిన పరిస్థితి. ఈ విధంగా నిధులు వస్తే ఎప్పటికి పూర్తి అవుతాయో అనే ఆలోచన రాష్ట్ర ప్రజలందరికీ కలుగుతుందనే విషయాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

విశాఖపట్నం ఉత్తరాంధ్ర రైల్వే జోన్. ఒడిశా ముఖ్యమంత్రి మాకు అభ్యంతరం లేదని చెప్పారు. బిజేడి మంత్రులందరూ రాజ్యసభలో మాకు అభ్యంతరం లేదని చెప్పారు అయినా కూడా దానిపైన నిమ్మకు నిరేత్తినట్లుగా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఉంది. అదేవిధంగా మెట్రో ట్రైన్స్‌కి విశాఖపట్నం, విజయవాడకి ఆంధ్ర రాష్ట్రంలో మెట్రో ట్రైన్స్. వీటికి ఏవిధమైన ఆమోద ముద్ర ఇవ్వకుండా బోపాల్ మరియు ఇండోర్‌లో సుమారు 14వేల కోట్లరూపాయలతో కేంద్ర ప్రభుత్వం ఆమోదం ఇవ్వడం చూస్తే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జరగకూడదనే ఆలోచనతో ఏమైనా కేంద్ర ప్రభుత్వం ఉందా అనేటువంటిది ఐదు కోట్ల ఆంధ్రరాష్ట్ర ప్రజలకు కలుగుతుందా అనేటువంటి విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా అనేక అంశాలు. కడపలో ఉక్కు కర్మాగారం గానీ, నెల్లూరు పోర్టుగానీ, వైజాగ్-చెన్నై కారిడార్ గానీ, రాజధానికి రైలు, రోడ్డు మార్గం గానీ, ఎయిర్‌పోర్టులు గాని, అసెంబ్లీలో సీట్ల పెంపుదల గానీ, గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ గానీ ఈవిధమైనటువంటి 9,10విభజన చట్టంలో ఉన్న

సంస్థలు యొక్క విభజన గానీ ఇవన్నీ జరగాల్సి ఉంది. ఇవన్నీ చూస్తే కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఈ విధంగా వ్యవహరిస్తుందనేటువంటి ఆలోచన కలుగుతుంది. ఈ భారతదేశ భూభాగంలో ఆంధ్ర రాష్ట్రం లేదా? ఎందుకు పాకిస్థాన్‌లోనో, చైనాలోనో ప్రపంచ దేశాల్లోను ఆంధ్ర రాష్ట్రం ఉందని భావిస్తున్నారా? 135కోట్ల భారతదేశ జనాభాలో 5కోట్లు ఆంధ్రులం ఉన్నాం. ఆంధ్రులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది. ఏవిధంగా అయితే చంటిపిల్లవాడు పుట్టిన తరువాత మైల్ స్టోన్స్ అని అంటాం. పుట్టిన మూడు నెలల తరువాత బోర్లా పడటం, ఐదారు నెలల అయ్యాక లేచి కూర్చొవడానికి ప్రయత్నం, తరువాత నిలబడటం, తరువాత నడవడం అలాంటి సందర్భాల్లో పక్కన ఉండి తల్లిదండ్రులు గానీ పెద్దలు గాని ఆ పసిపిల్లాడికి చేయూతనిస్తారో అదేవిధంగా కొత్తగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందా లేదా అనేది కేంద్ర ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముంది. ఈరోజు ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల మనోభావాలు ఏవిధంగా ఉన్నాయంటే ఎందుకు ఈవిధంగా కక్ష సాధింపు చర్యగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందా అనే బాధతత్వ హృదయాలతో మన ప్రజలందరం ఉన్నాం. ఈ విధంగా ఈరోజు నిరసన వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం మన పట్ల ఒకవిధంగా మిగతా రాష్ట్రాల పట్ల ఒకవిధంగా ఎందుకు వ్యవహరిస్తుంది.

ఉ.10.00

మన రాష్ట్రం ఎదగకూడదా? మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానానికి వెళ్లకూడదా? మన రాష్ట్రం ప్రపంచ దేశాలలో ప్రత్యేకమైన గుర్తింపు పొందకూడదా? మన రాష్ట్రం ఎపుడూ వెనుకబడే ఉండాలనే భావనతో కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి మోదీగారున్నారు. దేశంలోని 29 రాష్ట్రాలను ఒకేవిధంగా చూడాల్సిన నేపథ్యంలో కేవలం మన రాష్ట్రాన్నే కించపరచే దిశగా ఎందుకు చేస్తున్నారో, మన రాష్ట్రానికి రావలసిన నిధులను ఇవ్వకుండా, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలు చేయకుండా కేంద్రం ఎందుకు వ్యవహరిస్తుందో మనవందరం ఒకసారి ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైనది. అందుకు ఈరోజు నిరసన వ్యక్తంచేస్తూ నాకు ఈ అంశంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం ఉత్తరం) : అధ్యక్షా, నాకు రాజకీయాలలో చాలా తక్కువ అనుభవముంది. కానీ ఈ తక్కువ సమయంలో కూడా రకరకాలైన రాజకీయాలను చూశాను. నేనొక్కడినే కాదు ఈ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. రంగులు మారుస్తున్నారు, పార్టీలు మారుస్తున్నారు. ఇతర పార్టీలలోని వ్యక్తులను తీసుకొస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ ఏవిధంగా

ఏర్పడిందో అటువంటి కాంగ్రెస్ పార్టీతో కూడా కలసి తెలుగుదేశం పార్టీ ప్రయాణం చేస్తున్నదంటే తెలుగు రాష్ట్రాల ప్రజలు నివ్వెరపోయేలా చూస్తున్నారు. రకరకాలైన డ్రామాలు, రకరకాలైన యూ టర్న్‌లతోబాటు రకరకాలైన డ్రస్సులు కూడా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకు ఒక్కటే కాకుండా ప్రపంచమంతటికీ కూడా పసుపు రంగు అంటే చాలా పవిత్రమైన రంగు అని అందరికీ తెలుసు. ఆ పసుపు రంగుతో చొక్కాలు వేసుకోవాలని ఆనాటి ముఖ్యమంత్రి, దివంగత నేత ఎన్టీ రామారావుగారు పసుపు జెండాను రూపొందించి పసుపు రంగు చొక్కాలు వేసుకుంటే ఈనాటి ప్రభుత్వం, ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రిగారు, సభ్యులందరూ నల్ల చొక్కాలు ధరించి పసుపు రంగుకు అన్యాయం చేయడం కరెక్ట్ కాదు. అధ్యక్షా, నిరసన తెలియజేద్దామని, రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందని చెప్పడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప వాస్తవం కాదు. వాస్తవంగా చూస్తే ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగితే రాష్ట్ర ఆర్థికమంత్రిగారు నల్ల డ్రస్ వేసుకోలేదు. ఈ రాష్ట్రానికి అన్యాయం జరగలేదని రాష్ట్ర ఆర్థికమంత్రిగారి మనస్సాక్షికి తెలుసు.

SRI K.ATCHANNAIDU: Speaker Sir, Point of Order.

MR.SPEAKER: What is your Point of Order?

శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి): అధ్యక్షా, అరగంట ముందే ముగ్గురు సభ్యులు రాజీనామా చేసినందున వారి రాజీనామాలను ఆమోదించామని మీరు సభకు తెలియజేశారు. అందులో భారతీయ జనతా పార్టీకి చెందిన సభ్యులు శ్రీ ఆకుల సత్యనారాయణగారు కూడా రాజీనామా చేయడం, మీరు ఆమోదించడం జరిగింది. బీజేపీ సభ్యులు శ్రీ ఆకుల సత్యనారాయణగారు ఎందుకు రాజీనామా చేశారో చెప్పాల్సిందిగా విష్ణుకుమార్ రాజుగారిని మీద్వారా కోరుతున్నాను. ఈ రాష్ట్రానికి బీజేపీ మేలు చేసిందని, బాగు చేసిందని చెబుతున్న విష్ణుకుమార్‌రాజుగారు వారి పార్టీ గుర్తు మీద గెలిచిన ఆకుల సత్యనారాయణగారు ఎందుకు రాజీనామా చేశారో ముందు చెప్పి ఆ తరువాత మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చాలా బ్రహ్మాండంగా సెలవిచ్చారు. ఆకుల సత్యనారాయణగారు ఎందుకు రాజీనామా చేశారో చెప్పే ముందు మేడా మల్లికార్జున రెడ్డిగారు

ఎందుకు రాజీనామా చేశారో వారు చెప్పాల్సిన అవసరముంది. వారు ముందుగా చెబితే మేం కూడా చెబుతాం.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, మేడా మల్లికార్జునరెడ్డిగారు ఎందుకు రాజీనామా చేశారో అందరికీ తెలుసు. కానీ ఆకుల సత్యనారాయణగారు తాను బీజేపీలో ఉన్నా తాను ఇన్ని సంవత్సరాలనుంచి బీజేపీలో ఉన్నా ఈ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని మేం మా ఫోరంలలో తెలియజేసినా కూడా చెవిటివారి ముందు శంఖం ఊదినట్లుగా కేంద్రంలో మోదీగారి నేతృత్వంలోని ప్రభుత్వం పట్టించుకోవడంలేదు కాబట్టి అదే పార్టీలో ఉంటే ప్రజలకు న్యాయం చేయలేమని రాజీనామా చేస్తున్నానని చెప్పారు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఎవరి అభిప్రాయాలు వారివి. ప్రస్తుత చర్చనీయాంశం రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైన లేదా నిరసనపైన మాట్లాడాలి కాబట్టి దానికే పరిమితమవుదాం.

(అంతరాయం)

వెనుకనుంచి చాలా అల్లరి చేస్తున్నారు. కానీ వారు ఏమి చేసినా చెల్లుతుంది. కానీ బయట ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసా మంత్రిగారూ! కేవలం ముగ్గురి రాజీనామాలే ఆమోదించినారు, కానీ మిగిలిన 23 మంది రాజీనామాలను ఎందుకు ఆమోదించలేదని అనుకుంటున్నారు. ఎందుకు ఆమోదించలేదో అది వారి విజ్ఞతకే వదలివేస్తున్నాను. ప్రభుత్వంలోని మంత్రులకు, అధికారులకు తెలుసు. అది న్యాయమా, కాదా అనేది ప్రజలందరికీ తెలుసు. దాని గురించి మాట్లాడితే మరలా కూర్చోమంటారు. ఏది ఏమైనా వాస్తవాలను మభ్యపెట్టాల్సిన అవసరం ఏమి వచ్చింది? ఎన్టీ రామారావుగారు తెలుగుదేశం పార్టీని కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా స్థాపించిన పార్టీయా, కాదా? రాష్ట్ర విభజన ఎపుడు మొదలైనది? రాష్ట్ర విభజన అన్యాయంగా మొదలైనపుడు, విభజించినపుడు తెలుగుదేశం పార్టీ ఏమి చేసింది? తెలుగుదేశం పార్టీ రెండు కళ్ల విధానం పాటించింది, అక్కడ న్యాయం చేయండి, ఇక్కడా న్యాయం చేయండని, విభజనకు అనుకూలంగా లేఖ ఇచ్చింది. ఒకవేళ విభజన జరిగితే...........

(రాజుగారు ఆవిధంగా మాట్లాడకూడదని శ్రీ కాలవ శ్రీనివాసులు అన్నారు)

(అంతరాయం)

అధ్యక్షా, మంచినీరు తాగడం మా హక్కు. ఈ సభలోని కొంత మంది సభ్యులు తప్ప చాలా మంది నల్లధనంతో నిండిపోయారు. లైట్లు కూడా పూర్తిగా తీసివేసి బ్లాక్ డే కింద చేస్తారేమోనని నాకు నిన్న అనిపించింది. నేను మధ్యలో మంచినీరు తాగితే దానిని కూడా తప్పుపడుతున్నారు. ఇపుడే మంత్రివర్యులు లోకేశ్ బాబు గారు కూడా మంచినీరు తాగుతున్నారు. నేను మాట్లాడుతూ తాగుతున్నాను, వారు మాట్లాడకుండానే మంచి నీరు తాగుతున్నారు. వాస్తవం మీరు అడగండి. కాంగ్రెస్ పార్టీతో తెలుగుదేశం పార్టీ ఎపుడు కలిసిందో అప్పటినుంచి ప్రజలంతా ముక్కుపైనే కాదు పూర్తిగా నోటిపైన వేలు వేసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ కేవలం రాజకీయ లబ్ధికోసం అంత దారుణంగా ప్రవర్తిస్తున్నదని అందరికీ తెలుసు. కేంద్రం ప్రత్యేక హోదాకు వీలు కాదు, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామంటే కేంద్ర ప్రభుత్వంపై ఈ సభలో చాలా ప్రశంసలు కురిపించాం. దానిపై సభలో ఏకగ్రీవంగా తీర్మానం కూడా చేశాం. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు ఈ సభలో మాట్లాడిన మాటలు కూడా ఒకసారి ఉదహరించుకోవాలి. 08.09.2016న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తున్న గౌరవ ప్రధానమంత్రి గారికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మీరు అప్పుడు అంగీకరించారు, కానీ ఆ తరవాత ఎందుకు మీ విధానం మారిపోయింది? మారడానికి కారణమేమంటే ఎపుడైతే జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని ప్రజలలో తిరుగుతున్నారో అపుడు అధికారపక్షానికి సందేహం వచ్చింది. మనం కూడా ప్రత్యేక హోదా కావాలని ప్రజలలోకి తీసుకెళ్లకపోతే ఆయన ప్రజలలోకి దూసుకెళుతూ ముందుకెళుతున్నారనే ఉద్దేశంతో మిత్రపక్షంగా ఉన్న మమ్మల్ని పక్కన పెట్టి అన్యాయంగా, రాజకీయ స్వార్థం కోసం తెలుగుదేశం మరలా ప్రత్యేక హోదా కావాలని మొదలుపెట్టింది. మిత్రద్రోహం చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎంత దారుణంగా మాట్లాడేవారంటే బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ.

10.10 AM

అధ్యక్షా, మంత్రి గారు ఉన్నారు. ఆయనను అడగండి. మంత్రి అచ్చెన్నాయుడు గారు చాలా ఉక్రోషంతో చెప్పిన మాటలు అవన్నీ. అలాగే మిగిలిన మంత్రులు కూడా మాట్లాడారు. ఇప్పుడు మళ్లీ పవన్‌కళ్యాణ్ గారి మీద ప్రేమ బాణాలు విసురుతున్నారు. కారణం ఏమిటంటే ఆయనే గనుక లేకపోతే సమస్య వస్తుందనే ఉద్దేశంతో ఇప్పుడు మరలా పవన్ గారి ప్లేసులో కె.సి.ఆర్.ని పెట్టారు. అప్పుడేమని చెబుతున్నారు. మోదీగారి డైరెక్షన్‌లో భారతీయ జనతా పార్టీ నడుస్తున్నది. అది అందరికీ తెలిసిన విషయం. అలాగే మోదీ గారి డైరెక్షన్‌లో జగన్ గారు నడుస్తున్నారని చెప్పారు. అప్పుడు మరలా మోదీ గారి డైరెక్షన్‌లో పవన్ కళ్యాణ్ గారు నడుస్తున్నారని చెప్పారు. దానికి నేను వివరణ కూడా చెప్పాను. మనం చెబితే పవన్ కళ్యాణ్ గారు గానీ, జగన్ గారు గానీ నడిచే పరిస్థితి లేదని చెప్పాము. ఇప్పుడు

మరలా మీ అవసరం దృష్ట్యా మరలా పవన్ కళ్యాణ్ గారిని పక్కకు తీసి మరలా కె.సి.ఆర్. గారిని కలిపారు. మొన్న తెలంగాణ ఎన్నికలు జరిగాయి. ఎందుకంటే ఈ సబ్జెక్టు కాకుండా కొన్ని విషయాలు మాట్లాడారు కాబట్టి నేను మాట్లాడవలసిన అవసరముంది. తెలంగాణ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ......

(ఈ సందర్భంలో రైల్వే జోన్ గురించి చెప్పండి అని అధికార పార్టీ సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు అన్నారు, మరో సభ్యులు శ్రీ కలమట వెంకట రమణ మూర్తి రూ.350 కోట్లు గురించి చెప్పండి అన్నారు)

చెబుతాను. అన్నీ చెబుతాను. కంగారు పడకండి. ప్రశాంతమైన వాతావరణంలో అందరూ జాగ్రత్తగా వింటే ప్రజలకు అర్ధమవుతుంది. మీకు కూడా అర్ధమవుతుంది. మీకు అర్ధమైన తరువాత అయ్యో ఎందుకు ఈ నల్ల షర్టులు వేసుకున్నామా అని వెంటనే బయటకు వెళ్లి తెల్ల షర్టులు వేసుకుంటారు. లేకపోతే పసుపు షర్టులు వేసుకుంటారు. అధ్యక్షా, నాకు సమయమివ్వండి.

మిస్టర్ స్పీకర్: రాజు గారూ, ప్లీజ్.... వాళ్ల మాటలకు సమాధానం ఇస్తే అదే చర్చ నడుస్తుంది. మీరు ఛైర్‌ను అడ్రస్ చేయండి. మీరు ఛైర్ వైపు చూసి మాట్లాడండి.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తమ స్థానం ముందు నిలబడి "ముందు రైల్వేజోన్ గురించి మాట్లాడమని చెప్పండి, విశాఖపట్టణం ఎమ్మెల్యేగా, బాధ్యత ఉంటే రైల్వే జోన్ గురించి మాట్లాడండి" అని అన్నారు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: హలో సార్, మర్యాదగా మాట్లాడండి (శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి నుద్దేశించి) మీరు మర్యాదగా మాట్లాడండి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(మైకు లేకుండా)(రాజమండ్రి గ్రామీణం) : ముందు రైల్వేజోన్ గురించి మాట్లాడండి. తరువాత మిగతా విషయాలు మాట్లాడండి.

MR.SPEAKER: Buchaiah Chowdary garu, please sit down. Raju garu, please address the Chair.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: మీకు ఉలిక్కిపడే అలవాటు ఎక్కువైంది. కంగారు పడిపోతున్నారు. వాస్తవాలు వినడానికే ఓపిక లేకపోతే ఏమి చేస్తాం? వాస్తవాలు వినండి. అధ్యక్షా, ఏదేమైనప్పటికీ in this total episode, whatever has happened from the past; leaving Bharatiya Janatha Party and going alone and throwing blame on the Bharatiya Janatha Party is not acceptable. They went only for political gains and also to counter Jagan Mohan

Reddy. Sir, that is the only reason and everyone knows about this in this Country. Sir, దేశంలోనే కాదూ, the entire world knows about it.

అధ్యక్షా, when they went to Elections in the State of Telangana along with Congress Party, at that time itself, I told that this is an unholy alliance. సమస్య ఏమిటంటే మాకు కూడా ఎఫెక్ట్ అవుతుంది. Single shot - two birds బదులు single shot three birds అయిపోయాయి. మాకు సంప్రదాయంగా ఎవరైతే ఓటర్లున్నారో, భారతీయ జనతా పార్టీకి ఓటు వేసే వాళ్లు కూడా ఈ దెబ్బతో మాకు కూడా ఓటు వేయని మూలంగా తెలంగాణలో మాకు ఉన్న సీట్లు కూడా పోయాయి. మీరు సొంతంగా వెళ్లి ఉంటే తెలుగుదేశం పార్టీకి ఇంకా ఎక్కువ సీట్లు వచ్చేవి. కాంగ్రెస్ పార్టీని ముంచేశారు. తెలుగుదేశం పార్టీని ముంచేశారు. భారతీయ జనతా పార్టీని ముంచేశారు. అధ్యక్షా, అప్పుడే చెప్పాను. మరలా ఆంధ్ర ఎన్నికలు వచ్చినప్పుడు తప్పనిసరిగా మేము చరిత్రాత్మకమైన తప్పు చేశాము, కాంగ్రెస్ పార్టీతో ఉండము అని చెప్పారు. మీకు నిజంగా అంత ప్రేమ ఉంటే ఈ సభలోనే చెప్పండి. మీరు కాంగ్రెస్ పార్టీతోటి ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నికలకు వెళుతున్నారా, లేదా చెప్పండి.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ కాల్వ శ్రీనివాసులు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ కాల్వ శ్రీనివాసులు(రాయదుర్గం): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యంత కీలకమైన ఒక సమస్య గురించి మనం మాట్లాడుతూ ఉంటే రాజు గారు సమస్యలను గాలికొదిలేసి, ఈ రాష్ట్రంలో ఉండే 5 కోట్ల మంది ప్రజలు ఈ అసెంబ్లీ ఈ రాష్ట్ర సమస్యల మీద ఏమి మాట్లాడుతుంది, నరేంద్ర మోదీ గారి దుర్మార్గాల మీద రాష్ట్ర శాసనసభ గట్టిగా నిలదీస్తుందా, లేదా అని ఎంతో ఆవేదనతో ఎదురు చూస్తుంటే ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీలో చేరడానికి ముందో, లేకపోతే ఎన్నికల ముందో ఇదే రాజు గారు కూడా ఈ రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాటం చేసిన వ్యక్తి ఈ పవిత్రమైన చట్ట సభలో సబ్జెక్టుని వదిలేసి పూర్తిగా రాజకీయాలు చేస్తున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. జగన్మోహన్ రెడ్డికి జనాదరణను చూసి మేము భయపడుతున్నామట. జగన్మోహన్ రెడ్డి తరఫున వకాల్తా పుచ్చుకుని రాజు గారు ఈరోజు ఈ పవిత్రమైన శాసనసభలో మాట్లాడుతున్నారంటే ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నారని మేము అడుగుతున్నాం. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరఫున మాట్లాడుతున్నారా, భారతీయ జనతా పార్టీ తరఫున మాట్లాడుతున్నారా? ఈరోజు హైదరాబాద్‌లో ఉండే లోటస్‌పాండ్ అది కమలం గుర్తు బ్రాంచ్ ఆఫీసుగా మారిందా, లేదా? నరేంద్ర మోదీ గారి డైరెక్షన్‌లో రాజు గారు పనిచేస్తున్నారో, లేదో మాకు తెలియదు గానీ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నాడు. ఇది వాస్తవం. ప్రతిపక్ష నాయకుడు ప్రధాన మంత్రిని ఈ రాష్ట్ర సమస్యల మీద పల్లెత్తు మాట అనలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారంటే అది ఈ రాష్ట్రానికి ఎంత ఇబ్బందికరంగా మారిందో మీరందరూ చూస్తున్నారు. ఇవన్నీ రాజుగారు వదిలేసి కేవలం రాజకీయం... నేను ఒకటే అడుగుతున్నాను. ఎందుకు భారతీయ జనతా పార్టీతో మేము తెగదెంపులు

చేసుకోవలసి వచ్చింది, ఈ రాష్ట్రానికి మీరు అన్యాయం చేస్తున్నారు కాబట్టి. చట్ట ప్రకారం మాకు రావలసిన హక్కులను కాలరాస్తున్నారు కాబట్టి. అడుగడుగున మీ నయవంచనకు మేము నాలుగున్నర సంవత్సరాలు బలైపోయి ఈరోజు తిరుగుబాటు చేస్తున్నాం. అధ్యక్షా, 15 మంది పార్లమెంటు సభ్యులున్న తెలుగుదేశం పార్టీ పార్లమెంటులో ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం పెడితే 15 పార్టీలు మా వెనకాల వచ్చాయి. ఎందుకు వచ్చాయి? ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం. ఈ దేశాన్ని రక్షించుకోవడం కోసం. అవన్నీ మీరు మరచిపోయి కేవలం రాజకీయం కోసం మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఒంటరిగా పోటీ చేస్తే ఎక్కడా డిపాజిట్లు రావు. ఇది జగమెరిగిన సత్యం. కానీ ఈరోజు మేము ఒంటరిగా పోటీ చేస్తాం అంటున్నారు. ఎవర్ని ఉద్ధరించడానికి పోటీ చేస్తారు. తెలంగాణలో పోటీ చేసి మీరు ఏమయ్యారు? తెలంగాణలో మాతో మొదట తెగదెంపులు చేసుకున్నది ఎవరు? బిజెపినా, తెలుగుదేశమా? కలిసి రెండు రాష్ట్రాల్లో పోటీ చేసినప్పుడు మీరు మాతో మొదట తెగదెంపులు చేసుకుని ఈరోజు మీరు తగుదునమ్మా అని మాకు రాజకీయ నీతులు చెప్పే పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీ ఎక్కడుంది? ఈరోజు ఇంత కీలకమైన సమస్య, కోట్లాది మంది ఆంధ్రులు ఈ సభ నుంచి ఆశిస్తున్నది ఇదేనా అని నేను రాజు గారిని అడుగుతున్నాను. సమాధానం చెప్పమనండి. మన నుంచి ప్రజలు ఈరోజు ఆశిస్తున్నది, ఇంత కీలకమైన అంశం రూ.5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం, దాదాపుగా రూ.90,000 కోట్లు కేంద్రం నుంచి సహాయం రావలసి ఉంటే రూపాయి ఇవ్వకుండా వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన డబ్బును ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కు తీసుకుని అడుగడుగునా మనకు అన్యాయం చేస్తుంటే, ఇది మాకు జరుగుతున్న అన్యాయం అని నిలదీయలేని నిస్సహాయ స్థితిలో ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరుడిగా మీరు ఉండటానికి అర్హులా అని నేను ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఎవరెవరు ఏ ఏ పార్టీల్లోకి వెళతారనేది ఇంకో మూడు నెలల్లో తెలుస్తుంది. ఎంత మంది ఇక్కడుంటారో, ఎంత మంది ఏమిటో అని తెలుస్తుంది. అధ్యక్షా, కాలవ శ్రీనివాసులు గారు చాలా బాగా చెప్పారు. కానీ వాస్తవం ఏమిటంటే ఎందుకు యు టర్న్ తీసుకోవలసి వచ్చిందనేది ముందు చెప్పాల్సిన అవసరముంది. నేను జగన్మోహన్ రెడ్డి గారి తరఫున వకాల్తా తీసుకుని మాట్లాడవలసిన అవసరం నాకు లేదు. అందులోకి ఎవరు వెళతారో మీరే చూడండి. మీరే వెళతారేమో, మీకు అంత సరదాగా ఉంటే మీరే వెళ్లండి (అధికార పక్ష సభ్యుల నుద్దేశించి). అధ్యక్షా, రాష్ట్ర విభజన సమయంలో ఏవైతే హామీలివ్వడం జరిగిందో, ఆ హామీల్లో మూడు ఇష్యూస్ ఫుల్‌ఫిల్ చేయడం జరిగింది. మిగిలినవన్నీ సమయమిస్తే చెప్పడానికి సాయంత్రం అయిపోతుంది. చాలా ఉంది. కానీ నాకు చీఫ్‌విప్

గారు మీరు మాట్లాడవలసింది 5 నిమిషాలో లేదా 10 నిమిషాలు అని చెప్పారు. I respect the time, I respect the sentiment and I also respect the Chair. మీరు ఎంత సమయమిస్తే అంత సమయం మాట్లాడతాను.

(ఈ సందర్భంలో శ్రీ కె.అచ్చెన్నాయుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, చాలా సార్లు మనం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వానికి చేసిన అన్యాయం గురించి, మనకు రావలసిన హక్కుల గురించి మాట్లాడాము. మనం పీక్ స్థాయికి వచ్చాం. ఈరోజు కేంద్రంలో చిట్ట చివరి బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్న రోజు. మనమందరం నిరసన తెలియచేయాలి. మన రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి, దేశంలో ఉన్న ప్రజానీకం దృష్టికి తీసుకు వెళ్లాలని ప్రత్యేకంగా మనం ఈ చర్చ పెట్టుకున్నాం.

10.20 AM

విష్ణుకుమార్‌రాజు గారు ఎప్పుడు అదొక టైపు మాట్లాడుతుంటారు. దీనిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (మైక్ లేకుండా) : మీరు పట్టించుకోరు. ఏం మాట్లాడతాడు అధ్యక్షా..

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా..

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (మైక్ లేకుండా) : ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : నేను వ్యక్తిగతంగా ఏం మాట్లాడలేదు అధ్యక్షా...

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (మైక్ లేకుండా) : ఏ టైపులో మాట్లాడితే మీరు పట్టించుకుంటారో చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : అధ్యక్షా నేను..

MR.SPEAKER: Whatever it is, please watch your words.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు : నేను అప్పీల్ చేస్తున్నాను. ఏదో ఒక పార్టీ, ఒక వర్గం, ఒక ప్రాంతం కాకుండా రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ఆంధ్రులకు జరిగిన అన్యాయం పైన దేశం యొక్క దృష్టిని ఆకర్షించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా నల్ల షర్టులను ధరించి మనం ఈరోజు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలు పైన చర్చిస్తున్నాము. నేను, విష్ణుకుమార్‌రాజు గారి పార్టీ వేరైనా,

ఆయన అభిప్రాయం వేరే రకంగా ఉన్నా సరే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివాసం ఉండి, ఇక్కడి నీళ్లు త్రాగి, ఇక్కడి గాలి పీల్చుకొని, ఇక్కడ ఎవరైతే ఉన్నామో, ప్రతి ఒక్కరు కూడా దీనిని సపోర్టు చేయాలి. రాజకీయాలను గురించి చాలాసార్లు మాట్లాడుకున్నాం. ఒకళ్లనొకళ్లు విమర్శించుకున్నాం. ఇవన్నీ జరిగాయి. ఈ గడ్డ పైన ఎవరైతే నివాసం ఉంటున్నారో, ఈ గడ్డ పైన ఎవరైతే నీళ్లు త్రాగుతున్నారో, ఈ గడ్డ పైన ఎవరైతే గాలి పీల్చుకుంటున్నారో, వాళ్లు రాజకీయాలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా, కులాలకు అతీతంగా, అందరూ ఒక నినాదంతో మాట్లాడాల్సిన సమయం ఆసన్నమైయ్యింది. రాజకీయాలు మాట్లాడాలంటే, నన్ను విమర్శించాలంటే, మా వాళ్లను విమర్శించాలంటే వేరే వేదికను ఉపయోగించుకోండి లేకపోతే బయట మైకు పెట్టి చెప్పుకోండి. కానీ ఈరోజు ఇంత సీరియస్ ఇష్యూ జరుగుతుంటే, ఈరోజు మళ్లా అన్నీ చేసేశాం ఇంకెందుకని మీరు మాట్లాడుతుంటే, ఇదెక్కడి ధర్మం అధ్యక్షా.. దయచేసి, మీరు మాట్లాడాలంటే సపోర్టు చేసే విధంగా మాట్లాడండి. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఈ రాష్ట్రానికి చేసిన అన్యాయం గురించి మాట్లాడండి. మేము హర్షిస్తాం. కానీ ఈరోజు కూడా మీరు తప్పుత్రోవ పట్టించే విధంగా మాట్లాడితే, ఇక్కడ మాట్లాడటానికి అర్హతే లేదు. (మైక్ కట్ అయ్యింది)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : మీరు, మాట్లాడనివ్వమని బెదిరించే ప్రయత్నం చేయడమనేది కరెక్టు కాదు. మీరు మాట్లాడనివ్వరా?

MR.SPEAKER: Nobody can dictate please.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : మీరు ఎట్లాగు మిగిలిన పార్టీ వారిని మాట్లాడకుండా చేసిన మూలానా మిగిలిన అపోజిషన్ పార్టీ సభ్యులెవ్వరూ సభకు రావడం లేదు. ఇక మమ్మల్ని కూడా మాట్లాడకుండా గొంతు నొక్కేయండి. ఏమిటి అధ్యక్షా ఇది? మన ఆంధ్రరాష్ట్రానికి మనం ఏ విధంగా నిధులు తెచ్చుకోవాలో, ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి గురించే ప్రతి ఒక్క ఆంధ్రుడు కూడా పాటు పడాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా అదే విధంగా చేస్తున్నారు. కానీ రాజకీయాలతో ముడిపెట్టి, లేనిది ఉన్నట్లు సృష్టించే ప్రయత్నం చేయడమనేది కరెక్టు కాదు. మన రాష్ట్ర విభజన సమయంలో, ఏదైతే స్పెషల్ స్టేటస్ అంశం గురించి ఇవాళ మాట్లాడుతున్నామో, ఆ స్పెషల్ స్టేటస్ ఇష్యూ గురించి కూడా వచ్చింది. స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ కూడా డిమాండ్ చేయడం వాస్తవం. దాంట్లో ఏ మాత్రం సందేహం లేదు. తర్వాత ఉన్న వాస్తవాలను కూడా ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకు ఆగింది? ఎందుకు ఆగిందంటే, 14వ

ఆర్థిక సంఘం వారు ఇచ్చిన నివేదికలో ఏమి ఉందంటే, అదే పదాలను తమరి ముందు చదివి వినిపిస్తాను. So that there will be a clarity... నేనేదో సొంత కవిత్వం చెప్పినట్లు కాకుండా..

The 14th Finance Commission gave its report to the Government, it was adopted by the Parliament, it was a Constitutional Body. The 14th Finance Commission said - we did not make a distinction between special and general category States in determining our norms, and recommendations. In our assessment of state resources we have taken into account, and the disabilities arising from constrains unique to each state to arrive at the expenditure requirements. In this regard, we have observed that. North Eastern States and Hill States have several unique features, which have a bearing on their fiscal resources and expenditure needs; such as low level of economic activity, remoteness and International borders.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (మైక్ పర్మిషన్ లేకుండా) : Point of Order sir. ప్రజల్లోకి రాంగ్ ఇన్ఫర్మేషన్ వెళుతుంది.

MR.SPEAKER: Please be seated.

SRI P.VISHNU KUMAR RAJU: Sir, the Commission also stated that "our objective has been to fulfil the resource gap of each state to the extent possible through tax devolution. However, we have provided post devolution revenue deficit grants for these states where devolution alone could not cover of the assessed gap. We are of the view that interstate inequality is within the policy jurisdiction of the states and providing of adequate resources through tax devolution should enable them to address interstate inequalities in an effective manner..."

శ్రీ కె.అచ్చెన్నాయుడు (మైక్ లేకుండా) : అది రోజూ చదివేదే అధ్యక్షా..

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : అరే.. మీకు వినడానికి కూడా ఓపికలేకపోతే ఎట్లాండి? Sir, this is the main crux of the issue. మీరు ఏమి చదివారో చెప్పండి? అచ్చెన్నాయుడు గారిని చెప్పమనండి.

(అంతరాయం)

ఇది వచ్చిన మూలానా అంతకు ముందున్న 32 పర్సెంట్‌ని 42 పర్సెంట్ చేయడం జరిగింది. చేసినప్పటికీ కూడా ఇంకా రెవెన్యూ డెఫిసిట్ ఉంటుందనే ఉద్దేశంతో, రూ.22,120 కోట్లు, ఇదేమి చిన్న విషయం కాదు. అచ్చెన్నాయుడు గారు గుర్తుంచుకోండి రూ.22,120 కోట్లు డెఫిసిట్ ఉంటుందని, ఆ బడ్జెటరీ సపోర్టును స్పెషల్ కేటగిరీ స్టేటస్‌కి బదులుగా ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దాని ప్రకారమే ఇప్పుడు ఇస్తున్నారు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (మైక్ లేకుండా తన స్థానంలో నిలబడి) : సంవత్సరానికి లక్షా 80 వేల కోట్లను ఇక్కడి ప్రజలు పన్నుల రూపంలో కడుతున్నారు అధ్యక్షా..

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : అసలు స్పెషల్ స్టేటస్ అంటే, స్పెషల్ కేటగిరీ ఉన్న స్టేట్స్‌కి 90 పర్సెంట్ సెంట్రల్ గ్రాంటు వస్తుంది. అలాగే సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ వస్తాయి. అట్లాగే స్పెషల్ స్టేటస్ లేని స్టేట్స్‌కి కేవలం 60 పర్సెంట్ మాత్రమే వస్తుంది. అంటే కేవలం 30 శాతం నిధులు తేడా వస్తుంది. ఆ 30 శాతం నిధులను కేవలం ఒక సంవత్సరంలో రూ.3,500 కోట్లు ఉంటుందని క్యాల్‌క్యులేట్ చేయడం జరిగింది. ఆ విధంగా క్యాల్‌క్యులేషన్ చేసిన తర్వాత రూ.17,500 కోట్లను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తే సరిపోతుందనే ఉద్దేశంతో, స్పెషల్ ఫైనాన్షియల్ ప్యాకేజీ ఫర్ ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ with Rs.17,500Crores. అప్పుడు the State Government of Andhra Pradesh, మన రాష్ట్ర ప్రభుత్వం దానిని యాక్సెప్ట్ చేసింది. ఈ స్పెషల్ అసిస్టెన్స్ క్రింద రూ.17,500 కోట్లను externally aided loan క్రింద తీసుకుందామని అనుకోవడం జరిగింది. అది ఒక్కటే కాకుండా స్పెషల్ అసిస్టెన్స్ ప్యాకేజీ ఇచ్చినప్పుడు Government of India also accepted to extend the assistance to externally aided projects. Externally aided projects లో Government of Andhra Pradesh one and half year time అడిగింది. దానిని యాక్సెప్ట్ చేయడానికి తర్వాత ఏమైయ్యింది అధ్యక్షా? With regard to externally aided projects, assistance is taking time; then there are certain problems.. అప్పుడు It is not possible to get the external aided assistance immediately.. అనే ఉద్దేశంతో మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హడ్కో నుంచి గానీ నాబార్డ్ నుంచి గానీ, అసిస్టెన్స్ ఇవ్వమని అడిగింది. హడ్కో నుంచి గానీ నాబార్డ్ నుంచి గానీ అసిస్టెన్స్‌ని ఇస్తే, ఎఫ్ఆర్‌బిఎమ్ రూల్స్ ప్రకారం ప్రాబ్లం వస్తుందనే ఉద్దేశంతో మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం SPV (Special Purpose Vehicle) క్రింద పెట్టమని అడిగారు. To avoid this FRBM norms. అప్పుడు దానికి కూడా ఒప్పుకోవడం జరిగింది. ఒప్పుకొని మళ్లీ బ్యాక్.. యు టర్న్ తీసుకున్నారు.

(అంతరాయం)

దీనికి కేవలం.. మళ్లా వెనక్కి ఎందుకు పోయారంటే రాజకీయ లబ్ధి గురించి పోయారు. ఎందుకంటే అప్పుడు మిగిలిన అదర్ పొలిటికల్ పార్టీలు చాలా స్పీడ్‌గా వెళ్లిపోతున్నాయనే ఉద్దేశంతో, రాజకీయ లబ్ధి గురించి మన రాష్ట్రానికి రావాల్సిన రూ.17,500 కోట్లను కూడా తీసుకురాకుండా, కేవలం రాజకీయ లబ్ధి గురించి ఇట్లా చేయడం జరిగింది.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలను వ్యక్తం చేయసాగారు)

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (మైక్ లేకుండా, తమ స్థానంలో నిలబడి): బరితెగించి వచ్చి అబద్ధాలాడుతున్నాడు.

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు (మైక్ లేకుండా) (మండపేట) : రాబోయే తరాలు మిమ్మల్ని క్షమించరు. (బీజేపీ పార్టీ సభ్యులను ఉద్దేశించి)

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : నేను మాట్లాడింది వాస్తవం. కావాలంటే, నేను మాట్లాడింది తప్పని అనుకుంటే గౌరవ ముఖ్యమంత్రి గారు 3rd January, 2018 నాడు లెటర్ ఇవ్వడం జరిగింది. మీకు అంత పెద్దయెత్తున నినాదాలను చేసి నా మీద దాడి చేసిన మూలాన ఉపయోగం లేదు. ఇవన్నీ కూడా లెటర్ల రూపంలో ఉన్నాయి.

10.30 AM

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: ఇవన్నీ 3rd January, 2018 వ తేదీన ఒప్పుకుని మళ్లీ రాజకీయ కారణాలతో చేశారు.

అధ్యక్షా, ఏదో చేయడం లేదని అంటున్నాం. ఏమి చేయట్లేదు కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం అని చెప్పి పెద్ద యెత్తున విమర్శలు చేస్తున్నారు. రాజధాని నగర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఎంతో మీకు తెలుసు. రాజధానికి ఇచ్చింది ఎంతో తెలుసు. అన్నీ wrong ఇన్ఫర్మేషన్లతోటి, వాట్సాప్‌లతోటి వచ్చిన మెసేజస్‌ల గురించి, దానితోటి దృష్టిని పెట్టుకుని గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు.

శ్రీ కాల్వ శ్రీనివాసులు: అధ్యక్షా...........

MR.SPEAKER: Yes, you have your time. మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు చెబుతురు. కానీ, please wait. Please keep quite. ....

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రం మీద ప్రేమ కనుక, ఆప్యాయత కనుక కేంద్ర ప్రభుత్వానికి లేకపోతే, ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి చెప్పవల్సి వస్తే......

అధ్యక్షా, ఏదైతే ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం ఒక పార్టీ ఏదైతే కాంగ్రెస్ పార్టీతోటి tie-up చేసుకుంది. అప్పుడు వాళ్లే కేంద్రంలో అధికారంలో ఉన్నారు. వాళ్లే ఆనాడు ఢిల్లీలో అధికారంలో ఉన్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉన్నారు. వాళ్లు పోలవరం ప్రాజెక్టును మనకు శాంక్షన్ చేసేదానికి సంబంధించిన ఏడు ముంపు మండలాలను కూడా తెలంగాణ రాష్ట్రంలో పెట్టడం జరిగింది. అదేకనుక భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి ఉండకపోతే పరిస్థితి ఏమై ఉండేది? మేం కూడా, I accept that. మనం ఇక్కడ ఆంధ్ర రాష్ట్రంలో కలిసి, మెలసి 2014 వ సంవత్సరంలో వచ్చిన ఎన్నికల్లో వెళ్లాం. అందరం కూడా కలిసి తెలుగుదేశం పార్టీ, పవన్ కళ్యాణ్ గారి జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ వంటి మూడు పార్టీలు కలిసిన మూలంగానే ఈరోజున నేను కూడా ఇక్కడ కూర్చున్నానని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఈరోజున మీరు కూడా ఇక్కడ కూర్చున్నారని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లే దు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీని ప్రక్కకు పంపించి, సాగనంపి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్.డి. ఏ. ప్రభుత్వం శ్రీ నరేంద్ర మోది గారి అధ్యక్షతన జరిగిన మొదటి కేబినెట్ మీటింగ్‌లో పోలవరం ప్రాజెక్టు పరిధిలోని ఏడు ముంపు మండలాలను ఆంధ్ర రాష్ట్రంలో కలపడానికి ఆర్డినెన్స్ ఇచ్చిన తరువాత, అప్పుడు hurdles అన్నీ పోయి, మన hurdles అన్నీ పోయి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని బ్రహ్మాండంగా కంప్లీట్ చేయడానికి అవకాశం వచ్చింది.

అట్లాగే, ఏవైతే మన 11 Institutions కు సంబంధించి చెప్పినట్టుగానే 11 కు 11 institutions ఇవ్వడం జరిగింది. తరువాత ఇప్పుడే తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఒక బుక్‌లెట్‌లో 10 institutions మాత్రమే ఇచ్చారని చెప్పారు. మిగిలిన ఒకటి గిరిజన యూనివర్శిటీ. ఆ గిరిజన యూనివర్శిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అది ఏమైనా printing mistake వచ్చిందేమో కూడా తెలుసుకోవల్సిన అవసరం వచ్చింది.

అధ్యక్షా, ఇంకొకటి గౌరవ సభ్యులు అడుగుతున్న అంశం. ఏమిటంటే, రూ. 350.00 కోట్లకు సంబంధించిన అంశం. ఈ రూ. 350.00 కోట్లకు సంబంధించి కూడా ఒక్కొక్కసారి technical issues తోటి కొన్ని ఇబ్బందులు వస్తాయి. రూ. 350.00 కోట్ల గురించే మీరు మాట్లాడుతున్నారు గానీ ఇన్ని వేల, వేల కోట్ల రూపాయలు, అడిగిన వెంటనే ఇచ్చిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. అట్లాగే తెచ్చుకునే సత్తా ఉండి గౌరవ మంత్రి శ్రీ నారా లోకేశ్ గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి తెచ్చుకునే సత్తా ఉంది కాబట్టి అక్కడ నుంచి వెళ్లి నిధులు తెచ్చుకున్నారు. సంతోషం. We need to get. Whatever is best possible package from the Central Government . ఇక్కడే ....

శ్రీ వి. జోగేశ్వర రావు: ఎక్కడ నిధులు ఇస్తున్నారు? ....

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అరె, ఉండండి సార్. ఏదో ఒకటి అరుస్తారు. అరె. ఊరుకోండి సార్. సబ్జెక్ట్ మీద మాట్లాడమనండి సార్.

అధ్యక్షా, సబ్జెక్ట్ లేకుండా ఏదో మాట్లాడతారు.

శ్రీ కాల్వ శ్రీనివాసులు: అధ్యక్షా ....

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: మాట్లాడండి .....

MR. SPEAKER: I will give you time.

శ్రీ కాల్వ శ్రీనివాసులు: అధ్యక్షా , ఒక్క పాయింట్ సార్..........

MR. SPEAKER: Yes, what is your point?

శ్రీ కాల్వ శ్రీనివాసులు: అధ్యక్షా, అన్నీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చేశాం, మేం మొత్తం రెవెన్యూ లోటు రూ. 3,500.00 కోట్లే. రూ. 16 వేల కోట్లు కాదు. తరువాత 14వ ఆర్థిక సంఘాన్ని కూడా వివాదంలోకి లాగి, ఈరోజున 14వ ఆర్థిక సంఘం చైర్మన్ గారైన శ్రీ వై.వి.రెడ్డి గారు ఏమి చెప్పారండి? మేం ఎక్కడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వవద్దని చెప్పలేదు. అదే విధంగా ఆ సంఘం సభ్యుడైన శ్రీ గోవింద్ గారు ఏమి చెప్పారండి? ఆయన కూడా చెప్పారు. మీరు అంటున్నారు. కోరాపుట్, బుల్‌హంది ప్యాకే జి (కె.బి.కె.) మేం ఇచ్చాం. తరువాత బ్రహ్మాండంగా డబ్బులు తెచ్చుకున్నారని మీరు చెబుతున్నారు. ఎంత ఇచ్చారండి? లెక్కలేస్తే, ఒక్కొక్క మనిషికి సగటున రూ. 10/- ల చొప్పున ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయం క్రింద. అదే కె.బి.కె. ప్యాకేజీలో బ్రహ్మాండంగా ఇచ్చారు. బుందేల్‌ఖండ్ రాష్ట్రంలో ఒక్కొక్క వ్యక్తికి ప్యాకేజీ క్రింద రూ. 4,115/- ల చొప్పున డబ్బులు కేంద్రం నుంచి అందాయి. బుందేల్‌ఖండ్ ప్యాకేజీలో డబ్బులు కేంద్రం నుంచి అందాయి. మరి మనకు ఎందుకు ఇవ్వడం లేదు. మనకు సంబంధించి, ఆరు కోట్ల మందికి తలా ఒక్కింటికి వేసుకుంటే రూ. 10/- ల మేర వేసుకుంటే రూ. 50 వేల కోట్లు అవుతుంది. కానీ, మనకు ఎంత వచ్చింది? ఇప్పుడు రూ. 24,350.00 కోట్లు మనకు అవసరమని మనం కేంద్రానికి పంపిస్తే, కె.బి.కె. ప్యాకేజీ తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే ఏడు జిల్లాలకు ఇవ్వాలని మనం పంపిస్తే, మనకు రూ. 1,050.00 కోట్లు ఇచ్చి, రూ.350.00 కోట్లు మన అకౌంట్‌లో జమ చేసి తిరిగి ప్రధానమంత్రి కార్యాలయ అనుమతి లేదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో చాలా సిగ్గుచేటు. అధికారిక వ్యవహారాలకు ప్రధానమంత్రి కార్యాలయ అనుమతి కావాలంటే, ఎవరు నడిపిస్తున్నారు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావల్సిన సహాయం, హక్కుగా రావల్సిన సహాయం కూడా ప్రధానమంత్రి దయాదాక్షిణ్యాల మీద మనం ఆధారపడాలా? మన హక్కులను మనం సాధించుకోవడానికి వారి మీద ఆధారపడాల్సిన దుస్థితి వచ్చింది. ఇట్లాంటి అన్యాయం ఆంధ్ర రాష్ట్రానికి చేస్తున్నందుకు గానూ భారతీయ జనతా పార్టీ సిగ్గుపడాలి. మళ్లీ " తగుదునమ్మా" అని ఇవన్నీ మేం చేశామంటే, ఇది ఎంత అన్యాయం? ఈరోజున

మీరు చేస్తోన్న ద్రోహానికి గానూ, నమ్మక ద్రోహానికి గానీ, చేస్తోన్న అన్యాయానికి గానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గుండె రగిలిపోతోంది. మళ్లీ దీంట్లో ఇన్ని అసత్యాలు పవిత్రమైన శాసనసభలో మాట్లాడటం శోచనీయం.

అధ్యక్షా, విష్ణుకుమార్ రాజు గారు స్వతహాగా మంచి అడ్వకేట్ కావచ్చు. కానీ, bad గా, పాపం ఆయన ఒకప్పుడు వాదిగా ఉండేవారు. కాకపోతే పాపం ఇప్పుడు ఆయన ప్రతివాదిగా మారి మాట్లాడుతున్నారు. కానీ, శ్రీ నరేంద్ర మోది గారి తరఫున వకాల్తా పుచ్చుకుంటే, జగన్మోహన్ రెడ్డి గారి తరఫున వకాల్తా పుచ్చుకుంటే మీకున్న ఇంటిగ్రిటి కూడా దెబ్బతింటుంది రాజు గారూ, ఆలోచన చేసుకోండి.

MR.SPERAKER: O.K. .... Raju garu, please.........

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, అసలు ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేయాల్సినవన్నింటినీ చేసింది. మీరింకా సమయం ఇస్తే డీటైల్డ్‌గా చెబుతాను.

పోలవరం ప్రాజెక్టు నేషనల్ ప్రాజెక్టు అయినప్పటికి కూడా నేషనల్ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వం డిక్లేర్ చేసినప్పుడు కేంద్ర ప్రభుత్వ నిధులు 90% వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం 10% ఇవ్వవల్సి ఉంటుంది. కానీ, ఆంధ్ర రాష్ట్రం మీద కేంద్రానికి ఉన్న ప్రత్యేక ప్రేమతో, ఆప్యాయతతో నూటికి నూరు శాతం ప్రతి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తోంది. ప్రతి ఒక్క రూపాయి కూడా...........

చెప్పమనండి, అధ్యక్షా, మంత్రి వర్యులు కూడా ఇక్కడే ఉన్నారు. చెప్పమనండి. ప్రతి ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే. "సొమ్ము ఒకడిది సోకు ఒకడిది" అని చెప్పడంలో ఇది గొప్ప example. కావాలంటే మంత్రి గారిని చెప్పమనండి?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్ : మీరూ .... ఇట్లాగే వాళ్లకు అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు నన్ను. Yes, మాట్లాడండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం):అధ్యక్షా, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రాష్ట్ర విభజన సమయంలో పూర్తి వ్యయం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని ఈ దేశ అత్యున్నతమైన పార్లమెంట్ చట్టం చేసిందని చెప్పి తెలియజేస్తున్నాను. మీ దయాదాక్షిణ్యాల మీద కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీద మేం ఆధారపడిలేము. చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. 100% పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలి, అన్ని అనుమతులు సంపాదించాలి అని నీతి అయోగ్ చాలా స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా చేయగలదని, చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న నమ్మకంతో, రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న నమ్మకంతో ఇవాళ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టును

అప్పుజెప్పితే 64.83% ఈనాటికి పనులు పూర్తి చేస్తే, గత జూన్ మాసం నుంచి Detailed Project Report ఆమోదం తెలుపకుండా, 350 కిలోల కాగితాలు, వాళ్లు అడిగిన ప్రతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కానీ, ప్రక్క రాష్ట్రానికేమో ఆఘమేఘాల మీద అనుమతులు, శాంక్షన్స్ కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. ప్రధానమంత్రి కార్యాలయం శాంక్షన్స్ ప్రక్క రాష్ట్రానికి ఇస్తోంది. ఇవాళ సెంట్రల్ వాటర్ కమీషన్ చుట్టూ మా అధికారులు తిరుగుతున్నారు. మీరు స్నేహం చేసిన జగన్మోహన్ రెడ్డి గారు హైకోర్టులో కేసులు వేయిస్తున్నారు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నందు కేసులు వేయిస్తున్నాడు. ఏ విధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలి, పోలవరం పునాదులు లేవాలి, ఏమండి, ఈ దేశ ప్రధానికి వచ్చే తీరిక లేదు.

అధ్యక్షా, సర్దార్ నర్మదా ప్రాజెక్టు విషయంలోనైతే ప్రధానమంత్రి గారు వందల సార్లు పర్యవేక్షణకు వెళ్లారు. కానీ, జాతీయ ప్రాజెక్టు అయినటువంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చూసే తీరిక ప్రధానమంత్రి గారికి లేదు. స్వయంగా శ్రీ నితిన్ గడ్కరీ గారు రాష్ట్ర పర్యటన నిమిత్తం రెండు సార్లు ప్రాజెక్టు నిర్మాణాన్ని పర్యవేక్షించి, రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పీడ్‌గా ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేస్తోందని చెప్పి వెళ్లితే కూడా పెండింగ్‌లో ఉన్న మా Detailed Project Report కు ఆమోదం తెలుపరు.

అధ్యక్షా, 2014లో జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం గౌరవ ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రమాణస్వీకారం చేయకుండా ఆరోజున వారు కేంద్ర ప్రభుత్వంలోని పెద్దల వద్దకు వెళ్లి ముఖ్యంగా ఆనాటి కేంద్ర మంత్రులైన శ్రీ వెంకయ్య నాయుడు గారిని గానీ, శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారిని గానీ కలవడం జరిగింది. పార్లమెంట్ సభ్యులందరినీ కలుపుకుని వెళ్లి చెప్పడం జరిగింది. ఏమిటంటే, నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలంటే, ఆ ఏడు ముంపు మండలాలను మా ఆంధ్రరాష్ట్ర భూభాగంలో కలిపితే తప్ప నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని నేను చెబుతున్నాను.

(ఆ సందర్భంలో సభలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆరోజున ఆర్డినెన్స్ తెప్పించి, బిల్లు తయారు చేయించిన కారణంగానే ఇవాళ పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరుగెత్తిస్తూ ఉంటే, ఆరు నెలల పాటు పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వకుండా కేంద్రం వ్యవహరిస్తోంది.

అధ్యక్షా, జర్మనీ నుంచి సాంకేతిక నిపుణులు వచ్చారు. జర్మనీ దేశం నుంచి కంపెనీలు నిర్మాణ పనుల్లో ఉంటూ నిరంతరం ప్రాజెక్టు నిర్మాణ పనులు నిర్వహింపబడుతున్నాయి. అదే విధంగా ఇతర దేశాల నుంచి కంపెనీలు వచ్చినాయి. దేశ, విదేశాల్లో నుంచి కంపెనీలు వచ్చి పనిచేయడం జరుగుతోంది. మీరు బిల్లులు చెల్లించకుండా, ఇబ్బందులు పెడుతూ, Detailed Project Report, Revised Cost Estimate కు కేంద్రం ఆమోదం తెలుపకుండా అనేక ఇబ్బందులు పెడుతుంటే, ఇవాళ ఈ ఆర్థిక

ఇబ్బందుల్లో కూడా ప్రాజెక్టు నిర్మాణానికి గానూ రూ. 3,818.00 కోట్లు గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర బడ్జెట్ నుంచి మాకు సపోర్ట్ చేస్తూ, బిల్లులు చెల్లిస్తూ, ప్రాజెక్టు పనులను పరుగెత్తిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆరు లక్షల మంది రైతులు స్వయంగా పోలవరం వెళ్లి ప్రాజెక్టు పనులను తిలకిస్తున్నారు. మీరు కూడా పది వేల మంది రైతులను పోలవరం తీసుకువెళ్లి ప్రాజెక్టు పనులను తిలకించడం జరిగింది. అదే విధంగా అక్కడ క్షేత్ర స్థాయిలో జరుగుతోన్న పని తీరుకు గానూ మమ్మల్నందరిని కూడా ఆశీర్వదించి, త్వరగా ప్రాజెక్టు పనులను పూర్తిచేయమని తమరు చెప్పారు. కానీ, ఇవాళ కేంద్రం చెల్లించాల్సిన బిల్లులు ఇవ్వకుండా Revised Cost Estimate కు ఆమోదం తెలుపకుండా ఎందుకు జాప్యం చేస్తోంది? ఎందుకు బి.జె.పి. సభ్యులు అటువంటి ప్రగల్భాలు పలుకుతున్నారు.

శ్రీ వి.జోగేశ్వరరావు: సిగ్గు, సిగ్గు ....

మిస్టర్ స్పీకర్: ఓ.కె. ....

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: ప్రగల్భాలు కాదు అధ్యక్షా. వాస్తవాలే చెబుతున్నాం. ప్రగల్భాలేమిటి? ప్రగల్భాలు చెప్పిందే మీరు? పబ్లిసిటి కావల్సింది మీకు. మాకు కావల్సింది ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి తప్ప వేరేదేమి కాదు.

10.40 AM

అధ్యక్షా, మీరు ఒక్కసారి చూస్తే అధ్యక్షా హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్ పెట్టింది ఎవరు అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పెట్టింది. కేంద్రప్రభుత్వం భారతదేశంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ కూడా ఇల్లు ఉండాలని చెప్పిన ఘనత కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ గారిదే అధ్యక్షా. ప్రతి ఇంటికీ రూ.1.50 లక్షలు ఇస్తుంది. అలాగే మన ఆంధ్రరాష్ట్ర ఘనత కూడా చాలా ఎక్కువగా ఉంది. సుమారు 7.50 లక్షల ఇళ్ల గురించి డీపీఆర్స్ పంపించి అక్కడ నుండి అనుమతులు పొందిన ఘనత కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానిదే. ఆంధ్రరాష్ట్రంలో ఉన్న మంత్రివర్యులది కూడా. అలాగే ముఖ్యమంత్రివర్యులది కూడా. అలాగే అధ్యక్షా, అందుకు కావాల్సిన మొత్తాలు కూడా రావడం జరిగింది. ఆంధ్రరాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం జరుగుతోంది, ఇళ్ల నిర్మాణం జరిగితే దాంట్లో కేంద్ర ప్రభుత్వం లక్షన్నర రూపాయలతోపాటుగా రాష్ట్రప్రభుత్వం కూడా లక్షన్నర రూపాయలు ఇస్తుంది అధ్యక్షా, టోటల్ సబ్సిడీ రూ.3.00 లక్షలు. సబ్సిడీ మూడు లక్షలు ఇచ్చినప్పుడు మనం 300ఎస్ఎఫ్‌టీతో ఇల్లు కట్టినప్పుడు ఆ రూ.3.00 లక్షలు కాకుండా ప్రతీ నెల మళ్లీ అదనంగా మనవాళ్లు రూ.2,500/-లు కట్టవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, దీనిని కూడా కొంత తగ్గించవలసిన అవసరం ఉందని తమద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధితోపాటు ఇక్కడ... అధ్యక్షా, అసలు అభివృద్ధి అనేది ఎక్కడ నుండి వస్తుంది ? రోడ్స్ ఉంటేనే కాని అభివృద్ధి రాదు. రోడ్స్ ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుంది.

(ఈ సందర్భంలో డబ్బులు.. అంటూ అధికారపక్ష సభ్యులచే కామెంట్స్)

డబ్బులు మీరు ఇవ్వవలసిన అవసరం లేదు, కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తుంది. గౌరవ మంత్రి వర్యులు కూడా ఇది వరకు చెప్పారు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావుచే కామెంట్స్)

మీకు సబ్జెక్ట్ ఉంటే మీరు మాట్లాడండి... ఊరక ఎందుకు గొడవ, ఎందుకండీ..

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. ప్లీజ్..

SRI P.VISHNU KUMAR RAJU: I will request the Hon'ble Speaker Sir to kindly give him an opportunity to speak.

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : మీ మూలంగా ఆఖరకు మైకులు పెట్టుకునే పరిస్థితి నాకు కలుగజేస్తున్నారు. (ఈ సందర్భంలో ఇయర్ ఫోన్స్ ధరించారు.) ఇయర్ ఫోన్స్ పెట్టుకునేటట్లు చేస్తున్నారు అధ్యక్షా,

(ఈ సందర్భంలో కొందరు అధికారపక్ష సభ్యులచే అంతరాయం కాగా, సభ్యులు శ్రీ జి.బుచ్చయ్య చౌదరి తమ స్థానం నుండి లేచారు. బీసీ సంక్షేమ, రవాణా, చేనేత జౌళీ శాఖ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు తమ స్థానం నుండి లేచారు.)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు చెవులు మూసుకోండి అన్నారు.)

శ్రీ పి. విష్ణుకుమార్‌రాజు : మేము చెవులు మూసుకుంటే మీరు నోరువిప్పి మాట్లాడుతుంటారు బురద చల్లడం తప్ప.. మీరు.. అంతకంటే ఏమి చేతకాదు.

అధ్యక్షా, రోడ్లు నిర్మిస్తేనే కాని అభివృద్ధి జరుగదు. మనరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రహదారులు ఉండాలి, నీరు ఉండాలి. ఇందాక పోలవరం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం ఘనత అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. కేంద్ర ప్రభుత్వం రోడ్లు ఇస్తుంది. అధ్యక్షా నేను ఇదంతా చెప్పిన తరువాత వీరందరి మనసంతా కూడా క్షోభిస్తుంది. ఎందుచేతంటే అసలు జాతీయ రహదారులు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే నెల 2014 వరకు చూసినట్లైతే కేవలం 4,193 కిలో మీటర్లు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి వరకు 4,193 కిలో మీటర్లు వస్తే అధ్యక్షా, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నితిన్‌గడ్కరి గారి ఆధ్వర్యంలో దానిని 7246 కిలోమీటర్లకు పెంచడం జరిగింది.

(ఈ సందర్భంలో బీఓటీ అంటూ అధికారపక్ష సభ్యులచే కామెంట్స్)

మీరు బీఓటీ అనండి, ఇంకొకటి టీఓటీ అనండి, టీడీపీ అనండి, దానితో సంబంధం లేదు అధ్యక్షా. మనం దానిని అభివృద్ధిగా చూడాలా లేకపోతే మీరేమన్నా సొంత డబ్బులు పెడుతున్నారా మీరేమి తెలుగుదేశం పార్టీ నుండి పెట్టడం లేదే.. అటువంటిది ఊరికే కామెంట్స్ చేయడం తప్ప వీరికి వేరేది ఏమి లేదు అధ్యక్షా. అభివృద్ధిని చూసి కూడా ఓర్చుకోలేనటువంటి పరిస్థితి ఏర్పడటం అనేది చాలా దారుణాతి దారుణం అధ్యక్షా. తమరికి తెలుసు 7246 కిలోమీటర్లు అంటే టోటల్‌గా 3053 కిలోమీటర్లు ఈ నాలుగున్నర సంవత్సరాల్లో పెంచడం జరుగుతుంది. అంటే చిన్న విషయం కాదు అధ్యక్షా. ప్రపంచంలోనే ఇంత స్పీడుగా ఏ రాష్ట్రానికి చేయనటువంటి పరిస్థితి ఆంధ్రరాష్ట్రానికి చేస్తుంటే అది కూడా అన్యాయమా అధ్యక్షా. బీజేపీ అన్యాయం చేసేసింది, మోసం చేసింది అని చెప్పడంలో చాలా అన్యాయం ఉంది అధ్యక్షా. ఆంధ్రరాష్ట్రానికి జాతీయ రహదారుల అభివృద్ధి గురించి ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఖర్చు చేస్తుంది.

(అధికారపక్ష సభ్యులచే కామెంట్స్)

మీకు కనిపించవు, డీపీఆర్స్ చూడరు, ఏమీ చూడరు, ఏమీ కనపడుతుంది, అధ్యక్షా, ఎంతసేపు ఓట్లు గురించే తప్ప సబ్జెక్ట్ లేకుండా వెళితే మీకేమి కనపడదు అధ్యక్షా, భారత్ మాల ప్రాజెక్టు చూస్తే అధ్యక్షా 2520 కిలోమీటర్లతో రోడ్లు రూ.44కోట్ల రూపాయలు ఇంకా అదనంగా ఖర్చు చేయడానికి యోచిస్తున్నారు. అంతే కాకుండా ఇందులో కూడా సబ్‌హెడ్స్ చాలా ఉన్నాయి. రూ.2500కోట్లు తరువాత ఆర్వోబీస్ గురించి అప్రూవ్ చేసింది రూ.2500కోట్లు. ఇవన్నీ చెబితే ఇక్కడే కంగారుపడి పోతారేమో మన సభ్యులు అనేది నాకు భయం వేస్తుంది అధ్యక్షా. 2014లో 22 ప్రాజెక్టులు చూస్తే, దాని లెన్త్ 1201 కిలో మీటరు. రూ.7112 కోట్ల రూపాయలతో ఈ పనులు పూర్తి చేయడానికి

అవుతుంది. అధ్యక్షా, మే 2014 వరకు వంద వర్కులు రూ.27609 కోట్లు దానిని ఇప్పుడు రూ.2941 కిలోమీటర్లుకు ఇప్పటికే అవార్డ్ చేయడం కూడా జరిగిపోయింది. అధ్యక్షా వెరీవెరీ ఇంపార్టెంట్ ఏమిటంటే అమరావతి అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే.

(అధికారపక్ష సభ్యులచే కామెంట్స్)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : బురద జల్లడమే కాదు, వినే ఓపిక ఉండాలి అధ్యక్షా, అమరావతి – అనంతపూరం ఎక్స్‌ప్రెస్ హైవే దీనిని కూడా ఈ రహదారి కడప, నంద్యాల మీదుగా వెళుతుంది. రూ.20కోట్ల రూపాయలతో 502 కిలోమీటర్లు

(ఇరవై వేల కోట్లా... అంటూ అధికారపక్ష సభ్యులచే కామెంట్స్)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. (బెల్)

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : ఏమి మాట్లాడుతున్నారు అధ్యక్షా, వారికి తెలియదు అధ్యక్షా, తెలియని వారు సభల్లో ఉంటే ఏమి చేస్తాము అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. బ్రీఫ్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అంటే వింటానికి ఆశ్చర్యంగా ఉండే పరిస్థితి ఈ రాష్ట్రంలో తయారు చేస్తుంటే ఈ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఇస్తుంటే అసలు ఏమి మాట్లాడుతున్నావు అంటూ మాట్లాడుతున్నారు అధ్యక్షా. అలాగే రూ.18700 కోట్ల రూపాయలతో 189 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రాజెక్టు తయారు అవుతుంది. అలాగే ఓఆర్ఆర్ ప్రాజెక్టు గురించి ఇంకా రకరకాలైన ప్రాజెక్టులు ఎక్కడ వీలైతే అక్కడ రోడ్స్ కానీ అన్నీ ఇక్కడ చేయడం జరుగుతుంది. అధ్యక్షా ఇదొక్కటే కాకుండా మదనపల్లి – పీలేరు సెక్షన్‌లో ఎందుకంటే ఇక్కడ సభ్యులు చాలామంది ఉన్నారు. వాళ్లు కూడా కేంద్రం ఏమి చేస్తుందో తెలపవలసిన అవసరం ఉంది. మదనపల్లి – పీలేరు సెక్షన్‌లో సుమారు 54.86కిలోమీటర్లు దానికి కూడా మళ్లీ డీపీఆర్ ప్రోగ్రెస్‌లో ఉంది అధ్యక్షా. పీలేరు – చెర్లోపల్లి సెక్షన్‌లో సుమారు 50 కిలోమీటర్లు అంటే సుమారు ఒక్కొక్క కిలో మీటరుకు కూడా కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరుగుతుంది. రేణిగుంటా టు కేరళలోని పాయ్యా సెక్షన్ వరకు 55 కిలోమీటర్లు. అధ్యక్షా ఇంకా కచ్చితంగా చూస్తే మొత్తం 247 కిలోమీటర్లు జాతీయ రహదారుల ఏర్పాటు

చేయడం గురించి డీపీఆర్స్ ప్రోసెస్‌లో ఉన్నాయి. ఇదొకటే కాకుండా మైదుకూరు బద్వేల్ సెక్షన్‌లో కూడా 41 కిలో మీటర్లు. (బెల్)

MR.SPEAKER: Raju garu, Please listen to me. Micro Details లోకి పోతే.. it will be delayed. You have already taken lot of time. Brief గా చెప్పండి మీరు.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు : అధ్యక్షా, ఎట్లాగు అధ్యక్షా, వారికి తెలియదు మనం చెప్పాల్సిన అవసరం ఉంది. దయచేసి నాకు కొంచెం సమయం ఇవ్వండి అధ్యక్షా, అయిదు నిమిషాల్లో ముగిస్తాను.

MR.SPEAKER: Yes, please conclude within five minutes.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : స్మాల్ సబ్మిషన్ అధ్యక్షా,

MR.SPEAKER: No, you only ask for five minutes. Please conclude five minutes.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులచే అంతరాయం. ప్రభుత్వ విప్ శ్రీ కూన రవికుమార్ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా అన్నారు.)

MR.SPEAKER: Please...

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : ఇది ఒక్కటే కాదు అధ్యక్షా వాటర్ గురించి వస్తున్నా అధ్యక్షా, National Water Way 4. కనుక వస్తే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు అధ్యక్షా.

10.50 AM

ఈ గోదావరి నది భద్రాచలం టు రాజమండ్రి వరకు 171 కిలోమీటర్లు, కృష్ణా రివర్ వజీరాబాద్ నుంచి విజయవాడ, కాకినాడ కెనాల్ కాకినాడ నుంచి రాజమండ్రి అదొక 50 కిలోమీటర్లు, ఏలూరు కెనాల్ రాజమండ్రి టు విజయవాడ, విజయవాడ టు పెదగంజాం 113 కిలోమీటర్లు. మొత్తం ఇవన్నీ చూస్తే ఆంధ్ర రాష్ట్రానికి సుమారు 1078 కిలోమీటర్లు inter linking of rivers కింద వస్తుంది.

(ఈ సమయంలో అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ అన్నీ సత్యదూరం అయిన మాటలే అని, ఎంత అమౌంట్ ఇచ్చారని అన్నారు.)

టోటల్ డబ్బు అంతా కేంద్రప్రభుత్వమే ఇస్తుంది, మీరేమీ ఇవ్వాల్సిన పని లేదు. కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.

(ఈ సమయంలో అధికార పార్టీ సభ్యులు ఎంత ఇచ్చింది అని అన్నారు.)

ఇవి ఒక్కటే కాకుండా ఆంధ్ర రాష్ట్రానికి ఏది కావాలంటే అది చేయటానికి కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంత చేస్తున్నప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేదూ అని రోజూ ఊదిందే బాకా ఊదుతూనే ఉన్నారు. రోజూ ఊదటమే ఇంకా వేరేదేమీ లేదు. ఏదో అన్యాయం చేసేసింది, ఏమి అన్యాయం చేసింది? ఒకటి, రైల్వే జోన్ మాత్రం కావాలని చెప్పి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు, అట్లాగే నార్త్ కోస్తల్ ఆంధ్రా ప్రజలు కూడా ఎంతో కాలం నుంచి విశాఖపట్నం హెడ్‌క్వార్టర్‌లో రైల్వే జోన్ కావాలని ఒక డిమాండ్ ఉంది. నేను కూడా విశాఖపట్నం నుంచే వస్తున్నాను కాబట్టి నాదీ కూడా ఆ డిమాండే అధ్యక్షా. రైల్వే జోన్ ఎట్టి పరిస్థితిలోనూ రావాలనేది డిమాండ్ ఉంది. తప్పనిసరిగా కేంద్రప్రభుత్వం ఇవ్వాల్సిన అవసరం ఉంది, ఇస్తుంది అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

(ఈ సమయంలో అధికార పార్టీ సభ్యులు ఎప్పుడు ఇస్తారు అని అన్నారు.)

ఇప్పుడు ఇస్తుంది అని అంటే ఎప్పుడు ఇస్తారు అని అంటున్నారు. మా మంత్రివర్యులు, మాజీ మంత్రివర్యులు మాణిక్యాలరావుగారు తాడేపల్లి గూడెం నుంచి వచ్చారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు సుమారు 50 హామీలు ఇచ్చారు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

50 హామీలు, వాటికి ముఖ్యమంత్రిగారి హామీల నంబర్స్ కూడా ఉన్నాయి. కానీ ఏ హామీలు నెరవేర్చలేనటువంటి పరిస్థితిల్లో పాపం మా మాణిక్యాలరావుగారు "హంగర్ స్ట్రైక్" చేయవలసిన పని ఏర్పడింది. హంగర్ స్ట్రైక్.. హంగర్ స్ట్రైక్ వచ్చి ఆయన చిక్కిపోయారు. ఈమధ్య అన్నింటిలోనూ కుట్ర జరుగుతోంది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, దయచేసి వినండి. అన్నిటిలో కుట్ర. ఆఖరికి టీవీ వాళ్లు కూడా నన్ను పెద్ద లావుగా చూపించి ఏదో ఒక భూతంలా చూపిస్తున్నారు. అది కూడా కుట్ర చేస్తున్నారు. దయచేసి కొంచెం సన్నంగా చూపించమని చెప్పండి అధ్యక్షా. మనం సింప్లిఫై చేసేద్దాం, కంక్లూజన్ ఆఫ్

టైం అయిపోతుంది కాబట్టి. మనకు రావలసింది పోర్టు, ఆ పోర్టుకు ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ ఇవ్వమని చెప్పి కేంద్రప్రభుత్వం లెటర్ ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకూ ఇవ్వలేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ కడప స్టీల్ ప్లాంట్ ఏమయింది అని అన్నారు.)

కడప స్టీల్ ప్లాంట్ అండర్ ప్రాసెస్‌లో ఉంది. అది కూడా వస్తుంది. దానికీ సమస్య లేదు. రైల్వే జోన్ వస్తుంది. దానికీ సమస్య లేదు. ఇంకా ఏమి చేయలేదు? అధ్యక్షా, చట్టంలో లేనటువంటివి కూడా, చట్టంలో లేకుండా ఉన్నటివంటివి కూడా ఇవన్నీ వీళ్లకు చెబితే అధ్యక్షా, అసలు మైండ్... చాలా చాలా ఇబ్బందులు పడిపోతారు. అసలు ఏమి చేయాలో తెలియనటువంటి పరిస్థితి వచ్చేస్తుంది. చట్టంలో లేనివి కూడా కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి చేసింది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ దుగరాజపట్నం ఏమయింది అని, ప్రభుత్వ విప్ శ్రీ కూన రవికుమార్ గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ అని అన్నారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, చట్టంలో లేని ఇనిస్టిట్యూట్స్ కూడా, ఎన్నో ఇనిస్టిట్యూట్స్, ఎన్నో సంస్థలు కూడా మన ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చినప్పుడు కనీసం థాంక్స్ అనేది కూడా ఉండదు. మనకు ఏంటంటే పొలిటికల్‌గా మీరు డీవియేషన్స్ తీసుకొని, యు టర్న్ తీసుకున్న మూలాన,

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ యు టర్న్ కాదు, రైట్ టర్న్ అని అన్నారు)

ఎక్కడైతే మనం చెబితే, వీళ్లూ వీళ్లూ ఏకమైపోయారు అని మన అపోజిషన్ పార్టీ వాళ్లు అంటారు అని భయపడి ఆఖరికి థాంక్స్ కూడా చెప్పలేనటువంటి పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉందంటే ఇంకా అంతకంటే మనం చెప్పగలిగిందేముంటుంది అధ్యక్షా.

అధ్యక్షా, ఒక్కటి మాత్రం గ్యారంటీగా చెబుతున్నాం. ఆంధ్ర రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఎక్కడా కూడా అన్యాయం చేయలేదు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ షేమ్ షేమ్ అని అన్నారు.)

ఎక్కడ వీలైతే అక్కడ సహాయం చేయటానికే ఉన్నాం. ఒక ఉదాహరణ చెప్పాలంటే.. మంత్రివర్యులుగా ఉన్న శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రులుగారు ఒకసారి దిల్లీకి వెళ్దాం రమ్మని చెప్పడం

జరిగింది. నేను కూడా వారితోపాటు వెళ్లాను. దేనిగురించి అంటే ఎంతోకొంత, ఈ ఫైనాన్షియల్ ఇయర్ ఎండింగ్‌లో ఉంది కదా మనం కేంద్రప్రభుత్వాన్ని ఏదో డబ్బులు అడగటానికి నేను, అయ్యన్నపాత్రులుగారు వెళ్లాం. వెళ్లినప్పుడు కేంద్రప్రభుత్వంలో మంత్రిత్వశాఖలో ఉన్న మంత్రులు ఎంత వీలైతే అంత ఇవ్వండీ అని అంటే, కొన్ని వందల కోట్లు రూపాయలు వెంటనే శాంక్షన్ చేయడం జరిగింది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎంత ఇచ్చారు అని అన్నారు)

(ఈ సందర్భంలో సభా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు సభలోకి వచ్చారు)

అదీ అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పైన కేంద్రప్రభుత్వానికి ఉన్న అభిమానం, ఆదరణ. దీన్ని కూడా వక్రీకరించి మాట్లాడటం అనేది కరెక్ట్ కాదు. కేంద్రప్రభుత్వం ఏదైనా మంచి పని చేసినప్పుడు తప్పనిసరిగా అభినందించాల్సిన అవసరం ఉంది. అట్లాగే ఒకవేళ మనకు రావలసినవి ఏవైనా ఉంటే మనం తెచ్చుకోవలసిన అవసరం కూడా ఉంది.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ కేంద్రం ఏమి ఇచ్చిందో మీకు తెలియదా అని అన్నారు)

అధ్యక్షా, politics are different from development. Bharatiya Janata Party believes in development but not in politics. కానీ దురదృష్టం కొలది ఏమీ అన్యాయం చేయనప్పటికీ కూడా మాపైన మాత్రం బ్రహ్మాండంగా బురద జల్లడంలో ప్రభుత్వం బ్రహ్మాండంగా చేసింది. ఎక్కడ చూసినా దీక్షలు, ఇవాళ బ్లాక్ డే అని చెప్పి నల్ల డ్రెస్‌లు వేసుకొని ఏదో అన్యాయం చేసేశారని చెప్పి చేయటమనేది న్యాయం కాదు.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎస్, అన్యాయం చేశారు అని అన్నారు)

ఇది సరైన విధానం కాదు అని చెప్పి మీద్వారా తెలియజేసుకుంటూ, ఇంకొక్క ఫైనల్ కంక్లూజన్.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎస్, అన్యాయం చేశారు అని అన్నారు)

MR. SPEAKER: Please..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు కాబట్టి, వారు కూడా వినాలనే ఉద్దేశంతో నేను చెబుతున్నాను. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి గురించి భారతీయ జనతా పార్టీ

తప్పనిసరిగా కట్టుబడి ఉంటుంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఇప్పుడు రూ.350కోట్లు ఇవ్వలేదని ఉదాహరణ చెబుతున్నారు. మీరు టెక్నికల్‌గా అన్నీ ఇచ్చి ఉండి ఉంటే, ముఖ్యమంత్రిగారిని నన్ను పంపమనండి, నేను వెళ్లి తీసుకొస్తాను. I will take that responsibility of getting Rs.350 crores, because.. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికే మేము ఉన్నాము తప్ప రాజకీయాలకోసం మాత్రం కాదు అని చెప్పి మీద్వారా అందరికీ తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Yes, Leader of the House.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, రెండే నిమిషాలు.

MR.SPEAKER: Two Minutes అయిపోయింది..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, చట్టంలో లేనటువంటివి కూడా మనకు ఇచ్చినవి National Academy of Customs & Excise Narcotic అదెక్కడా చట్టంలో లేదే, అయినప్పటికీ ఇవ్వడం జరిగింది కదా, అట్లాగే NIOT నెల్లూరుకు వచ్చింది, అది చట్టంలో లేదు. అదికాకుండా NCERT, Regional Institute of Education, అవన్నీ కూడా చట్టంలో లేవు కదా. MSME Technology Centre ఒకటి ఇవ్వడం జరిగింది. కామధేను బ్రీడింగ్ సెంటర్ ఒకటి ఇవ్వడం జరిగింది, National Institute of Plastic Engineering & Technology కూడా ఇవ్వడం జరిగింది, School of Planning & Architecture ఇవ్వటం జరిగింది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు మాట్లాడుతూ ఎవరి కోసం ఇస్తారు అని అన్నారు)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కాల్వ శ్రీనివాసులు అభ్యంతరం తెలిపారు)

శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం): (సభలో ఉన్న బిజెపి సభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాలరావు మరియు శ్రీ పి. విష్ణుకుమార్‌రాజు గారులనుద్దేశించి ఆగ్రహంతో, ఆవేదనతో మాట్లాడుతూ) మీరు సిగ్గుపడటం లేదు.. మీకు సిగ్గూ కూడా లేకుండా ఈ రాష్ట్రంలో మాట్లాడుతున్నారు. ఎవరి కోసం ఇస్తారయ్యా? కొత్త రాష్ట్రంలో అన్నీ ఇవ్వాలి. ఎవరికోసం ఇస్తారు. హైదరాబాదులో ఎన్ని ఉన్నాయి? చెన్నైలో ఎన్ని ఉన్నాయి, బెంగళూరులో ఎన్ని ఉన్నాయి, ఢిల్లీలో ఎన్ని ఉన్నాయి, ఎవరబ్బ సొమ్ము ఇది? ఏమి మీరు తమాషాలు ఆడుతున్నారా?

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

వినేవాళ్లు ఉంటే మీ ఇష్ట ప్రకారం మాట్లాడతారా? ఏమనుకొంటున్నారు? మామూలుగా కామన్‌మేన్‌కు ఉండే ఇంట్రెస్ట్ మీకు లేదు. మీరు ప్రజా ప్రతినిధులుగా ఉండేందుకు అర్హత లేదు మీకు. నేను చెబుతున్నాను.

(ఈ సమయంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

రక్తం పొంగిపోతోంది. ఈ రాష్ట్రంలో మీరు ఊడిగం చేస్తారా? ఎవరికి ఊడిగం చేస్తారు? అడిగేవాళ్లు లేరు అని మీ ఇష్ట ప్రకారం... ఏం చేస్తారయ్యా మమ్మల్ని? జైలులో పెడతారా మీరు? తమాషాలు ఆడుతున్నారు మీ ఇష్ట ప్రకారం.

MR.SPEAKER: Ok, please restrain..

శ్రీ నారా చంద్రబాబునాయుడుః కాదండీ, ఆవేదన ఉండదా అండీ. కామధేను బ్రీడింగ్ సెంటర్ ఇచ్చారంట. ఏంటండీ మీరు ఇచ్చేది? తమిళనాడులో ఎన్ని ఇచ్చారయ్యా? గుజరాత్‌కి ఎన్ని ఇచ్చారయ్యా, కంపార్ చెయ్యి.

MR.SPEAKER: Please.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ఒక కొత్త రాష్ట్రం వస్తే సపోర్ట్ చేసేది పోయి సిగ్గు వదిలిపెట్టి మీరు మాట్లాడుతూ ఉంటే మేము వింటూ కూర్చోవాలి, రోషం లేదు మాకు. వీళ్లకు రోషం ఉంటే మాట్లాడాలి. మొన్న కాకినాడకు వెళ్లాను.

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాలరావుగారు మాట్లాడుతూ అబ్జెక్షన్ సర్ అని అన్నారు)

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ కూడా తమ స్థానాల నుండి నిలబడి బిజెపి సభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాలరావుగారిపై అభ్యంతరం తెలియజేశారు)

MR. SPEAKER: Please..

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ఏమి అబ్జెక్షన్ నీది? ఏమి అబ్జెక్షన్ చేస్తావు ఇక్కడ? పోయి deny చెయ్యి, You are unfit for MLA. You are unfit for MLA.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ కూడా తమ స్థానాల వద్ద నిలబడి బిజెపి సభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాలరావుగారిపై అభ్యంతరం తెలియజేశారు)

MR. SPEAKER: Please..

శ్రీ నారా చంద్రబాబునాయుడు: తమాషాగా ఉంది. నీ అబ్జెక్షన్ ఎవరికి కావాలి ఇక్కడ? డెఫినీట్‌గా చెబుతున్నాను. న్యాయం జరిగే వరకూ వదిలిపెట్టను. మిమ్మల్ని తిరగనీయం. వినేవాళ్లు ఉంటే చెవుల్లో పూలు పెడతారండీ వీళ్లు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ తమ స్థానాల వద్ద నిలబడి అభ్యంతరం తెలియజేస్తున్న సభ్యులనుద్దేశించి)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు ఏదో చెప్పబోతుండగా)

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక మహిళ. ఒక మహిళ మాట్లాడింది వినాలి. విష్ణుకుమార్‌రాజు గారూ మీరు వినండి. విన్నాక మీరు వెళ్లండి. రాజు గారూ నేను చెప్పింది విన్నాక మీరు వెళ్లండి. ఒక మాట చెప్పే దాక మీరు వినండి. విన్న తర్వాత వెళ్లండి.

11.00 AM

MR.SPEAKER: Please maintain restraint, please be patient.

(లేచినిలబడ్డ సభ్యులు వారి స్థానాల్లో కూర్చున్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మొన్న నేను కాకినాడకు వెళ్లినపుడు నడవలేని స్థితిలో ఉన్న ఒకావిడ, డీఈఓగా పనిచేసిన ఉన్నిసాబేగం రిటైర్డ్ అయ్యింది, వేరే వాళ్లను అడిగి ఆ సమావేశంలో నా దగ్గరకు వచ్చి ఇది ఆర్టికల్ (పేపర్‌ను చదువుతూ) 'ఆంధ్రప్రజలకు పౌరుషం లేదా, తెలుగువారిని కించపరుస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పి చంద్రబాబుకు అండగా నిలబడుతాం' అంటు జన్మభూమిలో స్ఫూర్తిదాయకంగా వచ్చి నాకు వయస్సు లేదు ఉషారుగా ఎదురుకొనలేకపోతున్నాను కానీ నేను సంపాదించుకొనే పింఛన్ డబ్బులు, మీరు కష్టపడడానికి అండగా ఉండాలని రూ.50,000 ఆవిడకు వచ్చే పింఛన్ రాజధానికి విరాళంగా ఇచ్చింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఆవిడ కోటీశ్వరాలు కాదు. అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేసే ఆవిడ కూతురు జీతం రూ.10,500 కలిపి రూ.60,500 ఇచ్చింది. ఒక మామూలు మహిళ, ముసలావిడ ఇచ్చి, ఆవిడ మాట్లాడిన మాటలు ఆంధ్రప్రజలకు పౌరుషం లేదా అని అంటూ ఉంటే నీవు (బీజేపి శాసనపక్షనేత శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) వారిని (కేంద్రప్రభుత్వాన్ని) పొగుడుతూ కూర్చుంటే ఇక నేను ఏమి చెప్పాలి, కామన్‌మ్యాన్‌కు ఉండే బాధ, ఆవేదన, పౌరుషం, ఆ పౌరుషం ఈ గడ్డమీద పుట్టిన ప్రతిఒక్కరికీ ఉండి తీరాలి.

(సభ్యులు బల్లలు చరుస్తూ షేం... షేం... షేం... అని అన్నారు)

రామగిరి మండలంలోని శ్రీహరిపురం గ్రామానికి చెందిన ముత్యాలమ్మ, (పేపర్‌ను చదువుతూ) చంద్రన్న నీవు పడుతున్న కష్టాన్ని చూడలేక ప్రతినెలా వచ్చే పింఛన్‌లో కొంతమొత్తాన్ని జమచేసి రాజధాని నిర్మాణానికి నావంతు సహాయంగా రూ.50,000 ఇస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మళ్లీ నీవే ముఖ్యమంత్రి కావాలి అని చెప్పింది. ఒక మామూలు మహిళకు ఉండే పరిజ్ఞానం, కమిట్‌మెంట్ ప్రజాప్రతినిధులకు లేదా! అని అడుగుతున్నాను. ఇవన్నీ ఎందుకండీ వచ్చాయి. కేంద్ర వివక్ష చూపించి ఇవ్వడం లేదనే బాధతోనే కదా వీరందరూ ఆవేదన పొందారు. లేకపోతే ఆ స్ఫూర్తి రాదు కుంకోపక్కన వైష్ణవి అనే 14 సంవత్సరాల అమ్మాయి, ఒక ప్రయివేటు వైద్యుడి కూతురు ఆ అమ్మాయి, సొంత రాష్ట్రమంటే ఎంతో అభిమానం, నిన్న ఆ అమ్మాయి అమరావతి స్థూపానికి లక్ష రూపాయలు ఇచ్చింది. కడప ఉక్కు ఫ్యాక్టరీకి లక్ష రూపాయలు ఇచ్చింది. పోలవరం మీరు కడుతున్నారు, అది పూర్తి అయితే రాబోయే సంవత్సరం ఒక ఎకరా భూమి 25 లక్షలు అవుతుంది మూడు ఎకరాల భూమి ఉంటే నాకు రెండు ఎకరాలు చాలా ఒక ఎకరా భూమి పోలవరానికి ఇచ్చేస్తానని చెప్పింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

హైకోర్టు భవనానికి లక్ష రూపాయలు ఇచ్చింది. పోలవరానికి లక్ష రూపాయలు ఇచ్చింది. మీరు (బీజేపీ సభ్యులను ఉద్దేశించి) నామీద ఎదురు దాడి చేస్తున్నారే, ఎదురుదాడి చేసే వాళ్లకు ఆలోచన ఉండాలి. మనం చేసిన తప్పు ఏమిటి? మీతో ఎందుకు డిఫర్ అయ్యాను? మీపై ఎందుకు పోరాడుతున్నాను?

స్వాతంత్ర్యం రాకమునుపు మనం ఎక్కడున్నాం? చెన్నైలో ఉన్నాం, అక్కడ నుంచి స్వాతంత్ర్యం వచ్చింది, మూడు సంవత్సరాలల్లో పొట్టి శ్రీరాములు గారు ప్రాణత్యాగం చేశారు. భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికారు. నేరుగా కర్నూలుకు వెళ్లాం. కర్నూల్లో ఎక్కడున్నాం, మూడేళ్లు టెంట్లు వేసుకొని ఉన్నాం. అక్కడనుంచి అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కావాలని, హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండూ కలవాలని, విశాలాంధ్ర రావాలని ఒక ప్రతిపాదన పెడితే విశాలాంధ్ర వచ్చింది, హైదరాబాదుకు వెళ్లాం. ఎన్ని సంవత్సరాలు, 60 సంవత్సరాలు ఉన్నాం. అందరం కష్టపడ్డాం, హైదరాబాదును అభివృద్ధి చేశాం. అభివృద్ధి చేసిన తరవాత ఏమైంది, ఈరోజు కట్టుబట్టలతో ఇక్కడకు వచ్చాం. చెన్నై నుంచి కర్నూలుకు వచ్చినపుడు ఐదు కోట్ల రూపాయలు ఇచ్చారు. అప్పుడు అప్పు లేదు. ఈరోజు అప్పును నెత్తినపెట్టుకొని ఇక్కడకు వస్తే, అక్కడి నుంచి మనం జీవితాన్ని ప్రారంభించాం. ఇది ఎంత అన్యాయం.

అశాస్త్రీయంగా విభజన జరిగింది, ఇదొక బాధకరమైన సమస్య. రాష్ట్రం కోసం మీరందరికంటే మొదటి నుంచి రాజీలేని పోరాటం చేసిన ఏకైక వ్యక్తిని నేనే. నేనే పోరాడాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రానికి న్యాయం చేస్తారని నరేంద్రమోదీ గారు ఎక్కడికి వస్తే అక్కడికి పోయి కలిశాను, ఎయిర్‌పోర్టుల్లో పోయి కలిశాను. ఢిల్లీలో మీ (బీజేపీ సభ్యులను ఉద్దేశించి) నాయకుల ఇంటింటికి తిరిగాను, ఎవరికోసం తిరిగాను, నాకోసం కాదు, రాష్ట్రానికి న్యాయం చేయమని తిరిగాను. ఆరోజు మీరు తప్పులు చేసి నాపై ఆభాండాలు వేయాలని చూస్తే కాదు అని తిరిగాను, గడప గడపకు తిరిగాను. 8 white papers publish చేశాను. ఢిల్లీకి వెళ్లి ఏడు రోజుల నిరవధిక నిరాహార దీక్ష చేశాను. ఇప్పటికీ నాకు జ్ఞాపకం కరణ్ థాపర్ నాకు ఒక్కటే అడిగారు మీరు మరో పొట్టి శ్రీరాములు ఎప్పుడు అవుతున్నారు అని అడిగారు. ఎందుకు ఇలా మాట్లాడుతున్నారని నేను అడిగాను. మీరు దీనిపై సమాధానం చెప్పాలని నన్ను అడిగారు. నా రాష్ట్రం కోసం నేను పోరాడుతున్నాను, నేను ఏమైనా పరవాలేదు కానీ, నా రాష్ట్రానికి, నా తెలుగుజాతికి న్యాయం జరగాలని ఆరోజు గట్టిగా చెప్పాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అంతేగానీ, నేను ఎక్కడా రాజీ పడలేదు. ఆ తరువాత ఆలోచించాను.

ఆరోజు నా కళ్ల ముందు జరిగింది. పార్లమెంట్ క్లోజ్ చేసి బిల్స్ అన్నీ పాస్ చేశారంటే.. అడ్వాణి గారి రూంలో ఉన్నాను, చిట్ వస్తే, అడ్వాణి గారికి చెప్పి ఇదెక్కడిది న్యాయం మీరు వెళ్లి ఫైట్ చేయండీ అంటే, లేచి, నిజమే కదా, what is this అని వెళ్లారు. వెళ్లి ఆయన కూడా ఏమీ మాట్లాడలేదు. ఇవన్నీ నేను దిగమింగాను, గుర్తుపెట్టుకోండి (బీజేపీ సభ్యులను ఉద్దేశించి). ఎందుకు దిగమింగానంటే నాకొక అండ కావాలి, రాష్ట్రం కోసం మళ్లీ న్యాయం చేసే వ్యక్తులు కావాలనే ఉద్దేశంతోనే దిగమింగాను. మీరు (బీజేపీ సభ్యులను ఉద్దేశించి) ఈరోజు మాట్లాడుతున్నారు, ఏమి మాట్లాడుతున్నారండీ మీరు. పార్లమెంట్‌లో మీ సుష్మాస్వరాజ్ గారు అడిగారు పెద్దమ్మను గుర్తుపెట్టుకోవడమే కాదు చిన్నమ్మను కూడా గుర్తుపెట్టుకోవాలని మాకు అడిగింది మీ సుష్మాస్వరాజ్ గారు ప్రతిపక్షనేతగా అడిగారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

అయినా నేను రాజీ పడ్డాను. దేనికోసం ఈ రాష్ట్రం కోసం, తెలుగుజాతి కోసం రాజీపడ్డాను. ఈ రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే నా ఒక్కడి వల్ల కాదు, సమస్యలున్నాయి, కొత్త రాష్ట్రం కనుక చాలా ఇబ్బందులు పడతామన్న ఉద్దేశంతో కలిశాను. అంతకు మునుపు పదేళ్లు కలవలేదు, దానికి కూడా ఒక కారణం ఉంది. ఎప్పుడైతే గోద్రా సంఘటన జరిగిందో ఈదేశంలో మొట్టమొదటిసారిగా నేనే నరేంద్రమోదీ గారు కావాలా, దేశం కావాలా అని నేనే అడిగాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

వాజ్‌పేయీ గారికి చెప్పాను, దేశం కావాలంటే నరేంద్రమోదీ గారిని తీయండి, గుజరాత్ కావాలంటే నరేంద్రమోదీ గారిని పెట్టుకోండి అని అడిగాను. ఆయన ప్రయత్నం చేశారు, ఆ పెద్దమనిషి కోసం నేను త్యాగం చేశాను. అందుకే నేను బయటకు రాలేకపోయాను. ఆయన అభిమానం, నామీద ఉండే అప్యాయత, రాష్ట్రంపై ఉండే ప్రేమతో నేను బయటకు రాలేనందువల్ల ఇబ్బంది పడ్డాం. పరవాలేదు, నేను ఎప్పుడూ మిమ్ములను నిందించలేదు. పది సంవత్సరాలు వద్దనుకున్నాం. బీజేపీతో లాభం లేదు, వీళ్లు లేనిపోని సమస్యలు తెస్తారు. ఈరోజు చెబుతున్నాను, బీజేపీతో కలిసినపుడు కూడా మతసామరస్యం

కోసం పోరాడిన పార్టీ, సెక్యులర్ పార్టీ తెలుగుదేశం పార్టీ, మా ఐడెంటిటీని ఎప్పుడూ కాపాడుకుంటున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పుడు చెబుతున్నాను అనంతపురంకు తొగాడియా గారు వస్తే అరెస్ట్ చేయమని చెప్పాను, ఎన్డీఏలో ఉండి చెప్పాను. ఇవన్నీ ఎవరూ చేయరు. ఎన్డీఏలో ఉండి నేను అరెస్ట్ చేయమని చెబితే రాకుండాపోయే పరిస్థితికి వచ్చారు. నేను ఎప్పుడూ కూడా రాజీ పడలేదు, ఇవన్నీ చేశాం.

ఆరోజు నేను ఎందుకు పొత్తు పెట్టుకున్నాను రాష్ట్రం కోసం కాదా! తెలియదా మీకు, మీకు (బీజేపీ సభ్యులను ఉద్దేశించి) పధ్నాలుగు సీట్లు ఇస్తే ఎన్ని గెలిచారు, మీరు నాలుగు సీట్లే గెలిచారు, మిగతావి ఎందుకు గెలవలేకపోయారు. I am very clear, ఆ బలం మీకు లేదని నాకు తెలుసు.

రెండోది, మాణిక్యాల రావు గారు ఇప్పుడు మాట్లాడుతున్నారు, వారు ఆరోజు నా దగ్గరకు వస్తే, ఆయన్ను నేను ఎప్పుడూ చూడలేదు, మాణిక్యాల రావు గారి పేరును ఆ మీటింగ్‌లో చెప్పాను. నరేంద్రమోదీ గారుతో వస్తే మావాళ్లు సరిగా చేయలేదంటే, ఎవరు చెప్పినా అవన్నీ పట్టించుకోవద్దండీ, పొత్తు పెట్టుకున్నాం, పొత్తు ధర్మం, తెలుగుదేశం కార్యకర్త అనుకున్న వారు, తప్పనిసరిగా ఇక్కడ మాణిక్యాల రావు గారిని గెలిపించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చి ఆ మీటింగ్‌లో నేను చెప్పాను. సినియర్‌గా పనిచేశాం, సీటు గెలిచింది, ఇప్పుడు ఏమైంది నేను అడుగుతున్నాను. ఆదాయం గురించి ఆరోజు 8 white papers publish చేసినపుడు నేను చెప్పింది.

11.10 AM

హైదరాబాదు లాంటి నగరం రావాలంటే అసాధ్యం. నేనే కట్టాను. తొమ్మిది సంవత్సరాలు కాలుకి బలపం కట్టుకొని ప్రపంచం తిరిగాను, ఇష్టం లేకుంటే తిరిగాను. నిన్నే ఒక ఉదాహరణ మీరు గుర్తుపెట్టుకోవాలి పేపర్‌లో ఐఎస్‌బి వస్తే నేను సంతోషపడ్డాను. ప్రపంచంలో 24వ ర్యాంకు బిజినెస్ స్కూల్స్‌లో, భారతదేశంలో మొదటి ర్యాంకు ఐఐఎంలో కాదు ఐఎస్‌బి చూస్తే నేను గర్వపడ్డాను. నేను పడిన శ్రమ గుర్తు చేసుకున్నాను. పేపర్‌లో వస్తే మా సెక్రటరీ సుధ ఉన్నారు. తెల్లారుతూ వచ్చారు. సర్, ఐఎస్‌బి పెడతారంట, ఫార్చున్ 500కంపెన్సీ ఇది వస్తే చాలా బాగుంటుంది. మొదటి బిజినెస్ స్కూల్ ఇది అని చెప్పాడు. ఒకసారి మీరు ఫోనులో మాట్లాడమని చెప్పాడు. ఒక నిమిషం ఆగి కనెక్షన్ ఇవ్వమని

అడిగాను.... ఇక్కడ ఇండియాలో ఉండే టాప్ రిలయన్స్‌గాని లేకపోతే గోద్రేజ్ గానీ.... ఇమ్మిడియట్‌గా వాళ్లు ఫోన్ చేసి అన్నారు. మేము హైదరాబాదు ఆలోచించడం లేదు. ముంబాయి లేకపోతే పూణే బెంగళూరు లేకపోతే చెన్నై ఇవి ఆలోచిస్తున్నామని చెప్పారు. నేను ఒక మాట అడిగాను. మీరు ఏమి అనుకోకపోతే ఒక్కసారి రండి, టీ తాగి వెళ్లండి, ముఖ్యమంత్రిగా రిక్వేస్ట్ చేస్తున్నానని చెప్పాను. ఓకే కానీ మీకోసం వస్తున్నామని చెప్పారు. కానీ కమిట్‌మెంట్ మాత్రం ఇవ్వలేం అని అన్నారు, పర్వాలేదు మీ ఇష్టం అని అన్నాను. వారిని రిసీవ్ చేసుకోమని, హైఎలర్ట్‌పెట్టి, ఎస్కార్ట్‌పెట్టి ఇద్దరు మంత్రులను ఎయిర్ పోర్టుకి పంపించాను. ఇంటికి వస్తే ప్రోటోకాల్ పెట్టి నేనే బుకే ఇచ్చి, వాళ్లకు శాలువ కప్పి లోపలికి తీసుకువచ్చి, నేనే బ్రేక్‌ఫాస్ట్ సర్వ్ చేశాను, తరువాత తీసుకువచ్చి ప్రెజెంటేషన్ ఇచ్చాను. ఇవన్నీ చేసిన తరువాత వాళ్లు neutral అయ్యి, మొత్తం ప్రెజెంటేషన్ ఇచ్చిన తరువాత మీరేమి ఇస్తామని అడిగారు. నేను ఒక మాట చెప్పాను. మీరు తమిళనాడు, కర్నాటక,మహారాష్ట్రకి వెళ్లండి. నన్ను అడగద్దు వాళ్లు ఏమి ఇస్తారో కనుక్కొని మూడు రాష్ట్రాలకు పోతే వాళ్ల ప్రవర్తన విభిన్నంగా ఉంది. వాటి గురించి నేను అవన్నీ నేను చెప్పను, వాళ్లను కించపరచడం ఇష్టం లేదు. మరుసటి రోజు ఫోను చేసి, సర్ మేము హైదరాబాదుకి వస్తున్నాం ఇక్కడే ఐఎస్‌బి పెడతాం, మీరు చెప్పినవన్నీ ఒప్పుకుంటున్నాం. ఐఎస్‌బి హైదరాబాదు తీసుకువచ్చే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎవరి కోసం నా కోసమా తెలుగుజాతి కోసం. (సభ్యులు బల్లలు చరిచారు) మీరు గుర్తు పెట్టుకోవాలి.

ఇదేమారిగా రెండు ఉదాహరణలు చెప్తాను. బిల్‌గేట్స్ ఢిల్లీకి వచ్చారు. అమెరికా అంబాసిడర్ ఢిల్లీలో ఉంటే నాకు అపాయింట్‌మెంట్ ఇప్పించమని అడిగాను. నాకు పొలిటిషియన్స్‌తో పని లేదన్నాడు, లేదండి. నేను మీతో మాట్లాడలనుకుంటున్నానని అడిగాను. నన్ను కాక్‌టైల్ పార్టీకి రమ్మని అడిగారు. నాకు కాక్‌టైల్ పార్టీ అలవాటు లేదు. దీనివల్ల ఓట్లు పోతాయి. నాకు లేని పోని ఇమేజ్ వస్తుంది నేను రాను అని అన్నాను. నాకు ఐదు నిమిషాలు టైం ఇవ్వమని అడిగాను. With a great difficulty నాకు ఐదు నిమిషాలు టైం ఇస్తానని ఒప్పుకున్నారు. డిన్నర్‌కి పోయే ముందు వచ్చారు. నేను ఐటికి సంబంధించి మూడు రోజులు ప్రిపేర్ అయి వెళ్లాను. నేను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి వివరించాను. అన్ని చూసిన తరువాత ఆయన ఒక్కటే అన్నారు. I am totally convinced , నేను చాలామందిని చూశాను గానీ ఇంత విజన్ ఉన్న వాళ్లు లేరు అని, ఆయన నేను ఏమి చేయగలుగుతానని అన్నారు. మీరేమి చేయనక్కరలేదు ఇండియా strength ని మీరు అర్థం చేసుకోండి. ఐటిలో మేము చాలా స్ట్రాంగ్‌గా ఉన్నాం. మీరు హైదరాబాదుకి వచ్చి మీ ఐటి కంపెనీ ఒకటి పెట్టండి అని అన్నాను. ఆయన అన్నాడు హైదరాబాదు అంటే నేను ఎట్లా వస్తాను. siatel లో ఉన్నా నేను బయట ఎక్కడా

లేను. ఒక వేళ siatel నుంచి బయటకి వస్తే ఆలోచిస్తానని అన్నారు. అక్కడకి వదిలిపెట్టలేదు. All the way siatel కి వెళ్లాను. మళ్లీ పర్స్యూ చేశాను. దావోస్‌కి వెళ్లాను. మళ్లీ పర్స్యూ చేశాను. ఇవన్నీ కల్టివేట్ చేసి మైక్రో సాఫ్ట్ కంపెనీ siatel తరువాత ఫస్ట్ కంపెనీ హైదరాబాదుకి వచ్చింది that is our achievement. (సభ్యులు బల్లలు చరిచారు) ఈరోజు మైక్రోసాఫ్ట్ సిఈఓ ఆంధ్రా వ్యక్తి వచ్చారు. అంటే నా కోసం ఆయన దగ్గరకి వెళ్లానా? ఇంత దూరం జర్నీ చేశానా? తెలుగుజాతికి లాభం జరగాలి, ఇక్కడుండే ప్రజలకు న్యాయం జరగాలని, ఐటికి ప్రాధాన్యత రావాలనే ఉద్దేశంతో పోయాను తప్ప, ఇంకొక ఉద్దేశం కాదు. Afterwards, he became a good friend of mine. ఇప్పుడు ఎక్కడ కనిపించినా పాత రోజులను ఆయన జ్ఞాపకం చేసుకుంటున్నారు. నేను జ్ఞాపకం చేసుకోవడం లేదు. ఆయన మొన్న విశాఖపట్నంకి వస్తే ఆయనే జ్ఞాపకం చేశారు. నేను కియా మోటార్ తీసుకురావడానికి ఎన్ని కష్టాలు పడాలో అన్ని కష్టాలు పడితే, ఆ కియా మోటార్స్‌ని బిజెపి వాళ్లు తీసుకువచ్చారంట..

(సభలో నవ్వులు)

(ఆసందర్భంలో సభలో అధికార పక్ష సభ్యులు షేమ్, షేమ్, సిగ్గు సిగ్గు అని అన్నారు)

ఆరోజున గానీ, ఈరోజున గానీ మీ పార్టీకి గుజరాత్ తప్పితే ఏదైనా కనపడుతుందా? మొన్న కూడా విఐపి ఇంత మంది వస్తే... అంతకుముందు ఎక్కడకి వచ్చారు. వాజ్‌పేయ్ గారి పిరియడ్‌లో ఢిల్లీకి వచ్చి రాజధానికి వచ్చారు. ఇప్పుడు ఎక్కడికి వస్తున్నారు. ఢిల్లీకి కూడా రాకుండా అహ్మదాబాదుకి పోతున్నారు. ఏముంది అక్కడ చూడటానికి ఏమి లేదు. అది మీరు చేసిన పని, ఇక్కడ ఒక ఉదాహరణ ఎందుకు చెప్పానంటే...ఆరోజు పార్లమెంట్‌లో కూడా 30నిమిషాల్లో బిల్లు పాస్ చేస్తే రాజ్యసభకి వెళ్లినప్పుడు అందరూ అపోజ్ చేశారు. అప్పుడు మీరు కూడా అపోజ్ చేశారు. మీ మనస్సు నరేంద్ర మోదీతో మారింది. చాలా క్లియర్‌గా ఉంది. అంతకుమునుపు ఈ వెంకయ్యనాయుడు గారే పోరాడారు. ఇదే అరుణ్‌జైట్లీ చెప్పారు. హైదరాబాదు నగరం తెలంగాణాకి వెళ్లింది. వీళ్లకు ఆదాయం లేదు. కాబట్టి ప్రత్యేక హోదా ఇస్తే తప్ప ఈరాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోలేదని స్పష్టంగా చెప్పారు. నేను ఆరోజే హైదరాబాదులో నాకు వైట్ పేపర్ ఇచ్చినప్పుడు చెప్పాను. హైదరాబాదు లాంటి నగరం మళ్లీ కట్టాలంటే అసాధ్యం అయినా దీనికి ఐదు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి కావాలి. 20 సంవత్సరాలు ఈ నగర నిర్మాణానికి సమయం పడుతుంది. అప్పటికీ హైదరాబాదు పికప్ అయితే ఇంకా సమయం ఎక్కువ అవుతుందని నేను ఆరోజే చెప్పాను. అలాంటిది ఆరోజు అందరూ కలిసి అడిగితే ప్రత్యేక హోదా మ్యానిఫెస్టోలో పెట్టారు. మీరు ఇన్ని మాట్లాడుతున్నారే వేరే వాళ్ల మ్యానిఫెస్టో గురించి

మాట్లాడుతున్నారే, మీ మ్యానిఫెస్టో గురించి పది సంవత్సరాలు ప్రత్యేకహోదా ఇవ్వాలి అని పెట్టిన మీరు ప్రత్యేక హోదా గురించి మాట్లాడకపోతే మీకు ఎందుకండీ ఆ పదవులు అని అడుగుతున్నాను. ఈ పదవులు శాశ్వతమా అని అడుగుతున్నాను. ఇంక ఉండేది మూడు నెలలు ... దాని కోసం ఎందుకు రాజీ పడ్డారు. ఎందుకు సాధించలేకపోయారు. ఓకే నాతో మీకు డిఫరెన్సులు వచ్చాయి. మీరు కూడా ఈ గడ్డ పైనే పుట్టారు. ఈరోజు ఎంత spontaneous గా రియాక్షన్ ఉందంటే మనం ఎవ్వరిని సపోర్టు చేయలేదు. పొలిటికల్ పార్టీలకు ఇది ప్రజల మనోభావం. ఈరోజు spontaneous గా ప్రజలు, ఉద్యోగ స్తులు, ప్రజాసంఘాలు అందరు రోడ్డు మీదకి వచ్చి మాకు ప్రత్యేక హోదా ఇవ్వాలి, విభజన హామీ చట్టాల్లో ఉన్నవి అమలు చేయాలని రోడ్డు మీదకి వాళ్లు వచ్చారండి. విభజన జరిగినప్పుడు ఆరోజు మనం రాలేదు, వాళ్లే వచ్చారు, మళ్లీ వాళ్లే వచ్చారు, వాళ్లకు సమాధానం చెప్పమంటున్నాను, సమాధానం చెప్పవలసిన బాధ్యత మీ అందరి పైన ఉంది, మీరు అది ఇచ్చాం, ఇది ఇచ్చామని అంటున్నారు. ఏది ఇచ్చారండీ. ఈరోజు మీరు చూస్తే, దక్షిణ భారతదేశంలో విభజన వల్ల తక్కువ ఆదాయం ఉండే రాష్ట్రమిది, తలసరి ఆదాయం తక్కువ మౌలిక సదుపాయాలు లేవు, ఒక పక్క పరిశ్రమలు చాలా తక్కువ. తెలంగాణా ఆదాయం 64,65 శాతం సర్వీసు సెక్టారు. కర్నాటక ఆదాయం 65శాతం. ఆంధ్రప్రదేశ్ ఆదాయం ఎంత 44,45శాతం. ఈరోజు వ్యవసాయంలో 14,15శాతం తెలంగాణా అయితే ఆంధ్రప్రదేశ్ 34 శాతం జిఎస్టీ కాంట్రిబ్యుషన్. ఈరోజు వ్యవసాయ రంగం వల్ల ఆదాయం ఎక్కువ రావడం లేదు. సేవల రంగం కూడా ఈమాదిరిగానే ఉంది. మనకు ఒక మద్రాసు, ఒక బెంగుళూరు, దిల్లీనో, ముంబాయినో, హైదరాబాదో ఇలాంటి నగరాలు లేని పరిస్థితి. అందుకనే ప్రత్యేక హోదా పెట్టారు. నేను ఒప్పుకున్నానని అంటున్నారు. నేను ఏమి ఒప్పుకున్నానయ్య.. ఆరోజు మీరు ఏమి చెప్పారు. పదేళ్లు కావాలని మీరు అడిగిన వాళ్లు దీంట్లో కూడా సిఎస్ఎస్ కింద ప్రత్యేక హోదా వస్తే 90:10శాతం ఇస్తారు. ఈఏపి ప్రాజెక్టు 90:10శాతం ఇస్తారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తారు. అదేమారిగా మీరేమి అన్నారు. 14వ ఆర్థిక సంఘం చెప్పిందన్నారు. ఎన్ని అసత్యాలు...మాట్లాడితే అసత్యాలు చెప్పేయడం...

ఉ.11.20

దానిపైన 14వ ఆర్థికసంఘం అధ్యక్షులు వై.వి.రెడ్డిగారు, మరోసభ్యుడు గోవిందరావు కూడా మేమెక్కడా చెప్పలేదని, అది కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదని, మాకు సంబంధం లేదని, మమ్మల్ని రాజకీయం చేయవద్దని, మాకు అసలు సంబంధమే లేదని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ తరవాత తేది.24.6.2016న ప్రధానమంత్రి మోదీగారిని కలిసి పార్లమెంట్‌లో అప్పటి ప్రధానమంత్రిగారు ఇచ్చిన

హామీలను అమలుచేయమని కోరాను. నీతి ఆయోగ్‌ను కూడా కలిసి విన్నవించాను. దేశంలో ఏ ఒక్క రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వడంలేదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ట్రీట్ చేస్తామంటే అదైనా చేయమని అడగడం జరిగింది. ఆ తరవాత మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ గురించి అడుగడుగునా ఆంక్షలు పెట్టారు. ఒక మాట చెప్పడం, ఆ తరవాత ఆంక్షలు పెట్టారు. ఎఫ్ఆర్‌బిఎం పరిమితి అమరావతికి ఉంటుందని, మీరే అప్పులు తెచ్చుకోమని చెప్పారు. నిన్న కాక మొన్న బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్ షా గారు అన్నారు. మీకు రుణం ఇస్తాం, ఎఫ్ఆర్‌బిఎం పెట్టుకోండి, తరవాత ఎపుడో మేం కడతామని అన్నారు. నేను ఈ రాష్ట్రంకోసం రుణం సంపాదించుకోలేనా? నా దగ్గర నిధులుంటే వారు నిధులివ్వాల్సిన పని లేదు. ఈ రాష్ట్రానికి ప్రతి ఒక్కటీ మేమిచ్చాం మేమిచ్చామని ఆ పార్టీ సభ్యులు అంటున్నారు. ఈ రాష్ట్రం నుంచి పన్నులు కట్టడంలేదా? పన్నులు కడుతున్నాం కాబట్టి మన రాష్ట్రానికి నిధులు కోరే హక్కు ఉంది. ఈ రాష్ట్రానికి అవసరమైన నిధులు ఇవ్వనపుడు ఈ రాష్ట్రం నుంచి వారికెందుకు పన్నులు కట్టాలని ప్రశ్నిస్తే దానికి సమాధానం వారివద్ద ఉందా? మనం భారతదేశంలో ఒక భాగంగా ఉన్నాం కాబట్టి పన్నులు కడుతున్నాం. తమిళనాడు రాష్ట్రంలో, ఈశాన్య రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వంపై ప్రస్తుతం ఎందుకు ఇంత వ్యతిరేకత ఉంది? కేంద్ర ప్రభుత్వం పాటిస్తున్న విధానాల వల్ల, వారిని దెబ్బతీసేందుకు చేస్తున్న ప్రయత్నాలవల్ల వాళ్ల మనోభావాలు దెబ్బతిని ఆ విధంగా ఆలోచిస్తున్నారు.

హేట్రెడ్ క్యాంపైన్ చేయడం కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి బాగా అలవాటైనది. వారికి వ్యతిరేకంగా మాట్లాడిన వారినందరినీ దెబ్బతీయాలని చూస్తున్నారు. వారిని వ్యతిరేకించిన వారిపై ఆదాయపు పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి దాడులు చేపిస్తున్నారు. నాబార్డునుంచి అయినా, మరో విధంగా అయినా నిధులు ఇవ్వమని కోరాం. అప్పటికి ఆంధ్రప్రదేశ్ కేవలం సంవత్సరన్నర బిడ్డ మాత్రమే. ఇప్పుడు నాలుగున్నర సంవత్సరాల బిడ్డ. సరైన సమయంలో చంటిపిల్లలకు సరైన పోషకాహారం అందిస్తే తప్ప బిడ్డ తగిన విధంగా ఎదగదు. నా తరవాత రాజకీయాలలోకి వచ్చిన నరేంద్ర మోదీగారు వచ్చినా వారు భారత ప్రధానమంత్రి కాబట్టి నేను చాలా తగ్గి కోరాను. వారు ముఖ్యమంత్రిగా కాకముందే నేను ముఖ్యమంత్రిగా ఉండి యునైటెడ్ ఫ్రంట్‌లో కీలక భూమిక పోషించి ఇద్దరు ప్రధానమంత్రులను ఎంపిక చేశాను. ఈ దేశంలోని సీనియర్ రాజకీయ నాయకులైన జ్యోతిబసు, కరుణానిధి, మూపనార్, ఫరూక్ అబ్దుల్లా, బిజూ పట్నాయక్, ములయాం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్ అందరూ కలిసి

ప్రధానమంత్రి అభ్యర్థిని నన్నే ఎంపిక చేయాలని రెండోసారి నాకు ఆథరైజేషన్ ఇచ్చారు. అలా ఎందరో నాపై నమ్మకం ఉంచారు.

నరేంద్ర మోదీగారు అమరావతి రాజధాని శంకుస్థాపన వస్తే నేను వారిని చాలాసార్లు సార్, సార్ అని అన్నాను. ఎవరికోసం అన్నాను, ఈ రాష్ట్రంకోసం కాదా! గతంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన రాష్ట్రానికి బిల్ క్లింటన్ వస్తే మిస్టర్ క్లింటన్ అని సంబోధించాను. పార్లమెంట్‌లో మా పార్టీ సభ్యుడు జయదేవ్‌గారు మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, మిస్టర్ మోదీ అంటే చాలా బాధపడిపోయారు. అలాంటిది నేను మోదీగారిని నేను సార్, సార్ అని చాలా సార్లు సంబోధించాను, అలా సంబోధిస్తే కాస్త తగ్గుతారేమోనని, వారి ఇగో సంతృప్తి చెందుతుందని, ఈ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని నేను చాలా తగ్గి మాట్లాడినా కేంద్రం రాష్ట్రానికి ఏమిచ్చింది? అమరావతి రాజధాని శంకుస్థాపనకు వచ్చి కేవలం మట్టి, నీరు మాత్రమే మన మొఖాన కొట్టారు, అవునా, కాదా?

(అధికార పక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు)

దానికి సమాధానం చెప్పగలరా? నేను ఎంతో కప్పిపుచ్చుకున్నాను. ఈరోజు కాకపోతే రేపైనా ఇస్తారు, వారితో ఘర్షణ పడడం సరైనది కాదని, వారు కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్నారని అపుడు నేను చాలా తగ్గాను. దేశంలో ఏ రాష్ట్రానికి కూడా ప్రత్యేక హోదా ఇవ్వమని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా స్పెషల్ అసిస్టెన్స్ మెజర్ అన్నారు. మన రాష్ట్రానికి ఇవ్వవలసిన నిధులను సక్రమంగా ఏ పేరుతోనైనా ఇవ్వగలిగితే ఇవ్వమని కోరినా అవి కూడా ఇవ్వకుండా ఎగగొట్టే పరిస్థితికి వచ్చారు. పదకొండు రాష్ట్రాలకు ప్రత్యేక హోదా కొనసాగిస్తున్నప్పుడు మా రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరని కూడా నేను అడిగాను. వారికి మరలా పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా కొనసాగించారు. ఈశాన్య రాష్ట్రాలకు మూడువేల కోట్ల రూపాయల ఆర్థికసహాయం, సెంట్రల్ కేపిటల్ ఇన్వెస్టిమెంట్, ఇన్సెంటివ్ టు యాక్సిక్ టు క్రెడిట్, కేంద్ర వడ్డీ ప్రోత్సాహం, కేంద్ర సమగ్ర బీమా ప్రోత్సాహం, జీఎస్టీ పరిహారం, ఆదాయపు పన్ను పరిహారం, రవాణా పన్ను పరిహారం, రవాణా ప్రోత్సాహం, ఉపాధి ప్రోత్సాహం ఆవిధంగా ఒక్కో యూనిట్‌కు రూ.200కోట్ల పరిహారం ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. ప్రత్యేక హోదాకు అందించే అన్ని ప్రోత్సాహకాలు అక్కడ ఇచ్చారు. మా విషయం వచ్చేసరికి ఎందుకు అసత్యాలు చెప్పారని, ఇలా చేయడం ప్రధానమంత్రి హోదాలో ఉన్నవారికి తగునా అని అడుగుతున్నాను. ఈశాన్య రాష్ట్రాలకు ఆవిధంగా ఇచ్చారా, లేదా అని సమాధానం చెప్పాలని ఈ సభలోని బీజేపీ సభ్యులను అడుగుతున్నాను. వారికి ఇచ్చినపుడు మన రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరు?

పోలవరం ప్రాజెక్టుకు వారేమి ఇచ్చారు? ఆ ప్రాజెక్టు విషయంలో వారు పాటించిన విధానం ఏమిటి? పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్టుగా చేపడతామని విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టుపై చేసిన వ్యయం రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఉంటుందని, మిగిలిన వ్యయం అంతా కేంద్రమే భరిస్తుందని చాలా స్పష్టంగా చెప్పారు. The last cabinet meeting of Dr.Manmohan Singh has decided Land Acquisition, R&R. కొత్త భూసేకరణ చట్టం 2014 జనవరి నుంచి అమలులోకి వచ్చినందున కాలయాపన జరిగే కొలది ప్రాజెక్ట్ వ్యయం పెరుగుతుందని, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించిన వ్యయం పోను మిగిలిన వ్యయమంతా కేంద్రమే భరిస్తుందని, ఆ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపడతామని అప్పటి కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. కానీ ప్రస్తుత ప్రభుత్వం చేసినదేమీ లేదు. ఆ ప్రాజెక్టు పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోని ఏడు మండలాలున్నాయి కాబట్టి ఆ రాష్ట్రం నుంచి ప్రాజెక్టు నిర్మాణానికి అభ్యంతరాలు వస్తాయి కాబట్టి ఆ ఏడు మండలాలను మా రాష్ట్రానికి ఇస్తే తప్ప నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనని నేను దూరదృష్టితో అప్పటి కేంద్ర హోంమంత్రికి చెప్పాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అప్పటికి నరేంద్ర మోదీ గారు ఢిల్లీకి కొత్త కావడంతో వారు తెలియక ఒప్పుకున్నారని, తెలిసి ఉంటే ఒప్పుకొనేవారు కాదని నాకు ఇపుడు అనిపిస్తోంది. వెంకయ్య నాయుడుగారితో వారు వెళ్లి మేం పార్లమెంటు సమావేశాలు పెట్టాల్సి వస్తుందని, కాబట్టి ఆర్డినెన్స్ పంపిస్తామని రాష్ట్రపతి ముఖర్జీగారికి చెప్పి వారు ఆర్డినెన్స్ జారీ చేశాక పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పగా వారు అందుకు అంగీకరించారు. ఆ విధంగా ఆ ఏడు మండలాలను మన రాష్ట్రంలో విలీనం చేశారు. అపుడు ఆ ఏడు మండలాలు ఇవ్వకపోతే నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయకపోతే అపుడు సమస్య తేలిపోయి ఉండేది. అంతకన్నా ఎక్కువ మేలు జరిగేదేమో! ఆ తరవాత అప్పటి నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌కు మెమోరాండం ఇచ్చాను. వారు ఆ మెమోరాండంను సిఫార్సు చేశారు. ఆ తరవాత నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్ పనగారియాను కూడా ఇంటికి పంపించారు. వారి సిఫార్సులో పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ముఖ్యమైన ప్రాజెక్టు కాబట్టి వారైతేనే శ్రద్ధగా చేస్తారు, వేరే వారైతే చేయలేరు కాబట్టి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్‌కే అప్పగించమన్నారు. దాని గురించి మాట్లాడుతూ నాకేదో ఆసక్తి ఉందని అంటున్నారు. దేశంలో ఏ ప్రాజెక్టులో కూడా ఇంత వేగంగా పనులు జరగడంలేదని కేంద్ర ప్రభుత్వంలోని సిబిఐపి 2018లో రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు కూడా ఇచ్చింది.

ఒకపక్క అవార్డు ఇచ్చి మరోపక్క రాష్ట్ర ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలుతారు. ఇదెక్కడి న్యాయం? ఈ ప్రాజెక్టులో 65శాతం పనులు పూర్తయ్యాయి. దేశంలో నిర్మితమవుతున్న జాతీయ ప్రాజెక్టులలో ఒక్క ప్రాజెక్టు అయినా ఈ స్థాయిలో పనులు జరిగి ఉంటే, లేదా జరుగుతూ ఉంటే నేను రాజకీయాల నుంచి విరమించుకుంటానని ఈ సభలో సవాలు విసురుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకు అడ్డం పడుతున్నారని అడుగుతున్నాను. మా అధికారులు డిపిఆర్ ఇచ్చినా ఇవ్వలేదని కేంద్రం చెబుతున్నది. కేంద్ర జలవనరులశాఖ మంత్రి గడ్కరీ గారు నిస్సహాయులు. ఆయన కేంద్రం నుంచి నిధులు ఒక నెలలోపే విడుదల చేస్తానన్నారు. ఒక నెలలో మీరు నిధులిస్తే మీకు భారీగా సన్మానం చేస్తానని కూడా చెప్పాను. మా మంత్రిగారు, శాఖాధికారులందరూ ఢిల్లీకి వస్తారు, తాత్కాలికంగా మా జలవనరులశాఖను ఢిల్లీకి మారుస్తాను, ఏ సమాచారం కావాలన్నా వెంటనే ఇస్తామని కూడా చెప్పాను. దాదాపు నాలుగు మెట్రిక్ టన్నుల బరువైన పేపర్లు ఇచ్చాం. కానీ ఇంతవరకం అతీగతీ లేదు, దానికి ఏమి సమాధానం చెప్తారని కేంద్రాన్ని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. ఇందుకు నిధులు ఇవ్వరని, నిధులు ఇవ్వాలని చట్టంలో ఉందా, లేదా అని అడుగుతున్నాను.

11.30 AM

అంటే రూ.3815 కోట్లు మనం ఖర్చు పెట్టి, ఆ డబ్బులు ఇవ్వకపోతే, ఆ డబ్బులు మనకు రాకుండా.... ఒక పక్క రావలసిన డబ్బులు రావడం లేదు, రెండో పక్కన ఈ ప్రాజెక్టులో ఖర్చు పెట్టిన డబ్బులు రావడం లేదు. మనం అవస్తపడే పరిస్థితికి వచ్చాం. రూ.57,940 కోట్లుగా తుది నివేదిక ఇచ్చాం. డిపిఆర్ ఇచ్చాం. ఇంత వరకూ చేయకుండా ఉంటే ఈరోజు ఈ ప్రాజెక్టు ఒక చరిత్ర. 24 గంటల్లో 32,315 క్యూబిక్ మీటర్ల పని పూర్తి చేసి కాంక్రీటు వేసి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఏకైక ప్రాజెక్టు ఇది.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

ప్రపంచంలో ఇది ఎక్కడా రాదు. ఇదొక చరిత్ర. అలాంటి గిన్నిస్ రికార్డు సృష్టించినా మీకు కనికరం లేదు. మీకు అసూయ. దానిని కూడా sabotage చేయాలని చూస్తారు. ఎక్కడకు పోతున్నారు, ఎందుకు పోతున్నారని నేను అడుగుతున్నాను. ఈ దేశంలో మనం భాగం కాదా? పోలవరం ప్రాజెక్టు వస్తే ఆంధ్రప్రదేశ్ బాగుపడితే, ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని నీళ్లు వస్తే, వేరే రాష్ట్రాలు తమిళనాడుకో, ఇంకొకరికో ఇస్తే మీరు చూసి ఓర్వలేరా? తిరుపతి సమావేశంలో నరేంద్ర మోదీ గారు మాట్లాడారు. ఏమి మాట్లాడారు? నదుల అనుసంధానం చేస్తామన్నారు. ఆరోజు వాజ్‌పేయి గారి స్ఫూర్తితో మేము నదుల అనుసంధానం

చేస్తామని చెప్పిన వ్యక్తి నదుల అనుసంధానం ఎక్కడ చేశారో ఆలోచించారా? ఈ దేశంలో మొట్ట మొదటిసారిగా పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. కాదంటారా? మీకు ఎక్కడుంది స్ఫూర్తి? ఒకవేళ మీకు స్ఫూర్తి అయినా ఉండాలి. లేకపోతే మీరు బెదిరింపులతో రాజకీయం చేయాలనే ఆలోచన తప్ప ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన మీకు ఎప్పుడూ రాలేదు. రెవెన్యూ బడ్జెట్ – రెవెన్యూ లోటు రూ.15,690 కోట్లు. ఆరోజు ఈ డబ్బులను మేము వెంటనే ఇస్తామని చెప్పారు. సి.ఎ.జి. అయితే రూ.16,078 కోట్లు రావాలని చెప్పారు. పార్లమెంటులో చెప్పినప్పుడు అదే మాదిరిగా యాక్టులో పెట్టమన్నారు. అధికారుల లోపాల వల్ల, సమయాభావం వల్ల యాక్టులో పెట్టమంటే యాక్టులో పెట్టలేకపోయారు. అధ్యక్షా, ఎన్ని ప్రశ్నలు వేశారు? నేను పేదవాడికి రూ.200 నుంచి రూ.1000 పింఛను ఇస్తే నువ్వు పింఛను ఇచ్చుకుంటే మేము ఇవ్వాలా అని అడిగారు. రైతులకు రుణమాఫీ చేస్తే మీరు రుణమాఫీ చేస్తే మేము ఇవ్వాలా అన్నారు. నేను అడిగాను. ఇవి రెండు Sovereign Governments. మీదొక ప్రభుత్వం, మాదొక ప్రభుత్వం. నేను ఒకే మాట అడిగాను. నాకుండే ఆదాయం 46 శాతమే. 54 శాతం తెలంగాణకు వెళ్లింది. మీరు చూసుకోవచ్చు. నా ఆదాయంలో నేను రైతుకు రుణమాఫీ చేస్తే మీకు నష్టమేంటి? పేదవాడికి పింఛను ఇస్తే మీకు నష్టమేంటి? నేను ఆరోజు పేదవాళ్లకు ఒక మాట చెప్పాను. మీ కొడుకులు చూసుకోలేకపోయినా మీకు ఒక పెద్ద కొడుకుగా ఉంటానని చెప్పి మాట నిలబెట్టుకున్నాను. అది తప్పా అని నేను అడుగుతున్నాను. నేనేమి అడిగాను. మాకు ఇవ్వాల్సిన డబ్బులు అడిగాను. నేను ఎట్లా ఇచ్చుకుంటానో అది నా ఇష్టం. మీరెవరు నా మీద పెత్తనం చేయడానికి. ఇవన్నీ అడ్డం పెట్టి మీరు ఇచ్చింది రూ.4117 కోట్లు నిర్ణయించి రూ.3979 కోట్లు ఇచ్చి అది కూడా ఎగ్గొట్టారు. పెద్ద మనుషుల ఒప్పందం – కనీసం ఆర్థిక శాఖామంత్రి అయితే రూ.7500 కోట్లు ఇస్తామంటే అదైనా ఇవ్వమని నేను అడిగాను. సమయానికొస్తే ఉపయోగపడుతుందని అనుకుంటే అది కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారు. ఎక్కడి నుంచి జరిగింది ఇది? ప్రధాన మంత్రి గారి ఆఫీసు నుంచి జరిగింది. ఈరోజు అమరావతి కొరకు మీరు రూ.1500 కోట్లు ఇచ్చారు. నేను ఆరోజే చెప్పాను. కరెంటు వేయడానికి అండర్‌గ్రౌండ్‌లో కేబుల్ వేసే పనులకు కూడా మీరిచ్చేది చాలదని చెప్పాను. అదే విధంగా గుంటూరుకి విజయవాడకి డబ్బులిస్తే అది కూడా దీంట్లో లెక్కేసుకున్నారు. ఇది ఎంత నీచం. నా దగ్గర డబ్బులు లేవు. మనస్సు ఉంది. నేను రైతులకు ఒక పిలుపు ఇచ్చాను. మీరు ముందుకు రండి. Win-win situation. మీకు నష్టం చేయకుండా నేను ప్యాకేజీ ఇస్తాను. పది సంవత్సరాలు ఈరోజు ఎంత ఆదాయం వస్తుందో దానిపైన ప్రతీ సంవత్సరం 10 శాతం కలిపి ఒక ప్యాకేజీ కింద ఇచ్చాను. ఇంకొక పక్క పేదవాళ్లందరికీ అదనంగా రూ.2500 ఒక కుటుంబానికి పింఛను ఇచ్చి వాళ్లకు పది శాతం అదనంగా ఇచ్చాను. మీ ఆస్తికి విలువ పెరుగుతుందంటే 34,000 ఎకరాల భూమిని నా మీద నమ్మకం పెట్టుకుని ఒక్క పైసా కూడా అడుగకుండా మొత్తం భూమి ఇచ్చారు. That is the confidence.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

సార్, సార్ అంటే కూడా మీకు నమ్మకం లేదు. అడుక్కుంటే నమ్మకం లేదు. 29 సార్లు వచ్చినా నమ్మకం లేదు. అదే ఇక్కడ నేను ఒక మాట చెబితే ఇక్కడి రైతాంగం రూ.50,000 కోట్ల విలువ చేసే ఆస్తి ఒక్క మాట పైన ఇచ్చారయ్యా, అదీ మామీద ఉండే నమ్మకం. మీరు ఎక్కడైనా చేశారా? దేశంలోనే కాదూ, ప్రపంచంలో ఎక్కడా జరగలేదు. ఆ డబ్బులు ఖర్చు పెడుతుంటే మీరు ఇవ్వాల్సిన వాటా ఇవ్వకుండా మీకు పన్నులు కట్టాలా? రూ.40,000 కోట్ల పనులు జరుగుతున్నాయి. రూ.51,000 కోట్ల పనులు ప్రారంభిస్తాం. ఇందులో వచ్చిన డబ్బులు కూడా ట్యాక్సులు నేను కట్టాలి. కనీసం ఒక్క సంవత్సరం మేము కట్టే ట్యాక్సులు మాకివ్వడానికి మీకు మనస్సు రావడం లేదు. మేము బానిసలం. మీకు ఊడిగం చేయాలి. ఎక్కడిది అధ్యక్షా ఇది? బ్రిటీష్ వాళ్లకు, వీళ్లకు తేడా ఏమిటి? నేను ఈ సందర్భంగా అడుగుతున్నాను. బ్రిటీష్ వాళ్లే నయం. అందుకే ఈరోజు మాణిక్యాలరావు గారు నీళ్లు త్రాగుతున్నారంటే ఆరోజు కాటన్‌దొర ధర్మమా అని ఈరోజున మీరు నీళ్లు త్రాగుతున్నారు. ఆ గుర్తింపు కాటన్‌దొరకు ఉంది. మీకు అది కూడా గుర్తింపు రావడం లేదు. నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఎందుకు నిలదీయలేక పోయారు? మీ NIIT కి ఎంతిచ్చారు? Is it the way? 5 సంవత్సరాల తరువాత 50 సంవత్సరాలకి కడతారా, 50 సంవత్సరాలకి ఇక్కడ బ్రతికుండాలా, మనం ఇట్లాగే చావాలా, ఏమనకుంటున్నారండీ? అధ్యక్షా, ఈ డబ్బులు వచ్చాయి కాబట్టి అప్పు తీసుకుని వచ్చి రాజధానిని కట్టుకుంటున్నాము. నేను ఒకే మాట చెప్పాను. రాజీ పడను. ఆరోజు హైదరాబాద్‌లో బ్రౌన్‌ఫీల్డ్ సిటీ కట్టాను. దాని వలన ఆదాయం పెరిగింది. సరే విభజన జరిగింది. మరలా భగవంతుడు నాకు ఒక అవకాశం ఇచ్చాడు. ప్రపంచంలోనే బ్రహ్మాండమైన రాజధాని, 5 రాజధానుల్లో ఒక రాజధానిగా ఈ అమరావతి ఉంటుంది. దీని నిర్మాణం చేస్తామని ముందుకు పోయాను. గుజరాత్‌కు వెళ్లండి. అహ్మదాబాద్‌కు వెళ్లండి. హైదరాబాద్‌కు, అహ్మదాబాద్‌కు పోలిక ఉందా అని నేను అడుగుతున్నాను. That is the vision we have given at that time and that is the vision we are even giving now. అదేనేమో నరేంద్ర మోడీ గారికి నా మీద కోపం. రెండు, మూడు సార్లు కామెంట్ కూడా చేశారు. వీళ్లకు గానీ కొంత అవకాశం ఇస్తే వీళ్లు దూసుకుని వెళ్లిపోతారు. మరలా మనకు సమస్య వస్తుందనే ఉద్దేశంతో అడుగడుగునా అడ్డం పడే పరిస్థితికి వచ్చారు. ఈరోజు ఇవన్నీ నేను అడుగుతున్నాను. సర్దార్ పటేల్ విగ్రహానికి రూ.2900 కోట్లు, డొలేరా నగరానికి రూ.3000 కోట్లు మొదటి ఫేజు కింద ఇచ్చారు. ముంబయి - అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్‌కి రూ.1,10,000 కోట్లు, ఉత్తర్‌ప్రదేశ్‌లో కుంభమేళాకు రూ.1200 కోట్లు, ఢిల్లీ దగ్గర ద్వారకలో కన్వెన్షన్ సెంటర్‌కి రూ.27,000 కోట్లు, ఇవన్నీ వీళ్లకు కావలసిన చోట ఇక్కడ మాత్రం విపరీతంగా డబ్బులు పెట్టుకుంటూ వెళ్లే పరిస్థితికి వస్తున్నారు. అదే విధంగా సబ్‌అర్బన్ రైల్వే మహారాష్ట్రలో రూ.57,000 కోట్లు ఇచ్చారు. ఏం మాకు అవసరం లేదా? మనం పన్నులు కట్టడం లేదా? అందుకే నేను దక్షిణ భారతదేశంలో మీరు ఏమైనా చేశారా అని అడుగుతున్నాను. ఎవరికైనా మంత్రి పదవులు ఉన్నాయా అని నేను అడుగుతున్నాను. పాపం వెంకయ్యనాయుడు గారు ఉండే వారు. అన్ని రాష్ట్రాల్లో తిరిగేవారు. వీళ్లు కోపంతో ఆయనను కూడా తీసుకుని వెళ్లి వైస్ ప్రెసిడెంట్‌ను చేసేశారు. ఎంత అసూయ? ఇది పనిష్‌మెంటా, ప్రమోషనా దేవుడికే తెలియాలి. మీరు

మాట్లాడతారా? సౌత్ ఇండియాలో ఒక్క లీడర్ పేరు చెప్పండి. అంటే ఇది దేశంలో భాగం కాదా? నేను ఒక సౌత్ ఇండియా కొరకే మాట్లాడటం లేదు. ప్రజల మనోభావాలు చెప్పాలంటే కొంత మంది వ్యక్తులు కావాలి. ఆరోజు కాంగ్రెస్ హయాంలో కూడా ఒకసారి నార్త్ ఇండియా నుంచి ప్రైమ్ మినిస్టర్ ఉంటే ఇక్కడి వ్యక్తిని ప్రెసిడెంట్ పెట్టి సముచితమైన స్థానం ఇచ్చి గౌరవించేవారు. మీరు పూర్తిగా 5 సంవత్సరాలు... దత్తాత్రేయ గారు ఉంటే ఆయనను తీసేశారు. కర్ణాటకలో ఇంకొకాయన అనంత కుమార్ ఉండే వారు. ఆయన ఇటీవల చనిపోయారు. వీళ్లకు ఇంకెవరూ లేరు.

(ఈ సందర్భంలో బిజెపి సభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాల రావు " సదానంద గౌడ ఉన్నారు" అన్నారు)

సదానంద గౌడ ఒకరున్నారు. ఇంత పెద్ద కేబినెట్‌లో సదానంద గౌడ ఒక్కరే దొరికారు. నేను ఇంతకు ముందు చెప్పలేదు. ఈరోజే చెబుతున్నాను. సౌత్ ఇండియాలో ఎంత మంది మంత్రులకు ఎన్ని పోర్ట్‌ఫోలియోలో ఇచ్చారో ఒక్కసారి మీరు లెక్కేసుకోండి. మీరు మనోభావాలు ఎట్లా కాపాడతారు? ఎట్లా ఉపన్యాసాలు చెబుతారు? మేము ఇంకా సౌత్ ఇండియాలో ఖాతా తెరవలేదు, మేము ఖాతా తెరుస్తాం, చూస్తాం, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం గెలుస్తాం అంటే ఎట్లా గెలుస్తారు మీరు?

11.40 AM

మీరు చేసిన మోసానికి ఆ రోజు అందుకే నేను ఒక పిలుపునిచ్చాను. మీకు జన్మభూమి జ్ఞాపకం రాదు. నేను ఒకటే అన్నాను ఈ గడ్డపైన పుట్టిన వాళ్లెవ్వరూ బీజేపీకి ఓటు వేయవద్దని తిరుపతి మహా సభలో పిలుపునిస్తే, కర్ణాటకలో అది నిరూపించుకున్నారు ముందుకుపోయారు. సరే తెలంగాణాలో మీరేమైయ్యారో మీరే చూశారు. ఆరోజు ఎంత నమ్మకద్రోహం. నేను వీళ్లతో (బీజేపీ పార్టీతో) పొత్తుపెట్టుకుంటే 20 సీట్లు వస్తే, వీళ్లకు 5 మాకు 15 సీట్లు వస్తే 22 పర్సెంటు ఓట్లు వస్తే, మధ్యలో తెలంగాణాలో మీ నాయకులు టీడీపీ పార్టీతో పొత్తులేదని స్టేట్‌మెంట్‌నిస్తే, తెలుగుదేశం పార్టీతో ఎందుకు పొత్తులేదో కనీస ధర్మంగా మీరు చెప్పలేకపోతే, అది మీ కుట్ర కాదా? కుతంత్రం కాదా? ఎందుకు చేశారు మీరు? అడిగారా మీ నాయకత్వాన్ని? అడగలేకపోయారే.. అంటే మీ ఇష్ట ప్రకారం చేస్తే ఇక్కడ ఊడిగం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామనుకున్నారా? ఈరోజు మీకు అదే జరిగింది. ప్రజలే తగిన శాస్తి చేసే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా వెనుక బడిన ప్రాంతాలు. ఆ రోజు ఏడు జిల్లాలకు బుందేల్‌ఖండ్ ప్యాకేజీ పెట్టారు. కోరాపుట్-బోలాంగిర్-కలహండి ఈ మూడు ప్రాంతాలతో సమానంగా మనకు కెబికె ప్యాకేజీని ఇస్తామన్నారు. అక్కడ రూ.4,200 తలసరి వ్యక్తికి ఇచ్చారు. మనకు రూ.420 కేటాయించారు.

రూ.350 కోట్లు చొప్పున మూడు సంవత్సరాలు ఇచ్చారు. ఆరేళ్లు ఇస్తామన్నారు. రెండేళ్లకు మనకు డబ్బులివ్వడానికి ముందుకొచ్చారు. ఒక బిల్లు వచ్చింది. ఆ బిల్లు కూడా మనకు ఇచ్చిన డబ్బులను మళ్లీ మన అకౌంటులో నుంచి తిరిగి తీసేసుకునే పరిస్థితికి వచ్చారు. నేను అడుగుతున్నాను. ఈ రోజు మాణిక్యాలరావు గారిని అడుగుతున్నాను లేకపోతే విష్ణుకుమార్‌రాజు గారిని అడుగుతున్నాను. మీ అకౌంటులో నేను డబ్బులు వేస్తే నేను మళ్లా మీ అకౌంటులో నుంచి తీసుకోగలనండి? మళ్లా మీరు చెక్ ఇస్తేనే కదా నేను తీసుకునేది. అవునా కాదా? మాణిక్యాలరావు గారు చెప్పండి. అవునా కాదా? మీ అకౌంటులో నా డబ్బులు వేస్తాను అనుకోండి. మీ అకౌంటుకి వేసిన తర్వాత ఆ డబ్బు మీదవుతుందా నాదవుతుందా? చెప్పండి.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు : మీరు పొరపాటున వేస్తే నేను తీసుకోను తిరిగి మీకు పంపించేస్తాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : పొరపాటు కాదండి నా రైట్ ఇది. కానీ ఇచ్చేది మీరు. ఇక్కడ నుంచి నేను పన్నులు కడుతున్నాను. ఆ సొమ్ము ఢిల్లీకి పోతుంది. రెండోది నెలకు రూ.350 కోట్లు ఇస్తామన్నారు. అది కూడా తక్కువ. బ్యాక్‌వర్డ్ ఏరియా కోసం, ఇంతకు మునుపు చెప్పినట్లు, కెబికె ప్యాకేజీని అమలు చేయాలి. దానికి డబ్బులిచ్చారు. ఆ డబ్బులు ఖర్చు పెట్టుకోవడానికి ఇచ్చినప్పుడు, ఆ డబ్బును ఆర్‌బిఐ మన అకౌంటుకి పంపించారు. మళ్లా ప్రధానమంత్రి ఇన్వాల్వ్ అయ్యి, వాళ్ల ఆఫీసు ఇన్వాల్వ్ అయ్యి, మన అకౌంటులో నుంచి డబ్బులను తీసేసుకున్నారు. దీని పైన 18.12.2018 తేదీన నీతి అయోగ్ ఒక లెటర్ రాసింది.

"The State has now attached the details of the UCs. furnished to the Government of India amounting to Rs.1049.34 crore (100%) out of the funds released by the Government of India along with the above said letter and requested to release an amount of Rs.350 crore each for the financial year 2017-2018, 2018-2019 under the Special Development Package".

యుసిలిచ్చారు డబ్బులు రిలీజ్ చేయమని స్పష్టంగా మీ ప్రధానమంత్రి గారి ఆధ్వర్యంలో ఉండే నీతి అయోగ్ చెప్పే పరిస్థితికి వస్తే, విష్ణుకుమార్‌రాజు గారు ఇప్పుడంటాడు నేను పోయి రాయబారం చేస్తానని. రాయబారం దేనికండి? ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పమని అడుగుతున్నాను? అంటే మీ ఆర్గనైజేషన్ చెప్పినా మీకు లెక్కలేదు. కక్షకాదా ఇది? కసి కాదా? కోపం కాదా? ఏం మీ ఇంట్లో డబ్బులిస్తున్నారా నాకు? నేను కేంద్రాన్ని, ప్రధాన మంత్రి గారిని అడుగుతున్నాను. ఇది నా

హక్కు, నా హక్కు అంటే నా సొంత హక్కు కాదు, అయిదు కోట్ల తెలుగు ప్రజల హక్కు, ఆంధ్రప్రదేశ్ హక్కు, ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మనోభావాలను దెబ్బతీయడానికి మీకు అధికారం లేదు. ప్రజల జీవితాలతో ఆడుకోవడానికి అంతకంటే అధికారం లేదు. అందుకనే వీళ్ళు చేసిన పనికి నేను మొన్న ఒక మాట అన్నాను. దెబ్బ తగిలి బాధ పడుతుంటే, గాయం మానక మునుపే కారం వేసి అనందించడానికి వచ్చారా అని అడిగాను. మళ్లా వస్తానంటున్నారు. ఏ ముఖం పెట్టుకొని వస్తారు? దేని కోసం వస్తారని అడుగుతున్నాను? ఏమి చేశారని వస్తారని అడుగుతున్నాను? అన్యాయం చేశారా లేదా అని అడుగుతున్నాను? మీకు అధికారం ఉంది కాబట్టి ఇప్పటికే చాలా ఐటీ దాడులు చేయమని అధికారులను పంపించారు. రేపు కూడా పంపిస్తారు. నాకు తెలుసు అది. నేను కూడా నిర్ణయించుకున్నాను. ఏమైనా పర్వాలేదు. ఈ రాష్ట్రానికి న్యాయం జరగాలి. ఎవరితో మీరు లాలూచీ పడినా పర్వాలేదు. ప్రజలకు మాత్రం అన్యాయం చేయడానికి వీల్లేదనే దృఢ సంకల్పంతో ముందుకు పోతున్నాం. రాజీనే లేదని నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, విశాఖ రైల్వే జోను.. మీకు (బీజేపీ సభ్యులను ఉద్దేశించి) కూడా ఓట్లు వేశారయ్యా.. విష్ణుకుమార్ రాజు గారు .. మీకు బాధ్యత లేదా?

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (మైక్ లేకుండా): ఉంది సార్ అవకాశం ఇస్తే మాట్లాడతాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అవసరం లేదు, నీ మాట నాకెందుకు. అక్కడికి పోయి అడుగు. నన్ను అడగటానికి మీకు హక్కు లేదు అధికారం లేదు. ఎందుకు అంటున్నానంటే, నేను మాట్లాడేది సెంట్రల్ పైన. వాళ్లు ఇవ్వలేదని చెబుతున్నాను. మీరు కూడా ఆందోళన చేశారు. ఒక ఎంపీని గెలిపించారు. ఒక ఎమ్మెల్యేని గెలిపించారు. అక్కడికి వచ్చి చెప్పారు. ఒడిశా ప్రభుత్వం కూడా చెప్పింది, మాకేమి అభ్యంతరం లేదు మాకు ఒక డివిజన్ ఇవ్వండి చాలని. రూ.7 వేల కోట్లు ఆదాయం వస్తుంది. అక్కడ ఉండే వాళ్లందరూ ఎన్నో ఆందోళనలు చేశారు. ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. సమాధానం చెప్పమంటున్నాను. మళ్లా విశాఖపట్నంలో మీటింగులు పెట్టుకుంటున్నారు. అంటే విశాఖపట్నంలో మీటింగ్ పెట్టుకొని రైల్వే జోన్‌ని ఇవ్వము అని చెప్పడానికి వస్తే వినడానికి అక్కడి ప్రజానీకం సిద్ధంగా ఉన్నారా అని మిమ్మల్ని అడుగుతున్నాను. ఏమి చెబుతారయ్యా మీరు? రైల్వేజోన్ ఇచ్చి రండి వాళ్లు యాక్సెప్ట్ చేస్తారు. ఇక్కడ డబ్బులిచ్చి రండి, న్యాయం చేసి రండి ఒప్పుకుంటారు తప్ప, ఇంకా మాయ మాటలతో ఎదురు దాడితో మీరేదో చేయాలనుకుంటున్నారు. అది వీలు కాదని నేను మీకు తెలియజేస్తున్నాను.

మేము నీళ్లతో ఢిపరౌతునే కడపకు పోయి రాయలసీమ డిక్లరేషన్ ఇస్తారు. ఎంత గొప్ప మంచి మనస్సుండి మీకు. బీజేపీ మేధావులు ఏ మాదిరిగా పని చేస్తున్నారు. నేరుగా పోయి డిక్లరేషన్ ఇచ్చారు. రాయలసీమకు అన్యాయం జరిగిపోయిందంటూరు. ఇవన్నీ చేసిన పెద్ద మనుషులు కడప స్టీల్ ప్లాంట్‌ని ఇవ్వలేదు. అపోజిషన్ పార్టీ నాయకుడు ఉన్నాడు. ఆయన ఇంకా మహా నాయకుడు. కడప స్టీల్‌ప్లాంట్ కావాలని అడుగడు. ఆయన భయం ఏమంటే కడప స్టీల్‌ప్లాంట్ వస్తే ఆయన ఇన్వాల్వ్ అయిన ఇంకొక స్టీల్‌ప్లాంట్ రాదేమోననే భయం. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? దీంట్లో ఏమి తప్పు జరిగిందని నేను అడుగుతున్నాను. గండి కోట నుంచి నీళ్లిస్తున్నాం. మూడు వేల ఎకరాల భూమినిస్తున్నాం. రోడ్లు బ్రహ్మాండంగా ఉన్నాయి. పోర్టు దగ్గర్నే ఉంది. రైల్వేట్రాక్ ఉంది. మీకు ఏమి కావాల్నో అన్ని ఇన్సెటివ్స్ ఇస్తానని నేను చెప్పాను. ఇన్ని చెబితే, అక్కడి ఎంపి ఎమ్మెల్యే నిరవధిక నిరాహార దీక్ష చేశారు. ఇంకొకప్రక్కన మీరు చూస్తే మెకాన్, మెకాన్ ఎవరండి? మీరు ఏమి చెబితే అది రాస్తారు. మీరు రిపోర్టు ఇవ్వొద్దన్నారు వాళ్లు ఇవ్వడం లేదు. మంత్రి ఓపెన్‌గా చెప్పాడు. మీరు ఇవొద్దన్నారు మేము ఇవ్వడం లేదు. నేను ఇవ్వాలని ఉంది ప్రధానిగారు ఒప్పుకోలేదనే పరిస్థితికి వచ్చారు. ఈరోజు నేను అడుగుతున్నాను ఇన్నిసార్లు మిమ్మల్ని అడిగితే, లేదంటే నేను ఒకటే చెప్పాను. రాయలసీమకు అన్యాయం జరగడానికి వీల్లేదు, కడప జిల్లాకు అన్యాయం జరగడానికి వీల్లేదు. అందుకే ఈ ప్రభుత్వం ముందుకొచ్చి రాయలసీమ స్టీల్ ప్లాంట్‌ను కడపలో పెట్టడానికి నిర్ణయం చేసి ఫౌండేషన్ వేశాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పుడు ఆయన్ను అడుగుతున్నాను మాకు మీరు ఇవ్వవలసిన, మీరు పెట్టవలసిన ప్రాజెక్టును మీరు పెట్టలేదు. ఇప్పుడు ఈ ప్రభుత్వం అధ్వర్యంలో పెడుతున్నాం. నేను ఇన్సెంటివ్స్‌ని ఇస్తానన్నాను. భూమి, నీళ్లు, కరెంటు అన్నీ ఇస్తామన్నాం. మీరు పెట్టవలసిన ప్రాజెక్టును పెట్టలేదు కాబట్టి. ఇప్పుడు నేను అడిగాను అయిదు సంవత్సరాలు, పది సంవత్సరాలు నేను కట్టే పన్ను డిఫర్‌మెంట్ ఇవ్వమన్నాం. ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. స్టీల్‌ప్లాంట్ పెట్టకపోతే మీకు ఆదాయం రాదు. స్టీల్‌ప్లాంట్ పెడితే ఆదాయం వస్తుంది. మీరు పెట్టలేకపోయారు కదా ఆ పది సంవత్సరాలు ఇవ్వండి మేము కడతాము.

11.50 AM

దీనికంటే దారుణం ఏముందండి? అమ్మ పెట్టనూ పెట్టదు అడుక్కు తిన్నీయదు.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: లెటర్ ఇవ్వలేదు సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఏ లెటర్ కావాలి నీకు?

(ఆ సందర్భంలో సభలో సభ్యుల నవ్వులు)

ఏ లెటర్ కావాలయ్యా నీకు? లెటర్ ఇవ్వనింక? నిన్ను ఉతికి ఆరేస్తారు బయట పబ్లిక్.

(ఆ సందర్భంలో సభలో సభ్యుల నవ్వులు)

అదే కాదు బయటకు పోతే మిమ్మల్ని ప్రజలు వెకిలి చేస్తారు, గుర్తు పెట్టుకోండి. ఇంక అయిపోయింది. That stage is over.

అధ్యక్షా, ఇంకోప్రక్కన ఈరోజు మీరు చూస్తే విద్యా సంస్థలు 11, మీరిచ్చారా? (ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి గారు బి.జె.పి. పక్ష నేత శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారి వైపు చూస్తూ ప్రసంగించసాగారు) అప్పుడు కాంగ్రెస్ పార్టీ వాళ్లు పెట్టారు. వ్యతిరేకత వచ్చిన తరువాత ఏదో ఒకటి పెట్టి ఇక్కడ ప్రజానీకాన్ని ఇది చేసుకుంటామంటేనే వాళ్లు అన్ని పెట్టినా కూడా ఎలక్షన్స్ వచ్చిన తరువాత 125 సంవత్సరాల చరిత్ర ఉండే కాంగ్రెస్ పార్టీకి రెండు పర్సంట్ ఓట్లే పడ్డాయి, విష్ణుకుమార్ రాజు గారూ. వాళ్లు పెట్టినటువంటి విభజన చట్టంలో హామీల్ని, ప్రత్యేక హోదాను మీరు ఇవ్వలేదంటే, ఇంకా 125 సంవత్సరాలు కాదు, 150 సంవత్సరాలు బి.జె.పి.ని ఇక్కడ ఎవరూ వదిలిపెట్టే పరిస్థితి ఉండదు. మిమ్మల్ని ఇక్కడ క్షమించే పరిస్థితే ఉండదు.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ఇక్కడ తెలుగు గడ్డ మీద పుట్టిన ప్రతి ఒక్కరికీ చెబుతున్నాను. డెఫనెట్‌గా మాకు కూడా ఆత్మగౌరవం ఉంది. ఇది ఎన్.టి. రామారావు గారు పెట్టిన పార్టీ. ఆత్మ గౌరవానికి, ఆత్మాభిమానానికి లోటు లేదు. ఒకవేళ ఆత్మగౌరవంతో ఆడుకోవాలంటే మాత్రం మీరే చూడబోతున్నారు. వాళ్లని క్షమించే పరిస్థితి ఈ గడ్డ మీద రాదు. ఈ గడ్డ మీద పుట్టిన ఎవరైనా సరే, ఉంటారు బ్రిటీష్ వాళ్లకు కూడా సహకరించే వాళ్లున్నారు. అలాంటి వాళ్లు కొంత మంది ఉంటారు కానీ, ఇంత అన్యాయం చేసిన పార్టీ మాత్రం ఎక్కడా లేదు. అన్యాయం చేయడమే కాకుండా ఇప్పుడు ఇంకా మన మానాన మనం బతుకుతామంటే దానికి కూడా అడ్డుపడే పరిస్థితికి వచ్చారు. ఎనిమిది విద్యా సంస్థలిస్తే, రూ. 11,600.00 కోట్లు విలువైన భూమి 2,900 ఎకరాలు ఇచ్చాం. కాంపౌండ్‌వాల్‌కు రూ.130.00 కోట్లు ఇచ్చాం. ఇంకోప్రక్క మీరిచ్చింది రూ.746.00 కోట్లు. కావల్సింది రూ.13 వేల కోట్లు. ఆ విధంగా ఉంటే పూర్తికావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందండి? 30 యేళ్లు పడుతుంది. అంత వరకు మేం wait చేయాలా? అదే మీరు చూస్తే, VIT ఇచ్చాం. SRM University ని ఇచ్చాం. అమృత యూనివర్శిటీని ఇచ్చాం. ఎస్.ఎల్.ఆర్. ఇచ్చాం. బ్రహ్మాండంగా పనులు అవుతున్నాయి. అంటే, ప్రైవేట్ వాళ్లకుండే కమిట్‌మెంట్ మీకు లేదు? బాధ్యత మీకు లేదు? మీరు సమాధానం చెప్పవల్సిన అవసరం లేదా? అదే మాదిరిగా దుగ్గరాజపట్నం పోర్ట్. షల్ అని ఉంది. అది కూడా పెట్టరు. నష్టం వస్తుందని అంటారు. లాభాలొస్తేనే మీరు చేస్తారా? నష్టం వస్తే మీరు చేయరా? ఇంకోపక్క విశాఖపట్టణం - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్

నిధులు ఇవ్వరు గానీ రూ. 17,500.00 కోట్లు ఢిల్లీ – ముంబాయి ఇండస్ట్రియల్ కారిడార్‌లో పెడతారు. మనకు మొండి చెయ్యి చూపిస్తారు. ఇంకోపక్క మీరు ఈరోజు చూస్తే, మనం మాత్రం ఎ.డి.బి. అప్పు తెచ్చుకోవాలి అంటున్నారు. ఇదెక్కడి న్యాయం? దీనికి కూడా సమాధానం చెప్పే పరిస్థితి లేదు. అదే విధంగా పెట్రో కెమికల్ కాంప్లెక్స్, గ్రీన్ ఫీల్డ్, క్రూడాయిల్ రిఫైనరీ వంటివి కూడా ఉన్నాయి. రూ.1,238.00 కోట్లు viability gap 15 సంవత్సరాలు నన్ను ఇవ్వమంటారు. లేకపోతే one time రూ.6 వేల కోట్లు ఇవ్వమంటారు. అంటే, మీరు కొంచెమైనా సరే ఆలోచిస్తే, రాజస్థాన్‌లో 12% ఇచ్చి మనకు మాత్రం 14% ఐ.ఆర్.ఆర్. calculate చేస్తుంటారు. ఇంకోపక్క రూ.21,670.00 కోట్లు నష్టాల్లో ఉన్న గుజరాత్ స్టేట్ పెట్రోలియం కంపెనీని ONGC లో merge చేస్తారు. డబ్బులు కూడా రూ.7,735.00 కోట్లు తీసుకుంటారు. అంటే, నష్టాల్లో ఉండే కంపెనీని లాభాల్లో ఉండే కంపెనీకి కలిపేసి, ఆ డబ్బులు కూడా ఎక్కడ నుంచి వచ్చినాయి? మన దగ్గర్నుంచే వస్తాయి. ONGC main operations మన దగ్గరనే ఉన్నాయి. ఇక్కడ లాభాలుండాలి. గుజరాత్ రాష్ట్రంలో నష్టాల్లో ఉండే కంపెనీలను కలపాలి, మనకు అన్యాయం చేయాలి. ఇదెక్కడి న్యాయం? కనీసం ఈ ప్రాజెక్టును ఇవ్వమంటే, ఇవ్వకపోతే ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులతో మనం హాల్దియా పెట్రో కెమికల్స్‌తో MoU చేసినాం. అది తొందర్లో వచ్చే పరిస్థితి వస్తుంది. అంటే, దీనికైనా మీరు tax exemption ఇవ్వండి. మళ్లీ మన గడ్డ మీద పెట్టాలి. నీళ్లు మనం ఇవ్వాలి. ఇక్కడ అన్నీ రావాలి. మళ్లీ పన్నులు కట్టాలి.

అధ్యక్షా, రెండవది tax incentives. చాలా దారుణంగా తయారైంది. మనకు వీళ్లు ఇచ్చింది కూడా ఏమి లేదు. ఏమి ఇవ్వకుండా మొత్తం అన్యాయం చేసే పరిస్థితికి వచ్చారు. అదే విధంగా విజయవాడ – విశాఖపట్టణం మెట్రో రైల్ ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టును ఇస్తామనే అంశం యాక్ట్‌లో ఉంటే, 2017 వ సంవత్సరంలో కొత్త పాలసీని పెట్టి కూడా దాన్ని కూడా ఎగొట్టే పరిస్థితికి వచ్చారు. పైకి, క్రిందకు తిప్పుతున్నారు. అదే మాదిరిగా మీరు చూస్తే, వడోదరకు మాత్రం రైల్వే యూనివర్శిటీని ఇచ్చుకున్నారు. గుజరాత్ గురించి నేను చెప్పాను. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు నిర్మాణాన్ని మాత్రం రూ.1 లక్ష 10 వేల కోట్లకు ఇచ్చుకున్నారు. మిగిలిన వాటినన్నింటినీ వీళ్ల ఇష్ట ప్రకారం చేసే పరిస్థితికి వచ్చారు. అదే మాదిరిగా Rapid Transit Rail, road connectivity, హైదరాబాద్ నగరం నుంచి అమరావతి నగరానికి రావడానికి గానూ ఏర్పాటు చేయబోయ్యే రహదారి నిమిత్తం ఇంతవరకు ఏమి ఇచ్చే పరిస్థితిలో లేరు. అనంతపురంనకు సంబంధించిన డి.పి.ఆర్. ఇస్తే, దానికి కూడా 50% land acquisition ఖర్చు మనమే పెట్టుకోమంటే, దాన్ని కూడా ఒప్పుకున్నాను. ఎందుకంటే, ఆ శక్తి మనకు లేదు కాబట్టి ఎంత వరకు వీలైతే అంతవరకు చేసుకోవాలని చెప్పి ముందుకుపోయే పరిస్థితికి వచ్చాం. రైల్వే జోన్ విషయంలో కూడా అదేమాదిరిగా చేశారు. రోడ్ల విషయంలో కూడా మీరేదో పెద్దగా చేశామని అంటున్నారు కానీ, మీరు కంపేర్ చేసుకుంటే మహారాష్ట్ర రాష్ట్రానికి, గుజరాత్ రాష్ట్రానికి, వేరే రాష్ట్రాలకు ఇచ్చిన నిధుల కంటే మన రాష్ట్రానికి ఇచ్చినది చాలా తక్కువ. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. వాళ్లతో సమానంగా ఇక్కడ ఇచ్చే పరిస్థితిలో మీరు లేరు. కడాన విమానాశ్రయాల

విషయం. దీంట్లో కూడా విజయవాడలో 700 ఎకరాల భూమిని ఇచ్చాం. తిరుపతిలో 732 ఎకరాలిచ్చాం. రాజమండ్రిలో 800 ఎకరాలిచ్చాం. కడపలో ఇచ్చాం. ఇన్ని ఇస్తే, ఈరోజు ఒక విమానం ఇక్కడ నుంచి సింగపూర్‌కు పోవాలంటే, మళ్లీ viability gap funding మేమే ఇస్తామంటే కూడా flight ఇవ్వలేదు. దానికి కారణమేమిటి ఇక్కడ? ట్యాక్సెసరీలున్నారు. వాళ్లందరికీ బెంచీలు కావాలి. మనుషులు కావాలి, ఎక్సైజ్ వాళ్లకు. దానికి ఎవరు పెట్టుబడి పెడతారంటే, అది కూడా మనమే ఇస్తాం. అయిన కూడా రూల్స్ పర్మిట్ చేయవు కాబట్టి మేమివ్వమంటే కూడా గట్టిగా మేం ఫైట్ చేస్తే ఒక ఫ్లైట్ ఇచ్చారు. మొదటి రోజునే, ఒక నెలలోనే viability gap funding ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా ప్రయాణికులు పెరిగే పరిస్థితికి వచ్చింది. ఇలాంటివి మీరు చేసినప్పుడు సమాధానం ఏమి చెబుతారని నేను అడుగుతున్నాను. ఇప్పుడు ఇంకో రన్‌వే. రన్‌వే పనులు అవుతున్నాయి. అదే విధంగా టర్మినల్ బిల్డింగ్. వాటిని కూడా చేసే పరిస్థితులో వాళ్లు లేరు. అంటే, మీరు కావాలని దాన్ని కూడా అడ్డం పెట్టాలని చూస్తున్నారు. అందుకే నేను అన్నాను. ఈ విశాఖపట్టణం, భోగాపురం విమానాశ్రయాల నిర్మాణాన్ని మీకు ఇవ్వాల్సిన అవసరం లేదు. మేమే వాటిని నిర్మించుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం వాటిని కట్టుకోవాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాం తప్ప కేంద్ర ప్రభుత్వంతో లాభంలేదనే ఆలోచనకు మేం వచ్చామంటే, మీరు చేసిన పనేమిటి ? మళ్లీ దానికి కూడా మీరు అడ్డం పెడుతున్నారు. మీరు మాత్రం ప్రైవేట్ వాళ్లకు ఇచ్చుకోవాలి. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో ప్రైవేట్ వాళ్లకు ఇచ్చుకోవచ్చు గానీ మనం ఇస్తే మాత్రం అందుకు అడ్డు పెట్టడం జరుగుతోంది. చాలా దుర్మార్గంగా పనిచేసే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా, అసెంబ్లీ సీట్లు. దీనికి కూడా మీరు అడ్డుపడ్డారు. సింపుల్ విషయం. అంటే మీకు ఎంత అసూయ. ఒకవేళ యాభై సీట్లు ఎక్కువ వస్తే నేను బలపడిపోతానని, flexibility వస్తుందని మీరు దానికి కూడా ఆలోచించారంటే ఎంత దుర్మార్గమో ఆలోచించాలి. గ్రేహౌండ్స్ విషయంలో కూడా అదే మాదిరిగా చేశారు. ఇంత వరకు డబ్బులు ఇవ్వకుండా పోయారు. షెడ్యూల్ IX మరియు X విద్యా సంస్థలు. దీంట్లో షెడ్యూల్ IX లో మీరు చూస్తే, షీలా బేడి కమిటీ రిపోర్ట్ ఇచ్చింది. మొత్తం నవంబర్ 18 వరకు ఆమె టర్మ్‌ను పొడిగించి 91 సంస్థలు మొత్తం 54 సంస్థల పైన కమిటీ సిఫారసులు ఇచ్చారు. 41 సంస్థల మీద మనం కూడా ఆదేశాలిచ్చాం. ఇంత వరకు అది కూడా అయ్యే పరిస్థితి లేకుండా పోయింది. షెడ్యూల్ X విషయంలోనైతే మొత్తం 142 సంస్థలు. ఇవన్నీ కూడా సుప్రీమ్ కోర్టుకు పోతే, సుప్రీమ్ కోర్టు కూడా 58:42 నిష్పత్తి ప్రకారం పంచుకోవాలని చెప్పి చెప్పింది. కానీ, కేంద్రం ఏకపక్షంగా మనకు వ్యతిరేకంగా చేసే పరిస్థితికి వచ్చింది. అందులో కూడా మీరు చూస్తే, మీరు చేసిన పని ఏమిటి? ఇవి మొత్తం 89 institutions రూ. 1,58,508.00 కోట్లు అని మన వాళ్లు ఎస్టిమేట్ చేశారు. Schedule X క్రింద ఉన్న మొత్తం 142 institutions వచ్చేసి రూ. 38,772.85 కోట్లుగా ఎస్టిమేట్ చేశారు. ఎ.పి. భవన్‌కు 19 ఎకరాల భూమి, రూ. 7 వేల కోట్లుగా లెక్కవేశారు. మొత్తం కలిస్తే రూ. 2,04,240.00 కోట్ల విలువైన ఆస్థులు ఇరు రాష్ట్రాల మధ్యలో ఏ విధంగా పంపకాలు చేసుకోవాలోనే

విషయమై discussion లో ఉన్నాయి. నేనేమి చెప్పాను. ఒకవేళ మీరు ఈ డబ్బులు ఇవ్వలేకపోతే కేంద్రం తరఫున మీరు మాకివ్వండి. తెలంగాణ ప్రాపర్టీస్ అక్కడే ఉండనీయండి. కానీ, ఈ రాష్ట్రానికి న్యాయం చేయండంటే అది కూడా చేయకుండా అడ్డం పెట్టే పరిస్థితికి వచ్చారు. ఇంకోపక్కన ఈ రోజు మీరు చూస్తే, నది బోర్డ్ నిర్వహణ అట్లే ఉంది. టి.ఆర్. అండ్ బి., జి.ఆర్.ఎం.బి., ఇంకోపక్క ఎ.పి.భవన్ నిర్మాణాన్ని కూడా చేసుకునే పరిస్థితి లేదు. ఎన్ని సార్లు ఢిల్లీకి వెళ్లాను? యు.సి.లు పెట్టారు. పి.డి.అకౌంట్ల అవినీతి పెట్టారు. ఇంకోపక్క జనసేన పార్టీ తరఫున ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్ట్ ప్రకారం మీరు ఒకసారి చూస్తే, వాళ్లు రూ.74,542.00 కోట్లు ఇచ్చారు. అట్లాగే జయప్రకాశ్ నారాయణ్ గారు ఒక రిపోర్ట్ ఇచ్చారు. వాళ్ల Fact Finding Report కాకుండా ఒక రిపోర్ట్ ఇచ్చారు. ఇది Foundation for Democratic Reforms. ఇందులో Judges, Ex. Judges, Civil Servants, విద్యావేత్తలు అందరు కూడా ఉన్నారు. కడాన 14th Finance Commission లో పనిచేసినటువంటి శ్రీ వై.కె.అలగ్, శ్రీ గోవింద రావు లాంటి ప్రముఖులంతా ఉండి రూ.1,03,904.00 కోట్లు రావాలని వాళ్లు ఎస్టాబ్లిష్ చేసే పరిస్థితికి వచ్చారు. అంటే, ఇండిపెండెంట్‌గా చెప్పినా వినరు. మనం చెప్పినా వినరు. అడుక్కున్నా వినే పరిస్థితిలో లేరు. దీని మీద ఎందుకు ఇంత శ్రమ పడాల్సి వచ్చిందో మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీనిపైన కోర్టుకు కూడా వెళ్లాం. మనకు జరిగిన అన్యాయం విషయానికి గానూ కోర్టుకు కూడా వెళ్లాం. లోక్‌సభలో మీరు చూశారు. పది సంవత్సరాలు. ఎవరైనా ఏకపక్షంగా పోరాడిన పార్టీ రాష్ట్రం కోసం ఉందంటే, అది తెలుగుదేశం పార్టీ ఎం.పి.లు తప్ప ఆనాడు, ఈనాడు వేరేవాళ్లు లేరు.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

పాపం వాళ్లు స్పీకర్ పోడియం దగ్గర, గాంధి విగ్రహం దగ్గర, మంత్రుల దగ్గర అనునిత్యం పోరాటాలు చేస్తూనే వచ్చారు. ఆరోజు చేశారు, ఈరోజున చేశారు.

12.00 PM

అంటే ఇండిపెండెంట్‌గా చెప్పినా వినరు, మనం చెప్పినా వినరు అభ్యర్థించినా వినే పరిస్థితిలో లేరు. మనం దీనిమీద ఎందుకు ఇంత శ్రమపడవలసి వచ్చిందనేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీనిపైన మనకు జరిగిన అన్యాయానికి కోర్టుకు కూడా వెళ్లాము. లోక్ సభలో మీరు చూశారు పది సంవత్సరాలు రాష్ట్రం కోసం ఎవరైనా ఏకపక్షంగా పోరాడిన పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ, ఎంపీలు తప్ప ఆనాడు, ఈనాడు వేరేవారు లేరు.

(చప్పట్లు)

పాపం వాళ్లు పోడియం దగ్గర, గాంధీ విగ్రహం దగ్గర మంత్రులు దగ్గర అనునిత్యం పోరాటాలు చేస్తూనే వచ్చారు. ఆరోజు చేశారు, ఈ రోజు చేశారు 377 కింద ఎన్నో వాయిదా తీర్మానాలు ఇచ్చారు. జీరో అవర్ చర్చ చేశారు, షార్ట్ డిస్కషన్ చేశారు, కాలింగ్ అటెన్షన్ ఇచ్చారు. మొదటిసారిగా 115

సంవత్సరాలు తరువాత అవిశ్వాస తీర్మానం. 126 మంది సభ్యులను మొబిలైజ్ చేశారు అంటే అది ఒక రాష్ట్రం కోసం ఒక ప్రాంతీయపార్టీ ఒక ఎన్‌డీఏ పైన అవిశ్వాస తీర్మానం పెట్టామంటే అప్పటికైనా మీరు గుర్తు పెట్టుకున్నారా అంటే మీరు గుర్తు పెట్టుకోలేదు. ఇంకొకపక్కన చూస్తే 52 సార్లు ఈ అంశాలన్నీ లేవనెత్తించడం జరిగింది. చాలా గట్టిగా పోరాడారు, తిరగని చోటు అంటూ లేదు. ఇన్ని ప్రయత్నాలు మేము చేశాము కడాన ఈ రోజున చివరిబడ్జెట్ ఇది, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్. ఈ రోజు అయినా మీకు కనికరం వచ్చిందా అందుకే విధిలేని పరిస్థితుల్లో ఈ రోజు ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన జేఏసీ వారు ఒక పిలుపు ఇచ్చే పరిస్థితికి వచ్చారు. రేపు 13వ తారీఖున అప్రొప్రియేషన్ ఉంది. కడాన మళ్లా మేము నిర్ణయించుకున్నాము 11వ తారీకున ఢిల్లీ లోనే ప్రధానమంత్రి గారికి గుర్తువచ్చే విధంగా ఆ పార్లమెంట్‌లో ఉండే ప్రతి ఒక్కరూ గుర్తించే విధంగా అన్యాయం చేశారు అని నిలదీయడానికి ఢిల్లీలోనే నిరాహార దీక్షను మనం నిర్వహించుకోబోతున్నాం.

మనం అన్నీ ప్రయత్నాలు చేశాము, పోరాడుతున్నాం, రాజీ లేదు, వదలిపెట్టే సమస్య లేదు. ఇది ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయం అందుకే అధ్యక్షా, మళ్లీ ఢిల్లీలో కూడా దీక్ష నిర్వహించి అక్కడ పోరాడుతాం తరువాత రోజున అక్కడ ప్రెసిడెంట్ ఇండియాకు కూడా విన్నవించుకుంటాం. ఆ తరువాత ప్రజలే నిర్ణయిస్తారు. ఎంత అన్యాయం జరిగిందన్న విషయాన్ని, ఎంత దారుణం జరిగిందన్న విషయాలను ప్రజల ద్వారా దేశానికి చెప్పాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ దేశంలో భాగమే అధ్యక్షా ఇంతటి దుర్మార్గంగా చేయడం చాలా బాధవేస్తోంది. అయితే ప్రతిపక్షం అధ్యక్షా, ఎక్కడ ఉందో అర్థం కాలేదు. అసెంబ్లీకి రారు, సెషన్స్ జరుగుతున్నాయి, నెలనెలా జీతాలు మాత్రం ప్రామ్ట్‌గా తీసుకుంటున్నారు. ఆ విషయం మీకే తెలియాలి అధ్యక్షా మాకు తెలియదు. జీతాలు తీసుకోవాలి, పెర్క్స్ తీసుకోవాలి, మీటింగ్స్‌కు రావాలి అసెంబ్లీకి మాత్రం రాకూడదు. ఇదెక్కడి న్యాయమో నాకు అయితే అర్థం కావడం లేదు. వీళ్లకు మోదీగారిపైన అపారమయిన నమ్మకం ఎందుకంటే వీళ్ల కేసులన్నీ మాఫీ చేస్తున్నాడు. చాల సులభం అయిపోయింది. రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించక మునుపే ఆయన కాళ్లమీద పడుతారు. ఇది లాలూచీ రాజకీయం కాకపోతే ఇంకేంటి? ఇంకొకపక్కన పీఎంఓ ఆఫీసులో కూర్చుంటారు కేసుల కోసం లాలూచీ పడి పోతారు. బీజేపీని సాక్షిలో ఒక మాట కూడా రాయరు. ఎన్ని చేసినా పట్టించుకోరు. వీళ్లువీళ్లు అంటారు మాకేమీ సంబంధం లేదని అంటారు. కానీ చాలా దగ్గరగా పనిచేస్తున్నారు. లేకపోతే మీకు ఒక్క ఓటు లేదు ఇక్కడ మీకు అంత నమ్మకం ఎందుకు వచ్చింది. దొడ్డిదారిన వేరేవాళ్లు ఉన్నారు. వాళ్లకు సహకరిస్తే మీకు సీట్లు వస్తాయని తప్ప మీకు వేరే ఆలోచన లేదు. అందుకనే అధ్యక్షా ఈ రోజు చూస్తే, ఇంకొకపక్కన అనేక విషయాల్లో పెట్రోల్, డీజిల్ కాని ఇంకా ఎన్ని వస్తే, వాటన్నింటి గురించి వీరు మాట్లాడరు. మీరు ఒక్కసారి గుర్తుపెట్టుకోండి తిరుపతిలో మోదీగారు ఏమి మాట్లాడారు.. స్కామ్ ఆంధ్ర కావాలనా స్వర్ణాంధ్ర కావాలనా ఏది కావాలనో మీరే నిర్ణయించుకోండి రాష్ట్రాన్ని లూటీ చేసిన వారిని వదలిపెట్టే పరిస్థితి లేదు జైలుకు వెళ్లిన ఆర్థిక నేరగాళ్లను ఓడించండి. ఒక వ్యక్తి ముఖ్యమంత్రి కావడం కోసం వైఎస్ఆర్‌సీపీ ఏర్పడింది. విశాఖలో.. విశాఖ ప్రజలు బాంబుల

సంస్కృతి దిగుమతి చేసుకుంటారా, గూండా రాజకీయాలు కావాలా? వైఎస్ఆర్‌సీపీతో పొత్తు ఉండదు, భవిష్యత్తులోనూ వైఎస్ఆర్‌సీపీతో మాకు పొత్తు ఉండదు. అవినీతి నేతలకు మా పార్టీలో చోటే లేదు. అవినీతి నిర్మూలనకు మాపార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుంది. జగన్‌కు కూడా ఇది వర్తిస్తుంది. ఇది ఎన్నికలకు ముందు మాట. ఇప్పటి మాట.. ఇద్దరూ twins అయిపోయారు అవినీతి, బీజేపీ రెండూ అనుబంధం.

(ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాల రావు తమ స్థానం లో కూర్చొని ఇది మీ అపోహ అండి అన్నారు.)

మా అపోహ కాదు జరుగుతున్నాయి. మీ ఇద్దరికీ అనుబంధం అయిపోయింది. మీరు మాట్లాడినప్పుడు మొన్న చూస్తే, కేసీఆర్.. మెచ్యూర్డ్ లేరా... మీ ఇష్ట ప్రకారం అన్యాయం చేస్తుంటే, మీరెవరు మాట్లాడటానికి.. మీ నాయకుడు చెప్పారు, నేను చెప్పలేదు. నేను వైఎస్ఆర్‌సీపీ ట్రాప్‌లో పడ్డాను.. నేను పడలేదు అవినీతి ఉచ్చులో బీజేపీ పడింది. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు అవినీతి ఉచ్చులో పడిపోయారు. చెప్పే మాటలకు చేసే చర్యలకు పొంతన ఉండాలి. మీ దృష్టిలో మెచ్యూరిటీ అంటే అడగకుండా మీకు ఊడిగం చేయడం మెచ్యూరిటీ. అంతేనా నా జీవితంలో నేను అది చెయ్యను. నిన్న మీరు చూశారు కాకినాడలో ఒక మహిళ ఆవిడ చూపించిన స్ఫూర్తి నా మనస్సుకు చాలా ఆనందం కలిగింది. ఇక్కడ నిన్న ముత్యాలమ్మ మామూలు మహిళ సమాజం పట్ల ఒక బాధ్యత ఉంది. మానవత్వంతో మనిషి రూపంలో ఉండే దేవుళ్లు వాళ్లు. నాజీవితంలో ఎవరికీ పాదాభివందనం చెయ్యను అలాంటి వారికి నేను పాదాభివందనం చేశానంటే అది గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

(చప్పట్లు)

మానవత్వం ఉండాలి , సమాజం పట్ల బాధ్యత ఉండాలి. అది లేనివాళ్లు మనుష్యులే కాదనిచెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. నేను Interview అడిగెతే ఇవ్వరు ప్రధానమంత్రి మూడు నెలలు. అదే 11కేసులలోని ఎ-1, ఎ-2కు మాత్రం Right Royal గా మీ దగ్గర Interviews. ఇప్పుడు మీరు మాట్లాడే పరిస్థితికి వచ్చారు. ఇంకొకపక్కన మొదటిలో టీఆర్ఎస్ ఐతే మనకు సపోర్ట్ చేస్తామంటారు. ఇటీవల అయితే అన్నీ స్టేట్‌మెంట్స్ అధ్యక్షా, మొత్తం వ్యతిరేకం చేసే పరిస్థితికి వచ్చారు. ఒకటి రెండూ కాదు నరేంద్రమోదీ గారితో కలసిన తరువాత వాళ్లు చాలా క్లియర్‌గా, మీరు చూస్తే, మనకు వ్యతిరేకం చేయడం . Andhra Pradesh Special status tag will harm Telangana - KCR. అదేమాదిరిగా TRS will stall Polavaram works - Harish. ఇంకొకపక్కన అధ్యక్షా, "KCR Opposed to Polavaram ordinance", ఈ విధంగా మీరు చూసినప్పుడు ఎక్కడికక్కడ వీళ్లు కూడా ఈరోజు oppose చేసే పరిస్థితి వచ్చారు. అంటే చెప్పే మాటలు.. వీళ్లు oppose చేస్తే నరేంద్రమోదీ గారు కొత్త ప్రపోజల్ పెట్టించారు అధ్యక్షా. అదే Federal Front ప్రపోజల్. Federal Front పెట్టి కేసీఆర్ లేదా జగన్ వీళ్లంతా కలిసి ఇక్కడ రాజకీయం చేయాలనే ప్రయత్నానికి వచ్చారు. ఇంకొక పక్కన నాది యు టర్న్ అన్నారు. నేను అడుగుతున్నాను ఈ రోజు గుర్తుపెట్టుకోవాలి, నాది యూటర్న్ కాదు నాది రైట్ టర్న్

నాది ధర్మపోరాటం అంతిమంగా గెలిసేది ధర్మపోరాటం ధర్మమే గెలుస్తుంది. ధర్మాన్ని మనం రక్షిస్తే, ధర్మం మనలను కాపాడుతుంది. మీరు చేసేది అధర్మపోరాటం. మీ విధానమే అధర్మం. మీరు చేసే పెత్తందారీ వ్యవస్థకు ప్రజలు తొందరలోనే గుణపాఠం చెప్పబోతున్నారు. అందుకే 11 జిల్లాల్లో ధర్మపోరాట దీక్షలు పెట్టాము. మరొక దీక్ష అమరావతిలో పెడుతాం. మీరు చెప్పేది 98 శాతం హామీలను అమలు చేశామంటున్నారు. ఇంకొకపక్కన 10 సంవత్సరాలు గడువు ఉంది, 04 సంవత్సరాలు అయింది అన్నీ చెయ్యాలనా అని మాట్లాడుతారు. పంజాబు, హర్యానా విడిపోయి 40 సంవత్సరాలు అయింది ఏపీకి నాలుగు సంవత్సరాల్లోనే అన్నీ చేయాలనా అంటారు ఇంకా పోర్టు, ఎయిర్‌పోర్టులు, రైల్వే జోన్స్ పరిశీలనలో ఉన్నాయి, పరిశీలిస్తున్నాము అని మాట్లాడే పరిస్థితికి వచ్చారు. హైకోర్టు అభివృద్ధికి కూడా అడ్డుకునే పరిస్థితికి వచ్చారు. మీరు అసెంబ్లీ మయసభ కట్టుకుంటారా ప్రభుత్వ భవనాలు నిర్మించరా అని మాట్లాడుతారు. పీడీ అకౌంట్ల విషయంలో మొత్తం అవినీతి జరిగిపోయింది అని మాట్లాడుతారు. ఇంకొకపక్కన అమరాతి నిర్మాణానికి బాండ్ల ద్వారా డబ్బులు సేకరిస్తే దానిని కూడా విమర్శిస్తారు. జగన్ కేసులన్నీ నీరు కారుస్తారు. మీరు ఆర్థిక నేరగాళ్ల అందరనూ కాపాడుతారు. ఇక్కడే కాదు, కడాన మీరు చూస్తే ఒకటి రెండూ కాదు చాలా విషయాల్లో చూడొచ్చు.

12.10 PM

ఇంకొక పక్కన దిల్లీ చర్చి ఫాదర్, క్రిస్టియన్‌లో పెరుగుతోన్న అభద్రతాభావంపై ప్రశ్నిస్తే స్పందించరు. ఇంకొకపక్క న నేను ఎప్పుడో 8 సంవత్సరాల మునుపు బాబ్లీకోసం పోరాడితే ఇప్పుడు ఆ కేసుల నోటీసులు పంపించి అక్కడ కూడా ఒత్తిడి తేడానికి ప్రయత్నం చేస్తారు. నిన్న మీరు చూశారు. కోడికత్తి కేసు. NIA. మీకు ఏమి అధికారం ఉందని నేను అడుగుతున్నాను. Who are you? ఇది రాష్ట్రానికి సంబంధించిన విషయం. Law and Order. ఇదే నరేంద్రమోదీగారు ముఖ్యమంత్రిగా ఉండి NI Act వస్తే oppose చేశారు. అప్పుడు కేంద్రంలో ఉండి, కాదు, పెద్ద పెద్ద కేసులు మాత్రమే తీసుకుంటాం, టెర్రరిస్టు కేసులు, ఎక్కడైనా దేశ భద్రత, ఇంటర్‌స్టేట్‌కు సంబంధించనవి మాత్రమే తీసుకుంటామని, వేరే ఏవీ తీసుకోలేమని చెప్పిన మీరు కడాన కోడికత్తి కేసు కూడా తీసుకున్నారు.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

సమాధానం చెప్పమని నేను అడుగుతున్నాను. కోడికత్తి కేసు మీరు తీసుకున్నారు, ఏం చేశారు? ఏమైనా దొరికిందా? కోడి గుడ్డుకు ఈకలు పీకారు.

(ఈ సమయంలో సభలో నవ్వులు)

అదే జరిగింది ఇప్పుడు. రిపోర్టు చూడండి. కోడికత్తి కథ ఆయన మాట్లాడాడు. మీరు (బిజెపి ప్రభుత్వం) ఇది తీసుకున్నారు. మీరూ చేసి, రాష్ట్ర ప్రభుత్వంలో సిట్ ఏం చేసిందో అదే చెప్పే పరిస్థితికి వచ్చారు. ఏం మీకు సిగ్గు అనిపించలేదా, మీ ప్రభుత్వానికి సిగ్గు అనిపించలేదా?

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

అధికారాలు మీరు తీసుకుంటారా? అధికారాలు మీకు వదిలిపెట్టి మేం చేతులు కట్టుకొని ఇక్కడ కూర్చోవాలా?

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు సిగ్గు సిగ్గు అని అన్నారు)

సిబిఐని నేను విత్‌డ్రా చేస్తే గింజుకున్నారు. ఏంటండీ సిబిఐ? ఎందుకు ఇవ్వాలి మీకు? ఆస్థానా అనే అవినీతిపరుడ్ని మీరు తీసుకొని అక్కడ పెట్టుకొని మీ ప్రధానమంత్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు IG (Intelligence) గా ఉండి, అవినీతిపరుడుగా ఉంటే తెలిసి తీసుకుపోయి అక్కడ పెట్టి వ్యవస్థను భ్రష్టును పట్టించిన మీకు నేను సహకరించాలా? అంటే మీరు ఎక్కడికి పోతున్నారు. అందుకనే అధ్యక్షా, ఇవన్నీ గుర్తు పెట్టుకోవాలి.

అధ్యక్షా, ఇంకొకపక్కన ఈ వైసిపి నేతలను మనం చూస్తున్నాం. అన్నిటికీ అడ్డం. ఈరోజు పోలవరంపైన, పట్టిసీమ పైన కోర్టుకు పోతారు, రాజధానిపైన ట్రైబ్యునల్ కోర్టులకు వెళతారు, పార్లమెంట్‌లో మాట్లాడరు, అవిశ్వాసంపై స్పందించరు. అంతకుముందు అయితే నాతో ఒక మాట అన్నారు. మేము అవిశ్వాస తీర్మానంపై గట్టిగా ఫైట్ చేస్తాం, మీరు కూడా మమ్మల్ని ఫాలో కండి అంటే నేను చెప్పాను. వీళ్లను నమ్ముకుంటే గొర్రె తోక పట్టుకొని గోదావరి ఈదినట్టు అవుతుంది అని చెప్పి, అదే తెలుగుదేశం పార్టీ అనౌన్స్ చేసిన తర్వాత within no time, 126 మంది ఎంపీలు వచ్చి వ్యతిరేకంగా ఓటు వేశారంటే అదీ తెలుగుదేశం పార్టీకు ఉండే విశ్వసనీయత.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. అదేమారుగా ఈరోజు మీరు చూస్తే తిరుమల తిరుపతి దేవస్థానం పైన మీరు విమర్శిస్తారు. కనీసం దేవుని దగ్గరకు రావొద్దండి. వస్తే మాత్రం దేవుడే చూసుకుంటాడు. నాకొక నమ్మకం కూడా ఉంది. కలియుగ వెంకటేశ్వర స్వామి, ఎవరైనా గాని ఆయనతో ఆడుకోవాలనుకుంటే

మాత్రం మీతో ఆయన ఆడుకుంటాడు. (సభలో నవ్వులు) నెక్స్ట్ జన్మ కాదు, ఈ జన్మలోనే చూసుకుంటాడు. నేను అందుకే నిన్న కూడా చెప్పాను. నాకుండే పెద్ద శక్తి, ఈ రాష్ట్రానికి ఉండే పెద్ద దిక్కు గాని, పెద్ద ఆశీస్సులు గాని వెంకటేశ్వర స్వామే, ఆయనే కాపాడతాడు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆయనతో కూడా ఆడుకోవద్దు అని కోరుతున్నాను. దాంట్లో కూడా మీరు ఎన్ని ఆటలు ఆడారండి? కడాన హిందూయిజాన్ని, హిందువులను రక్షిస్తామని మాట్లాడే మీరు, రామమందిరం కోసం మాట్లాడే మీరు, తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రను కూడా దెబ్బతీయడానికి కూడా వెనుకాడరు అంటే మీ రాజకీయం కోసం... మొత్తం రాజకీయం తప్ప ఇంకొకటి కనపడడం లేదు. ఇప్పుడు కూడా చెబుతున్నాను. నా జీవితాంతం, నేను వెంకటేశ్వరస్వామి దగ్గరకు ఎప్పుడు పోయినా మామూలు భక్తుడిగానే పోతాను తప్ప ముఖ్యమంత్రిగా, మాజీ ముఖ్యమంత్రిగా కానేకాదు. అదీ నా నిబద్ధత, అదీ నా పవిత్రత అని చెప్పి మరొక్కసారి మీకు తెలియజేస్తున్నాను.

ఇంకొకపక్క మత సామరస్యాన్ని కాపాడడంలో మాత్రం నంబర్ వన్ ఎవరూ అంటే తెలుగుదేశం పార్టీ ఉంటుంది.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అన్ని మతాలనూ, అన్ని ప్రాంతాలనూ గౌరవించాలి. వారి వారి స్వశక్తితో వారు ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. అధ్యక్షా, రైతులను రెచ్చగొడతారు, ఇక్కడ పంటలను తగలబెడతారు. తుని సంఘటన మీరు చూశారు. కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నం చేశారు. ఇవన్నీ చేసి, మొన్న మీరు చూస్తే కెటిఆర్, వీళ్లంతా మంతనాలు చేసి కడాన రూ.5,000 కోట్లు మనకు విద్యుత్ బిల్లులు తెలంగాణా నుంచి రావలసినవి పెండింగ్ ఉన్నాయి. రెండవ పక్కన ఏదీ కానీయకుండా అడ్డం పడే పరిస్థితికి వచ్చారు. పోలవరానికి అడ్డం పడే పరిస్థితికి వచ్చారు. వీళ్ల ముగ్గురిదీ ఒకటే అజెండా. నరేంద్రమోదీగారికి మనం డెవలప్ కాకూడదు, ఆయన్ని ఎవ్వరూ కూడా విమర్శించకూడదు, కెసిఆర్‌కి ఆయన అసమర్థత కప్పిపుచ్చుకోవాలంటే ఆంధ్రప్రదేశ్ డెవలప్ కాకూడదు, ఇంకా ఇబ్బంది పడాలి. ఇద్దరికీ సరైన ఏజెంట్ జగన్మోహన్‌రెడ్డి. ఈయనకు కేసులు ఉన్నాయి. వాళ్లు చెప్పినట్టు ఆడతారు, నేను ఆడను. ఈ రాష్ట్రం

కోసం ఫైట్ చేస్తాను. అందుకే వీళ్లందరూ కలిసి రాష్ట్రానికి అన్యాయం చేసే పరిస్థితికి వస్తున్నారు. ఇది చాలా దుర్మార్గం అని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకొకపక్కన ఈరోజు బిజెపి పాలన. ఏంటయ్యా మీరు చేసిన పని? రాష్ట్రానికి అన్యాయం చేశారు. పోనీ దేశాన్ని వదిలిపెట్టారా? దేశాన్ని ఇంకా భ్రష్టు పట్టించే పరిస్థితికి వచ్చారు. ఈరోజు GST, Demonetization, Banks scam, RBI crisis, Rafale ఎక్కడికి, ఏమి క్రైసిస్. మీరు నా గురించి మాట్లాడతారు. నేను అడుగుతున్నాను, డీమానిటైజేషన్ చేశారు. నోట్ల రద్దు, డీమానిటైజేషన్‌లో, డిజిటల్ కరెన్సీలో రిపోర్టు నేనే ఇచ్చాను. అమలు చేశారా? ఎందుకు చేశారు? మీ రాజకీయ స్వార్థం కోసం చేశారు. ఇప్పుడు కూడా ఎటిఎంలలో డబ్బులు లేవు, డబ్బులు ఉన్నాయా? నిన్న కూడా మావాళ్లు... నేను పెన్షన్ ఇవ్వాలీ అంటే ఆ పెన్షన్లవి ముందు బ్యాంక్‌లకు తెప్పించి ఆ డబ్బులివ్వండయ్యా, మావాళ్లకు పెన్షన్ ఇవ్వాలని అడుక్కునే పరిస్థితి వచ్చిందంటే, సంపాదించిన డబ్బులు కూడా ఖర్చు పెట్టుకోలేని పరిస్థితి ఈ దేశంలో ఉందంటే, అదీ మీ బిజెపి ప్రభుత్వం సాధించిన ఘనమైన విజయం. అది గుర్తు పెట్టుకోవాలి.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇంకోపక్కన మీరు చూస్తే RBI. పాపం ఆయన పోరాడలేక, ఆ టెన్షన్ భరించలేక పారిపోయాడు. ఏమన్నారు మీరు? పాపాలు చేయమన్నారు. డబ్బులు ఇమ్మన్నారు. డబ్బులిస్తే బ్యాంకు మునిగిపోతుంది. నేను ఉన్నంతవరకూ ఈ పని చేయలేను అని ఆయన అన్నారు. ఒత్తిడి వేస్తే ఆ ఒత్తిడి భరించలేకుండా అతను రాజీనామా చేశాడంటే, ఒక మంచి వ్యక్తిని మీరు పొట్టనపెట్టుకున్నారు. మళ్లీ మీరు పొగిడారు. ఇంత దుర్మార్గమైన కార్యక్రమం ఎక్కడైనా ఉందా?

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

జిఎస్టీ అట్లానే తయారయింది. ఒకటి కాదు, బ్యాంక్స్ స్కామ్‌లు, అన్ని బ్యాంకులూ మూసుకుపోయాయి, భవిష్యత్తులో ఇంకా దెబ్బ తింటాయి. ఎంత దారుణం అంటే అధ్యక్షా, బ్యాంకులను అయితే మీరు ఒకసారి చూస్తే all non performing assets అన్నీ కూడా. ఈరోజు దానికి కారణం మీరే (బిజెపి ప్రభుత్వమే). అవన్నీ కూడా ఆక్షన్ వేసేసి రూ.4,000 కోట్లు ఒక కంపెనీ ఉంటే

రూ.400 కోట్లకు అమ్మేశారు. ఎవరి డబ్బులు ఇవి, ప్రజల డబ్బులు. అదేగనుక దానిని రివైవ్ చేయాలనుకుంటే మీరు చాలావరకు రివైవ్ చేసేవాళ్లు. అవి కూడా చేయలేకపోయారు.

నిన్ననే NSSO Report. అక్కడుండే ఇద్దరు వ్యక్తులు రాజీనామా చేసే పరిస్థితికి వచ్చారు. 45 సంవత్సరాల్లో ఇంత పెద్ద ఎత్తున నిరుద్యోగం ఎప్పుడూ రాలేదు, పెద్ద ఎత్తున నిరుద్యోగం వచ్చిందని వాళ్లు చెప్పారు. చైనా పేపర్ వాళ్లు కూడా రాసే పరిస్థితికి వచ్చారు. దానిపైన వాళ్లు రిపోర్టు రాస్తే మీ రిపోర్టు తప్పు, కాబట్టి ఒత్తిడి పెంచి దానిని కరెక్ట్ చేయమంటే, మేము కరెక్ట్ చేసే సమస్య లేదు, ఇది వాస్తవం చెబుతున్నాం. మీకోసం మేము మారం అంటే వాళ్లు రాజీనామా చేసి వెళ్లిపోయే పరిస్థితికి వచ్చారు. దానికి ఏం సమాధానం చెబుతారండీ మీరు? మీకు గ్రోత్ ఎంత వచ్చిందండీ? 7.3 శాతం. ఆ 7.3 శాతం ఏంటీ, 2005 – 2006వ సంవత్సరపు అంచనాలు. 2011-12 అంచనాలు కావు అవి. అంటే అది చేస్తే కూడా, అంటే మీ ఉద్దేశం, రఫ్‌గా చూస్తే ఈరోజు రాష్ట్రంలో 5 శాతం కంటే గ్రోత్ ఎక్కువ రాలేదు. అంత దుర్మార్గమయ్యే పరిస్థితి వచ్చింది. ఒక CBI, ED, CBDT, CBC, ECI, NII, NSA, Governor వ్యవస్థ అన్నీ భ్రష్టు పట్టిపోయాయి. జేబు సంస్థలు... ఇది ఏవిధంగా అభివర్ణించాలో నాకైతే అర్థం కాలేదు. ఇంతవరకూ చరిత్రలో ఎప్పుడూ జరగనంత మిస్‌యూజ్ మీరు చేసే పరిస్థితికి వచ్చారు. ఒక ఐఎఎస్ ఆఫీసర్ Faesal అయితే మెరిటోరియస్ క్యాండిడేట్ జమ్ము అండ్ కశ్మీర్‌లో రాజీనామా కూడా చేశారు. నేను భరించలేకపోతున్నాను, అవసరమైతే పబ్లిక్‌లోకి వచ్చి అయినా పోరాడతాను అని చెప్పి బయటకు వచ్చే పరిస్థితికి వచ్చారు. కేరళలో మీరు రెచ్చగొట్టే పరిస్థితికి వచ్చారు. ఇంకా ఇక్కడ కూడా చాలా రెచ్చగొట్టాలని మీరు చూస్తున్నారు. ఇంకా మీవల్ల ఏమీ కాలేదు. అయ్యప్పస్వామిని కూడా అడ్డం పెట్టుకొని రెచ్చగొట్టేశారు. బాగున్న రాష్ట్రాన్ని కూడా మీరు భ్రష్టు పట్టించే పరిస్థితికి వచ్చారు. ఈవిధంగా దేశమంతా చాలా దారుణంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. అందుకే ఈరోజు మీరు చూస్తే, తెలుగుదేశం పార్టీ ఒకపక్కన రాష్ట్ర ప్రయోజనాలను, దేశ ప్రయోజనాలను కాపాడుకోవాలి. అందుకే "Save democracy – save the Nation" అని స్లోగాన్ తీసుకొని ముందుకుపోతున్నాం. రాష్ట్రానికి సంబంధించి ఎట్టి పరిస్థితిలో ప్రత్యేక హోదా రావాలి, విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలి. మూడుసార్లు అఖిలపక్ష సమావేశాలు పెట్టాం. దానికి మాత్రం బిజెపి, వైసిపి పార్టీల వారు రారు. మిగిలిన అందరం కలిసి ఒక JAC కూడా పెట్టుకుని, ఈ JAC తో ముందుకు పోతున్నాం. అధ్యక్షా, ఈరోజు సభలో ప్రతీ ఒక్కర్ని, రాష్ట్ర ప్రజానీకాన్ని ఒకటే కోరుతున్నాను. నాలుగున్నర సంవత్సరాలుగా మనకు అన్యాయం జరిగినా, అనేక ఇబ్బందులు ఉన్నా, అనేక సమస్యలున్నా, మన కష్టంతో, నేను

మనస్ఫూర్తిగా ఈ సభలో ఇక్కడుండే మంత్రులు, వీళ్లే కాకుండా ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను మొత్తాన్ని అభినందిస్తున్నాను.

12.20 PM

ఎందుకంటే రాత్రింబవళ్లు ఏ పని చెప్పినా చేసి, టెక్నాలజిని ఉపయోగించుకొని పనులు చేస్తున్నారు. ఈరోజు రాష్ట్రంలో 10.52 గ్రోత్ రేట్ వచ్చిందంటే ఈ రాష్ట్ర ప్రజానికం సాధించిన ఏకైక విజయమిది.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గానీ, గ్రామాల్లో ఉండే మౌలిక సదుపాయాలు గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ పెద్దయెత్తున చేయగలిగామంటే కేంద్ర ప్రభుత్వం మనకు సహకరించి కాదు, రాష్ట్రంలోనుండే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి ఇవి చేయగలిగాం. అదే కేంద్ర ప్రభుత్వం మనకు సహకరించి ఉంటే, మనకు రావలసిన డబ్బులు గానీ, రావలసిన పనులు గానీ, ఇన్‌స్టిట్యూషన్స్ సకాలంలో వచ్చివున్నట్లైతే మనం ఇంకా ముందుకు పోయేవాళ్లం.

60 సంవత్సరాల శ్రమ, 60 సంవత్సరాల కష్టార్జితం తెలంగాణాను, హైదరాబాదును వదలిపెట్టాం. అందరితో సమానంగా మనం పైకి రావాలంటే రాత్రింబవళ్లు సమర్థవంతంగా పనిచేస్తే కనీసం ఇరవై సంవత్సరాలు పడుతుంది. నాలుగున్నర సంవత్సరాలు చేశామో ఒక స్థాయికి వచ్చాం. కానీ ఇంకా చాలా చేయాల్సిన అవసరం ఉంది. మన హక్కుల్లో రాజీపడే ప్రశ్నే లేదు. నేను నా స్వార్థం కోసం చెప్పడం లేదు. రాష్ట్ర ప్రజానీకానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను, మీరందరూ కూడా సంఘటితంగా ఉండాలి. ఈ గడ్డపై పుట్టిన ప్రతిఒక్క వ్యక్తి, భావితరాల భవిష్యత్ కోసం మీరందరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది మనకు చారిటీ కాదు, కేంద్రం ఇచ్చేది చారిటీ కాదు, ఇది మన హక్కు, మన కష్టార్జితం, అక్కడ వదులుకున్నాం, ఆరోజు యాక్ట్‌లో పెట్టారు, హామీ ఇచ్చారు. ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే పరిస్థితి వస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. ఒకవేళ జరగాలనుకుంటే మాత్రం, ఏదైనాసరే ఎదురొడ్డి పోరాడతాం.

మనం ఒక విషయం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది, రాష్ట్ర ప్రజానికానికి విజ్ఞప్తి చేస్తున్నాను. విభజన జరగకమునుపు వీరోచితంగా పోరాడారు, విభజన అయిన తరువాత డల్ అయిపోయారు.

అంటే మనుషులు demoralize అయిపోయారు. ఏంజరుగుతుందో, ఏమవుతామో అని భయపడే పరిస్థితికి వచ్చారు. అప్పుడు నేను ఒకటే ఆలోచించాను, వేరే దారిలో వెళ్లిపోతే నిరాశా నిస్పృహలతో వెళ్లిపోతారు, కాదు ధైర్యమివ్వాలనే ఉద్దేశంతో ఆరోజు ధైర్యమిచ్చి ఒక భరోసా ఇచ్చాం. దానివల్ల ఈరోజు ఇంతవరకు రాగలిగాం.

ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే కేంద్ర సహకారం అవసరం, పోరాడుతాం, ఈనెల 13వరకు చూస్తాం, మళ్లీ పోరాడుతాం. ఎట్టి పరిస్థితుల్లో మన హక్కులు సాధించుకొనే వరకు రాజీలేని పోరాటం చేసి తెలుగు వారి శక్తి ఏమిటో చూపిస్తాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇంతకు మునుపు కూడా చూపించాం, ఇంకా చూపిస్తాం. మనం వేరే విషయాల్లో interfere కావడం లేదు. మా జోలుకు రావద్దండీ, మాకు అడ్డుపడొద్దండి, మాకు న్యాయం చేయండని అడుగుతున్నాం. కాదు, మీకు అన్యాయం చేస్తాం, అడిగితే మాత్రం ఇష్టానుసారంగా చేస్తామంటే కుదరదు.

నిన్నా, మొన్నా మనం చూశాం, ఎన్ని దాడులు చేశారు. మనం ఏమి తప్పులు చేశామండీ, మీతో (బీజేపి) కలిసివచ్చినంత వరకు మేము బాగున్నాం. మేము మిమ్ములను అడిగాం, అడిగిన మరుసటి రోజే ఇన్‌కం ట్యాక్స్, ఈడి, ఎంతమంది మీద దాడులు, ఇష్టానుసారంగా దాడులు చేయించారు. దేశంలో ఎవరైనా వ్యతిరేకంగా మాట్లాడితే వారిపై దాడులు, దేశంలో ఎవరినైనా వదిలిపెట్టారా, ఎవరినీ వదిలిపెట్టలేదు.

నిన్నా, మొన్న అఖిలేష్, మాయావతి రాజకీయ పొత్తులు పెట్టుకుంటే, మొన్న అఖిలేష్‌పై, ఈరోజు మాయావతిపై దాడులు చేయించారు. కాంగ్రెస్ వాళ్లపై దాడులు, ప్రతిపక్షంపై దాడులు, కర్ణాటకలో, తమిళనాడులో, ఆంధ్రప్రదేశ్‌లో దాడులు, మీరు (బీజేపి) ఎక్కడ వదలిపెట్టారు. అంటే మీరు అనుకుంటున్నారు దాడులు చేసి ఈ దేశంలో అభద్రతాభావాన్ని క్రియేట్ చేసి, మీరు రాజకీయంగా లబ్ధి పొందాలనుకుంటున్నారు. అది అసాధ్యం, ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఇది చేస్తే ప్రజలు ఇంకా రెచ్చిపోతారు. పాలకులందరూ ఇదే మాదిరిగా ఆలోచించి ఉంటే, గడిచిన సమయంల్లో గడిచిన పరిపాలనలో ఈరోజు ఇక్కడ మనం కూర్చునే పరిస్థితి రాదు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రత్యేక హోదా కోసం పోరాడిన వాళ్లు చాలామంది ఉన్నారు. వాళ్లపై కేసులు కూడా ఉన్నాయి. వాటిని నిన్న కేబినెట్‌లో తీసుకున్నాం. ఎవరైతే ప్రత్యేక హోదా కోసం పోరాడిన వారు, సమైఖ్య ఆంధ్రప్రదేశ్ కోసం ఆరోజు పోరాడిన వారు, ఎక్కడైనా కేసులుంటే బేషరతుగా ఆ కేసులన్నీ తీసేస్తామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ కేసులన్నీ తీసేస్తాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజు కేంద్ర బడ్జెట్ కూడా వచ్చింది (పేపర్‌ను చూపిస్తూ) వాటిపై ఒకటి, రెండు రోజుల్లో నేను రియాక్ట్ అవుతాను. కేంద్ర బడ్జెట్ వచ్చిన తరువాత లాస్ట్ బడ్జెట్‌లో కూడా ఒక్క మాటకూడా మన రాష్ట్రానికి సంబంధించింది లేదు. ఏమానాలని నేను అడుగుతున్నాను. తొలిరోజుల్లో ఒక పదాన్నైనా పెట్టేవారు. ఈరోజు ఒక పదం కూడా లేదు. వీళ్ల (బీజేపి) పరిస్థితిని చూస్తుంటే కడాన ఇండియా మ్యాప్ నుంచి ఆంధ్రప్రదేశ్‌ను తీసేసినట్టుగా ఉన్నారు. ఎక్కడికి పోతున్నారని అడుగుతున్నాను, ఎందుకు చేయరని అడుగుతున్నాను. అంటే మనం ఇపుడు చేసిందే కరెక్ట్, కనీసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, ఈ జన్మభూమి నాకు సకల సౌకర్యాలు ఇచ్చింది, ఈమాత్రం మనిషిని చేసింది. ఆ జన్మభూమి కోసమే ఈ బ్లాక్ డ్రెస్ వేసుకొని ఈరోజు సభకు వచ్చాను. నా జీవితంలో ఫస్ట్ టైం ఇంత ప్రగాఢంగా నిరసన తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

To-day I can say very proudly that I am the senior most politician in this country. గుర్తు పెట్టుకోవాలి, నరేంద్రమోదీ గారు 2002లో వచ్చారు, అమిత్‌షా నిన్నామొన్న వచ్చాడు, నేను 1978లో మొదటిసారి ఎమ్మెల్యేను అయ్యాను. 24 సంవత్సరాలు పార్టీ ప్రెసిడెంట్‌గా ఉన్నాను. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నాను. UF, NF, NDA-1 అన్నింటిలో భాగస్వాములుగా ఉన్నాం. అలాంటి వ్యక్తి రోడ్డెక్కి, ఈరోజు బ్లాక్ చొక్కా వేసుకొని నిరసన తెలిపే పరిస్థితి వచ్చిందంటే, నిరసన దినంగా ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే ఎంత దుర్మార్గమో ఆలోచించాల్సిన పని ఉంది. ఇంత దుర్మార్గాన్ని ఒడిగట్టిన కేంద్రాన్ని, నరేంద్రమోదీ గారిని ఏమనాలో మీరే ఆలోచించాలని నేను కోరుకుంటూ, మరొక్కసారి ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఖండిస్తున్నాను.

ఈరోజు ప్రజలను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను, లాలూచీ రాజకీయాలతో ఈ రాష్ట్రానికి అన్యాయం చేసే రాజకీయ పార్టీలు కూడా గుర్తు పెట్టుకోవాల్సివుంది. ఈ రెండు (బీజేపి, వైఎస్ఆర్‌సీపీలను ఉద్దేశించి) పార్టీలు ఆడే డ్రామాలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాల్సివుంది.

మొన్న ఉండవల్లి అరుణ్‌కుమార్ గారు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చినా, రాష్ట్రం కోసం ఒక సమస్యను తీసుకున్నారనే ఉద్దేశంతో ఆ పార్టీ సమావేశానికి తెలుగుదేశం పార్టీని పంపించాం, అందులో మా డెలిగేషన్స్ వెళ్లి మాట్లాడారు. నిన్న ప్రత్యేక హోదా సాధన కమిటీ వాళ్లు రాష్ట్ర బంద్‌కు పిలుపిస్తే, మేము బంద్‌లో పార్టిసిపేట్ చేయకపోయినా, రాష్ట్రం కోసం నిరసన తెలియజేయాలి, పోరాడాలనే ఉద్దేశంతో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, ఎవరైతే పోరాడాలో అందరినీ పిలిపించాను, అప్పుడు కూడా బీజేపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు రాదు. మీ ఉద్దేశం ఏంటి? గిల్టీ, మీరు తప్పు చేశారు. ఈరోజు రాష్ట్రమంతా కాడా అట్టడిగిపోవాల్సి వచ్చింది. ఎవరూ అడగలేదు, అందరు ఎమ్మెల్యేలు ఇక్కడే ఉన్నారు. ఇంతమంది ఎమ్మెల్యేలు ఇక్కడ ఉన్నా స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి నిరసన తెలియజేసే పరిస్థితికి వచ్చారు.

ఈరోజు మేమందరం కూడా బ్లాక్ డ్రెస్ వేసుకొని నిరసన తెలియజేస్తున్నాం, ఈరోజు మనకు ఇదొక చీకటిరోజు. కనీసం ఇది చూసిన తరువాత వీరికి ఇంటెలిజెన్స్ ఉంటుంది, వీరి మనుషులు ఉంటారు, బీజేపి పార్టీ ఒకటుంది ఇక్కడ, మీ ఎంపీలున్నారు, ఈ రాష్ట్రం నుంచి అక్కడ (పార్లమెంట్‌లో) చాలామంది మాట్లాడుతున్నారు. ఇంత అన్యాయం జరుగుతోందని రాష్ట్రం మొత్తం కేంద్ర వైఖరికి నిరసన తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా మీరు మారండని ఒక్క మాట మీరు (బీజేపి సభ్యులనుద్దేశించి) చెప్పలేకపోయారంటే, వారు (కేంద్రం) మారలేకపోయారంటే, ఒక్క మాట నోచుకోలేకపోయారంటే చాలా దారుణం. అందుకే నేను ఒకటే చెబుతున్నాను. మీరు (బీజేపి సభ్యులనుద్దేశించి) వైఎస్సార్ కాంగ్రెస్‌ను పట్టుకొని తప్పుడు రాజకీయాలు చేయాలనుకుంటున్నారు. ఆ తప్పుడు రాజకీయాలు చేసే వ్యక్తులను కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎట్టి పరిస్థితుల్లో మన హక్కులు కాపాడుకోవడం కోసం ముందుకు పోవాల్సిందిగా కోరుకుంటూ మరొక్కసారి రాష్ట్ర ప్రజానికానికి పిలుపునిస్తున్నాను.

ఈరోజు జరిగిన అన్యాయానికి పూర్తిగా బీజేపి అయితే, దానికి సహకరించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా ద్రోహులను తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే ఆరోజు మీరు సరిగా పోరాడితే, ఆరోజు, ఈరోజు, రేపు కూడా నేను ఒకటే చెబుతున్నాను, రాష్ట్రం కోసం సహకరించే వారితో కలుస్తాం.

12.30 PM

ఈరోజు మీరు చూస్తే 35 సంవత్సరాలు పోరాడిన కాంగ్రెస్ పార్టీని జాతీయ స్థాయిలో కలుపుకున్నామంటే తెలుగు జాతీ కోసం, ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం కోసం తప్ప మా స్వార్థం కోసం కాదు. కనీసం వాళ్లు చెప్పిన తరువాత కూడా మీరు ఇవ్వడం లేదు. వాళ్లు ఒక మాట అన్నారు. మేము ఆరోజు జరిగింది మేము ప్రత్యేక హోదా పెట్టాం. రేపు ప్రభుత్వం వస్తే మొదటి సంతకం ప్రత్యేక హోదాకి పెడతామని వాళ్లు చెప్పిన తరువాత, విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేస్తామని వాళ్లు చెబితే అప్పటికీ కూడా మీరు ముందుకు వచ్చే పరిస్థితిలో లేరు. మీ నమ్మకం అంతా కూడా ఏదో వైఎస్సార్ పార్టీ ఉంది. వాళ్లు మీకు సహకరిస్తారనే ధీమాతో ముందుకు పోయారు. నేను అందుకే ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవ్వన్నీ కూడా చేయండి. ఎట్టి పరిస్థితిలో మన ఆత్మభిమానాన్ని కాపాడుకుందాం, ఆత్మగౌరవంతో బ్రతుకుదాం. ఎవరైనా సరే కబర్దార్ జాగ్రత్తగా ఉండండి. అన్యాయం చేసిన వాళ్ల పట్ల మాత్రం అప్రమత్తంగా ఉందాం, హక్కులు సాధించేవరకు రాజీపడబోమని ప్రతీ ఒక్కరిని కూడా నిలదీయాల్సినవసరముంది. ఈ భూమి మీద పుట్టిన ప్రతీ ఒక్కరు ఈ జన్మభూమికి అంకితమైన భావంతో పనిచేయాలని మరొక్కసారి కోరుకుంటున్నాను. విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడితే నాకు చాలా బాధ కలిగింది, ఆవేశం కూడా వచ్చింది. బాధ, ఆవేశం ఎందుకు వచ్చిందంటే ఇంత ఈజీగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాని సపోర్టు చేస్తున్నారు. ఇంత అన్యాయం చేస్తే, సపోర్టు చేస్తున్నారని నాలాంటి వారు చాలా సంయమనం ఉండి నేనే ఇంత ఉద్రేక పడ్డానంటే కామన్ మ్యాన్ ఎంత ఉద్రేక పడతాడో మీరు ఒకసారి ఆలోచించాల్సిన అవసరముంది. మీ చర్య ప్రతీ ఒక్కరి ఆత్మాభిమానాన్ని దెబ్బ తీసే పరిస్థితి వస్తోంది. ఇప్పటికే బాగా దెబ్బతిన్నారు. పుండు మీద కారం చల్లద్దొండీ. పుండు మీద కారం చల్లి ఆనందపడాలనుకుంటే మాత్రం అది చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిందిగా కోరుకుంటూ మరొక్క సారి ఐదు కోట్ల ప్రజానీకం యొక్క నినాదం. "ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు " ఇది సాధించే వరకు రాజీలేని పోరాటం చేస్తాం. (సభ్యులు బల్లలు చరిచారు) పోరాటం చేసి సాధించుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ఢిల్లీలో ఒక మీటింగు పెట్టాను. ఆ మీటింగుకి వెళ్లాలి. అందుకనే కొంచెం ఆలస్యం కూడా అయ్యింది. అయినప్పటికీ కూడా నేను మాట్లాడకుండా వెళ్లడం అనేది కరెక్టు కాదని సభకు వచ్చాను. సభ్యులంతా ఉన్నారు. నా తర్వాత

సభ్యులందరూ మాట్లాడతారు. అచ్చెన్నాయుడు గారిని ప్రిపేర్ అయ్యి రిప్లై కూడా ఇవ్వమని చెప్పాను. ఆయన రిప్లై కూడా ఇస్తారు. అందరం ఒక తీర్మానం పాస్ చేసి దిల్లీకి పంపిస్తాం. ఈరోజు కూడా మనం చూశాం. మనకు అన్యాయం జరిగింది. దీనిపైన మనం చివరి వరకు పోరాడి మన హక్కులు సాధించుకుంటామని తెలియజేసుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, Tea Break for 10Minutes.

(Then the House adjourned at 12.33 pm for tea break)

మ.1.10

(విరామానంతరం సభ మ.1.10గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now, let us continue the Short Discussion on "Implementation of Andhra Pradesh Re-Organization Act."

Gollapalli Surya Rao garu, please conclude in 5 to 6 minutes. ఎక్కువ మంది మాట్లాడాలి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం అమలుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. ఉదయం మేం ఇంటి నుంచి శాసనసభకు వచ్చే సమయానికి విద్యార్థులు, ఉద్యోగులు, కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు అప్పటికే రోడ్ల మీదకు వచ్చి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పట్ల చేస్తున్న అన్యాయానికి, విభజన సమయంలో ఇచ్చిన హామీలు రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోబాటు 18 హామీలున్నాయో వాటిలో ఒక్కటి కూడా అమలు చేయనందుకు నిరసనగా విజయవాడ నగరంతోబాటు రాష్ట్రం నలుమూలలా బందులో పాల్గొంటున్న నాయకులు, ప్రజలు మోడీ కేడీ అంటున్నారు. ఆ నినాదంతో యావత్ ఆంధ్రప్రదేశ్ మారుమ్రోగిపోతున్నది. రాష్ట్రం పట్ల కేంద్రం చూపుతున్న వివక్షత, పక్షపాత వైఖరి, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా గానీ, అందుకు సంబంధించిన 18 హామీల అమలులో ఏ ఒక్కటీ నెరవేర్చనందుకు మనం ఈ సభలో చాలా ఆందోళన చెందుతున్నాం. కానీ విభజన హామీల పట్ల ప్రజలు ఎంత అవగాహనతో ఉన్నారో ఉదయం కారులో శాసనసభకు వచ్చే సమయంలో చూశాను. భారతదేశాన్ని పరిపాలిస్తున్న ప్రధాని మోదీని కేడీ అని నినదిస్తుంటే ఈ రాష్ట్ర ప్రజలు ఎంత ఆందోళనతో ఉన్నారో, ఎంత వ్యతిరేకతతో ఉన్నాం అని మేం ఆశ్చర్యపోయాం. ఈ దేశాన్ని పాలిస్తున్న

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజలకు చేయవలసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో, రాష్ట్ర భవిష్యత్తుకోసం తీసుకోవలసిన నిర్ణయాలలో మన రాష్ట్రాన్ని ఎంత ఇబ్బంది పెడుతున్నారనేది జ్ఞాపకం చేయడంకోసమే ప్రజలనోటినుంచి మోడీ కేడీ అన్న మాట వినడంతో నాకు ఆశ్చర్యం వేసింది. ఈ విధంగా రాష్ట్రం మొత్తం కూడా ఒకే నినాదంతో ఉంది.

దేశ చరిత్రలో ఇంతవరకు చాలామందిని ప్రధానమంత్రులుగా మనం చూశాం. ఇంత ఘోరంగా నియంతలాగా వ్యవహరించిన ప్రధానిని మనం ఇంతవరకు చూడలేదు. వారు చేయగలిగిందంతా చేయడానికి ప్రయత్నించారు, లేకపోతే వాటిని అమలు చేయకుండా వెళ్లిపోయారే గానీ ప్రజలు ఎన్నుకున్న ప్రధాని ప్రజల కోర్కెలను అనుగుణంగా వ్యవహరించకుండా ప్రజలకు పెద్ద భారమైన ప్రధానిగా మోదీగారు తయారయ్యారు. ఉదయం నుంచి ముఖ్యమంత్రిగారు వివరించిన విషయాలను పరిశీలించినపుడు ఈ రాష్ట్రాభివృద్ధి పట్ల వారికున్న నిబద్ధతను, గత నలభై సంవత్సరాలుగా వారికున్న అవగాహనను, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో వారికున్న అవగాహనను, మహిళలు, విద్యార్థుల, కార్మికులు, రైతాంగం, ప్రజలకోసం వారి తపన, ఆలోచన వింటున్నప్పుడు మనమందరం తిరిగి మరొక్కసారి ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విధంగా రాష్ట్ర హక్కులను కాపాడుకొనేందుకు ఏ స్థాయిలోనైనా కేంద్రంతో పోరాడాలనే ఆలోచన ప్రజలందరికీ వస్తున్నది.

ఉదయం చాలామంది పెద్దలు మాట్లాడుతూ మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం లేదని, దానికి బదులుగా ప్రత్యేక హోదాలో వచ్చే అన్ని ప్రయోజనాలను కల్పించేందుకు రాయితీలు ఇస్తున్నామని చెప్పడం చూస్తే అవన్నీ అబద్ధాలు. ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వలేమని 14వ ఆర్థిక సంఘం ఎక్కడా చెప్పలేదు. 14వ ఆర్థిక సంఘం చైర్మన్ వై.వి.రెడ్డిగారు గానీ, ఇతర సభ్యులు సుస్పష్టంగా చెప్పారు. కొత్తగా ఏర్పడే రాష్ట్రాలకు గానీ, ప్రస్తుతం ప్రత్యేక హోదాద్వారా నిధులు పొందుతున్న రాష్ట్రాలకు కూడా ఇకనుంచి ప్రత్యేక హోదా ఇవ్వవద్దని మేం చెప్పలేదని చాలా సుస్పష్టంగా చెప్పారు. మన రాష్ట్ర ప్రజలను అయోమయం చేయడం కోసం, రాష్ట్ర ప్రజలలో గందరగోళం సృష్టించాలని, రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని, ప్రజలలో అయోమయం సృష్టించాలని భారతీయ జనతా పార్టీ జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు కలిసి ఇలాంటి అబద్ధపు ప్రచారాన్ని చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నది చాలా స్పష్టంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. (బెల్) ప్రత్యేక హోదా ఇవ్వలేమని, ప్రత్యేక ప్యాకేజ్ ఇస్తామన్నప్పుడు ఇందాక ముఖ్యమంత్రిగారు మాట్లాడినట్లుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్యమంత్రిగారు ప్రత్యేక హోదా ద్వారా వస్తున్న రాయితీలను, ప్రోత్సాహకాలు ఏవైతే ఉన్నాయో వాటినన్నింటినీ ఏ రూపంలో ఇచ్చినా ఫర్వాలేదని కేంద్రంతో చెప్పినపుడు దాదాపు మూడు దశాబ్దాలనుంచి మిత్రత్వం ఉన్న పార్టీ, 2014లో కలిసి ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీలతో ఉన్న అనుబంధాన్ని, స్నేహాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి నిధులు ఏరూపంలో ఇచ్చినా మాకు అభ్యంతరం లేదని చెప్పడాన్ని ఆసరాగా చేసుకొని ఇవాళ కేంద్రం తన ఇష్టానుసారం అబద్ధాలతో ముఖ్యమంత్రిగా మాటలను వక్రీకరించడం రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. భారతీయ జనతా

పార్టీనుంచి ఎన్నికైన సభ్యులెవరైతే ఉన్నారో ఇప్పటికి మిగిలిన ఈ రెండు మూడు నెలలలో అయినా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విధంగా ముఖ్యమంత్రిగారితో కలిసి వారు కూడా పోరాటం చేయాలని అవసరమైతే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర ప్రజలకు అవసరమైనవేవో తెలియని జగన్మోహన్‌రెడ్డిని నమ్ముకుని ముందుకు సాగుతున్న ప్రయాణాన్ని విడనాడి రాష్ట్ర ప్రయోజనాలు మనందరికీ ముఖ్యం కాబట్టి అందుకోసం 2014 ఎన్నికలలో కలిసి పోటీ చేశాం. 2019 ఎన్నికలవరకు ఇంతకు ముందు ఇచ్చిన హామీలు అమలుచేసి నెరవేర్చి రాష్ట్ర ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడాలని వాస్తవాలు మాట్లాడుతూ అసత్య ప్రచారం చేయడాన్ని మానుకోవాలి. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు మాట్లాడినట్లు పదవులు శాశ్వతం కాదు. పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు మనం ఎంత దగ్గరగా ఉన్నాం, ఎంత జవాబుదారీగా ఉన్నామని, వారికిచ్చిన హామీలను మనం ఎంతవరకు నెరవేర్చామనే విషయంలో మనమందరం కొత్త ఆలోచనతో ఉండాలని నూతన నిర్వచనాన్ని ముఖ్యమంత్రిగారు ఇచ్చారు.

1.20 PM

పెద్దలు రాజు గారు గానీ, భారతీయ జనతా పార్టీ వారు గానీ ఆనాడు ఇచ్చిన ఆ వాగ్దానం మేరకు అవసరమైతే, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసైనా... వాళ్లదే ఆ ప్రభుత్వం. వాళ్లందరూ ఇక్కడ ఆ పార్టీ తరఫున శాసనసభ్యులు. వాళ్లు కూడా గట్టిగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వచ్చి ఈ రాష్ట్రంలోని తెలుగు ప్రజలందరి హక్కు ప్రత్యేక హోదా, అదొక్కటే మన నినాదంగా ఆ హోదాను కూడా తీసుకుని రావాలని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా ఒకవేళ ఈ రాష్ట్రాన్ని ఏమీ లేని రాష్ట్రంగా కట్టుబట్టలతో వచ్చిన రాష్ట్రంగా, ఆర్థిక వనరులు పరిపూర్ణంగా లేని రాష్ట్రంగా, ఉన్నప్పటికీ కూడా ఈ దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో మనం కూడా ముందడుగు వేయడానికి ప్రయత్నిస్తున్న ఈ ప్రయత్నంలో ఇంకా ముందుకు సాగాలనుకున్నప్పుడు తప్పకుండా ఈ ప్రత్యేక హోదా కోసం మనమందరం కలసి పోరాడాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Rama Naidu garu, six minutes please.

డా.నిమ్మల రామానాయుడు(పాలకొల్లు)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఆరోజు 2014 సంవత్సరంలో మనమందరం చూశాం. ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిట్ట నిలువుగా చీల్చి కనీసం కట్టుబట్టలతో నడి రోడ్డు మీద నిలబెట్టిన పరిస్థితుల్లో ఆరోజు రాష్ట్రాన్ని విభజిస్తే కనీస రాజధాని ఎక్కడుందో కూడా తెలియచెప్పకుండా రాష్ట్రాన్ని విభజిస్తూ కనీసం సాగునీటికి వచ్చే ఇబ్బందులు ఏమిటో చర్చించకుండా రాష్ట్రాన్ని విభజిస్తూ కనీసం ఉద్యోగస్తుల సమస్యల మీద పరిష్కారం చూపకుండా ఆరోజు రాష్ట్రాన్ని విభజన చేసిన పరిస్థితుల్లో, ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఒక్కటే ఆలోచించారు. పసిపిల్లలాంటి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం సాయం అవసరం అనే ఉద్దేశంతో

ఆరోజు నరేంద్ర మోదీ గారితో, భారతీయ జనతా పార్టీతో మనం కలిసి వెళ్లడం జరిగింది. దురదృష్టం కొలది అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఒక కక్షసాధింపు చర్యతో, ఒక నమ్మక ద్రోహంతో ఈరోజు నరేంద్ర మోదీ గారు పని చేయడం చాలా దురదృష్టకరం. ఎందుకంటే ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు కూడా చెప్పడం జరిగింది. ఏదైతే ఇవాళ లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో రూ.16,000 కోట్లు ఇవ్వాల్సిన అవసరముండగా కేవలం రూ.3979 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్న పరిస్థితుల్లో ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే రూ.12,099 కోట్లు భరిస్తున్న సందర్భంలో ఇవేళ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.960 కోట్లు వడ్డీతో భారం పడుతున్న విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది. రాజధానికి సంబంధించి ఆరోజు నరేంద్ర మోదీ గారు చెప్పిన మాటను తప్పడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పడుతున్న ఇబ్బందులను మనమందరం చూస్తున్నాం. ఇదే పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు ఒక న్యాయం. గుజరాత్‌కు మరొక న్యాయం. గుజరాత్‌లో చూసినట్లైతే అహ్మదాబాద్, రాజ్‌కోట్, బరోడ, వడోదర అనే నగరాలు ఉన్నా కూడా మరలా డొలేరా నగరాన్ని పెద్ద యెత్తున నిర్మిస్తున్నారు. డొలేరా నగరాన్ని చూస్తే షాంఘై నగరానికి ఆరు రెట్లు పెద్దదిగా, ఢిల్లీకి రెండు రెట్లు పెద్దదిగా ఉన్న నగరాన్ని ఇవేళ గుజరాత్‌లో నిర్మాణం చేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానికి మొండిచేయి చూపడం చాలా దురదృష్టకరం. అధ్యక్షా, ఇవాళ ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఆరోజు 5 సంవత్సరాలు కాదు, 10 సంవవత్సరాలు ఇస్తామని చెప్పి తరువాత మాట మార్చి 2017 తరువాత భారతదేశంలో ఏ రాష్ట్రంలో ప్రత్యేక హోదా ఉండటం లేదు. ఇప్పుడున్న 11 రాష్ట్రాలకు కూడా పొడిగించడం లేదు, కానీ ఆంధ్రప్రదేశ్‌కు మాట ఇచ్చాం కాబట్టి హోదా అనే పేరు మారుతుంది తప్ప హోదా కంటే మరింత సాయం ప్యాకేజీ రూపంలో అందచేస్తామంటే ఆరోజు ఆహ్వానించడం జరిగింది. కానీ దురదృష్టం అటు హోదా లేదు, ఇటు ప్యాకేజీ లేదు. ఎటువంటి సాయం లేని పరిస్థితులను మనమందరం చూశాం. అందుకే ఈరోజు 5 కోట్ల ఆంధ్రులు అడుగుతున్నారు. ఇవాళ ఏదైతే 11రాష్ట్రాలకు 2017 తరువాత మీరు పొడిగించినప్పుడు ఆ హోదా ఫలాలు ఆ 11 రాష్ట్రాలకు అందిస్తున్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అందివ్వరని 5 కోట్ల మంది ప్రజలు ఈరోజు అడుగుతున్న పరిస్థితిని ఈరోజు మీదృష్టికి తీసుకు వస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు పోలవరం ప్రాజెక్టు ఖర్చంతా కేంద్రమే భరించవలసిన అవసరముంది. అయితే ఇందాక పెద్దలు విష్ణుకుమార్ రాజు గారు కూడా మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకి చాలా ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. వాస్తవంగా చూసినట్లైతే ఈరోజు రూ.7780 కోట్లు పోలవరం ప్రాజెక్టుకి ఇప్పటి వరకూ ఖర్చు పెడితే కేంద్రం ఇప్పటి వరకూ రూ.4329 కోట్లు ఇస్తే ఇంకా కేంద్రం నుంచి రూ.3451 కోట్లు ఈరోజు పోలవరం ప్రాజెక్టుకి రావలసిన అవసరముంది. దీనిమీద వడ్డీ భారం ఇవేళ రూ. 300 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పడుతున్న పరిస్థితి. ఈరోజు ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు మహారాష్ట్రలో ఎటువంటి జాతీయ ప్రాజెక్టులు లేకపోయినప్పటికీ కూడా, చట్టంలో ఎక్కడా లేకపోయినప్పటికీ కూడా గత మూడు, నాలుగు సంవత్సరాల్లో నీటి వినియోగం కోసం రూ.55,000

కోట్లు మహారాష్ట్రలో ఖర్చు పెట్టిన పరిస్థితి. ఇవేళ జాతీయ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేస్తున్నదని కొంత మంది ప్రశ్నిస్తున్నారు. ఈరోజు ఈ దేశంలో చూస్తే 16 జాతీయ ప్రాజెక్టులను గుర్తించడం జరిగింది. ఏ జాతీయ ప్రాజెక్టు కూడా ముందుకు వెళ్లని పరిస్థితి ఉంది. అందులోనూ పర్టిక్యులర్‌గా వెస్ట్ బెంగాల్‌లో మనం చూశాం. 'Theesti' అనే జాతీయ ప్రాజెక్టు 24 సంవత్సరాలైనా కూడా ముందుకు వెళ్లని పరిస్థితి. కానీ ఈరోజు పోలవరం మాత్రం చంద్రబాబు నాయుడు గారు తన సోమవారం అనే పేజీని పోలవారం అనే పేజీగా మార్చుకుని ఆయన చేస్తున్న కృషికే 68 శాతం పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కావడానికి కారణమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. విజయవాడ, విశాఖపట్టణం మెట్రోలో పురోగతి ఎక్కడా కనిపించలేదు. కానీ మిగులు బడ్జెట్ ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రంలో బెంగుళూరుకు మాత్రం రూ.17,000 కోట్లు ఇచ్చారు. ముంబయి రైల్వే ప్రాజెక్టుకి రూ.51,000 కోట్లు, అహ్మదాబాద్ – ముంబయి బుల్లెట్ ట్రైన్‌కి రూ.1,11,000 కోట్లు ఇచ్చారు. అదే విధంగా కడప స్టీల్ ఫ్యాక్టరీ గురించి మనం చెప్పనవసరం లేదు. 2016లో టాస్క్‌ఫోర్స్ అన్నారు. సమావేశాలు పెట్టారు. సమీక్షలు పెట్టారు. నివేదికలన్నారు. సంవత్సరాలు, సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఆ కడప ఫ్యాక్టరీ ఊసే లేకపోతే ఇవేళ రాష్ట్ర ప్రభుత్వమే కడప స్టీల్ ఫ్యాక్టరీని నిర్మాణం చేయడానికి ముందుకు వస్తే ఆ జిల్లావాసి అయినటువంటి జగన్మోహన్ రెడ్డి కనీసం నరేంద్ర మోదీ గారిని ప్రశ్నించే శక్తి లేకుండా... అంటే ఆయన ఉద్దేశం ఏమిటంటే ముఖ్యమంత్రి పదవి దేవుడెరుగు కనీసం కేసు నుండి బయట పడితే బాగుంటుందనే ఆలోచనతో ఇవాళ జగన్మోహన్ రెడ్డి కనీసం తన సొంత జిల్లాలో కడప స్టీల్ ఫ్యాక్టరీ గురించి కూడా ప్రధానిని అడగనటువంటి నిస్సహాయ స్థితిలో ఉండటం చాలా దురదృష్టకరం. అదే విధంగా 11 కేంద్ర విద్యా సంస్థల నిర్మాణాల గురించి చట్టంలో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. దీని వరకూ చూస్తే దగ్గర దగ్గర రూ.9654 కోట్లు ఈ కేంద్ర విద్యా సంస్థల నిర్మాణాలకు ఇవ్వాల్సిన అవసరముండగా ఇప్పటి వరకూ చూస్తే కేంద్రం కేవలం రూ.845కోట్లు ఇచ్చారు. బిజెపి వారు చెబుతుంటారు. మాకు పది సంవత్సరాలు సమయముందని చెబుతుంటారు. మీరు చెప్పినట్లుగానే పది సంవత్సరాల సమయంలో చూసినా ఈ ఐదు సంవత్సరాల దామాషా ప్రకారం చూస్తే కనీసం రూ.5000 కోట్లు రావలసి ఉండగా, రూ.845 కోట్లు ఇస్తే కేంద్ర విద్యా సంస్థ నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయో అర్థం కాని పరిస్థితి. ఇదే రీతిన కేంద్రం గనుక నిధులిస్తే నేను పోల్చి చూస్తే ఒక్కొక్కటి కూడా 30 సంవత్సరాల నుంచి 100 సంవత్సరాల వరకూ కూడా పూర్తవని పరిస్థితిని ఈరోజు మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, సాగరమాల ప్రాజెక్టును భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రూ.6 లక్షల కోట్లతో ఒక్క గుజరాత్‌లోనే లక్ష కోట్ల రూపాయలతో సాగర్‌మాల ప్రాజెక్టులో భాగస్వామ్యముంది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.25,000 కోట్ల రూపాయల కోసం ప్రతిపాదనలు చేస్తే సున్నా వాళ్లు ఇచ్చింది. ఈరోజు మీద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాను. దేశంలోనే 976 కిలోమీటర్లు తీర ప్రాంతం ఉండి, దేశంలో అతి పెద్ద తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాగరమాలలో సున్నా, అదే

గుజరాత్‌లో అయితే లక్ష కోట్ల రూపాయలు. అదే విధంగా హైదరాబాద్ యొక్క అవసరాలు తీర్చడం కోసం 325 కిలోమీటర్ల దూరంలో ఉన్న బందర్ పోర్టుని కాదని, 750 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముంబయి పోర్టు ద్వారా హైదరాబాద్ అవసరాలను తీరుస్తామని కేంద్రం చెబుతున్నది అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద ఈ కేంద్రం చూపే వివక్షకు ఇదే పెద్ద ఉదాహరణ. ఇప్పటికే హైదరాబాద్ నుంచి ముంబయికి రూ.35,000 కోట్లతో ఎక్స్‌ప్రెస్ వే వేస్తున్న విషయం మనమందరం చూస్తున్నాం. ఈ రకంగా మన బందర్ పోర్టు ఏమి పాపం చేసిందని ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అదే విధంగా భారతదేశంలోని తూర్పు తీరంలో ఉన్న ఓడరేవులకు సరైన కనెక్టివిటీ లేకపోవడం వలన తూర్పు ఆసియా దేశాల నుండి జరిగే సరకుల రవాణా మొత్తం పశ్చిమ తీరం పోర్టుల ద్వారా చేసుకోవలసిన పరిస్థితి.

1.30 PM

కేంద్ర ప్రభుత్వ సంస్థలే చెప్పాయి. తూర్పు తీరంలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన దేశం చుట్టూ తిరిగి పశ్చిమ తీరంలో ఉన్న పోర్టుల ద్వారా వ్యాపారం చేసుకోవడం ద్వారా, దాదాపు రూ.40 వేల కోట్లు నష్టం వస్తుందని కేంద్ర సంస్థలు చెప్పినా కూడా, ఈ తూర్పు తీరంలో ఉన్న విశాఖపట్నం, కాకినాడ, బందరు పోర్టులను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించకపోవడం కేంద్రం చేసిన తీవ్రమైన తప్పిదమనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈరోజు రూ.20 వేల కోట్ల నష్టంలో ఉన్న గుజరాత్ స్టేట్ పెట్రోలియం కార్పొరేషన్‌ను గట్టెక్కించడానికి కేంద్ర ప్రభుత్వం ఓఎన్‌జిసిలో విలీనం చేస్తున్నారు. అంటే ఆ రూ.20 వేల కోట్ల భారం దేశమంతా కూడా భరించాలంట. కానీ అదే మన వైజాగ్ డ్రెడ్జింగ్ కార్పొరేషన్ నష్టాల్లో ఉంటే మాత్రం దానిని ప్రైవేటు పరం చేస్తున్నారు. ఇదెక్కడి సవితి తల్లి ప్రేమ అని ఈరోజు కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాము.

అదే విధంగా ఇవాళ ఏపీలో కాకినాడ పెట్రో కాంప్లెక్స్ ఉంది. దీనికి ఆల్‌రెడీ 20 వేల ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం జరిగింది. రూ.577 కోట్ల విద్యుత్ సబ్సిడీని ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. రూ.51 కోట్ల వ్యయాన్ని భరిస్తూ నీటి సదుపాయాన్ని కల్పించడానికి ముందుకొచ్చింది. అయినప్పటికీ కాకినాడ పెట్రో కాంప్లెక్స్‌ను ప్రక్కన పెట్టి రాజస్థాన్‌లో ఉన్న బార్మర్ పెట్రో కాంపెక్స్‌ను ఇవాళ కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకొస్తుందంటే, ఇదేమి టీమ్ ఇండియా అని కేంద్రాన్ని ప్రశ్నిస్తూ, ఈ రకంగా కేంద్రం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల అడుగడుగునా వివక్షతను చూపుతూ, కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటూ ఉంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అయిదు కోట్ల మంది ప్రజలే కాదు, ఇవాళ 15 కోట్ల మంది తెలుగు ప్రజలు కూడా కేంద్రం మీద తిరగబడే పరిస్థితి ఉంది. ఇవాళ గ్రామాల్లో గానీ నియోజకవర్గంలో గానీ నేను ఒకటే చూశాను. ఇవాళ కేంద్రం సహాయం

చేయకపోయినా చంద్రబాబు నాయుడు గారు గత ముప్పై నలభై సంవత్సరాల్లో ఎప్పుడు జరగనటువంటి అభివృద్ధి–సంక్షేమ కార్యక్రమాలను ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. నిజంగా ఇవాళ కేంద్ర ప్రభుత్వం గనుక ఆ ప్రత్యేక హోదాను ఇచ్చి ఉండి, ఆ విభజన చట్టంలోని హామీలను అమలు చేసి ఉంటే, ఇంకా ఎన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఈ రాష్ట్రంలో అమలు జరిగి ఉండేవని ఇవాళ ప్రజలందరూ భావిస్తున్న పరిస్థితి. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో కేంద్రంలో ఉన్న నరేంద్ర మోదీ అహంకారంతో, అహంభావంతో, ఏదైతే కేంద్రానికి సంబంధించిన సీబీఐ, ఈడి, ఐటీ రాజ్యాంగ పరమైన సంస్థలను కూడా నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యానికి, సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నేపథ్యంలో తొందరలోనే నరేంద్ర మోదీని గద్దె దింపి మళ్లీ ప్రజాస్వామ్య పరిపాలనను తీసుకురావాలి. ఖచ్చితంగా ఈ నాలుగైదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌కి జరిగిన నష్టాన్ని పూడ్చాలంటే రేపు కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వంగానీ, దిల్లీలో ఆసీనుడయ్యే ప్రధాని గానీ, చంద్రబాబే నిర్ణయించే శక్తిగా వ్యక్తిగా ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్రంలో ఉందనే విషయం ఈ సందర్భంగా మీకందరికీ తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్)ః అధ్యక్షా రాష్ట్ర విభజన ప్రక్రియలో భాగంగా ఆనాడు రాజ్యసభలో మన్మోహన్‌సింగ్ గారు ఆంధ్రప్రదేశ్‌కి అయిదు సంవత్సరాలు ప్రత్యేక హోదాను ఇవ్వాలి అంటే భారతీయ జనతా పార్టీ ఆనాటి ప్రధాన ప్రతిపక్షం అయిదు సంవత్సరాలు కాదు – పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇవ్వాలనే డిమాండ్ చేసిన విషయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, ఎన్నికలు వచ్చాయి, ఆ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీతో కలిసి టీడీపీ ఎన్నికల్లో ముందుకు పోవడం జరిగింది. అదే విధంగా శ్రీ నరేంద్ర మోది గారు ప్రధాన మంత్రిగా పార్లమెంటులో అడుగు పెడుతూనే అక్కడి పార్లమెంటు భవనాన్ని ఆ ప్రాంగణాన్ని ముద్దాడితే, ఈ పార్లమెంటరీ వ్యవస్థ మీద నరేంద్రమోదీ గారికి అపారమైన గౌరవం ఉందని భావించాము. అదే విధంగా తిరుపతి వెంకన్న సాక్షిగా ఆ రోజు అమరావతి రాజధానిని ఢిల్లీ కంటే తలదన్నే రీతిలో చేయూతనిస్తామంటే, నిజంగా ఆ వెంకటేశ్వరస్వామి మీద అపారమైన విశ్వాసం ఉందనుకున్నాము. పార్లమెంటు వ్యవస్థ మీద గౌరవం లేకుండా, ఆ దైవం మీద కూడా విశ్వాసం లేకుండా, అనేక రకాలుగా చేసిన విషయాలను ఆలోచిస్తే, మన రాష్ట్రం పట్ల వివక్షతను చూపిస్తూ వివిధ రాష్ట్రాల కంటే మిన్నగా మనకు చేయూతనివ్వాల్సిన అవసరాన్ని గుర్తెరగని వ్యక్తిగా కేవలం అసూయతో, రాజకీయ కక్షతో ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అదోగతి పాలు కావాలని చేసిన ప్రయత్నాలు అనేకమైతే, అందులో భాగంగా నిధులు అధ్యక్షా.. నిధులను ఇస్తారో లేదో గానీ ఆయన విధుల్లో మాత్రం చాలా విధాలుగా విస్మరించిన విషయాలను ఈ సందర్భంగా గుర్తించాల్సిన అవసరం

ఉంది. ఎందుకంటే ఇక్కడి రాజధాని రైతులు ఉదారంగా 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చారు. రైతులు వచ్చి అమరావతి రాజధాని నిర్మాణంలో వాళ్లు సహకరిస్తే, ప్రధానమంత్రి మచ్చుకైనా వారిని ప్రశంసించిన పాపాన పోలేదు. అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత కూడా, ఈరోజు ముఖ్యమంత్రి గారిని అభినందించమని మేము అడగటం లేదు, ప్రభుత్వాన్ని ప్రశంసించమని చెప్పడం లేదు. కానీ ఆ రైతులు మంచి మనస్సుతో ఇచ్చిన చేయూతకి, ఆయన ధర్మాన్ని, విధిని ప్రధాన ప్రతిపక్ష నేత గానీ ప్రధాన మంత్రి గారు గానీ ప్రశంసించకపోవడం దురదృష్టం. అదే విధంగా పోలవరం ప్రాజెక్టు. అది 1941లో ఆరోజు ప్రతిపాదనలొస్తే 2005లో కాంగ్రెస్ పార్టీ దానిని ప్రారంభిస్తే 9 ఏళ్లు అది నత్తనడక నడవగా, కేవలం మూడున్నర సంవత్సరాల్లో ముఖ్యమంత్రి గారు అహర్నిశలు శ్రమించి, చెన్నైని అదే విధంగా దుబాయ్‌లో జరిగిన కాంక్రీట్ పనుల కంటే మిన్నగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో మనం ప్రపంచ ప్రఖ్యాతి గాంచితే, ప్రధాన మంత్రి గారు ప్రశంసించరు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కూడా కనీసం మాట వరుసకైనా ఈ ప్రజల కోసం ఈ రాష్ట్రం కోసమైనా, కనీస ధర్మంగా అభినందించని పరిస్థితులను చూస్తే, నిజంగా ఈ రాష్ట్రం పట్ల ప్రధానమంత్రి గారికి, ప్రధాన ప్రతిపక్ష నేతకు ఎంత వివక్షత ఉందో, కసి ఉందనేది మనకు అర్థమవుతుంది. అదే విధంగా భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ పి.విష్ణు కుమార్ రాజు గారు ప్రొద్దున మాట్లాడుతూ చెప్పారు. అనంతపురం-అమరావతి ఎక్స్‌ప్రెస్ రోడ్‌కి నిధులిచ్చామని. అది 200 మీటర్ల వెడల్పుతో ఉన్న 8 వరుసల జాతీయ రహదారి. అయితే దానిని 200 మీటర్ల నుంచి 100 మీటర్లకు కుదించమని, 4 లైన్లకు కుదించమని కేంద్ర ప్రభుత్వం నుంచి అభ్యర్థనలొస్తే, ప్రభుత్వం ప్రతిపాదనలను పంపిస్తే, నిధులు కథ దేవుడెరుగు, కనీసం హైవే నెంబర్ కూడా ఇవ్వని దురదృష్టకరమైన పరిస్థితి కేంద్ర ప్రభుత్వం వలన మనకు దాపురిస్తే, విష్ణుకుమార్‌రాజు గారేమో అపారమైన నిధులిచ్చామని చెప్పడమనేది ఎలాంటి విషయమో ఒక్కసారి ఆలోచించాలి.

అదే విధంగా నిధులతో సంబంధం లేని 175 శాసనసభ సీట్లను పెంచడానికి కూడా వారికి మనస్సు అంగీకరించని పరిస్థితి. ఇది కేవలం రాజకీయ కక్షతో చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. అందుకనే గౌరవ ముఖ్యమంత్రిగారు 29 సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రాధేయపడటం జరిగింది. ఏపీ భవన్‌లో ఏడు రోజులు నిరాహార దీక్ష చేస్తే మన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యుల పైన లాఠీచార్జ్ చేసి జైళ్లలో పెట్టించారు. అదే విధంగా కడపలో ఉక్కు కర్మాగారం కావాలని పార్లమెంటు సభ్యుడు నిరాహార దీక్ష చేస్తే రాష్ట్రంలో ఉన్న వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు అందరు కూడా ప్రయత్నం చేస్తుంటే, దానికి ఏనాడైనా సంఘీభావం తెలిపారా అని తమరి ద్వారా ప్రత్యేకంగా

అభ్యర్థిస్తున్నాము. అలాగే తమరి ద్వారా విష్ణుకుమార్‌రాజు గారికి ప్రత్యేకంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే మిత్రద్రోహం చేశారు అన్నారు. ఎవరు మిత్రద్రోహం చేసింది? మాతో పొత్తు పెట్టుకున్న మూలానా శాసనసభలోనూ, పార్లమెంటులోనూ వాళ్లు అడుగుపెట్టిన పరిస్థితి ఆరోజున ఉన్నది. అలాంటి వారికి ఒకటి గుర్తు వస్తుంది. మిత్రద్రోహి కృతఘ్నచ – యచ్చ విశ్వాస ఘాతకహో – త్రయంతం నరకం యాంతి యావత్‌శాంతి దివాకరం అని, అంటే నమ్మిన వాళ్లకు, సహాయం చేసిన వాళ్లకు ద్రోహం చేసిన వాళ్లు నరకానికి పోతారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు వాళ్లను చరిత్ర క్షమించదనే సత్యాన్ని గ్రహించాల్సిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (జగ్గయ్యపేట)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఏదైతే రాష్ట్ర విభజన చట్టం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ నిరక్ష్య వైఖరి అనేది చాలా బాధాకరం. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, అందరూ నిరసనలు తెలియజేస్తున్నారు. ఆరోజు ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన చట్టాలను అమలు పరచడంలో ఈనాటి కేంద్ర ప్రభుత్వం స్వార్థంతో ఆంధ్రరాష్ట్రం ఏదో అభివృద్ధి చెందుతుందని, మన ముఖ్యమంత్రి గారికి దేశంలో మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో, రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ నిరసనలు, రాష్ట్ర ప్రజల యొక్క మనోభావాలను తెలుసుకొని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని అమలు చేయాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఆర్థిక లోటు బడ్జెట్ గానీ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో గానీ, రాజధాని నిర్మాణం విషయంలో గానీ, తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉన్న డిమాండ్స్ ఏవైతే ఉన్నాయో ఆరోజు రీ-ఆర్గనైజేషన్ చట్టంలో పొందుపరచిన అంశాలన్నింటినీ అమలు చేయాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

1.40 PM

మిస్టర్ స్పీకర్: ఓ.కె. Working lunch has been arranged for Members. Yes, విష్ణుకుమార్ రాజు గారూ.........

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు డా. నిమ్మల రామానాయుడు గారూ మాట్లాడుతూ సాగరమాల ప్రాజెక్టు గురించి చెప్పారు. దానికి గానూ, just I want to give a small clarification.

అధ్యక్షా, సాగరమాల ప్రాజెక్టు గురించి వారు చెప్పినప్పుడు రూ.25 వేల కోట్లు అని చెప్పి చెప్పడం జరిగింది. అది యాక్చువల్‌గా రూ. 1,64,719.00 కోట్లు identified for Andhra Pradesh State. ఈ సాగరమాల ప్రాజెక్టులో మొత్తం 108 ప్రాజెక్టులున్నాయి. దాంట్లో 53 focus projects కాగా దాని ఖరీదు ఒక్కటే రూ.33,042.00 కోట్లు. That will be completed by 2020. అట్లాగే 19 ప్రాజెక్టులు రూ. 2,242.00 కోట్లు ఖరీదు చేసేటటువంటివి ఏవైతే ఉన్నాయో అవి almost next yearలో ప్రారంభంలో గానీ, ఈ సంవత్సరం చివరి లోపే కంప్లీట్ అయిపోయే అవకాశం ఉంది. అట్లాగే 27 Projects విషయంలోనైతే, that is already under implementation with the investment plan of Rs.83,713.00crores. తరువాత 38 ప్రాజెక్టులకు గానూ with the investment of Rs.74,000.00 Crores are under various stages of development. అట్లా ఇవన్నీ వాస్తవాలు అయినప్పటికి కూడా అవాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి గానూ చేసే ప్రయత్నం మాత్రం, ఇది కరెక్టు కాదు. అట్లాగే డి.పి.ఆర్. విషయంలో కూడా జరిగింది. D.P.R. which is under preparation for 23 Projects. ఈ 23 ప్రాజెక్టు రూ. 4,156.00 కోట్లు.

MR. SPEAKER: You are repeating the same, Raju garu

SRI P.VISHNUKUMAR RAJU: Sir. I am repeating but, unfortunately, నేను ఎప్పుడైతే చెప్పిన తరువాత కూడా వారు ఏదైనా క్లారిఫికేషన్ ఉంటే పోని అడగవచ్చు. అంతేగానీ wrong information public లోకి తీసుకుని వెళ్లడం, మిగిలిన సభ్యులకు చెప్పడమనేది కరెక్టు కాదు. This is particularly in Visakhapatnam ...

MR.SPEAKER: Raju garu, please.... O.K.

డా. నిమ్మల రామానాయుడు: విశాఖపట్టణం పోర్ట్‌కు ఎంత? కాకినాడ పోర్ట్‌కు ఎంత? బందరు పోర్ట్‌కు ఎంత?

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, నన్ను చెప్పమంటే చెబుతాను. విశాఖపట్టణం పోర్ట్‌కు ఏమేమి చేశారో చెప్పమంటే చెబుతాం. దానికేమి ఇబ్బంది లేదు. విశాఖపట్టణం పోర్ట్‌కు ఏమి చేసింది చెబుతాం. అట్లాగే మిగిలిన వాటికి ఏమేమి చేశామో కూడా చెబుతాను.

అధ్యక్షా, విశాఖపట్టణం పోర్ట్ గురించి వారు మాట్లాడుతున్నారు. విశాఖపట్టణం పోర్ట్ 1933 వ సంవత్సరంలో స్టార్ట్ అయింది. అట్లాగే విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ ....

డా. నిమ్మల రామానాయుడు: గుజరాత్ రాష్ట్రానికి ఏమి చేశారో కూడా చెప్పండి?

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: Yes, అన్నీ చెబుతాను. మీరు వినండి. గుజరాత్ రాష్ట్రానికి, సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి గానూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది రూ. 299.00 కోట్లు. రూ. 299.00 కోట్లు అందుకు గానూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. దాన్ని ....

MR. SPEAKER: Raju garu, please listen. మీరు మార్నింగ్ మాట్లాడారు. So, same..........

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: వారు అడిగిన దానికి, wrong information పైన వారికి సమాధానం చెప్పాలి కదా!

MR.SPEAKER: No, No .... మాట్లాడవద్దని కాదు. You have taken sufficient time. దాదాపు 35-40 minutes మాట్లాడారు మార్నింగ్. So, దానికి గానూ సి.ఎమ్. గారు మాట్లాడారు. Opportunity ఇవ్వడమేమిటంటే, ఏదైనా additional గా ఉంటే చెప్పండి గానీ repeating the same does not make any impact on the proceedings of the House. కాబట్టి, Now, Gadde Rammohan garu..

శ్రీ గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు): థ్యాంక్యూ సార్, స్పీకర్ సార్, గతంలో నేను పార్లమెంట్ సభ్యుడిగా పనిచేశాను. ఐదు సంవత్సరాల పాటు పనిచేశాను. ఆరోజున కూడా బి.జె.పి. పార్టీతోనే అలెయన్స్‌గా ఉన్నటువంటి ఎన్.డి.ఎ. గవర్నమెంట్‌లో పనిచేయడం జరిగింది. ఆనాటి ప్రధాని శ్రీ వాజ్‌పాయ్ గారు అదే విధంగా ఆనాటి హోం మినిస్టర్ గారైన శ్రీ అద్వాణి గారు తెలుగుదేశం పార్టీ తరపు నుంచి ఏ ఒక్క అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నం చేసినా మరి ఎంతో సంతోషంగా అంటే మా లాంటి సామాన్యమైన పార్లమెంట్ సభ్యుడు అపాయింట్‌మెంట్ అడిగినా కూడా వీలైనంత తొందరగా అపాయింట్‌మెంట్ ఇవ్వడమే కాకుండా ఏదేని సమస్యను వారి దృష్టికి తీసుకువస్తే, కేవలం నాలుగైదు రోజుల్లోనే దానికి సమాధానం, వీలైనంత వరకు పాజిటివ్‌గానే రెస్పాండ్ అయి వచ్చిన సందర్భాలు చాలా నాకు గుర్తు ఉన్నాయి. మా విజయవాడ నగరానికి ఆటోనగర్‌కు ఒక క్లస్టర్ ఇవ్వమంటే, అది అధికారులందరు కూడా దాన్ని పెద్ద పెద్ద నగరాలకు ఇవ్వాలని వాళ్లు వ్రాసినా కూడా ఆరోజున మా నాయకుడు శ్రీ ఎర్రంనాయుడు గారు అదే విధంగా వారు, నేను కలిసి రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. మేం గురువారం నాడు రెప్రజెంటేషన్ ఇస్తే, సోమవారం నాటికి టెలిగ్రాఫిక్ ఆర్డర్స్ వచ్చాయి. ఆ విధంగానే మనం ఇప్పుడు ప్రధానమంత్రి గారు ఉన్నారు. ఆయన గారు గుజరాత్‌లో మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. బాగా అభివృద్ధి చేశారు. ఈయన్ని ప్రధానమంత్రిగా డిక్లేర్ చేసిన తరువాత దేశాభివృద్ధి చాలా బాగుంటుందనే మేమంతా అనుకున్నాం. కానీ, ఆయన ప్రధానమంత్రి అయినప్పటి నుంచి అనేక సందర్భాలను మనం చూస్తే, చెబుతూ ఉండేవాళ్లు సార్. గుజరాత్‌లో సీనియర్ బి.జె.పి. నాయకుడిని ఆయన మోసం చేసి ముఖ్యమంత్రి అయినారని చెప్పేవారు. వాటిని మేం అంతగా పట్టించుకునే వాళ్లం కాదు. ఈమధ్య కాలంలో ఒక విడియోలో చూస్తే, అద్వాణి గారంటే మా కందరికీ పార్టీలు ఏవైనా కూడా ఆయనంటే ఎంతో అభిమానం ఉండేడిది. ఆయన్ను ఒక టైగర్‌లాగా

పోల్చుకునే వాళ్లం. ఫీల్ అయ్యే వాళ్లం. ఎందుకంటే, పార్లమెంట్ భవనంలో ఉండే టి.డి.ఎల్.పి. ఆఫీస్ గానీ, ఆయన హోం మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఆఫీస్ గానీ ప్రక్క ప్రక్కనే ఉండేటివి. ఆరోజుల్లో వారు కారిడార్‌లో నడుస్తుంటే, ఒక సింహం నడుస్తున్నట్టుగా ఉండేది. అలాంటి వ్యక్తి సమావేశంలో ఉన్నప్పుడు ఆయన ప్రక్కనాయనకు దండం పెట్టాడు. అవతలాయనకు దండం పెట్టాడు. ఈయన మాత్రం పట్టించుకోకుండా ఉంటే, అద్వాణి గారు అమాయకంగా చూస్తున్న ఆ సందర్భం మేమందరం మర్చిపోకుండా ఉండలేకపోతున్నాం. ఏది ఏమైనా కూడా ఇలాంటి తత్త్వం ఉన్న వ్యక్తి, మరి నేను బి.జె.పి. నాయకులను ఒకటే అడుగుతున్నాను. ఈ ఆంధ్ర రాష్ట్రంలో అనేక మంది తెలివిగల వాళ్లున్నారు. రాజకీయాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ కావచ్చు లేదా వై.ఎస్.ఆర్. సి.పి. పార్టీ కావచ్చు లేదా జనసేన పార్టీ కావచ్చు. మేధావులు కావచ్చు. రిటైర్డ్ జడ్జిలు కావచ్చు. ఏ ఒక్కరికైనా బి.జె.పి. పార్టీ convenience చేసి బి.జె.పి. పార్టీ చేసింది కరెక్టే అని చెప్పి అనిపించగల్గుతుందంటే, వీళ్ల నాయకులు మాట్లాడుతున్నారు తప్ప ఏ ఒక్క పార్టీ కూడా ధైర్యంగా బయటకు వచ్చి లోపాయికారిగా understanding ఏర్పాటు చేసుకున్నా గానీ ధైర్యంగా బయటకు వచ్చి ఈ బి.జె.పి. పార్టీ చేసింది కరెక్టు అని అనిపించలేకపోతున్నారు. ఇంత పెద్దగా 13 జిల్లాలతో కూడిన రాష్ట్రంలో ఒక మేధావులే కాదు ఎవరు కూడా, ఏ వర్గం కూడా, ఎంప్లాయిస్ కానివ్వండి లేకపోతే ఎవరితో కూడా అనిపించలేకపోతున్నారు. దానికి వీళ్లు నాయకులు మాత్రం వచ్చి రక రకాల అభియోగాలు చేసి, ఏదో ప్రజలను మభ్యపెట్టేందుకు చేసే ప్రయత్నం మరి వాళ్లు తెలిసి చేస్తున్నారో, తెలియక చేస్తున్నారో అర్థం కావడం లేదు. కనీసం ఇప్పటికైనా బి.జె.పి. నాయకత్వం ఢిల్లీలో ఈ రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని ముక్త కంఠంతో రాష్ట్రంలోని అందరు కూడా, ఐదు కోట్ల మంది ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా తెలుసుకుని, సరిచేసుకోవడానికి ప్రయత్నం చేయండి. లేదా ఆ పార్టీతో తెగతెంపులన్నా చేసుకోండని చెప్పి ఒక వ్యక్తిగా, ఒక స్నేహితుడిగా చెబుతున్నాను. ఎందుకంటే, సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారికి ఒక సందర్భం గుర్తు ఉందో, లేదో తెలియదు కానీ, ఆయన, నేను పి.ఎ.సి.లో మెంబర్లుగా ఉన్నాం. ఆయన ఒకసారి నాతో అన్నారు. మా మిసెస్ అంటోంది. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇచ్చేస్తే పోతుంది కదా, మీ పార్టీ వాళ్లు ఎందుకు ఇవ్వడం లేదని చెప్పి అడిగారని కూడా వారు అన్నారు. నేను విన్నది కరెక్టే అయితే, ఆయన అలా అసలు అనరు. మా ఇంట్లో వాళ్లే స్పెషల్ స్టేటస్ మీరు ఎందుకు ఇవ్వడం లేదు అని నాతో పోట్లాడే స్థితిలో ఉన్నారని వారే అన్నారు. So, ఈ విధంగా ఇలాంటి పరిస్థితుల్లో మీరందరు కూడా తెలుగు పౌరులుగా మనకు రావల్సిన హక్కుల కోసం పోరాడటంలో మీరు కూడా ముందుండాలని నేను మనస్ఫూర్తిగా బి.జె.పి. నాయకులను కూడా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Phillip garu..........

(ఆ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ పిలిప్ సి. టోచెర్ గారు వారి స్థానంలో నిల్చొని ఏమి మాట్లాడకుండా మళ్లీ వెంటనే కూర్చున్నారు)

మిస్టర్ స్పీకర్: Yes, జవహర్ గారూ ......

శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్: ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన తరువాత, విభజన సమయంలో ఏవైతే పార్లమెంట్ ఇచ్చినటువంటి హామీల అమలు అనేది బి.జె.పి. ప్రభుత్వంతో మనం కలిసి ఉంటే తప్పకుండా జరుగుతుందనే ఒక నమ్మకమైనటువంటి మిత్రపక్షంగా ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారూ వాళ్లతో మైత్రి పెట్టుకోవడం, అనేకసార్లు మోసం చేసినప్పటికి కూడా మోసాన్ని దిగమింగుకుని ఆయన స్థాయిలో ఆ విధంగా అనేక పర్యాయాలు ఢిల్లీ పర్యటన చేసినప్పటికి కూడా కేంద్రంలోని పెద్దల మనస్సు కరగలేదు. ప్రత్యేకంగా కక్షపూరితమైనటువంటి వివక్షత అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీద గానీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల పట్ల గానీ నరేంద్ర మోదీ గారికి ఉందనేది ఈరోజున కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భాన్ని కూడా చూస్తుంటే అదే రకంగా తెలుస్తోంది.

అధ్యక్షా, ఈరోజు ప్రజలందరు కూడా ఎదురు చూశారు. ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడతాయి. ఆఖరు బడ్జెట్‌లోనైనా ఏదో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందనే ఉద్దేశంతో, ఏదో దింపుడు కళ్లం ఆశ అని అంటారు. అలాంటి ఆశతో అందరం కూడా ఎదురుచూస్తే, అలాంటిదేమి జరగకపోవడానికి కూడా, ఈరోజు ఆ నమ్మకం కూడా లేదని చెప్పడానికి ఇంత మంది ఎమ్మెల్యేలు గానీ, ప్రజాప్రతినిధులందరు కూడా బ్లాక్ డ్రస్ వేసుకుని వచ్చి నిరసన చేసేందుకు సిద్ధంగా ఉన్నారంటే, already అక్కడ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బి.జె.పి. ప్రభుత్వం ఏమి మన రాష్ట్రానికి చేయదనేటటువంటిది ఈరోజున తేటతెల్లమైనటువంటి విషయాన్ని మనమందరం కూడా చూస్తున్నాం. ఈరోజు ప్రజలకు సమాధానం చెప్పాల్సినటువంటి బి.జె.పి. ప్రజాప్రతినిధులు ఎదురుదాడి చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని కించపరుస్తున్నారు. అదే విధంగా ఇక్కడ సభలో లేని వ్యక్తుల గురించి ప్రస్తావించడమనేది సరైనది కాదు కానీ, వాళ్లు టి.వి.ల్లో మాట్లాడుతున్న తీరును చూస్తే ప్రజలందరూ ఈసరించుకుంటున్నారు, ఏవగించుకుంటున్నారన్న విషయాన్ని కూడా మీద్వారా ఈరోజున ప్రజలందరికీ కూడా తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా ఈరోజున మనం చూస్తే రైల్వే జోన్ గానీ, దుగరాజపట్నం పోర్ట్ గానీ అదే విధంగా అనేక అంశాల్లో, ఏ అంశంలో కూడా స్పష్టమైనటువంటి వైఖరి లేకుండా ఏదో విధంగా కప్పదాటు వైఖరి అవలంబిస్తూ ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి కేంద్రంలోని బి.జె.పి. ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నటువంటి పరిస్థితుల్లో ఈరోజున మనమందరం కూడా ప్రత్యేక హోదా కోసం గానీ, ఆరోజు రాష్ట్రం సమైక్యాంధ్రగా ఉండాలని చెప్పి అనేక ఉద్యమాలు చేసి ఉద్యోగాలకు కూడా రాజీనామా చేసినటువంటి వ్యక్తులుగా ముందుకు రావడం జరిగింది. అక్కడ బి.జె.పి. ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు గారు ఇద్దరూ కలిస్తే చక్కగా ఈ రాష్ట్రం అభివృద్ధి

చెందుతుందనే ఒక ఆశతో, భావితరాల భవిష్యత్తు బాగుంటుందనే ఒక ఆశతో ఈ సభలోకి రావడం గానీ, ప్రజా ప్రతినిధులుగా మేమంతా ఎన్నుకోబడిన వాళ్లం. కానీ, మా ఆశలు గానీ, ప్రజల ఆశలు గానీ అడియాశలు చేసి నరేంద్ర మోదీ గారు ఈరోజు ప్రత్యేకంగా ఈ రాష్ట్రం మీద కక్ష సాధిస్తున్నారు.

1.50 PM

కానీ మా ఆశలును కాని ప్రజలు అశలు కాని అడియాశలు చేసి, నరేంద్రమోదీ గారు ఈరోజు ప్రత్యేకంగా ఈ రాష్ట్రంపై కక్ష సాధిస్తున్నారు. ప్రధానంగా నరేంద్ర మోదీ గారు రైతులకు, కార్మికులకు వరాలు కురిపించామని చెబుతున్నారు. దేశంలోని రైతులు అందరూ కూడా దిల్లీ వేదికగా ఆఖరకు తమ మూత్రం తామే తాగే విధంగా నిరసనలు తెలియజేసే స్థితికి వచ్చినప్పటికీ పట్టించుకోని ప్రభుత్వం ఈరోజు ఏదో వరాలు ఇస్తాము రైతులందరను దగ్గరకు తీసుకుంటామనే పరిస్థితిని చూస్తుంటే వారికి ఎలాగు నిస్పృహలతో కూడిన బడ్జెట్ ఈరోజు ఉంది, అక్కడ నిరాశతో కూడిన వ్యవస్థ కొనసాగుతోంది. దక్షిణ భారతాన్నీ, ఉత్తర భారతదేశాన్నీ భౌగోళికంగా విడదీసినటువంటి పరిస్థితుల్లో బీజేపీ అయితే పూర్తిగా రంగు పూరితంగా అక్కడ ఉన్నటువంటి ప్రజల రంగును మన రంగునూ తేడా చేసుకుని వేరు చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ఈనాడు దక్షిణాది రాష్ట్రాల్లో సుమారు 150 స్థానాలు ఉన్నాయి ఒక్క స్థానం మీద కూడా వారు ఆశ పెట్టుకోకుండా దక్షిణాది ప్రజలందరునూ మోసం చేస్తునారు. ఇదేందంటే, ఇటువంటి రేసిజం అనేది ఉండటం దురదృష్టకరం. ఇప్పటికైనా వారికి నేను ఒకటే మనవి చేస్తున్నాను, ఈ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను ఏవిధంగా నెరవేర్చాలనే దానిపై ఆలోచన చేసినట్లైతే బాగుంటుంది. కానీ కేవలం చంద్రబాబు నాయుడు గారి మీద, ఈ ప్రభుత్వం మీద నరేంద్ర మోది గారి అభిప్రాయం కక్ష పూరితమైనటువంటిదిగా ఉంది. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రావణ్ కుమార్ .

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ)ః అధ్యక్షా, ఈరోజు ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు అన్న అంశంపై నాకు మాట్లాడే అదృష్టం కల్పించినందుకు ధన్యవాదాలు. దాదాపు అందరకు తెలిసినవే అనేక సందర్భాలలో మనం మాట్లాడుకున్నవే అధ్యక్షా, ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలనేది ఆనాడు ఎంపీలు ఎవరూ కూడా పార్లమెంట్‌లో ఆనాడు ఆలోచన చేయలేదు. అందరూ ఇది జరుగకూడదు అని పోరాటం చేసే సందర్భంలో ఆనాటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చేయాలని నిర్ణయం చేసుకుని అంతటా ఒక అర్థ గంటలోనే పార్లమెంట్‌లో తలుపులు

అన్నీ మూసి, టీవీ ప్రచారాలు ఆపివేసి అన్యాయంగా రాష్ట్రాన్ని విభజించిన సందర్భంలో మన పార్లమెంట్ సభ్యులందరనూ కూడా దాదాపు కొట్టినంత పనిచేసి మనందరనూ ఇబ్బంది పెట్టిన సందర్భంలో కొన్ని హామీలు ఇచ్చారు. లోక్‌సభలోనూ, రాజ్యసభకు వెళ్లిన సందర్భంలో పార్లమెంట్ సభ్యుల మద్దతు కావల్సిన సందర్భంలోనూ బీజేపీ పార్టీ కూడా కుమ్మక్కు అయ్యి ఆనాడు వీరందరూ కలిసి కొన్ని హామీలు ఇచ్చిన విషయం మనందరకూ తెలుసు. ఆ హామీలల్లో ప్రత్యేక హోదా అనేది బీజేపీయే తనంతట తానుగా ప్రతిపాదించిన హామీ అని మనందరం గుర్తుచేస్తున్నాను. ఈరాష్ట్రం కోసం మేము పోరాడాము, భారతీయ జనతాపార్టీగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అన్న అంశంను మేమే ప్రతిపాదించామని పోటీలు పడి ప్రకటించుకున్నారు ఆనాడు. ప్రస్తుత ఉపరాష్ట్రపతిగా పనిచేస్తున్న శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారు కానీ, ఆనాటి ప్రతిపక్ష పార్టీలు కానీ ఎవరైనా సరే ఈ విభజనలో మాకు కూడా భాగము ఉంది అంటూ పోటీపడి మాట్లాడిన సందర్భంలో అమలు జరిపిస్తామని చెప్పిన బీజేపీ పార్టీతో ఈనాటి ముఖ్యమంత్రి గారు ఆనాటి పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న సందర్భంలో ఎన్నికల్లో పొత్తు ఏర్పరుచుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఏ విధంగానైనా సరే అనుకున్నట్లుగానే అనుసరిస్తారని అనుకున్నారు. ఇది దక్షిణ భారతదేశం మొత్తంమీద వెనుకబడిన రాష్ట్రం. ఈ వెనుకబడిన రాష్ట్రం ముందుకు పోవాలంటే కేంద్ర సహాయం అవసరమని కేంద్రంలో ఏర్పడబోయే పార్టీ ఏదో అని ఆలోచన చేసి భారతీయ పార్టీ మద్దతు తీసుకున్న తెలుగుదేశం పార్టీ అని మీ అందరకూ గుర్తు చేస్తున్నాను. ఆ సందర్భంగా ప్రచారంలో భాగంగా ఆనాటి ప్రధానమంత్రి అభ్యర్థిగా నరేంద్రమోదీ గారు తిరుపతి, నెల్లూరు, గుంటూరు సభలు ఏర్పాటు చేసి హామీలు ఇచ్చిన విషయాన్ని మరీమరీ గుర్తు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అందుకు ప్రజలందరూ నమ్మి బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రం బాగుపడుతుందని నమ్మిన మాట, అధికారం కట్టబెట్టిన మాట కూడా వాస్తవం. తీరా ఆచరణలోనికి వచ్చేసరికి గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి గారి ప్రకటనలు హావ భావాలు .. ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నల్ల చొక్కాలు ధరించడం వంటివి చూసిన తరువాత, ఇదంతా చూసిన తరువాత మాటలు తప్ప, మాటలు గారడి తప్ప చేసింది ఏమి లేదు. భారతదేశంలో ఆ చివరి నుండి ఈ చివరి వరకు మనం గమనించినట్లైతే ఏఓ కొన్ని ప్రాంతాలను మాత్రమే బీజేపీ ప్రేమ కలిగి వ్యవహరిస్తోంది. భారతదేశం అంతా ఒక యూనిట్‌గా వ్యవహరించే ఆలోచన ఏదీ కనిపించడం లేదు. అలాంటి వాతావరణం చూసినప్పుడు ఈ రాష్ట్రంకు ఇచ్చిన హామీల విషయంలో స్థానికంగా ఉన్న శాసనసభ్యులు కానీ గతంలో ఉన్న మంత్రులు కానీ ఈ శాసనసభలోనూ బయట వివిధ పార్టీలకు సంబంధించిన సమావేశాల్లోనూ ప్రత్యేకంగా ప్రకటించిన సంగతి మీకు గుర్తు చేస్తున్నాను. పదేపదే చెబుతున్నారు, కడపలో ఉక్కు కర్మాగారం నిర్మించేది మేమే, విశాఖపట్నంలో ప్రత్యేక రైల్వే జోన్

తెచ్చేది మేమే, ప్రత్యేక హోదా సాధిస్తాం అంటూ ఆ పార్టీ నుండి ఎవరు వచ్చినా మంత్రులు వచ్చినా కూడా చెప్పుకుంటూ పోతున్న సంగతి మనందరకు తెలుసు. అయితే ఈనాటికీ కూడా మాటలు కోటలు దాటే లాగా, అడుగులు గడప దాటని విధంగా ఆలోచన చేస్తూ వాళ్ల యొక్క ఆలోచన విధానాల్ని ఒక్కసారి చూస్తే... మేమేమో మా రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని చెప్పుకోడానికి నల్ల చొక్కాలు ధరించి వస్తే, ప్రధానమంత్రి మనసే నల్లబారిపోయింది. మకిలి పట్టేసి కేవలం గుజరాత్ తప్ప ఏమీ కనపడకుండా.. ఏమీ కనపడకుండా నల్లగా మారిపోయి ఆయన ఏమి చేస్తున్నారో ఆయనకు అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.

ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరుకూ ఆఖరుకు చంద్రబాబు నాయుడు గారు అంటే వ్యక్తిగత ద్వేషం కలిగిన రాజకీయ పార్టీలకు నాయకులకు, మేధావులకు కూడా ప్రభుత్వ పనితీరుపై కొన్ని సార్లు ప్రశ్నలు సంధించిన వ్యక్తులు కూడా ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్న విషయాన్ని అందరు మాట్లాడుతున్నారు. Fact Finding Committee వేసి పవన్ కళ్యాణ్ గారు రూ.75వేల కోట్లు ఈ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాలని చెప్పారు. ఉండవల్లి అరుణ్‌కుమార్ గారు కూడా ఇటీవల సమావేశం ఏర్పాటు చేసి ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెప్పారు. అలాగే ఇటీవల మేధావుల కమిటీ కూడా ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని చెబుతున్నారు. ఇటీవల ఏపీ భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసుకుని పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారులు, ప్లానింగ్ కమీషన్ సభ్యులు అందరూ చెబుతుంటే ఒక్క బీజేపీ వాళ్లకు మాత్రమే ఎక్కువ ఇచ్చేసినట్లు కనిపిస్తోంది. ఇదేంటో అర్థం కావడం లేదు కళ్లకు వచ్చే జబ్బులు హ్రస్వ దృష్టి, దీర్ఘదృష్టి అని ఉండేవి వీరికి ఏరకమైన దృష్టి లోపంతో ఈ రాష్ట్రం మీద, రాష్ట్రానికి ఇచ్చే ఆర్థిక సహాయం మీద ఏర్పడిందో నాకు అర్థం కావడం లేదు. బీజేపికి తప్ప ఇక్కడ అప్రస్తుతమై ఉండిన కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఈరాష్ట్ర విభజనకు కారకులైన వారినే ఈ రాష్ట్రంలో వారి పార్టీ అధ్యక్షులుగా పెట్టుకున్నారు. ఆనాటి మంత్రులను తీసుకువెళ్లి ఈనాటి బీజేపీలో సభ్యత్వం ఇచ్చి ఈ పార్టీ మీద, రాష్ట్ర ప్రభుత్వం మీద స్టేట్‌మెంట్స్ ఇచ్చే వాతావరణం కనిపిస్తోంది. కాబట్టి బీజేపీకి ఈ రాష్ట్రం మీద ప్రత్యేకమైన కక్ష ఉందా లేదా ఈ రాష్ట్రానికేమన్నా రాజు గారి పూర్వీకులు ఏమన్నా ఒడిశా రాష్ట్రం నుండి వలస వచ్చారా అర్థం కావడం లేదు. వీరు కూడా.. ఎవరైనా సరే ఏ పార్టీ సభ్యులైనా సరే మా రాష్ట్రానికి ఇంకా రావాలి, రాలేదు మాకు అవకాశం ఇవ్వండి మా రాష్ట్రం అభివృద్ధి చెందాలని అడిగే వాతావరణం నుండి మేము అది ఇచ్చాం, ఇదిచ్చామంటూ ఆయన తాలూకా వకల్తా పుచ్చుకుని మాట్లాడే వాతావరణం చాలా దురదృష్టకరం అని నేను భావిస్తున్నాను. అసలు ఎందుకు బీజేపీ వారికి కాని ఆయనకు మద్ధతు ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి గారికి కాని కనిపిస్తున్నాయి ఒక్కసారి చూస్తే, కేవలం

అధికార కాంక్ష. భారతదేశ వ్యాప్తంగా భారతీయ జనతాపార్టీ ఇటీవల నిర్వహించిన సర్వేలన్నింటిలోనూ ఎక్కడా కూడా మరళా తిరిగి నరేంద్ర మోదీ గారు ప్రధానమంత్రి అవుతారని చెప్పడం లేదు. ఏ సర్వే కూడా చెప్పడం లేదు. గతంలో సాధించిన మెజారిటీ కూడా వస్తుందని ఎవరూ చెప్పడం లేదు. కానీ వారికి ఏమి కళ్లలో కనిపిస్తోందంటే నాలుగు, అయిదు స్థానాలు, తెలంగాణాలో కొన్ని స్థానాలు అంటే ఇక్కడ నాలుగు అయిదు స్థానాలు వచ్చే జగన్మోహన్ రెడ్డి గారు తెలంగాణలో నాలుగైదు స్థానాలు వచ్చే కేసీఆర్ గారిని కలిపి ఒక ఫ్రంట్ లాగా చేసుకుని దక్షిణ భారతదేశంలో వారికి మద్దతు కోసం ఆడుతున్న నాటకం .

2.00 PM

కెసిఆర్ గారికి ఈ రాష్ట్రం మీద, ఈ రాష్ట్ర ప్రజల మీద, ఈ ఆంధ్రుల సంస్కృతి మీద, ఆంధ్రుల ఆహార వ్యవహారాల మీద, ఆంధ్రా మీద ఒక ప్రత్యేకమైన వ్యతిరేకత ఉంది. అటువంటి వ్యక్తికి మద్దతు ఇస్తోన్న బిజెపి పార్టీ, అతని ఆలోచన్ని సపోర్ట్ చేస్తూ, అతన్ని దేశ వ్యాప్తంగా తిప్పుతూ భువనేశ్వర్ వెళ్లినా, కల్‌కటా వెళ్లినా, భువనేశ్వర్ వెళ్లి పోలవరానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కల్‌కటా వెళ్లినా, లేకపోతే జగన్మోహన్‌రెడ్డి గారి పార్టీని, ఆయన అధ్యక్షుడిగా ఆయన్ని కలిసినప్పుడు కూడా చూస్తుంటే వీళ్లంతా కలిసి కేవలం పదో, పదిహేనో సీట్లు మద్దతు తగ్గితే ఆ మద్దతు కోసం రాజకీయమైన ఆలోచనల కోసం చేస్తూ ఉన్నారు. దానికి అన్ని రకాల సపోర్ట్ ఇస్తోన్న సంగతి మనకు అర్థమవుతోంది. అది కనపడుతోంది.

MR.SPEAKER: Please conclude.

శ్రీ తెనాలి శ్రావణకుమార్: అధ్యక్షా, ఆఖరి నిమిషం. అసలు అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే "ప్రత్యేక హోదా" అని మాదే హక్కు అని చెప్పుకుంటున్న ఒక రాజకీయ పార్టీ ఎవరైనా, ఆ రాజకీయ పార్టీ అధ్యక్షుడైనా ప్రత్యేక హోదా గురించి పార్లమెంట్‌లో నరేంద్రమోదీగారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవిశ్వాసతీర్మానం పెడితే సపోర్ట్ చేయకుండా మరీ అడ్డు తగిలి చివరకి రాజీ కుదుర్చుకొని మధ్యంతర ఎన్నికలు రాకుండా రాజీనామాలు ఆమోదింపచేసుకున్నదాన్ని బట్టి బిజెపికి, జగన్మోహన్‌రెడ్డిగారి పార్టీకి మద్దతు ఉందా లేదా అని నేను అడుగుతున్నాను. అలాగే, ఇప్పుడు సోదర సభ్యులు రామ్మోహన్‌గారు ఇప్పుడే చెప్పారు. వారు పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ప్రధానమంత్రిగారు గాని, అద్వాణీగారు గాని, లేకపోతే భారతీయ జనతా పార్టీకి ఆరోజున, ఏరోజు అయినా సరే అపాయింట్‌మెంట్ అడిగితే ఒక రెండు రోజుల్లో ఆ అపాయింట్‌మెంట్‌ని ఇవ్వడం, సమస్యను తీసుకెళితే పరిష్కరించే వాతావరణం ఆరోజుల్లో... ఈరోజు A-2 ముద్దాయి ప్రధానమంత్రిగారి

కార్యాలయానికి గాని, ప్రధానమంత్రిగారి డైనింగ్‌హాల్‌కు గాని వెళ్లగలిగే ధైర్యం, సాహసం వచ్చిందంటే మద్దతు ఉందా లేదా అని నేను అడుగుతున్నాను. కారణం ఏంటి? ప్రధానమంత్రి అవ్వలేని పరిస్థితి. అవ్వాలనుకున్నట్లు అయితే ఈ రాష్ట్రానికి సహాయం చేయకుండా...

MR.SPEAKER: Please conclude.

శ్రీ తెనాలి శ్రావణకుమార్ : ఈ రాష్ట్ర వ్యతిరేకులకు సహాయం చేసుకుంటూ రావడం, గుజరాత్ కంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో సాధించడానికి అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయనే ఒక ఆలోచనతో ఈ రాష్ట్రానికి వ్యతిరేకంగా పనిచేస్తోన్న సంగతి. అంతేగాకుండా ఎక్కడ చూసినా సరే, భవిష్యత్తు రాజకీయాల్లో చంద్రబాబునాయుడిగారి పాత్ర క్రియాశీలంగా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చంద్రబాబునాయుడిగారిని రాజకీయంగా గాని, తెలుగుదేశం పార్టీని రాజకీయంగా నామరూపాలు లేకుండా చేయాలనే ఒక కుట్రతో మాత్రమే కొంతమంది వ్యక్తుల్ని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకరికి రాజ్యసభ సీటు కట్టబెట్టి సత్యదూరమైన మాటల్ని, లేనివి ఉన్నట్టుగా భ్రమింపజేసే మాటలను ఇక్కడ టీవీల ద్వారా, పత్రికల ద్వారా రోజుకొక విషయాన్ని తీసుకొచ్చి చెప్పుకొంటూ తెలుగుదేశం పార్టీ ఉన్న ప్రభుత్వానికి అప్రతిష్ట తేవాలని, ఇక్కడున్న ఆంధ్రులందర్నీ కూడా అన్యాయం చేసేవిధంగా ప్రవర్తిస్తున్న సంగతి. ఎందుకంటే ఎలాగూ వాళ్లకు ఇక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు ఒక్క శాతం ఓట్లు కూడా రావు. ఎలాగో చెడిపోయాం కాబట్టి ఈ పార్టీ గురించి, ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తించి చేయాలనే ఒక ఆలోచన చేస్తోన్న శ్రీ జి.వి.ఎల్. నరసింహారావుగారు గాని, విష్ణుకుమార్ రాజుగారు గాని, ఆ సభ్యులు గాని, ఆ పార్టీ వ్యక్తులు గానీ, వారు ఆంధ్రులు కారా? బతకటానికి ఢిల్లీ వెళ్లినంతమాత్రాన, బతకటానికి ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి ప్రాపకం పొందినంత మాత్రాన విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మీవల్ల ఏమాత్రం సహాయం రాకపోగా, ఈ రాష్ట్రం మీద కక్ష కట్టినట్టు పైన చెప్పిన వ్యక్తులందరూ చెప్పినట్లుగా నోటికి వచ్చినట్లు అవాకులు చవాకులు పేలుస్తూ జరిగినవి జరగనట్లు, జరగనవి జరిగినట్లుగా, సహాయం చేయకపోయినా, అందరికీ సహాయం చేయలేదని కనపడుతూ ఉంటే, ఈ ఒక్క పార్టీ వ్యక్తులకు, మోదీగారి దూతలకు మాత్రమే ఎందుకు ఈ రాష్ట్రం బాగా అభివృద్ధి చేయటానికి వేల కోట్ల రూపాయలు ఇచ్చాం అనే ఒక మాటను పలికిస్తున్నారనే సంగతి మనందరం కూడా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అందుకోసమే మనందరం కూడా చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో 11 జిల్లాల్లో ధర్మపోరాట దీక్ష చేసుకుంటూ వచ్చారు. ప్రజలందర్నీ చైతన్యవంతులు చేసి దగా పడ్డ

ఆంధ్రుల్ని ముందుకు తీసుకురాడానికి, అదేవిధంగా బిజెపిని సపోర్ట్ చేస్తోన్న వ్యక్తులందర్నీ కూడా ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రత్యేక హోదాకు మొదటి సంతకం పెడతానన్న ఎవరినైనా సరే మద్దతు ఇస్తానని చంద్రబాబునాయుడిగారి విజ్ఞత తెలియజేస్తోందని తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: జి.వి.ఎస్. ఆంజనేయులుగారు. Five minutes please.

శ్రీ జి.వి.ఎస్. ఆంజనేయులు (వినుకొండ): ధన్యవాదాలు అధ్యక్షా, అధ్యక్షా, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విభజించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని అన్యాయం చేశారు. రాష్ట్రాన్ని విభజించడం అనివార్యమని, ఆనాడు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ఆలోచిస్తే, విభజించేటప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు కనీసం రాజధాని లేని రాష్ట్రం ఇస్తున్నాం, అలాగే ఆదాయం కోల్పోతున్న ఆంధ్రప్రదేశ్‌కు లోటు బడ్జెట్ రూ.16,800 కోట్లు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కొంత అయినా న్యాయం చేయాలని, విభజన చట్టం పెట్టి, విభజన చట్టంలో కొన్ని హామీలు పొందుపరిచారు. ఆనాడు కాంగ్రెస్ వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొంత నష్టపోతే తర్వాత వచ్చిన కేంద్రప్రభుత్వం బిజెపి వలన రాష్ట్రం దగా పడింది. కేంద్రం నమ్మక ద్రోహం చేసింది. కాంగ్రెస్ వలన మీరు నష్టపోయారు. మమ్మల్ని నమ్మండి, మేము మీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం చేస్తాము అని చెప్పి నమ్మబలికి, ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చి, ఎన్నికల మానిఫెస్టోలో పెట్టి, విభజన చట్టంలోని హామీలను అమలు చేస్తామని చెప్పి ఆనాడు బిజెపి పార్టీ హామీ ఇచ్చింది. ఆ హామీలు ఏమయ్యాయి? గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ తుంగలోకి తొక్కింది. ఈ రాష్ట్రాభివృద్ధిని అణగదొక్కారు. స్వార్థ ప్రయోజనాలు, దుష్ట ఆలోచనలు మనసులో పెట్టుకొని ఈ రాష్ట్రం ఎదగటం చూస్తూ ఊరుకోలేక, గుజరాత్‌ను తలదన్నే విధంగా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని ఈర్ష్య పడి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఈ రాష్ట్ర అభివృద్ధిని అణిచివేశారు. ప్రత్యేక హోదా 5 సంవత్సరాలు కాదు, 10 సంవత్సరాలు ఇస్తాము అని చెప్పి హామీ ఇచ్చి రాష్ట్రానికి కనీసం ప్రత్యేక హోదా ఇవ్వకపోగా మళ్లీ మాయమాటలు చెప్పారు. స్పెషల్ ప్యాకేజీ ఇస్తాము, బుందేల్‌ఖండ్ లాంటి ప్యాకేజీ ఇస్తామూ అని మాయ మాటలు చెప్పి, అది కూడా నెరవేర్చకుండా ద్రోహం చేశారు. మరి బుందేల్‌ఖండ్‌లో ఒక్కో వ్యక్తికి రూ.4,115 లు అక్కడ ఖర్చు పెట్టడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ఏడు జిల్లాలకు ఒక్కొక్కరికీ రూ.428లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఏంటి అధ్యక్షా ఈ వివక్ష? కనీసం 10వ వంతు కూడా ఖర్చు పెట్టకుండా ఈ రాష్ట్రానికి ఎన్నో హామీలు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకుంటామని చెప్పి, కాంగ్రెస్ మీకు అన్యాయం చేసిందీ, మేము ఆదుకుంటామూ అని చెప్పి

కేంద్రం నట్టేంట ముంచింది. బిజెపి ఈరోజు 5 కోట్ల మంది ప్రజల్ని మోసం చేశారు. దీని విషయమై కేంద్రం ఈరోజు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అలాగే విభజన చట్టంలోని హామీలు నెరవేరుస్తామని, నెరవేర్చకుండా రాష్ట్రానికి అన్యాయం చేశారు.

పోలవరం ప్రాజెక్టు అధ్యక్షా. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించామని, నిధులు ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి ఆనాడు విభజన చట్టంలో ఉన్న పోలవరం ప్రాజెక్టుకి ఇప్పటికి రూ.4,000 కోట్లు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ కష్టాల్లో ఉండి, లోటు బడ్జెట్‌లో ఉండి సతమతం అవుతూ ఉంటే కేంద్రం ఆదుకోవల్సింది పోయి ఇంకా ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం కేంద్రప్రభుత్వానికి ఇష్టం లేదు. ఈ రాష్ట్ర రైతాంగానికి న్యాయం జరగటం కేంద్రప్రభుత్వానికి, బిజెపి ప్రభుత్వానికి ఇష్టం లేదు. అందువలనే intentionally గా రూ.4,000 కోట్లు ఇప్పటికి కూడా ఇవ్వకుండా ఈ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.

రాజధాని నిర్మాణం. దిల్లీని తలదన్నే రాజధానిని నిర్మిద్దామని చెప్పి రూ.60,000 కోట్లు అవసరం ఉన్న ఈ రాజధానికి కేవలం రూ.1500కోట్లు ఇస్తారా? ఏమిటి ఈ అన్యాయం? ఈరోజు ఒక విగ్రహానికి రూ.3,500 కోట్లు ఇచ్చి, ఎన్నో విగ్రహాలు, ఎంతో అభివృద్ధి, ఎన్నో అంతర్గత సిటీలు అభివృద్ధి చేయాల్సినటువంటి రాజధానికి ఇచ్చేది కేవలం రూ.1500 కోట్లా? ఇంత వివక్షా? ఇంత వివక్ష చూపించడం చాలా దురదృష్టం. రాజధాని నిర్మాణం హామీ ఇచ్చి మోసం చేశారు. నిధులు ఇవ్వకుండా కేవలం రూ.1500 కోట్లు ఇచ్చి దగా చేశారు. ఈరోజు కేంద్రప్రభుత్వం ఆదుకోకపోయినా, కేంద్రప్రభుత్వం సహాయం అందించకపోయినా, ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు కష్టపడి రాష్ట్ర ప్రజలు తలెత్తుకొనేట్టు చేశారు. ఈరోజు దేశంలోనే అభివృద్ధిలో నంబర్ వన్ స్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించింది అంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి కృషి అధ్యక్షా.

2.10 PM

ఈరోజు 29 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ అయ్యింది. (బెల్) 10.5 శాతం అభివృద్ధి సాధించి దేశంలో నంబర్ వన్ స్థానాన్ని సాధించాం. అదే కేంద్ర ప్రభుత్వం సహాయసహకారాలు అందించివుంటే, ఇచ్చిన మాట నిలబెట్టుకొనివుంటే, ఈరోజు మన రాష్ట్రం అభివృద్ధిలో ఇంకా ముందు ఉండేది. ఇంకా మన రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది.

మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన రియలైజ్ కావాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో ఎన్నో ధర్నాలు, నిరసనలు, రాస్తారోకోలు జరిగాయి, ప్రత్యేక హోదా కావాలని, విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఇప్పటికైనా రాష్ట్రంలోనున్న పరిస్థితులను అర్థం చేసుకొని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోమని ఈసభ ద్వారా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా పరివర్తన రావాలి, చేసిన తప్పును కేంద్రం సరిదిద్దుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. ఆవిధంగా ఈసభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలను అమలుచేయాలని, ఇప్పటికైనా కేంద్రప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఈసభ ద్వారా డిమాండ్ చేస్తూ, రాష్ట్రంలోనున్న పరిస్థితులను, ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని, నమ్మకద్రోహాన్ని సరిదిద్దుకోవాలని ఈసభ ద్వారా తెలియజేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ : చిరంజీవులు గారూ, ఫైవ్ మినిట్స్ ప్లీజ్

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ఇంతటి చక్కని అవకాశం కల్పించినందుకు మీకు, ముఖ్యమంత్రి గారికి, పెద్దలకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

విభజన చట్టంలోని హామీల్లో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు తన తాలూకూ వయస్సును గానీ, రాజకీయ అనుభవాన్ని విడిచిపెట్టి 29 సార్లు ఢిల్లీ చుట్టూ తిరిగినా కనికరించకపోతే, బీజేపి ప్రభుత్వాన్ని నిలదీయడం తప్ప, ఏంచేస్తామని మీద్వారా ప్రశ్నిస్తున్నాం అధ్యక్షా.

విభజన చట్టంలోని హామీల్లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు ఐదేళ్లు సరిపోతాయంటే, లేదు, లేదు పది సంవత్సరాలు ఇచ్చి ఆదుకోవాలని చెప్పి ఈ బీజేపి, కేంద్రప్రభుత్వం ఈరోజు నత్తనడకన గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క గౌరవాన్ని, సర్వీసును అన్నింటిని కూడా కుంగదించాలని, ఆయన్ను అవమానాలపాలు చేయాలనే కుట్రలో భాగం చేయాలను అనుకుంటున్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల్లో భాగంగా కుట్ర రాజకీయాలు అనే పదాలు కూడా కనిపిస్తున్నాయి.

ఒకవైపు ప్రతిపక్షపార్టీ ఈ కోడికత్తి పార్టీ వైఎస్సార్‌సీపీ గానీ, అటువైపు తెలంగాణాలోనున్న కేసీఆర్ పార్టీతో గానీ చేతులు కలిపి మన రాష్ట్రానికి అన్యాయం చేయడానికి చూస్తున్న బీజేపి మన ఆంధ్ర రాష్ట్రంలోనున్న ఐదు కోట్ల ఆంధ్రులను దెబ్బతీసే విధానంలో ఉందని తెలియజేస్తున్నాను.

అంతేకాదు అధ్యక్షా, బెదిరింపులు, పార్లమెంట్ సాక్షిగా గానీ.. ఈరోజు మన గౌరవ పార్లమెంట్ సభ్యులు కూడా ఢిల్లీలో ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా పోరాటం చేస్తుంటే, ఎవరైతే పోరాటాలు చేస్తున్నారో ఆ ఎంపీలపై, గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ సీఎం రమేష్ గారు గానీ, మిగతా పెద్దలందరిపై దాడులు చేసి బెదిరిస్తున్నాను. అంతేకాదు, 11 రాష్ట్రాల్లో అభివృద్ధి అయినా.. Industrial development అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

అంతేకాదు అధ్యక్షా, ఏదైతే 14వ ఆర్థిక సంఘం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకూడదని చెప్పినపుడు వెంటనే సదరు చైర్మన్ వీవీ రెడ్డి గారు స్పందించి నేను అలా చెప్పలేదని చెబితే వెంటనే మోదీ గారు ఆయన చెప్పిన దానికి మారుమాట్లాడలేదని ఎంతవరకు వాస్తవమని మీద్వారా మనవిచేసుకుంటున్నాను.

విభజన హామీలు గానీ, నమ్మకద్రోహం, వెనుకబడిన జిల్లాలకు ఇచ్చిన రూ.350 కోట్లు నిధులు గానీ రాష్ట్రానికి ఇస్తామన్న గౌరవ ప్రధానమంత్రి గారు తిరుపతికి వచ్చినపుడు గానీ, విశాఖపట్నంలో గానీ, అమరావతికి వచ్చినపుడు గానీ నేను ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాల ఆదుకుంటానని చెప్పారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చూసి కన్నుకుట్టి గుజరాత్‌కు, భోపాల్‌కు మిగతా రాష్ట్రాలకు నిధులు ఇస్తున్నాను, మన రాష్ట్రానికి ఎందుకు ఇవ్వరని మీద్వారా మనవిచేసుకుంటున్నాను.

జాతీయ విద్యా సంస్థల్లో భాగంగా మా విజయనగరంలోనున్న గిరిజన విశ్వవిద్యాలయానికి ఐదు కోట్ల రూపాయలిచ్చి చేతులు దులుపుకున్న వైనాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాదు, Green Field Airport మా జిల్లాలో భోగాపురం వద్ద ఏర్పాటు కావడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు చర్యలు చేపడితే దానికి కూడా మోకాలడ్డిన పరిస్థితిని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రాయలసీమను రతనాలసీమగా మార్చడానికి పట్టిసీమను తీసుకెళ్లి, కృష్ణా-గోదావరి నదుల్ని అనుసంధానం చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి పోలవరాన్ని సోమవారంగా మార్చుకొని పనిచేస్తున్న

ముఖ్యమంత్రి గారికి, ఆయన వయస్సుకు గానీ, ఆయన సర్వీస్‌కు గానీ తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా, బీజేపి నేతలు గానీ, బీజేపి ప్రభుత్వం గానీ సరిలేరని తెలియజేస్తున్నాను.

ఏదిఏమైనా వైసీపీ గానీ, కేసీఆర్ గానీ, బీజేపీ గాని అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను అడ్డుకోలేరని మీ ద్వారా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్ష.

మిస్టర్ స్పీకర్ ః చాంద్ బాషా గారూ, ఫైవ్ మినిట్స్ ప్లీజ్.

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి)ః ధన్యవాదాలు అధ్యక్షా. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మొండిచేయి చూపి, రాష్ట్రానికి ద్రోహం చేసి అన్యాయం చేసినపుడు మనమందరం రాష్ట్రవ్యాప్తంగా, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు నిరసన కార్యక్రమం తెలియజేసి, మా వాణి కేంద్రానికి వినిపించి, ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరచి, ఆనాడు విభజన చట్టంలో పొందుపరచిన హామీలను నెరవేర్చడానికి మనస్సుతో చేస్తుందని ఈ సభ సాక్షిగా మేము కేంద్రప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.

ఆరోజు రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజన చేసినపుడు, రాష్ట్రంలో చిన్నపిల్లవాడి నుండి ముసలావిడ వరకు ప్రతిఒక్కరూ రాష్ట్రాన్ని విభజించవద్దని మేము అన్నాదమ్ముల్లా ఉన్నామని, మా రాష్ట్రం వేరైతే మేము అనాదలం అవుతామని ఆరోజు రాష్ట్రంలోనున్న ప్రతిఒక్కరూ గల్లీ నుండి దిల్లీ వరకు మా వాణి వినిపించే విధంగా ఆరోజు కేంద్రంపై ఒత్తిడి తెస్తే, ఆరోజు కేంద్రంలోనుండే పార్టీ మా హామీలను, హక్కులను పార్లమెంట్‌లో, రాజ్యసభలో ఇవ్వడం జరిగింది. అందులో ప్రధానంగా ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ఇది ప్రజల జీవనాడి, ఆంధ్రులకు చాలా అవసరం.

ఆనాడు విభజన చట్టంలో పొందుపరచిన 19 హామీలు, వాటిల్లో మన రాష్ట్రానికి ప్రత్యేకంగా పోలవరం జాతీయ ప్రాజెక్టుగా పూర్తిచేస్తామని ఉన్న హామీని, అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని హామీలున్నాయి. ఇవన్నీ చేసినపుడు ఆరోజు కేంద్రంలో నరేంద్రమోదీ గారు ప్రతిపక్ష పార్టీలో ఉండి ఆరోజు అధికార పార్టీగా ఉండే కాంగ్రెస్ పార్టీ చెప్పిన దానికి కాదు ఇంకా ఇవ్వాలని చెప్పిన ప్రతిపక్ష పార్టీ బీజేపి పార్టీ ఎన్నికలప్పుడు వారి మేనిఫెస్టోలో గానీ, మా రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి మిత్రపక్షంగా రాష్ట్రంలో అభివృద్ధి జరిగేవరకు అన్ని రకాల సహాయ

సహకారాలు అందిస్తామని చెబితే, ఆ రోజుల్లో ఉండే పరిస్థితుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఉన్నప్పటికి కూడా ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని, కొన్ని ఇబ్బందులు, కష్టాలున్నప్పటికి కూడా ముఖ్యమంత్రి గారు బీజేపీతో కలిసి ఆనాడు ఎన్నికలు జరిగినపుడు నరేంద్రమోదీ గారు ఎన్నికల హామీల్లో ఆనాడు తిరుపతి వెంకన్న సాక్షిగా, నెల్లూరు సభలో, ఏదైతే కేంద్రం మీకు ప్రత్యేక హోదా అని చెప్పిందో దానిని మేము ఇస్తాం, విభజన చట్టంలో పొందుపరచిన హామీలను కూడా మేము నెరవేరుస్తామని, అదేవిధంగా ఢిల్లీని తలదన్నే రాజధానిని మేము కట్టిస్తాం, రాష్ట్రానికి రావలసిన నిధులు, రాష్ట్ర అభివృద్ధి జరిగేవరకు మీవెంటే ఉంటామని ఆరోజు తిరుపతి వెంకన్న సాక్షిగా తిరుపతి సభలో చెప్పిన మాటను అందరూ గౌరవించారు. చెప్పిన మాట నమ్మారు. ఆ మాటను నమ్మి గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా కేంద్రంలో అధికారంలోనున్న పార్టీతో ఉంటే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆశించి ఆరోజు బీజేపీతో కలిసి మిత్రధర్మంగా పోటీ చేసి, కొంత ఇబ్బందికర పరిస్థితి ఉన్నప్పటికి కూడా ఆరోజు ముఖ్యమంత్రి గారు సహించారు. అది కేవలం ఐదు కోట్ల ఆంధ్రుల కోసం సహించారు.

దాదాపు నాలుగు సంవత్సరాలు ఎదురు చూశాం. అదిగో ఈరోజు ఇస్తాం, రేపిస్తాం, మాపిస్తామని చెప్పి నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయిన తరువాత ముఖ్యమంత్రి గారు దాదాపు ఈ ఐదు కోట్ల ఆంధ్రుల కోసం, 68 సంవత్సరాల వయస్సులో, తన కంటే తక్కువ రాజకీయ అనుభవం ఉన్నా, చంద్రబాబు నాయుడు గారు 1995లో ముఖ్యమంత్రి అయితే, నరేంద్రమోదీ 2001లో ముఖ్యమంత్రి అయ్యారు. ఐదు కోట్ల ఆంధ్రుల కోసం ముఖ్యమంత్రి గారు దాదాపు 29 సార్లు ఢిల్లీకి పోయి రాష్ట్రానికి రావలసిన నిధులు, రాష్ట్రానికి ఇవ్వాల్సిన హక్కుల విషయంలో, ప్రత్యేక హోదా విషయంలో రాజ్‌నాథ్ సింగ్ దగ్గరనుండి, అమీత్‌షా దగ్గర నుండి, నరేంద్రమోదీ గారి దగ్గర నుండి ఎన్నో సందర్భాల్లో అన్ని రకాలుగా క్లుప్తంగా వివరించినా కూడా అదిగో ఇస్తాం, ఈపొద్దు ఇస్తాం, మాపిస్తామని చెప్పి కేంద్రంలో నాలుగుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టినా కూడా ఆంధ్రుల ఆత్మగౌరవ దెబ్బతినే విధంగా నాలుగో బడ్జెట్‌లో కూడా రాష్ట్రానికి అన్యాయం చేసినపుడు ముఖ్యమంత్రి గారు ఆలోచన చేశారు.

(బెల్)

2.20 PM

ఏదైనా మీరు మాకు మాట చెప్పారో, మీరు ఇచ్చిన మాట నెరవేర్చనప్పుడు మేము ఎందుకు మీ వెంట ఉండాలని చెప్పి ముఖ్యమంత్రిగారు ఆరోజు ఏదైతే బిజేపితో తెగతెంపులు చేసుకొని ఆరోజు ధర్మ పోరాట దీక్ష అని చెప్పి ముఖ్యమంత్రిగారు ప్రారంభోత్సవం చేశారు. ఏదైతే ధర్మ పోరాట దీక్ష తిరుపతి వెంకన్న సాక్షిగా ఇచ్చిన సమావేశ ప్రాంగణంలోనే ముఖ్యమంత్రిగారు ధర్మ పోరాట దీక్ష చేసి ఐదు కోట్ల

ఆంధ్రులను అవమానించిన బిజేపికి బుద్ధి చెప్పడానికి ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి గారితోపాటు రాష్ట్రంలో ఉండే కోట్లాది ప్రజలు ఆయన వెంటే ఉండి, ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్నారు. దాదాపు ముఖ్యమంత్రిగారు ఇప్పటికే 11జిల్లాలో పెద్ద ఎత్తున ఈ ధర్మ పోరాట దీక్ష చేసి కేంద్రం చేసిన అన్యాయాన్ని,మోసాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పడం జరిగింది. ఈరోజు మన మందరం కూడా ఒకటే ఆలోచన చేయాలి. కేంద్ర ప్రభుత్వానికి ప్రధానంగా మా నిరసన తెలియజేయడమే ఆరోజు మీరు చెప్పిన మాట. ముఖ్యంగా దిల్లీని తలపించే అమరావతిని కట్టిస్తామని చెప్పారు. అదేవిధంగా పోలవరానికి పూర్తి స్థాయిలో డబ్బులు ఇస్తామని చెప్పారు. ఏదైతే కడపలో ఉక్కు కర్మాగారం నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా మా అనంతపురం జిల్లా లాంటి ఎడారి జిల్లాలకు ఏడు జిల్లాలకు ప్యాకేజీ ఇస్తామని చెప్పారు. చెప్పిన మాట ఒక్కటి కూడా నెరవేర్చలేదు. సెంట్రల్ యూనివర్సిటీలు ఎక్కడైనా కూడా వేల కోట్ల రూపాయలు విలువలు చేసే భూములు మేము కంపౌండ్‌తో సహా నిర్మాణం చేసి ఇస్తే ఎంత ఇచ్చారు బిక్షం వేసినట్టు ఐదు శాతం కూడా ఇవ్వలేదు. ఇవన్నీ చూస్తుంటే ఇప్పుడు కాదు ఇంకా ముప్పై, నలబై సంవత్సరాలకు కూడా చెప్పిన హామీలు నెరవేర్చని విధంగా ఈరోజు బిజెపీ ఆంధ్రులను అవమానపరచింది. ఈరోజు రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ ఒక్కటే కోరుకుంటున్నారు. ఈరోజు నరేంద్ర మోదీగారు ఏదైతే ఈ రాష్ట్రానికి ఆనాడు చెప్పిన హామీల్లో విభజన లిస్టులో పొందుపరచిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకపోగా రాష్ట్రానికి అన్యాయం చేసిన విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఆరోజు మనమందరం ప్రత్యేక హోదా ఇవ్వాలని చెప్పాం. ప్రత్యేక హోదా ఇవ్వడానికి 14వ ఆర్థిక సంఘం ఇవ్వోద్దని చెప్పిందని చెప్పారు. చైర్మన్ గారు అయితే మేము అట్లా చెప్పలేదని చెప్పారు. 2017వ తరువాత ఇతర రాష్ట్రాలకు కూడా ప్రత్యేక హోదా ఉండే రాష్ట్రాలకు కూడా పొడిగించమని చెప్పారు. కానీ వాళ్లు మరొకసారి 2024వరకు ప్రత్యేక హోదా విషయంలో పొడిగింపు సడలింపు ఇచ్చారు. ఏదైతే వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ ప్యాకేజీ ఇస్తామని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు ఒక్కొక్కరికి సగటున రూ.4115 వచ్చే విధంగా ఇస్తే మా రాయలసీమ లాంటి 7జిల్లాలకు కలిపి అలాంటి ప్యాకేజీ ఇస్తామని చెప్పిన వాళ్లు ఆ జిల్లాలకు ఇచ్చిన డబ్బులు కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి ఉందంటే ఇది ఐదు కోట్ల ఆంధ్రులను అవమానపరిచినది కాదా అని చెప్పి ఈ సందర్భంగా అడుగుతున్నాను. మీరు ప్రధానమంత్రిగా ఉండి అన్ని రాష్ట్రాలను సమానంగా చూసే బాధ్యత మీపై ఉంది. మరి ముఖ్యంగా మేము అనాధలంగా మేము బయటికి వచ్చాం. మా రాష్ట్రంకి రాజధాని లేదు. ముఖ్యమంత్రిగారు కార్యాలయాన్ని మొట్టమొదటి రోజు బస్సు ప్రారంభోత్సవం చేసి విడతల వారిగా అంచెలంచెలుగా తనకు ఉండే అనుభవంతో, దేశ వ్యాప్తంగా ఉండే పరిచయాలతో, ఇక్కడ ఎలాంటి వనరులు లేకపోయినప్పటికి కూడా అన్ని రకాలుగా వనరులు సమకూర్చుకుంటూ ఉద్యోగ, ఉపాధి

అవకాశాలు క లిగిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడకుండా వాటిని రెండు కళ్లు లాగా చూసుకుంటూ ఇంత కష్టపడి పనిచేస్తూ ఉంటే మీరు కూడా మాకు ఇవ్వాల్సిన సహాయం ఇచ్చి ఉంటే మేము ఎంతో ముందరకు పోయేవాళ్లం. ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజల కోసం 18, 20గంటలు కష్టపడి పనిచేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు ఈ రాష్ట్ర అభివృద్ధిని ఎన్ని రకాలుగా అడ్డుకుంటున్నా కూడా ముఖ్యమంత్రిగారి మీద ఉన్న నమ్మకంతో, విశ్వాసంతో కోట్ల రూపాయలు విలువ చేసే 34వేల ఎకరాలు అమరావతి రాష్ట్రంలోని రైతులు ఇచ్చారు. కోట్ల రూపాయలు విలువ చేసే భవంతులు బ్రహ్మాండంగా ఇతర దేశాల నుంచి పిలిపించి ఆ టెక్నాలజీని ఉపయోగించి అసెంబ్లీ నిర్మాణం చేసుకుంటున్నాం. హైకోర్టు పనులు జరుగుతున్నాయి, ప్రభుత్వ కార్యాలయాలు కట్టుకుంటున్నాం. వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ కార్యాలయాలు కట్టడానికి ఈరోజు పెద్ద ఎత్తున ముఖ్యమంత్రిగారు పనిచేస్తున్నారు. ఏదో కేంద్రం నుండి ఏదో వస్తుంది, ఇస్తుందని ఎదురు చూడలేదు. అనుభవంతో కష్టాన్ని నమ్ముకొని ముందరకు పోతే ఏదైనా సాధించామని చెప్పి నిరూపించుకున్న మహానుభావుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు అని చెప్పి ప్రతీ ఒక్కరూ మాట్లాడుకున్నారు.

ఈరోజు మారాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఏదైతే రుణమాఫీ చేస్తామని చెప్పామో రుణమాఫీకి సంబంధించి ఆనాడు వైఎస్సార్ పార్టీ అసాధ్యమని చెబితే అసాధ్యంని సుసాధ్యం చేసి చూపించితే 24వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన తరువాత ఇతర రాష్ట్రాల్లోకూడా ఎన్నికలు వచ్చినప్పుడు మన రాష్ట్రాన్ని కనుక్కొని వాళ్లు కూడా రుణమాఫీ చేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచిన సందర్భాలను కూడా గుర్తు చేసుకోవాలి. ఏదీ ఏమైనాప్పటికీ కూడా ఈరాష్ట్రం ఎన్ని కష్టాలు, ఇబ్బందుల్లో ఉన్నా కూడా ఎన్ని రకాలుగా ప్రతిపక్షం పార్టీ ఇబ్బందులు పెడుతున్నా కూడా ముఖ్యమంత్రిగారు ఒక్కటే ఆలోచన చేశారు. ఈరోజు రాష్ట్రంలో ప్రతీఒక్కరూ సంతోషంగా ఉండాలి, ఈరోజు రాష్ట్రంలోని ప్రతీఒక్కరి కళ్లలో, ముఖాల్లో ఆనందం చూడాలి. ఎందుకంటే గతంలో రూ.200 ఇచ్చే పెన్షన్ రూ.1,000,రూ.2000 ఇవ్వబోతున్నాం. అలాగే డ్వాక్రా అక్క-చెల్లెళ్లకు పసుపు-కుంకుమ కింద చెప్పిన మాట రూ.10వేలు అయితే ఈరోజు మరొక పది వేలు అధనంగా ఇస్తున్నాం. ఈరోజు రైతు రుణమాఫీ, అడిగిన వాళ్లందరికి ఇళ్లు కట్టిస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం ఏవిధంగా అయితే ఉండాలో ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని చూసే విధంగా ఈరోజు ముఖ్య మంత్రిగారు కష్టపడి పనిచేసుకొని ముందరకు పోతుంటే ఆయన మీద కసీగా ఈరోజు ఈ రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు, ఈరాష్ట్ర అభివృద్ధి జరిగితే ఎక్కడ ముఖ్యమంత్రిగారు...

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ కంక్లూడ్...

శ్రీ అత్తర్ చాంద్ బాషా : అధ్యక్షా, రెండు నిమిషాలు. ఈ రాష్ట్రానికి, ముఖ్యమంత్రిగారికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని చెప్పి ఈరోజు అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. మేము ఒక్కటే కోరుకుంటున్నాం. ఆనాడు ఏదైతే మాట చెప్పారో ఆ మాటను నమ్మి, ఆ మాటను గౌరవించి మీకు ఈరాష్ట్ర ప్రజలందరూ కూడా ఓట్లు వేసి గెలిపించారు. మీరు ప్రధాన మంత్రి అయిన తరువాత ఒక్కహామీ కూడా ఎందుకు నెరవేర్చలేదు... ఆంధ్రులు అంటే మీకు సరిపోదా అని చెప్పి మేము ఈసందర్భంగా అడుగుతున్నాం. ఆంధ్రుడు ఏదైనా చెప్పిన మాటని, ఏదైతే మా హక్కుని అడుగుతాము గానీ ఏదో బిక్షం అడగటం లేదు. ఆరోజు విభజన చట్టంలో పొందుపరిచాం. ఆ హామీలను మాత్రం మా హక్కుగా అడుగుతున్నాం. కానీ మీరేదో బిక్షం వేసినట్టు మేము ఎన్ని సార్లు అడిగినా మాకు ఇవ్వడానికి మీకు చేతులు ముందుకు రావడం లేదంటే ఎంత దౌర్భాగ్యమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ఏదైతే నరేంద్రమోదీ గారు ఈ రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని, మోసాన్ని ఎండకట్టడానికి మనందరం ఒకటి కావలసిన అవసరముంది. ఇప్పటికే ధర్మ పోరాట దీక్ష చేస్తున్నాం. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు కష్టపడి ఈ రాష్ట్ర అభివృద్ధికి పనిచేస్తున్నారు. కాబట్టి వారందరు కూడా ముఖ్యమంత్రి గారికి మీ ఆశీస్సులు అందించాల్సిన అవసరముంది. ఆయనవెంటే మనందరం నడవాల్సిన అవసరముంది. ఎందుకంటే, నరేంద్రమోదీ గారు మన రాష్ట్రంపైన ఎన్ని రకాల కష్టాలు, ఇబ్బందులు పెట్టినా కూడా మనం ఎక్కడా కూడా పారదర్శకంగా ఒక్కరూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చేస్తాము కాబట్టి కేంద్రం ఎన్ని రకాలుగా ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని రకాలుగా కమిటీలు పంపించినా కూడా ఒక్కరూపాయి కూడా అవినీతి చేయలేదు కాబట్టి ఈరోజు ధైర్యంగా పోరాడుతున్నాం, ధైర్యంగా మా హక్కులను అడుగుతున్నాం. కాబట్టి ఏది ఏమైనప్పటికి కూడా ఈరోజు మా రాష్ట్రానికి ఆనాడు విభజన చట్టంలో పొందుపరచిన హామీలు గాని, ప్రత్యేక హోదా మాకు జీవనాడి గానీ అదేవిధంగా పోలవరం డబ్బులు గానీ అమరావతి నగర డబ్బులు గానీ, వెనుకబడిన జిల్లాలకు సంబంధించిన డబ్బులు గాని, ఇవన్నీ కూడా ఇచ్చేంతవరకు మేము పొరాటం చేస్తాం. మీరు ఇప్పుడు ఇవ్వకపోతే కూడా రాబోయే రోజుల్లో మాత్రం తప్పకుండా మేము మా ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన కేంద్రంలో ముఖ్య మంత్రిగారి ఆశీస్సులతోనే కేంద్రంలో పార్టీ వస్తుంది కాబట్టి మా హక్కులు మేము నెరవేర్చుకుంటాం. మీరు ఇప్పటికైనా కళ్లు తెరవండి, ఇచ్చిన మాటకు మీరు కట్టుబడి మాకు ఇవ్వవలసిన హామీలు, విభజన చట్టంలో పొందుపరచబడిన హామీలు, అంశాలు వెంటనే నెరవేర్చాలని చెప్పి ఈ సందర్భంగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.2.30

MR.SPEAKER: Dr.Yamini Bala garu, five minutes please.

డా.పి.యామినీ బాల (శింగనమల) : అధ్యక్షా, ధన్యవాదాలు. నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రతి గ్రామం, ప్రతివీధి, ప్రతి పట్టణంలోని అన్ని వర్గాలవారు ఆలోచించి 2014 ఎన్నికలలో మన మిత్రపక్షంగా ఉన్న బీజేపీ చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు, చేసిన బాసలు ఇప్పటికీ వాట్సప్, ఫేస్‌బుక్, పేపర్లలో వస్తున్నది, సభ్యులు చట్టసభల్లో ప్రస్తావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ కేంద్రంలోని జాతీయ పార్టీలు, రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు సమన్వయంతో, సహృదయంతో రాష్ట్ర విభజన తర్వాత అభివృద్ధిలోకి వెళ్లాల్సిన సమయంలో అప్పుడు కేంద్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు విభజన సమయంలో చట్టంలోని హామీల అమలు, రాజ్యాంగ బద్ధంగా కొత్త రాష్ట్రానికి అవసరమైన నిధులు, అవసరమైన పరిశ్రమలు, వ్యవసాయరంగంలో అభివృద్ధికోసం సంక్షేమ పథకాలన్నింటిలో ఏ పద్దుకు ఆ పద్దుకు కావలసిన నిధులను కేటాయింపులో భాగంగా ఇవ్వవలసినవి కూడా ఇవ్వలేదు. సంక్షోభంలో రాష్ట్ర విభజన జరిగిన తరవాత రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పి తన ఆలోచనలనే పెట్టుబడిగా రాజధాని నిర్మాణానికి మొదటి కూలీని నేను అని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించడమే గాకుండా ఈరోజు సంపద సృష్టిస్తేనే సంక్షేమ పథకాలకు కానీ, అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలన్న వజ్రసంకల్పం కలిగిన వ్యక్తిగా సుదీర్ఘ రాజకీయానుభవం, చాణిక్యునికున్న రాజనీతి, కౌటిల్యునికున్న సంపద పెంపులాంటివి చేయడంలో మన ముఖ్యమంత్రిగారు చాలా దిట్ట.

సువిశాల భారతదేశంలో అత్యంత రాజనీతిజ్ఞుడిగా పేరుగాంచి అంతర్జాతీయ స్థాయిలో తనకున్న క్రెడిబిలిటీ, నిబద్ధత, కార్యశీలత పెట్టుబడులుగా భావించి అంతర్జాతీయ స్థాయిలోని వ్యాపార సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానిస్తూ విదేశీ వాణిజ్యంద్వారా ప్రస్తుతమున్న మన వనరులే పెట్టుబడిగా ఆలోచనలే ఆధారంగా ముందుకు తీసుకెళుతున్న ఈ సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చకపోయినా ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును, అమరావతిని వాణిజ్య కేంద్రంగా, ఆంధ్రుల రాజధానిగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రిగారు అహర్నిశలూ పాటుపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ అనే పాతపేరు మనకే ఉన్నా వాణిజ్య కేంద్రమైన హైదరాబాదు కొత్త రాష్ట్రమైన తెలంగాణకు వెళ్లింది. రాష్ట్ర విభజన తర్వాత ప్రయాణించే బస్సునే తన ఇంటిగా మార్చుకొని కృషిచేసిన విషయాన్ని మనమందరం చూశాం. ప్రస్తుత రాజధాని ప్రాంతంలోని ఒక చిన్న అతిథిగృహంలో తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. గతంలో హైదరాబాదు అభివృద్ధికి చేసిన మార్పులు, తెచ్చిన నిధులు చూశాం. మన రాష్ట్రం అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి చెందాలి. ఆర్థికశాస్త్రంలో గ్రాఫ్ చూస్తే పెట్టుబడిని నిధి అని చెబుతారు. కీన్స్ చెప్పినట్లు ఏ పనీ లేకపోతే గుండెలను తీసి మరలా ఆ గుండెలను నింపండి, ఉపాధి కల్పించండి, సంపద ఉంటేనే వాణిజ్యం జరుగుతుంది, తద్వారానే డబ్బు చేతులు మారుతుంది, అపుడే అభివృద్ధి సాగుతుందని చెప్పారు. అటువంటి

సమయంలో మన రాష్ట్రానికి మొండి చేయి చూపించి రాష్ట్ర రాజధాని శంకుస్థాపన సమయంలో ఒక కుండలో మట్టి, మరొక కుండలో నీళ్లు తీసుకొచ్చి అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించలేదు.

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కావలసిన నిధులు ఇస్తే పూర్తయి ఆంధ్రుల జీవనాడిద్వారా ప్రజలకు అవసరమైన సాగునీరు, తాగునీరు అందించాలి. ముఖ్యంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి నదుల అనుసంధానం ద్వారా రాయలసీమకు నీరివ్వడంతో కాలువలలో నిండుగా నీరు పారింది. తద్వారా సంక్రాంతి పండుగను రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా జరుపుకున్నారు. మా అనంతపురం జిల్లాలోని మడకశిర ప్రాంతానికి ఒక చుక్క నీరు రాదు. చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించారు. ఎక్కడైనా శంకుస్థాపన చేస్తుంటే రాజకీయ నాయకులందరూ ఫోటోలు దిగి మరలా అధికారంలోకి వస్తే చూద్దామనే విధంగా ఉంటారు. కియా పరిశ్రమకు శంకుస్థాపన చేసినపుడే అవసరమైన భూమి, మౌలికవసతులు, నీరు అందించడంతో శాసనసభ సమావేశాలకు ముందే ఆ కంపెనీలో తయారైన కొత్త కారును విడుదల చేసింది. ఆ విధంగా వెనుకబడిన రాయలసీమలో కొన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడులను తెచ్చారు. నిబద్ధతతో పనిచేస్తూ ముందడుగు వేస్తూ ఈ నాలుగున్నర సంవత్సరాలలో నవ్యాంధ్రప్రదేశ్ సాధిస్తున్న విజయాలు, ఘనతను ఇంకా ముందుకు తీసుకెళ్తున్నారు. రాష్ట్రానికి ఉన్న హక్కులు, కేంద్రం ఇచ్చిన హామీలు మరిచి కేవలం రాజకీయ కుట్ర, కక్షతో మాకంటె ఎదుగుతారనో, మమ్మల్ని అధిగమిస్తారనో, మాకంటె ఎదిగితే మరిచిపోతారని తద్వారా తాము మరుగున పడిపోతామని భావిస్తున్న ఈ తరుణంలో గౌరవసభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు చాలా విషయాలు చెప్పారు.

(బెల్)

సెంట్రల్ యూనివర్సిటీ మా నియోజకవర్గంలోకి వస్తుందని మేం చాలా గట్టిగా విశ్వసించాం. కానీ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కూడా నిధులు కేటాయించకపోయినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు తెచ్చి భూమి పూజ కూడా చేశాం. రాష్ట్ర విభజన తరవాత మనం సుమారు 60 సంవత్సరాలపాటు చెల్లించిన పన్నులతో అభివృద్ధి చేసిన ప్రతి చిన్న అంశాన్ని కూడా హైదరాబాదులో వదలి రావడం జరిగింది. తిరిగి స్థిరపడి, నిలదొక్కుకుని అభివృద్ధి పథంలో పోవాలంటే మనకున్న సుదీర్ఘ తీరప్రాంతం, మనకున్న వనరులద్వారానే మనం అభివృద్ధిపథంలోకి వెళ్లాలి. మన నవ్యాంధ్రకు వచ్చిన అవార్డులను చూస్తే అవి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అవసరమైన విద్యుత్, భూమి, నీరు, మౌలికసదుపాయాలు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చేదోడువాదోడుగా ఉండకుండా అధిగమించేవారిని తొక్కితే ఏనుగుపాదంతో అణగదొక్కాలని మా రాయలసీమలో అంటుంటారు. ఆవిధంగా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకొంటున్న కేంద్ర ప్రభుత్వం వ్యక్తిగత ధోరణితో, కక్షతో, కార్పణ్యంతో వ్యవహరిస్తున్నది. ప్రస్తుతం చూస్తే మోదీగారు వేసుకున్న కోటు రంగులలో చెలామణిలోకి

వస్తున్న కొత్త కరెన్సీ నోట్లను ముద్రిస్తున్నారు. ఛాయ్‌వాలా ప్రధానమంత్రి అయ్యారని మేం కూడా చాలా సంతోషపడ్డాం. మోదీగారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సరిగా సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని చాలా సంతోషించాం. నవ్యాంధ్రప్రదేశ్‌కు హక్కుగా రావలసిన వాటిని ఆపుతున్న మోదీగారి ఆలోచనలను తీసివేయాలని కోరుతున్నాను. భాజపా సభ్యులు మొన్నటివరకు మాతోబాటు చాలా చక్కగా కలిసి పనిచేశారు. కానీ ప్రస్తుతం వారికి ఏమి ఆవహించిందో కానీ వారు వెనుక నుంచి ముందుకు చదువుతున్నారు. అది చాలా బాధాకరం. వెనుకబడిన జిల్లాలనుంచి వచ్చిన మాకు బాగా తెలుసు.

స్వాతంత్ర్యం వచ్చి 70సంవత్సరాలైనా రహదారులు లేని మా నియోజకవర్గంలోని పది గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించడం జరిగింది. ఆవిధంగా నిధులు కేటాయించినందుకు పంచాయతీరాజ్ శాఖామాత్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఒక దేశ సంపద గురించి చెప్పాలంటే ఆ దేశంలోని రహదారుల గురించి చెబుతారు. పెరిగి పడిపోయిన గ్రాఫ్‌లా కాకుండా గౌరవ ముఖ్యమంత్రిగారు అభివృద్ధి సంక్షేమాన్ని ఎంతో నైపుణ్యంతో ముందుకు తీసుకెళ్తున్నారు. ముఖ్యమంత్రిగారు 29సార్లు దిల్లీకి వెళ్లి ప్రధాన మంత్రికి విన్నవించారు. అడవిలో పెరిగే చిన్న మొక్క చలికి, గాలికి వణికి, సూర్యుని ఎండతాకిడికి వాడి, వర్షపు మంచు చుక్కలకు తిరిగి మొలకెత్తే దిశగా నవ్యాంధ్రప్రదేశ్ నాలుగున్నర సంవత్సరాలలో ఎన్నో ఒడిదుడుకులకు ఎదుర్కొన్నా, తుపానులు, కరవు వచ్చినా, అతివృష్టి, అనావృష్టితో రైతులు బాధపడుతున్నా ఐదు కోట్ల ఆంధ్రులకు ముఖ్యమంత్రిగారిపై ఉన్న గౌరవం ఉంది. రియల్‌టైం గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అనుసంధానం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఉదయం పిల్లలు లేచి పరీక్షకు తయారయ్యారా, చదువుకున్నారా, భోజనం చేశారా అన్న విధంగా ప్రతి రోజూ ఉదయం ఏడున్నరకు గౌరవ ముఖ్యమంత్రిగారు పలుకరిస్తున్నారు.

2.40 PM

అంటే ఏదో బాగున్నారా అని కాకుండా మీ సమస్యలుంటే నేరుగా చర్చించి పరిష్కరించుకోండి అన్న విధంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంత అభివృద్ధి పథంలో తీసుకుపోతూ ఎం.ఒ.యు. చేసుకున్న తరుణంలో పక్షపాత ధోరణితో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. మనకు నలుగురు పిల్లలుంటే వారిలో బుద్ధిమాంద్యం ఉన్న పిల్లవాడి మీద ఎక్కువ కరుణ ఉంటుంది. అటువంటివన్నీ ఏమీ లేకుండా.... కుటుంబం అనేది ఉంటే కన్నీరు, చిరునవ్వు అనేది తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఇవన్నీ మరచిపోయి ఒకవైపు పక్షపాత ధోరణితో ఈరోజు అభివృద్ధిని అడ్డుకుంటోంది. ఈరోజు పోలవరం నిర్మాణం, అమరావతి నిర్మాణానికి కావలసిన నిధులు ఇవ్వాలి. అధ్యక్షా, నాకు ఒక చిన్న ఆలోచన వచ్చింది. ఎందుకంటే నదుల అనుసంధానం అనేది ఎంతో మంది చెప్పారు. కలగన్నారు. కానీ చేసి చూపించిన హీరో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు.

MR.SPEAKER: Please conclude.

శ్రీమతి బి.యామినీబాలః ప్రపంచంలోనే ఇదొక చారిత్రాత్మక ఘటన. బహుశా అందువలన ఏదైనా గిల్టీ ఫీలింగ్‌తోటి కేంద్ర ప్రభుత్వం ఏమైనా అడ్డుకుంటున్నదేమో? దయచేసి అన్యథా భావించకుండా మా నాయకుడి గారి ఆలోచనల మేరకు పెట్టుబడులకు నిధులిస్తే, మీరు కూడా పక్కన ట్యాగ్ వేసుకోవచ్చు. ఈరోజున సినిమా పేరు పక్కన కొటేషన్స్‌లో ఒక ట్యాగ్ ఉంటుంది. ఏమీ ఇబ్బంది లేదు. ఎన్ని కష్టాలు పెట్టినా ఈ నవ్య నూతన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్న గౌరవ ముఖ్యమంత్రి గారి మనోభావాలు, 5 కోట్ల ఆంధ్రుల మనోభావాలు. ఈరోజు ఒక నిమిషం నిశ్శబ్దం తాండవించింది. అదెక్కడో అనాలనో, కావాలనో చెప్పేది కాదు. అభివృద్ధిని అడ్డుకున్న వారిని స్నేహబంధంతో ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు వేసి ఈరోజు చిలకపలుకులు పలుకుతుంటే నిజంగా మేమే ఆశ్చర్యపోయాం. అన్యథా భావించక మీరు కూడా మాతో సహకరించి మాకు కూడా తగినన్ని నిధులిస్తే ఈరోజు నిర్ణీత సమయంలో అభివృద్ధి అనేది జరుగుతుంది. ఇస్తాం, చేస్తాం, చూస్తాం కాదు, మా గౌరవ ముఖ్యమంత్రి గారు రేపటి కోసం ఆలోచన చేసి ఈరోజే పనిచేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి. కాబట్టి ఏదైనా అంతిమ విజయం క్రియాశీలకంగా చిత్తశుద్ధితో, వజ్ర సంకల్పం తోటి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి వెనుదన్నుగా 5 కోట్ల ఆంధ్రుల ప్రజల అశేష అభిమానం, ఆశీర్వాదం ఉందని నమ్ముతూ, ఆ దేవదేవుడి ఆశీర్వాదాలతో తిరిగి గౌరవ ముఖ్యమంత్రి గారు వెయ్యేనుగుల బలంతోటి సాహోరే బాహుబలి లాగా ఈరోజు నవ్యాంధ్రప్రదేశ్‌ను తన భుజస్కంధాలపైన వేసుకుని ముందడుగు వేస్తామని తెలియచేస్తూ, ఎన్ని అడ్డంకులు వచ్చినా సూర్యుడికి చేయి అడ్డుపెట్టినట్లే. కాబట్టి తప్పకుండా ఉదయించే సన్‌రైజ్ స్టేట్‌గా ముందుకు వెళతామని, మా నాయకులు చంద్రబాబు నాయుడు గారి వంటి పెద్దల ఆశీర్వాదంతో ముందుకు వెళతామని తెలియచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఈరోజు బ్లాక్‌డేగా ఇక్కడ ఉన్న సభ్యులంటేనే ఏదో 175 మంది కాదు. 5 కోట్ల ఆంధ్రుల ప్రజా ప్రతినిధులు వారి భావాలు వెలిబుచ్చాకే, ఎప్పుడు వేసుకోని వారు కూడా ఈరోజు నల్లదుస్తులు ధరించి సభలోకి రావడం జరిగింది. ఈ దినం యొక్క ప్రత్యేకత ఈరోజు మాకు వివక్ష చూపుతున్న మీ సంస్కారానికి మరొకసారి దండం పెడుతూ తప్పకుండా ఈ ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన నిధుల కేటాయింపులో తారతమ్యాలు ఉండకూడదని, ఇంకా వీలైతే ఇంకా అవకాశం ఉంది. కాబట్టి ఈ నూతన బడ్జెట్‌లోనైనా నిధులు ఇస్తారని ఆశిస్తూ మరొక్కసారి మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Raghunadha Reddy garu, six minutes please.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, ఈరోజు విభజన చట్టంలోని అంశములు – గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయం గురించి కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న వివక్షత గురించి చాలా చక్కగా, సూటిగా, స్పష్టంగా, జనరంజకంగా ఆంధ్ర ప్రజల హృదయాల్లో దూసుకుపోయే రీతిలో చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. ఒక విధంగా చెప్పాలంటే రాష్ట్ర విభజన అనేది 8 కోట్ల మంది ప్రజలకు సంబంధించిన అతి ప్రధానమైన, సున్నితమైన,

కీలకమైన సమస్య. ఒక్క మాటలో చెప్పాలంటే తెలుగు ప్రజలందరికీ ఒక జీవన్మరణ సమస్య. అటువంటి సమస్యను అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని అందరికీ ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది. కానీ ఏకపక్షంగా ప్రజల యొక్క ప్రయోజనాలను విస్మరించి రాజకీయ ప్రయోజనాల కోసం ఈ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించి ఈ ఆంధ్రదేశంలోని ప్రజలందరికీ తీవ్రమైన అన్యాయం, ద్రోహం చేసింది. దీనికి కారణం ఆనాడు కాంగ్రెస్ పార్టీ అయితే, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న బి.జె.పి. పార్టీ కూడా. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ లేకపోయినప్పటికీ దానిని సమర్థించి, ఆంధ్రప్రదేశ్‌కు బిజెపి పార్టీ తీరని ద్రోహం చేసింది. అంటే కాంగ్రెస్ పార్టీ మొదటి ముద్దాయి అయితే బిజెపి పార్టీ కూడా ఈ ఆంధ్రప్రజలకు అన్యాయం చేయడంలో రెండవ ముద్దాయి అని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఆరోజున బిజెపి పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో మూడు పేజీల హామీ ఇచ్చింది. ఎందుకంటే ఇది అవసరము. వాళ్లు ఇచ్చినదే. కేంద్ర సహాయంలో భాగంగా 5 సంవత్సరాల పాటు విభజనానంతరం ఆంధ్రపదేశ్‌కు ప్రత్యేక హోదా – బిజెపి ప్రభుత్వం ఈ హోదాను మరో 5 సంవత్సరాలు పొడిగిస్తుంది. రెండవది పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు పన్ను ప్రోత్సాహకాలను కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు వర్తించే విధంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, ఒడిశాలోని కోరాపుట్, బోలంగీర్, కలహండి, ఉత్తర్‌ప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌కు ప్రత్యేక ప్యాకేజీ తరహాలో ఈ ప్యాకేజీ ఉంటుంది. విభజనానంతరం ఈ సమస్య వలన కలిగే ఆర్థిక లోటును కేంద్రమే పూర్తిగా భరిస్తుంది. ఈ హామీలన్నింటినీ రాబోయే బిజెపి ప్రభుత్వం ఆచరణలో పెడుతుంది. అధ్యక్షా, ఎన్నికల మేనిఫెస్టో, 2014 లో పేజి నెం.3లో మన విష్ణుకుమార్ రాజు గారు గానీ, మాణిక్యాలరావు గారు గానీ ఇక్కడే ఉన్నారు. వాళ్లు చెప్పిందే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. ఈ సభ ద్వారా ఈ బిజెపి పార్టీని అడుగుతున్నాను. ఈ నాలుగింటిలో ఏదైనా ఒక్కటైనా అమలు చేశారా? ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి నైతిక విలువ ఉందా? కేంద్ర ప్రభుత్వానికి సాక్షాత్తూ ప్రధానమంత్రి స్థాయిలో ఉండే వ్యక్తి అత్యున్నతమైన చట్టసభలో చేసిన హామీల అమలు చేయకుండా పోయారంటే ఈ ప్రభుత్వానికి ఏమి క్రెడిబులిటీ ఉంటుందో, ఏమి విశ్వసనీయత ఉంటుందో, ఏమి గౌరవం ఉంటుందో ఒకసారి ఆలోచన చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. అన్నింటి జోలికి నేను పోవడం లేదు. ఒకటి, రెండు ఇస్యూస్ మాత్రమే నేను చెబుతాను.

ఈ ప్రత్యేక హోదాను అడిగినప్పుడు, మిత్ర ధర్మంతో దాదాపుగా నాలుగు సంవత్సరాలపై చిలుకు గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, మూడు సార్లు కాదు, కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రి గారిని తన స్థాయిని మరిచి 29 సార్లు అడగటం జరిగింది. అంతేకాదు, ఈ శాసనసభలో తమరి ఆధ్వర్యంలో తేది.01.09.2015 న, 16.03.2016 న, 13.03.2018న శాసనసభలో కూడా ఏకగ్రీవ తీర్మానం చేశాం. అంటే ఏదైతే విభజన చట్టంలో ఉందో, ప్రత్యేక హోదాతో

బాటు 19 అంశాలను తు.చ.తప్పకుండా అమలు చేయమని చెప్పి శాసనసభ మొత్తం ఏకగ్రీవ తీర్మానం చేసి వాళ్లు అడగటం జరిగింది. అంతేకాకుండా చాలాసార్లు సముద్రమంత ఉదారంగా, ఆకాశమంత ఔన్నత్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఓపిక పట్టారు. ఎప్పుడైనా ప్రత్యేక హోదా ఇవ్వకపోతారా అని వీళ్లు ప్రత్యేక హోదా 14వ ఆర్థిక సంఘం చెప్పింది, ఏ రాష్ట్రానికి ఇక మీద పొడిగించమని చెప్పి మాట తప్పి ఈశాన్య రాష్ట్రాలన్నింటికీ కూడా ప్రత్యేక హోదా ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా 7 రకాల ఇండస్ట్రియల్ రాయితీలు కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు ఇవ్వలేకపోతున్నారో ఒక్క మాట కూడా చెప్పలేకపోతున్నారు. ఏమన్నా అడిగితే ఒడిశా వాళ్లు అడుగుతున్నారు, లేకపోతే బిహార్ అడుగుతున్నారు అంటున్నారు. కానీ వాళ్ల రాష్ట్రాలన్నింటికీ కూడా పార్లమెంటులో ప్రత్యేక హోదా చట్టం చేయలేదు, హామీ ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం కల్లబొల్లి కబుర్లు చెబుతున్నది. ఈ ఆంధ్ర ప్రజలకు మోసం, దగా, అన్యాయం చేస్తున్నారని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

2.50 PM

అంతేకాకుండా రెండో విషయం, అమరావతి రాజధానిని కట్టిస్తాము, ఢిల్లీ స్థాయి రాజధానిని కట్టిస్తామని చెప్పిన ప్రధానమంత్రి మోది గారు, ఆరోజున వెంకన్న సాక్షిగా ఆయన ప్రామిస్ చేశారు. ఆయన ఆ ప్రామిస్‌ని కూడా తుంగలో తొక్కారు. అమరావతి నిర్మాణానికి వీళ్లిచ్చింది కేవలం రూ.1500 కోట్లు. ఎంత అధ్వాన్నమంటే, మహారాష్ట్రలో ఒక విగ్రహానికి రూ.4000 కోట్లు ఇచ్చారు. గుజరాత్‌లో ఒక విగ్రహానికి రూ.3000 కోట్లు ఇచ్చారు. అంతెందుకు ద్వారకాలో ఒక కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి రూ.27 వేల కోట్లు ఇచ్చారు. కానీ అమరావతి రాజధాని నిర్మాణానికి డబ్బులిచ్చేదానికి మాత్రం ఆయనకు చేతులు రావడం లేదు. ఆయనకు ఆ మనస్సు కలగడం లేదు.

అంతేకాదు రాయలసీమ మరియు ఉత్తరాంధ్రా జిల్లాల్లో వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. రూ.24,350 కోట్లకు ప్రతిపాదనలను చేశారు. రూ.350 కోట్లు వంతున రూ.1050 కోట్లు మాత్రమే ఇచ్చారు. చాలా అన్యాయం, అధర్మం, అక్రమం ఏమంటే రూ.350 కోట్లను రిలీజ్ చేసి, మన అకౌంటులో వేసిన తర్వాత మళ్లా వెనక్కు తీసుకున్నారంటే ఇంతకంటే అన్యాయం ఎక్కడ ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఇంకా చాలా ఉన్నాయి. జాతీయ విద్యా సంస్థలు గానీ, రైల్వే జోన్లు గానీ, మెట్రోరైలు – ఇది ఎంత అన్యాయమంటే ఒక్కసారి గమనించాలి. భోపాల్ మెట్రో రైల్వేకి రూ.6940 కోట్లు ఇచ్చారు. ఇండోర్ మెట్రో రైల్వేకి రూ.7500 కోట్లు ఇచ్చారు. ముంబాయి సబ్-అర్బన్ రైల్వేకి రూ.51 వేల కోట్లు, గుజరాత్ బుల్లెట్ ట్రైన్‌కు లక్షా 10 వేల కోట్లు, బెంగుళూరు మెట్రో రైలుకు రూ.17 వేల కోట్లు, వేలవేల కోట్లను అన్ని చోట్ల ఇస్తున్నారు. కానీ మన ఆంధ్రా ప్రజలు ఏమి అన్యాయం చేశారో నాకైతే అర్థం కావడం లేదు. విశాఖ రైల్వేకి గానీ, విజయవాడ మెట్రో రైల్వేకి

గానీ ఏ మాత్రం నిధులు ఇవ్వలేదు. అంతేకాదు, కడప స్టీల్ ప్లాంట్‌కి అన్నీ కనీస మౌలిక సదుపాయాలు ఉన్నప్పటికీ దాని అతీలేదు గతీలేదు పట్టించుకున్న పాపాన పోలేదు. షెడ్యూలు -9 మరియు 10 సంస్థల్లో రూ.1 కోటి 97 లక్షల 180 కోట్ల విలువ కలిగిన ఆస్తులను విభజించే ప్రయత్నం ఏ మాత్రం చేయలేదు. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల యొక్క కోరిక ఒక్కటే, ఆశయం ఒక్కటే, లక్ష్యం ఒక్కటే, ఈ రాష్ట్రానికి ప్రత్యేకమైన హోదా కావాలి. ప్రత్యేకమైన హోదాతోబాటు విభజన చట్టంలో పొందుపరచిన అంశాలన్నింటినీ తు.చ తప్పకుండా అమలు చేయాలనే ఆలోచనతో ఈరోజు ముఖ్యమంత్రిగారితో సహా రాష్ట్రంలో ఉన్న అయిదు కోట్ల మంది ప్రజలు ఒకే తాటి మీదకి, ఒక బాట మీదకి వచ్చారు. ఇప్పటికైన మోది గారికి కొంచెం దయ కలగాలి. ఆయనలో మార్పు రావాలి. ఎందుకంటే, ఆయన ముందు నుంచి ఒక హిట్లర్ మాదిరిగా, నియంత మాదిరిగా, నియంతృత్వ పోకళ్లు పోతున్నారు. ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి. ఆంధ్రా ప్రజలకు అన్యాయం చేసిన ఏ ఒక్కరు కూడా ఇంతవరకు బ్రతికి బట్టకట్టలేదు. చరిత్రను ఒక్క సారి చూస్తే, అశోక చక్రవర్తి – ఉత్తర భారతదేశంలో ఉండే రాజులందర్నీ ఓడించిన తర్వాత విజయ గర్వంతో తెలుగు ప్రజల మీదికి అంటే కళింగ దేశములో అడుగుపెట్టాడు. ఈ కళింగ దేశంలోని తెలుగు ప్రజలు పౌరుషంగా వ్యవహరించిన కారణంగా, ఆయనకు అక్కడి నుంచి అపజయం ప్రారంభమైయ్యింది. ఆయన ప్రాబల్యాన్ని కోల్పోయాడు.

ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని, ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని యావత్ భారతదేశానికే చాటి చెప్పిన మహోన్నతమైన మానవతావాది, మహా నాయకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, ఆ రోజున ఎంతో శక్తివంతురాలుగా గొప్ప ప్రధానిగా భావించిన ఇందిరాగాంధీ, పదవీచ్యుతుని చేసినప్పుడు కూడా ఈ తెలుగు ప్రజల్లో పౌరుషం వచ్చింది, ప్రతిష్ట వచ్చింది. దానిని ఉద్యమంగా తీసుకొచ్చారు. అప్పుడు ఇందిరా గాంధీ కూడా తలవంచక తప్పలేదు. అది తెలుగు ప్రజల యొక్క పౌరుషము, ప్రతిష్ట, వాళ్ల ధైర్యము, స్థైర్యమని తెలియజేస్తున్నాను.

అంతెందుకు, 2014వ సంవత్సరంలో ఈ రాష్ట్రాన్ని విడగొట్టిన కాంగ్రెస్ పార్టీ కూడా ఈ తెలుగు ప్రజల యొక్క దెబ్బను రుచి చూసింది. పెద్ద పెద్ద నాయకులే డిపాజిట్లను కోల్పోయారు. కాబట్టి ఈరోజు కూడా మోదిగారికి ఈ సభ ద్వారా చెబుతున్నాను. తెలుగు ప్రజల యొక్క శక్తి, పౌరుషం మీకు తెలియనిది కాదు. ఎంతో మంది రాజులు కాలగర్భంలో కలిసి పోయారు. ఇదే విధంగా మొరటుగా ఉంటే, ఈ ప్రత్యేక హోదా గురించి ఆలోచించకపోతే, మీకు కూడా అదేగతి పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తూ, అదే సమయంలో ఈ ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు, ఎన్నో పాదయాత్రలు చేశారు. ఎక్కడెక్కడో బహిరంగ సభల్లో మాట్లాడారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ దగ్గర

కూడా మాట్లాడారు. కానీ ఏ ఒక్కరోజైనా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను గురించి ఆలోచన చేశారా? ఈ ప్రత్యేకమైన హోదా గురించి అడిగారా? ప్రత్యేకమైన హోదా వలన వచ్చే లాభాలు మీకేమైనా తెలుసా? అదేవిధంగా ప్రభుత్వం ఏదైతే నిధులిచ్చిందో దాని గురించి ఏ రోజైనా ఆలోచన చేశావా? ఆయన గుండె మీద చెయ్యేసుకొని చెప్పాలి. ఆయనది ఒకటే ఆలోచన – తను సంపాదించిన లక్ష కోట్ల ఆస్తిని కాపాడుకోవాలి, 11 కేసుల్లో ప్రథమ ముద్దాయిగా ఉన్న ఆ కేసులను కొట్టేయించుకోవాలి, తాను ముఖ్యమంత్రి కావాలి అనే ఆలోచనతో ఉన్నారు తప్ప, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు బ్రతికారా? చచ్చారా? వీళ్ల పరిస్థితి ఏమిటి? వీళ్ల కష్టాలు ఏమిటి నష్టాలేమిటి? బాధలు, సమస్యల గురించి ఏ రోజైనా ఆలోచన చేసిన పాపాన పోలేదు. మోది ఒక వైపున, కేసీఆర్ ఒక ప్రక్కన, జగన్ ఒక ప్రక్కన – ఈ విధంగా అందరూ కలిసి ఈ రాష్ట్రానికి ద్రోహం చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలి. కష్టం వస్తే కన్న కొడుకులాగా – ఆపదవస్తే అన్నలాగా– ఆదుకోడు ఏ నాయకుడు చంద్రబాబు లాగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, అదే వృత్తిగా, అదే ఊపిరిగా, అదే జీవితంగా, అదే సర్వంగా భావించి ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం 24 గంటలు కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలి. మనందరి కోరిక తప్పకుండా నెరవేరాలి. ఈ రాష్ట్ర ప్రజలు సౌఖ్యంగా ఉండాలి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడ్ని కోరుకుంటూ, బీజేపీలో మార్పు రావాలి, మోదిలో మార్పు రావాలి, ఈ ప్రజలకు ఈ కష్టాలు తొలిగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలను తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు(తాడేపల్లిగూడెం)ః ధన్యవాదాలు అధ్యక్షా. విభజనలో బీజేపీ పాత్ర గురించి కూడా పెద్దలు మాట్లాడటం జరిగింది. అక్కడ నుంచి కూడా మాట్లాడాల్సిన అవసరం ఉంది. భారతీయ జనతా పార్టీ మొదటి నుంచి కూడా, రాష్ట్ర విభజన ద్వారా మాత్రమే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందనే విశ్వాసంతో ఉన్న పార్టీ. దీనికి అనుకూలంగానే మేము ఆ రోజు మాట్లాడాము. ఆ దిశగానే ఈరోజు అభివృద్ధి మన కళ్లముందు కనబడుతున్న విషయం, ఆంధ్రప్రదేశ్ విభజన ద్వారా మాత్రమే సాధ్యమైయ్యిందనే విషయాన్ని మనమందరం అంగీకరించాల్సిన అవసరం ఉంది. అలాగే Statue of Unity గా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని గుజరాత్‌లో నిర్మాణం చేస్తే పెద్దలు ఎన్నో ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్‌ని, వేలాది మంది విద్యార్థులను ప్రపంచమంతా పంపించిన పెద్దలు పల్లె రఘునాథరెడ్డి గారు ఈ విషయంలో రూ.3వేల కోట్లను కేంద్రం ఇచ్చిందని చెప్పారు. దానిని సవరించుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్రం కేవలం రూ. 299 కోట్లను మాత్రమే ఇచ్చింది. మిగిలిన

మొత్తాన్ని పబ్లిక్ కంట్రిబ్యూషన్ ద్వారా కొంత అలాగే ఆ రాష్ట్ర ప్రభుత్వం మరి కొంత కలిపి మొత్తం రూ.3 వేల కోట్లతో ఆ విగ్రహాన్ని నిర్మించడం జరిగింది. అందులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కేవలం రూ.299 కోట్లు మాత్రమే అనే విషయాన్ని చాలా స్పష్టంగా ఒక్కసారి వెరిఫై చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో 'సిఎస్ఆర్ ఫండ్స్‌ని డైవర్ట్ చేశారు' అనే మాటలు అధికార పార్టీ సభ్యుల వైపు నుంచి వినిపించింది)

అది కేంద్రం ఇచ్చినట్లా? దేశంలో ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా పొలంలో వాడే ఉక్కును పంపించాడు. అలాగే ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ గురించి కూడా మాట్లాడారు. లేని అబద్ధాల్ని మాట్లాడే పరిస్థితి ఖచ్చితంగా మంచిది కాదు. ఏదైతే ఇందాక నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తాడేపల్లి గూడెంలో కన్‌స్ట్రషన్ జరుగుతోంది. దీనికి రెండున్నర సంవత్సరాల పాటు కాంపౌడ్ వాల్ లేటు చేసిన కారణంగా ఆలస్యమైనా రూ.350 కోట్లతో, మొదటి ఫేజ్ రూ.190 కోట్లతో పూర్తయిపోయింది. గత నెలలో ఓపెనింగ్స్ కూడా జరిగాయి. రూ.160 కోట్లతో సెకెండ్ ఫేజ్ పనులు ప్రారంభమై ఒక నెల రోజులు అయ్యింది, ఆ పనులు కూడా మే నాటికి పూర్తయి, రేపు ఆగస్టు నాటికి మొత్తం అదే క్యాంపస్‌లో యూనివర్సిటీ నడవబోతోందన్న విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఇంత కాలయాపన జరగడానికి ప్రధానమైన కారణం, ఏదైతే కాంపౌండ్ వాల్‌కి భూమి పొజిషన్ ఇచ్చి, ఆ కాంపౌండ్ వాల్ కన్‌స్ట్రక్షన్ ఏదైతే ఉందో, తత్కాలిక సెక్రటేరియట్‌ను తొమ్మిది నెలల్లో నిర్మించిన ఇదే రాష్ట్ర ప్రభుత్వం, రెండున్నర సంవత్సరాల్లో కాంపౌండ్ వాల్ కట్టలేకపోయిందనే వాస్తవాన్ని కూడా గమనించాల్సిన అవసరం ఉంది.

3.00 PM

రాఫ్ టెక్నాలజీ. తాడేపల్లిగూడెం నందు కన్‌స్ట్రక్షన్ అవుతోంది. దీనికి రెండున్నర సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వం కాంపౌండ్‌వాల్ నిర్మాణం ఆలస్యం చేసిన కారణంగా కొంత ఆలస్యమైన గానీ, రూ. 350 కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతోంది. అందులో మొదటి ఫేజ్ క్రింద రూ.190 కోట్లతో నిర్మాణం పూర్తి అయిపోయింది. గత నెలలో ఓపెనింగ్స్ కూడా జరిగినాయి. ఏదైతే రూ.160 కోట్లతో సెకండ్ ఫేజ్ క్రింద ఒక నెల రోజుల క్రితమే పనులు ప్రారంభమయ్యాయి. ఆ పనులు కూడా మే 2019 నాటికి పూర్తి చేసుకుని రాబోయే ఆగస్టు మాసం నాటికి మొత్తం అదే క్యాంపస్‌లో యూనివర్సిటీ ఏర్పాటు కాబోతుందన్న విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే అక్కడ పనుల విషయంలో ఇంత కాలయాపన జరగడానికి కూడా గల ప్రధాన కారణం ఏదైతే land possession ఇచ్చిన తరువాత జరిగిన కాంపౌండ్‌వాల్ కన్‌స్ట్రక్షన్ పనులు ఏవైతే ఉన్నాయో దాని విషయంలో, తాత్కాలిక సెక్రటేరియట్ నిర్మాణం ఏదైతే ఉందో, దాన్ని తొమ్మిది నెలల్లో కట్టిన ఇదే రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో కూడా కాంపౌండ్‌వాల్ కట్టలేకపోయిందనే విషయాన్ని, వాస్తవాన్ని కూడా

గమనించవల్సిన అవసరముందనే విషయాన్ని కూడా నేను మీద్వారా మనవి చేస్తున్నాను. అలాగే, అది కట్టి రీఇంబర్స్‌మెంట్ తీసుకోవల్సిన అవసరం ఉంది. అలాగే, ఏదైతే ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఉందో దాని గురించి మాట్లాడేటప్పుడు మిత్రులు, పెద్దలు .... తమ్ముడు శ్రీ నారా లోకేశ్ గారు ఇదే అసెంబ్లీలో మాట్లాడటం జరిగింది. ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు గారు written గా ఒక కంప్లైంట్ ఇచ్చినా, నాకు కంప్లైట్ ఇదిగో కాపి ...... కానీ, రాష్ట్ర అభివృద్ధికి మేం ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డంకాము అని రూరల్ డెవలప్‌మెంట్ మంత్రి మాట్లాడారు నాతో స్వయంగా అని ఇదే అసెంబ్లీలో వారు చెప్పడం జరిగింది.ఒకపక్క కేంద్రంలోని కేంద్ర మంత్రులు శ్రీ గడ్కరీ గారు గానీ, ఏ మంత్రి అయినా గానీ, ఇవాళ అర్బన్ డెవలప్‌మెంట్ విషయంలో దేశం మొత్తం మీద 45 లక్షల ఇండ్లు శాంక్షన్ ఉంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒకదానికే పది లక్షల ఇండ్లు అంటే 1/4 వ వంతుఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కేటాయించిన పరిస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీద పక్షపాతంతోటి కాదా, నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం చేసిన మేలు కాదా, అని నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అలాగే, ఇవాళ ఏదైతే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పనితీరులో కూడా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఉంది. ఇది ఇస్తే అందరు ఎమ్మెల్యేలకు ఇవ్వాలి. కానీ, ఏదైతే ఎమ్మెల్యేలు లేని చోట తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలవని చోట ఎవరైతే ఇంచార్జ్‌లకు ఇచ్చిన ఒక రకమైన పక్షపాత వైఖరి ఇక్కడుంది కనుక మీకందరూ అలా కనబడుతున్నారనే ఒక ఆలోచన చేయవల్సిన అవసరం కూడా ఉందనే విషయాన్ని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కాకుండా ఇంచార్జ్‌స్‌కు, defeat అయిన క్యాండిడేట్‌ల పేరున స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (S.D.F.) నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని నేను మీ ద్వారా, ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి ఏ రకమైన పక్షపాత ధోరణిలో ఇక్కడ నిర్వాహణ కనబడుతుందో నేను చాలా స్పష్టంగా మీ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. అలాగే 11 విద్యా సంస్థల గురించి మాట్లాడారు. ఈ దేశ చరిత్రలో ఎక్కడ కూడా బిల్డింగ్‌లు కంప్లీట్ కాకుండా యూనివర్శిటీలు ఎక్కడ కూడా ప్రారంభం కాలేదు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే అది కూడా ఈ రాష్ట్రం నుంచి వెళ్లిన శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారి చొరవ కారణంగా మాత్రమే ఇక్కడ ప్రారంభమయ్యాయనే విషయాన్ని మనమందరం కూడా జరిగిన విషయాన్ని కచ్చితంగా ఒప్పుకోవల్సిన అవసరం ఉంది. ఆరోజు విభజన సమయంలో కూడా తెలుగుదేశం పార్టీ రెండు కళ్ల సిద్ధాంతంతో ఎక్కడ మాట్లాడితే ఏ రాష్ట్రంలో పార్టీకి నష్టం వస్తుందనే భావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో ఏమి కావాలో కూడా అడగలేని పరిస్థితుల్లో ఆరోజున కూడా శ్రీ ఎం.వెంకయ్య నాయుడు గారు ఆరోజున స్పెషల్ క్యాటగిరీ స్టేటస్ కావచ్చు, ఈ రాష్ట్రానికి కావల్సిన హక్కుల కోసం పార్లమెంట్‌లో మాట్లాడిన ఏకైక నాయకుడు వారే. కానీ, ఆయన గురించి కూడా ఈ సభలో ఒక్క మాటైనా మాట్లాడలేని పరిస్థితి ఉందనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అలాగే North Eastern States గురించి కూడా మాట్లాడటం జరిగింది. కచ్చితంగా ఇవాళ్టికి కూడా స్పెషల్ క్యాటగిరి స్టేటస్ ఆయా రాష్ట్రాలకు రాలేదు. ఏదైతే మనకు ఇచ్చిన ప్యాకేజీ ఉందో ఇట్లాంటి ప్యాకేజీనే ఆయా రాష్ట్రాలకు కూడా ఇచ్చిందనేది చాలా స్పష్టంగా ఇందాక ముఖ్యమంత్రి గారి

భాషలోనే,చాలా స్పష్టంగా ముఖ్యమంత్రి గారే మాట్లాడటం జరిగింది. అదే ప్యాకేజీని అంగీకరించారు. ఏదెనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ద్రోహం జరిగిందంటే, ఆ ప్యాకేజీని అంగీకరించిన ఈ ప్రభుత్వం, ఆ డబ్బులను తెచ్చి అభివృద్ధికి పూనుకోకపోవడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చేసిన ద్రోహం, ఆ ద్రోహానికి మేమందరం నల్ల బ్యాడ్జీలు పెట్టుకోవాలి గానీ, మీరు నల్ల చొక్కలు తొడుక్కుని ద్రోహం చేస్తున్నారనే విషయాన్ని ఏదైతే నలుపు ద్రోహానికి చిహ్నమో ఇవాళ దాన్ని సవరించుకుని మీరు ద్రోహం చేస్తున్నారనే విషయాన్ని నేను మీద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ పెందుర్తి వెంకటేశ్, శ్రీ అత్తర్ చాంద్ బాషా, శ్రీ కె.ఎస్.జవహర్, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి మరియు శ్రీ కూన రవి కుమార్ తదితరులు "కేంద్రమే రాష్ట్రానికి ద్రోహం, అన్యాయం చేసింది" అని అనసాగారు)

ఇందాక ఏదైతే మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి గుడి కారణంగా రాజకీయం అన్నారు. కచ్చితంగా ఇది ఆంధ్రప్రదేశ్ లోనే కాదు దేశంలో ఆ దేవాలయం మీద సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ గానీ, అక్కడ జరిగిన పరిస్థితులు గానీ, భక్తుల మనోభావాలకు భంగం కల్గించిన దానికి భక్తులు ప్రతి స్పందన ఇస్తే, దానికి కూడా భారతీయ జనతా పార్టీకి అంటగట్టాలని చూస్తే, ఒకవేళ మేం దాన్ని స్వీకరించుటకు కూడా సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని కూడా నేను మనవి చేస్తున్నాను.

(ఆ సందర్భంలో గౌరవ మంత్రి శ్రీ కె.ఎస్.జవహర్ "మీరే చేశారు" అని అనసాగారు)

ఏదైతే ఇవాళ "కోడి కత్తి" విషయంలో ఎన్.ఐ.ఏ. (National Investigation Agency) దర్యాప్తు గురించి మాట్లాడుతున్నారు. ఏదైనా ఒక దర్యాప్తు గురించి ముందు తెగ భయపడిపోయి, ఏదో జరగబోతుందని కంగారు పడిపోతే, ఏదుంటే అదే వాస్తవాలు వస్తాయి ఏదేని దర్యాప్తు సంస్థ వచ్చినా ఇన్కం ట్యాక్స్ రైడ్ సర్వసాధారణమైన విషయం. ఇదే రాష్ట్రంలో ఎ.సి.బి.తో దాడులు చేయిస్తున్నారు. తెల్లవారితే బోలెడు మందిపైన, ప్రతి రోజు కూడా లక్షల, వేల కోట్ల రూపాయల మీద ఎ.సి.బి. రైడింగ్స్ కనబడుతున్నాయి. ఇదే రాష్ట్రంలో ఎంప్లాయిస్ మీద మీరు ప్రతీకార చర్య కావచ్చు, మీ ప్రభుత్వం తీసుకునే ప్రతీకార చర్యగానే చూడాలి. ఇన్కం ట్యాక్స్ రైడ్స్ కూడా అందులో భాగంగానే జరుగుతూ ఉంటే, దానికి భుజాలు తడుముకోవల్సిన అవసరమైతే చాలా ఆశ్చర్యంగా ఉంది.

(ఆ సందర్భంలో గౌరవ మంత్రి శ్రీ కె.ఎస్.జవహర్ "మీరే చేశారు" అని అనసాగారు)

ఇవాళ ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కచ్చితంగా దేశం మొత్తంలో అత్యధిక స్థాయిలో సుమారుగా 15% పైచిలుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇవ్వడమే కాకుండా రూ.16 వేల కోట్ల పైచిలుకు ఈ నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్రానికి ఇచ్చిన పరిస్థితి ఉంటే, మనం చంద్రన్న పల్లెబాట క్రింద గ్రామాల్లో రోడ్లు వేసుకోగలిగాం. తద్వారా ఇవాళ రాష్ట్రాభివృద్ధికి ఎం.జి.ఎన్.ఆర్.ఇ.ఎస్. మాత్రమే ప్రధాన మూలమనే

విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఇవన్నీ కూడా మీరు మాట్లాడిన భాషలోనే నేను చెబుతున్నాను. ఏదైతే అభివృద్ధి కోసం..........

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ పెందుర్తి వెంకటేశ్, శ్రీ అత్తర్ చాంద్ బాషా, శ్రీ కె.ఎస్.జవహర్, శ్రీ పల్లె రఘునాథ రెడ్డి మరియు శ్రీ కూన రవి కుమార్ తదితరులు బి.జె.పి. సభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాల రావు గారి ప్రసంగానికి అంతరాయం కల్గించసాగారు)

స్పీకర్ సార్, ఏదైతే మీద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఒకవేళ బి.జె.పి. ఎమ్మెల్సీ అభ్యంతరం చెప్పినా, బి.జె.పి. నాయకులు అభ్యంతరం చెప్పినా ఎక్కడైతే పనులు జరుగుతున్నాయో, అక్కడకు నిధులివ్వడానికి కేంద్ర ప్రభుత్వం ఎంత నిష్పక్షపాతంగా పనిచేస్తుందో లోకేశ్ బాబు గారు ఈ అసెంబ్లీలో చెప్పిన భాష ద్వారానే మనం అర్థం చేసుకోవచ్చనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అలాగే,

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ అత్తర్ చాంద్ బాషా గారు "MGNREGS అనేది మీ బిక్ష కాదు" అని అనసాగారు).

ఏది ఎవరి బిక్ష కాదు. కానీ, నాకేదైనా జరగకపోతే కొంప కూలిపోయిందని, ఏదైనా జరిగింది పొరపాటని కూడా చెప్పకూడదనే వ్యవస్థ మంచిది కాదనే విషయాన్ని కూడా నేను మనవి చేస్తూ, అలాగే మహారాష్ట్ర రాష్ట్రంలో ఏదైతే ఛత్రపతి శివాజి విగ్రహం ఏర్పాటు. అసలు అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా, ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు కాలేదు. ఆ ప్రాజెక్టు కూడా ఇంకా ఫైనలైజ్ కాలేదు. ఇంకా ఆ ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్నదనే విషయాన్ని కూడా నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. కానీ, దానికి రూ. 4 వేల కోట్లు ఇచ్చినట్టుగా కూడా పెద్దలు చెబుతూ ఉంటే, అది ఆశ్చర్యం కల్గిస్తోంది. అలాగే, ఏదైతే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో గానీ, North Eastern States విషయంలో గానీ, ఏదైనా అకౌంట్స్‌కు సంబంధించి గానీ, డి.పి.ఆర్.లకు సంబంధించి గానీ ఈ అధికారులకు, ఆ అధికారులకు మధ్యన జరిగే ఏదైనా ఈ డిస్కషన్స్‌లో కూడా శ్రీ నరేంద్ర మోది గారు డైరెక్టుగా అక్కడ కూర్చునట్టుగా, ఆయనేదో వచ్చి ఇక్కడ ఆపుతున్నట్టుగా మాట్లాడటమనేది సరైన విధానం కాదు. గడ్కరీ గారు గత నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలో ఆయన బహిరంగంగా ఛాలెంజ్ వేసి కూడా చెప్పడం జరిగింది. రూ. 10 లక్షల కోట్ల వ్యయంతో కూడిన పనులు నాకు సంబంధించిన అన్ని శాఖల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెచ్చిస్తోన్న పరిస్థితి ఉంది, ఇది కాదంటే నాతోటి మాట్లాడండని అని చెప్పి చాలా స్పష్టంగా వారు చెప్పడం జరిగింది. కానీ, జరిగిన దాన్ని, అభివృద్ధిని చెప్పడం మాని, అన్నింటినీ చెప్పడం మాని, ఏదైతే స్పెషల్ క్యాటగిరీ స్టేటస్‌కు ఇబ్బంది ఉన్న పరిస్థితుల్లో దానికి సమానమైన ఆర్థిక ప్యాకేజీని రాష్ట్రానికి ఇవ్వడం దాన్ని ఇదే అసెంబ్లీ సాగించిన పరిస్థితి కూడా ఉంది. ఏదైతే ఇప్పటికైనా ఏ రకంగా డబ్బు తేవాలి, ఏ రకంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి అని

భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. రాష్ట్రాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ ఏ రకంగానూ ఆటంకాదనేదే కేంద్రంలోని మా మంత్రులందరి యొక్క బిహేవియర్, వాళ్లిచ్చిన నిధులు ఏ మేరకనే విషయాలు చాలా స్పష్టంగా తెలుస్తున్నాయి. నిన్న కాక మొన్న రూ. 900 కోట్లు ఏదైతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి క్రింద నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంజూరైనట్టుగా చూడటం జరిగింది. ఇలా గమనించినప్పుడు చాలా నిష్పక్షపాతంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇస్తుంటే, ఏదైనా పక్షపాత వైఖరి అనేది ఉందంటే, మన రాష్ట్రంలో ఈ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అసెంబ్లీలోని ఎమ్మెల్యేలకు ఇవ్వకుండా defeated ఎమ్మెల్యేల పేరున ప్రభుత్వం జి.వొ.లు జారీ చేసిన పరిస్థితి ఉందో, ఇది చాలా స్పష్టంగా పక్షపాత వైఖరిని చూపిస్తోంది. మీకున్న పక్షపాత వైఖరే వాళ్లకు కూడా ఉంటుందనే ఒక అపోహ,అవగాహన లోపం కారణంగానే ఈ రకమైన ఆలోచన ఉందనే విషయాన్ని నేను మీ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి, సోదర సభ్యులకు కూడా తెలియజేస్తున్నాను. తప్పనిసరిగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంది. దానికి అనుకూలంగా అన్ని రకాల చర్యలు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటోంది. అలాగే మీరు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పుట్టారా, మీకు రోషం లేదా అని మీరంటే, కచ్చితం మేం కూడా ఇక్కడే పుట్టాం, కచ్చితంగా మాకు రోషం ఉంది కానీ రాజకీయ రోషం కాకుండా మాకు నిజమైన రోషం ఉంది. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి, ఈ దేశం అభివృద్ధి చెందాలి, ఈ దేశంలో నేను కూడా ఒక భాగమనే ఆలోచన తప్ప, ఈ దేశానికి నేను అతీతుడనే ఆలోచన మాకు లేదు. కచ్చితంగా రాజకీయ కోణంలో ఆలోచన చేయడమనేది కాకుండా ఈ దేశంలో ఒక భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కచ్చితంగా జరిగి తీరాలనేదే భారతీయ జనతా పార్టీ కార్యకర్త ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నా, అస్సాంలో ఉన్నా, బీహార్‌లో ఉన్నా లేదా తమిళనాడులో ఉన్నా ఎక్కడున్నా గానీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అనేది భారతదేశంలో ఒక పార్ట్.

MR.SPEAKER: O.K. Be seated, pleas. కూర్చోండి దయచేసి. రైట్

శ్రీ పైడికొండల మాణిక్యాల రావు: కచ్చితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని భావించే వ్యక్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్త అనే విషయాన్ని మనవి చేస్తూ, ఏదైతే ఈ పక్షపాత వైఖరి గానీ, లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా కూడా, ఎన్నో వాటిల్లో అత్యధిక మొత్తంలో నిధులు ఇస్తూ, పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన నిధుల కంటే, ఎస్.ఆర్.ఇ.జి.ఎస్. క్రింద ఇచ్చిన నిధుల మొత్తం ఎక్కువ. మన రాష్ట్రానికి పెద్ద యెత్తున కేంద్రం నిధులను ఇస్తోన్న పరిస్థితి ఏదైతే ఉందో, దీన్ని గమనించవల్సిన అవసరం ఉందనే విషయాన్ని రాష్ట్ర ప్రజానీకానికి మనవి చేస్తూ, ఏదైతే మేం కచ్చితంగా ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలుగా లేదా శాసనసభ్యులుగా మేము గానీ, అలాగే కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం గానీ నూటికి నూరు పాళ్లు అంకిత భావంతో ఉందన్న విషయాన్ని నేను మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్: లోకేశ్ గారూ..

శ్రీ నారా లోకేశ్(ఐటి మరియు పంచాయతీ రాజ్ శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ పైడికొండల మాణిక్యాల రావు గారు జాతీయ ఉపాధి హామీ పథకం గురించి మాట్లాడారు. నేను దాని గురించే ప్రస్తావించదలిచాను.

3.10 PM

అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు మాణిక్యాలరావు గారు ఉపాధిహామీ గురించి మాట్లాడారు దానిని గురించి నేను ప్రస్తావించాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రమాణస్వీకారం అయిన తరువాత కన్వర్జన్సీ అనే ఒక మార్గం తీసుకువచ్చి దాదాపు 26 శాఖలతో ఉపాధిహామీని అనుసంధానం చేయడం జరిగింది, వాస్తవం. అధ్యక్షా ఉపాధి హామీ ఏమిటి అధ్యక్షా Demand Driven Programme. ఈ రోజు చర్చ దేనిగురించి జరుగుతుంది అధ్యక్షా, ప్రత్యేక హోదా విభజనచట్టంలో ఉన్న మిగతా హామీల గురించి ఇక్కడ చర్చ జరుగుతుంది. గౌరవ సభ్యులు మాణిక్యాలరావు గారు చాలా తేలికగా మేము ఇంత డబ్బులు ఇచ్చాము, ఉపాధిహామీ ద్వారా ఏ రాష్ట్రానికి ఇవ్వనన్ని డబ్బులు ఇచ్చామని అంటే ఎస్.. మేము ఖర్చుపెట్టాము కాబట్టి మీరు ఇచ్చారు. Top Performing Five States ను మీరు తీసుకుంటే భారతీయ జనతాపార్టీకి చెందిన ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా లేరు. West Bengal No.1లో ఉంది గత సంవత్సరం తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది అధ్యక్షా. మేము perform చేస్తున్నాము కాబట్టి మీరు ఇచ్చారు. నేను అడుగుతున్నాము అధ్యక్షా, గౌరవ శాసనమండలి సభ్యులు బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి ఒక ఉత్తరం రాశారు. అవినీతి జరిగిపోతున్నాయి విచారణలు వేయండి అని రాశారు. దానివల్ల ఉపాధి హామీ కూలీలకు ఆరునెలలపాటు చెల్లింపులు నిలిచిపోయాయి. ఇప్పుడు కూడా చూస్తే అధ్యక్షా, ఉపాధి హామీ కింద రూ. 1673 కోట్లు, వేతనాలు దాదాపు రూ.500 కోట్లు, మెటీరియల్ కింద రూ.1175 కోట్లు మనకు రావల్సి ఉంది. ఇంతే కాకుండా గతంలో కూడా పేమెంట్స్ లేట్ అయినప్పుడు, కేంద్ర ప్రభుత్వ నిధుల విడుదలలో ఆలస్యం అయినప్పుడు రాష్ట్ర బడ్జెట్ నుండి రూ.1350 కోట్లు మన రాష్ట్ర బడ్జెట్ నుండి అడ్వాన్స్ ఇచ్చాము అధ్యక్షా కాని అది కూడా ఇప్పటికీ మనకు క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల నేను దిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడు ...... తోమర్ గారిని కలిసినప్పుడు అడిగాను సార్ ఇట్లా పెండింగ్ పేమెంట్ ఉంది ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. భారత దేశంలో ఉపాధి హామీకి సంబంధించి రూ.6449కోట్లు పెండింగ్ పేమెంట్స్ ఉన్నాయి. అందులో రూ.3170కోట్లు ఒక్క వెస్ట్ బెంగాల్‌కే ఉంది. తరువాత రూ.1673కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉంది. కేరళ రూ.623కోట్ల రూపాయలు. అంటే మూడు నాన్ బీజేపీ రాష్ట్రాలు పేమెంట్స్ పెండింగ్ ఉన్నాయి. మిగతా రాష్ట్రాలకు పేమెంట్స్ టైమ్‌కు వస్తున్నాయి. ఎక్కడైతే బీజేపీకి వ్యతిరేకంగా ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తులు, ప్రజల తరఫున నిలబడే వ్యక్తులకు ఈరోజు ఇలా పెండింగ్స్ పెట్టి మమ్మల్ని ఇబ్బందులు పెట్టడం వాస్తవం

అవునా కాదా అని మాణిక్యాలరావు ఒక్కసారి ఆలోచించాలి. ఆయన శాసనసభ్యులు వారికి తెలుసు ఫీల్డ్‌లో తిరుగుతున్నారు. పేమెంట్స్ ఎంత పెండింగ్ ఉన్నాయో తెలుసు. మీరు కూడా ఈ విషయం పరిగణనలోకి తీసుకోవాలి. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇచ్చిన డబ్బులు కాదు, మేము పర్‌ఫామ్ చేశాం కనుక ఇచ్చారు. ఆంధ్రరాష్ట్రం ట్యాక్స్‌లు కట్టాము కనుక అందులో భాగంగా ఉపాధి హామీ డబ్బులు ఇచ్చారే కాని ప్రత్యేకంగా ఒక ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చింది కాదని ఈ సభాముఖంగా గౌరవ సభ్యులకు చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రవి కుమార్ గారు..

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస) : అధ్యక్షా, ఈరోజు జరుగుతున్న ఈ చర్చ ద్వారా కొన్ని విషయాలను ఈ సభముందు ఉంచాలని భావిస్తున్నాను. చర్చనీయాంశం ఏమో విభజన చట్టం, రాజ్యసభలో ఇచ్చిన హామీలు అయితే ఈనాటి సభలో ప్రధాన ప్రతిపక్షం ఎవరంటే భారతీయ జనతాపార్టీ. కేంద్రంలో అధికారపక్షం ఎవరంటే భారతీయ జనతాపార్టీ. ఇక్కడ ప్రధాన ప్రతిపక్షం తీరు చూస్తుంటే రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసే విధంగానే మాట్లాడుతున్నారు. నేను విష్ణు కుమార్ రాజు గారిని కానీ మాణిక్యాల రావు గారిని కానీ ఎక్కడైనా కాస్త పార్టీ ప్రయోజనాలు కన్నా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తారేమో అని అనే అనుకున్నాను. కానీ దురదృష్టవశాత్తు వారు ఆ రకంగా లేరు. విభజన చట్టం ద్వారా ఏర్పడిన అనేక హామీలు.. ప్రధానంగా భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రాన్ని ఆనాడు రెండు ముక్కలుగా చేయడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంత అన్యాయం జరిగింది. ఈనాటి భారతీయ జనతాపార్టీ ఆనాడు అన్యాయం చేసిన దాంట్లో ఒక్క పెద్దమ్మ పాత్రనే కాదు చిన్నమ్మగా నేను కూడా ఉన్నాను అంటూ భారతీయ జనతాపార్టీగా మేము 50 శాతం ఉన్నాం మేము ఆమోదిస్తేనే ఈరాష్ట్రం విడిపోయి కొత్త రాష్ట్రం తెలంగాణ వచ్చిందంటూ ఆనాడు గొప్పలు చెప్పుకుంది. భారతీయ జనతా పార్టీ ఆరోజు అన్యాయంలో భాగం అయ్యారు. ఇంకా ఒక అడుగుముందుకు వేసి 2014వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ పెద్దలు, తెలుగుదేశం పార్టీ పెద్దలు కలిసి ఎన్నికల్లో పోటీ చేయగా ప్రజలు విశ్వసించారు, నమ్మారు. ఆనాడు నరేంద్ర మోదీ గారు అనేక మాటలు చెప్పారు. ఆ మాటలు అన్నీ కూడా అనేక పర్యాయాలు ఈ సభలో ప్రస్తావనకు వచ్చాయి, బయట కూడా మాట్లాడాము. అయితే ఈరోజు మోసం, దగా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తే ఈరోజు మోదీ గారు చేస్తుంది ఏమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అయిదు కోట్ల ప్రజానీకానికి నమ్మించి మోసం చేయడం, దగా చేయడం అనేది మోదీ గారికి భారతీయ జనతా పార్టీకే చెందింది. అంటే కాంగ్రెస్ పార్టీ కన్నా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి అయిదు కోట్ల

మంది ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి అత్యంత ప్రధానమైనటువంటి శత్రువు ఎవరంటే భారతీయ జనతా పార్టీ. ఈరోజు ఈ విషయాన్ని, సత్యాన్ని గౌరవ బీజేపీ సభ్యులు గ్రహించాలి. రాజకీయ పార్టీగా మీరు ఉన్నారు, ఫ్లోర్ లీడర్‌గా మీరు ఉన్నారు స్వాగతిస్తున్నాము కానీ మీరు కూడా వాస్తవాలు మాట్లాడాలి. ఈరోజు ఇంతకు మునుపు గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు ఒక మాట మాట్లాడారు.

(ఈ సందర్భంలో శ్రీ తలారీ ఆదిత్య అధ్యక్ష స్థానం వహించారు.)

ఈరోజు మీరు అందరూ యనమల రామకృష్ణుడు గారితో సహా ఎన్నడూ నల్ల చొక్కా ధరించని వారు కూడా నల్ల చొక్కాలు ధరించి మీరు అందరూ వచ్చారు అని వారు మాట్లాడారు. ఈరోజు ఆ పరిస్థితికి ఈ రాష్ట్రాన్ని తీసుకు వచ్చింది ఎవరు అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని ప్రజలకు కానీ ప్రజా ప్రతినిధులకు కానీ బ్లాక్ డేగా ఈరోజు రాష్ట్రం మొత్తం, రాష్ట్ర ప్రజానీకం, బయట ఉన్న వ్యాపార వర్గాలు, ఉద్యోగులు, యువకులు, కార్మిక, కర్షకులు చదువుకున్నటువంటి వారు బయటకు వచ్చి బ్లాక్‌డేగా ప్రకటిస్తుంటే వారందరూ గెలిపించడం ద్వారా ఇక్కడకు వచ్చిన ప్రజాప్రతినిధులు అయిన మనం బ్లాక్ డేగా ప్రకటించాల్సినటువంటి అవసరం ఉంది అధ్యక్షా. నేను నా జీవితంలో ఇంతవరకు నల్ల చొక్కా ధరించడం అనేది ఇప్పటి వరకు జరగలేదు. నరేంద్ర మోదీ గారి దయవలన ఈనాడు ఈ సభకు నల్ల చొక్కా వేసుకుని రావల్సిన పరిస్థితులు వచ్చాయి. ఈరోజు మనం ఒక్కసారి పరిశీలించినట్లైతే ఈ పరిస్థితికి కారణం ఆనాడు పార్లమెంట్‌లో విభజన చట్టాన్ని ఆమోదించింది మీరు. చట్టంలో పొందు పరచినటువంటి అంశాలను ఆనాటి ప్రతిపక్షంగా మీరు ఆమోదించారు. అందులో కొన్ని అంశాలు స్పష్టంగా లేవు అని మాట్లాడుతున్నారు ఆ చట్టాన్ని ఎలా ఆలా ఆమోదించారు అధ్యక్ష. ఆనాటి రాజ్య సభలో అత్యధిక సంఖ్యాబలం కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీయే. కాంగ్రెస్ పార్టీకి కూడా మెజారిటీ లేదు, యూపీఏ ప్రభుత్వానికి మెజారిటీ లేదు, ఎన్‌డీఏకే రాజ్య సభలో మెజారిటీ ఉంది. రాజ్యసభలో ఆ చట్టం రాజ్యసభకు ఆమోదానికి వచ్చినప్పుడు ఈ చట్టం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి న్యాయం జరగదు. పూర్తి స్థాయిలో వారికి న్యాయం చేయలేము.

3.20 PM

పూర్తి స్థాయిలో వారికి న్యాయం చేయలేం. కాబట్టి మీరు ప్రత్యేక హోదా ఇవ్వాలీ అని చెప్పి పార్లమెంట్‌లో ఉన్న శ్రీ వెంకయ్యనాయుడుగారు గానీ, అరుణ్ జైట్లీ గారు గాని ఆరోజు రాజ్యసభలో డిమాండ్ చేయడం. ఆరోజు డా.మన్మోహన్‌సింగ్ గారు రాజ్యసభలో ఆయన స్పెషల్ స్టేటస్ 5 సంవత్సరాలపాటు ఇస్తామంటే, ఇంకా మీరు 5 సంవత్సరాలు కాదు, 10 సంవత్సరాలు అని చెప్పి డిమాండ్ చేసినటువంటి

విషయాన్ని కూడా ప్రధానమంత్రిగారు సాక్షాత్తు మర్చిపోయి... ఈసభలో అవాస్తవాలు మాట్లాడొద్దు. ఎవరు, ఏ సభ్యుడు మాట్లాడినా ఈ సభలో వాస్తవాలే మాట్లాడాలి. అవాస్తవాలు మాట్లాడేటువంటి సభ కాదు ఇది. ఈ రాష్ట్ర ప్రజానీకానికి, 5 కోట్ల మంది ఆంధ్రులకు, ప్రపంచంలో ఉన్న తెలుగువారందరికీ ఈ సభ ద్వారా ఈ రాష్ట్రానికి జరుగుతున్నటువంటి అన్యాయాన్ని గాని, కేంద్రప్రభుత్వం చేసే దుర్మార్గాన్ని గాని, మోదీగారు చేస్తున్నటువంటి కక్షపూరితమైనటువంటి చర్యలు గాని ఇవన్నీ కూడా ప్రజానీకానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఇందాక వారు (బిజెపి సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్‌రాజుగారిని ఉద్దేశించి) మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసింది, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఈ పార్టీ ఏర్పడిందని చెప్పారు. ఎవరు చెప్పారు అధ్యక్షా? విష్ణుకుమార్ రాజుగారికి నేను ఒక సలహా ఇస్తున్నాను. 1982వ సంవత్సరం మార్చి 29వ తేదీన ఓల్డ్ అసెంబ్లీలో, హైదరాబాదులో ఆదర్శనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు ఈ తెలుగుదేశం పార్టీని స్థాపించేటప్పుడు ఆడినటువంటి మాటలను మీరు ఒక్కసారి తీసుకోండి. వారు ఆరోజు అన్నటువంటి మాటలు. "ఈరోజు ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి తెలుగు వారి ఆత్మ గౌరవం, ఆత్మాభిమానం ఢిల్లీ నడిబొడ్డున తాకట్టు పెడుతూ ఉంటే, నడి బజారులో ఈడుస్తూ ఉంటే ఒక తెలుగువాడిగా నా రక్తం పొంగి ఈరోజు ఈ వ్యవస్థను రూపుమాపడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపిస్తున్నాను" అని చెప్పి ప్రకటించినటువంటి వ్యక్తి నందమూరి తారక రామారావుగారు. ఆరోజు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పెడుతున్నామని మాట్లాడలేదు. ఇక్కడ మీరు కరెక్ట్ చేసుకోవాలి. విష్ణుకుమార్‌రాజు గారు ఈ సభ ద్వారా ఈ రాష్ట్రంలో గాని, ఈ దేశంలో గాని, ఈ ప్రపంచంలో ఉన్న ప్రతీ ఒక్కరికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. నందమూరి తారక రామారావుగారు ఈ తెలుగుదేశం పార్టీని పెట్టింది ఎప్పుడూ కూడా తెలుగువాడి ఆత్మగౌరవం, ఆత్మాభిమానం కాపాడుకొనేటటువంటి నినాదాలతో పెట్టిన పార్టీ అధ్యక్షా ఇది. ఆనాడు నందమూరి తారక రామారావుగారు... అప్పటికే కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తోంది. వ్యవస్థలను నాశనం చేసింది కాంగ్రెస్ పార్టే. ఈరోజు అంతకన్నా ఘోరంగా మోదీగారి నాయకత్వంలో కలిగిన భారతీయ జనతా పార్టీ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుంటే తప్పనిసరిగా తిరగబడతాం. విష్ణుకుమార్ రాజుగారి లాంటి వాళ్లు ఈ సత్యాన్ని గ్రహించాలని చెప్పి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెట్టారు, కాంగ్రెస్ పార్టీతో కలిశారు. ఎన్.టి. రామారావుగారు 1989 లో ఆనాడు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే కేంద్రంలో వి.పి. సింగ్ గారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేటప్పుడు ఆరోజు కూడా మేము, కాంగ్రెస్ పార్టీ బయటి నుంచే మద్దతుతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి చరిత్ర ఉంది. మీరంతా చరిత్రను మరిచిపోతున్నారు. అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు.

ఈ సభ ద్వారా 5కోట్ల మంది ఆంధ్ర ప్రజానీకానికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఆనాడు నందమూరి తారక రామారావుగారు స్థాపించినటువంటి ఈ తెలుగుదేశం పార్టీ నినాదం "తెలుగు వాడి ఆత్మ గౌరవం, ఆత్మాభిమానం కాపాడటం కోసం". ఈరోజు అదే ఆశయాన్ని పునికిపుచ్చుకున్నటువంటి నారా చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశం పార్టీ విధానం, సిద్ధాంతం అయినటువంటి తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఈరోజు నరేంద్రమోదీగారు కక్షపూరితమైనటువంటి చర్యల ద్వారా దెబ్బ తీస్తూ ఉంటే తప్పనిసరిగా పులిబిడ్డల్లా తిరగబడతాం. ఇదీ, మాకు ఎన్.టి. రామారావుగారు నేర్పినటువంటి ఆశయాలు అని చెప్పి కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. (బెల్) అటువంటి ఈ తెలుగుదేశం పార్టీని ఈరోజు మీరు కాంగ్రెస్‌లో కలిశారు, కేంద్రంలో కలుస్తాం. ఎట్టి పరిస్థితిల్లో కూడా ఒక జాతీయ పార్టీని, ఈ దేశంలో ఉన్నటువంటి రెండు జాతీయ పార్టీలు. మీరు ఈ రాష్ట్రానికి న్యాయం చేస్తామని మీరు మానిఫెస్టోలో పెట్టి, ఒక్కటి కూడా అమలు చేయకుండా ఈ రాష్ట్రాన్ని దగా చేసేటప్పుడు తప్పనిసరిగా మేము భారతీయ జనతా పార్టీని విడదీస్తాం, వీధిలోకి నెడతాం. రేపు భారతీయ జనతాపార్టీకి సంబంధించినటువంటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్‌రెడ్డి కూడా ఈ రాష్ట్రానికి చేస్తున్నటువంటి తీవ్ర అన్యాయాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెడతాం. నిలబెట్టాల్సిన బాధ్యత ఈరోజు మాపైన ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీలో ఉన్న ఏ సభ్యుడైనా, అభిమానస్తుడైనా, మా తెలుగువాడి ఆత్మాభిమానం దెబ్బ తింటే ఎట్టి పరిస్థితిలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఈ విషయాన్ని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఇందాక వారు NIA గురించి మాట్లాడారు. అంటే మోదీగారు ఏమైనా 50 సంవత్సరాలకు ప్రధానమంత్రా అధ్యక్షా? NIA అంటే ఏంటి? ఆ వ్యవస్థ ఎక్కడి నుంచి వచ్చింది? దేనికోసం ఏర్పాటు చేశారు? NIA అనేటువంటి సంస్థ రెండు రాష్ట్రాలు గాని, రెండుకు మించి ఇతర రాష్ట్రాల్లో గాని సంబంధించిన కేసులు ఏమైనా ఉంటే ఒక స్మగ్లింగ్ యాక్టివిటీ కావచ్చు, లేకపోతే ఇంకొక యాక్టివిటీ కావచ్చు, అటువంటి నేరాల్ని విచారణ చేసేటటువంటి సంస్థ. ఈరోజు నరేంద్రమోదీగారు ఆ సంస్థను కూడా ఏ స్థాయికి దిగజార్చారూ అని అంటే కోడికత్తి కేసుకు దిగజార్చారూ అంటే ఈ దేశంలో ఉన్న వ్యవస్థలను ఎంతగా నిర్వీర్యం చేస్తున్నారనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏమి కావాలి విష్ణుకుమార్ రాజుగారూ. కోడి కత్తికి గాని, ఈ రాష్ట్రం యొక్క హక్కులను మీరు హరించే అధికారం మీకు ఉందా? మీరు మాట్లాడారు. Federal concept. కోఆపరేటివ్ ఫెడరలిజమ్ అని. ఎక్కడ ఉందీ ఆ కోపరేటివ్ ఫెడరలిజమ్. మీరు ఈ దేశంలో ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఈ దేశంలో ఉన్న

ప్లానింగ్ కమిషన్‌ను (బెల్స్) ప్లానింగ్ కమిషన్ అనే దానిని రద్దు చేస్తున్నాము, ప్లానింగ్ కమిషన్ స్థానంలో నీతి ఆయోగ్ అని చెప్పి పెడుతున్నామని చెప్పి ఒక కొత్త అర్థం తీసుకొచ్చారు. నీతి ఆయోగ్ అని అంటే నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంటుందో అనేది ఎంత నిజమో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోదీగారు ఏర్పాటుచేసినటువంటి నీతి ఆయోగ్‌లో కూడా అంతే నీతి ఉంది అధ్యక్షా. నీతి ఆయోగ్ అంటే ఏంటి అధ్యక్షా. మీరు మాట్లాడేది ఏంటి? నీతి ఆయోగ్ అబ్రివేషన్ ఏంటి? National Institution for Transforming India. ఇది నీతి. ఏమి ట్రాన్స్‌ఫార్మింగ్ చేశారు అధ్యక్షా వీళ్లు. ఈ దేశంలో పేదవాడు దాచుకునే డబ్బుల్ని తీసుకునేందుకు బ్యాంకులకు వెళితే తిరిగి ఇవ్వరు. ఇదీ వాళ్లు ట్రాన్స్‌ఫార్మింగ్ చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్. ఎక్కడుంది అధ్యక్షా? ఈ దేశంలో Make in India, Digital in India, Cable India, అన్నీ ఇండియాలే.. కానీ ఈరోజు నల్ల ధనం. అవినీతి అనే నల్లధనాన్ని నేను తీసుకొస్తాను, ప్రపంచంలో ఎన్నో బ్యాంకుల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని తీసుకొస్తాను అన్నారు. ఒక్క రూపాయి తీసుకొచ్చారా? ఈ దేశంలో నల్ల ధనం, అవినీతి చేశారని, ప్రజాధనాన్ని లూటీ చేశారని, ప్రజల డబ్బులు కాజేశారని, CBI కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నవారిని ఈరోజు జత కట్టి నరేంద్రమోదీగారు వెళ్తూ ఉంటే దానికి సమాధానం చెప్పాల్సింది పోయి మిగిలినవన్నీ మాట్లాడుతున్నారు.

ప్యానల్ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీ కూన రవికుమార్ : ఆయన ఇందాక అడిగారు. విష్ణుకుమార్ రాజుగారు అది కూడా నేను చూశాను. మీరు అందులో చెప్పారు. నీతి ఆయోగ్‌ను ఎందుకు ఏర్పాటు చేశారూ అని అడిగితే కోఆపరేటివ్ ఫెడరిలిజమ్, రాష్ట్రాల తాలూక హక్కులను మనం కాపాడుతూనే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ఆలోచనలూ తీసుకొని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి. ఇదే కదండీ నీతి ఆయోగ్ మీకు చెప్పింది. నీతి ఆయోగ్ వాళ్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు ఇచ్చేటటువంటి నిధులు ఏవైతే ఉన్నాయో రూ.50 కోట్లు, మీరు బుందేల్‌ఖండ్ తరహాలో రూ.4,000కోట్లు ఇవ్వాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక మనిషికి రూ.4,000లు లెక్క కట్టి పంపిస్తే ఎంత వస్తుందో అంత డబ్బులు రూ.20,000 కోట్లు పైబడి అడిగారు. మీకు అది మనసు రాలేదు, చేతులు రాలేదు. జిల్లాకు రూ.50 కోట్లు, 7 జిల్లాలు. సంవత్సరానికి రూ.350కోట్లు. ఈరోజు మనం చూస్తే, ఈ రూ.350 కోట్లు కూడా మోదీగారు ఇచ్చి అది కూడా వెనక్కి తీసుకున్నారు. ప్రధానమంత్రి గారి కార్యాలయం వెనక్కి తీసుకోమన్నారు కాబట్టి తీసుకున్నామన్నారు.

ప్యానల్ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

3.30 PM

శ్రీ కూన రవికుమార్ : రొటీన్ అడ్మినిస్ట్రేషన్ ఎక్కడుంది అధ్యక్షా, రాష్ట్ర ప్రజానికానికి ఈ వాస్తవాలు తెలియాలి. నీతి అయోగ్ వారు రెకమెండ్ చేసి, అన్ని బిల్స్ సబ్మిట్ చేశారు, అన్ని యూసీలు వచ్చాయి, మీరు నిధులు రిలీజ్ చేయండని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపించినా ఇప్పటికి కూడా ఎందుకు రిలీజ్ కాలేదు. అంటే మీరు (బీజేపీని ఉద్దేశించి) నీతి అయోగ్ వ్యవస్థను కూడా భ్రష్టుపట్టించారు. ప్లానింగ్ కమీషన్‌ను రద్దు చేశాం, నీతి అయోగ్‌ను పెట్టాం, కోఆపరేటివ్ ఫెడలిజం అన్నాం, కానీ ఈరోజు ఈ వ్యవస్థలను కూడా నాశనం చేశారు. సీబిఐ వ్యవస్థను, ఈడీ వ్యవస్థను నాశనం చేశారు. ఈరోజు బీజేపి ప్రభుత్వం చేస్తున్న వైఖరికి నిరసనగా ఎంతోమంది ఆయా సంస్థల నుంచి తప్పుకుంటున్నారు.

(బెల్)

డ్రౌట్ రూ.900 కోట్లని ఇందాక సభ్యులు మాట్లాడారు, మహారాష్ట్రకు ఎంత ఇచ్చారండీ, రూ.4,000 కోట్లు మహారాష్ట్రకు ఇస్తారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.900 కోట్లు ఇస్తారా, ఎక్కడుంది న్యాయం.

(గౌరవ సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇందాక మీరు (బీజేపి శాసనపక్షనేత విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) మాట్లాడారు ఎన్ఆర్ఈజీఎస్.. ఇదేమైనా మీ భిక్షనా? NREGS is an Act.

MR.SPEAKER : Please conclude.

శ్రీ కూన రవికుమార్ : ఇది జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, it is an Act. ఒక చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టంలోనున్నవి it is a demand driven programme ఎవరు ఎంత చేస్తే అంత. ఈరోజు ఈదేశంలోనే అనేకమైన ఎన్నో జాతీయ అవార్డులు పొందిన ప్రోగ్రాం. ఈరోజు ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అటువంటిది ఈరోజు..

(బెల్)

కేంద్రంలోనున్న బీజేపి ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రానికి 670 అవార్డులు ఇచ్చారు. అనేక డిపార్ట్‌మెంట్స్, అనేక అంశాలు చూసుకుంటే ఈ అవార్డులు ఇచ్చారు. ఇందులో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఈదేశంలో 29 రాష్ట్రాలుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంబర్ వన్ అని చెప్పింది నేను కాదు, ఈసభలో నేను చెప్పలేదు.

(బెల్)

బీజేపి ప్రభుత్వం, కేంద్రంలోనున్న సంస్థలు, అలాగే ప్రపంచ బ్యాంకు వాళ్లు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఉన్నారని, అవినీతిరహిత పరిపాలన అందిస్తున్న రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈరోజు నంబర్ టూగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నీ ప్రకటిస్తుంటే, బీజేపి నాయకులు ఇష్టానురీతిగా మాట్లాడుతున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన వ్యక్తులు, ప్రజలను అపహాస్యంపాలు చేసి మాట్లాడుతున్నారు.

MR.SPEAKER : Yes please, please conclude.

శ్రీ కూన రవికుమార్ : అంతేకాదు అధ్యక్షా, ఈరోజు ఫస్ట్ ర్యాంక్ సాధించిన కేంద్రప్రభుత్వ 54 key Centrally Sponsored Schemes 2018-19 నవంబర్ దాకా చూసుకుంటే అందులో we are number one in the country. అంతేకాకుండా ఫస్ట్ ర్యాంక్ చూసుకుంటే..

MR.SPEAKER : Please conclude, please conclude within 2 minutes.

SRI KOONA RAVI KUMAR : Yes, I will conclude sir. Just 5 minutes. ఇక్కడ సభ్యులు సబ్జెక్ట్‌ను ఏవిధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారో అవి ఈ రాష్ట్ర ప్రజానికానికి తెలియాలి. ఈ దేశంలోనున్న స్కీముల్లో చూస్తే, 14 స్కీమ్స్.. నా సహచర సభ్యులను నేను అడుగుతున్నాను, మీరు (బీజేపి సభ్యులనుద్దేశించి) demand driven project అనేటప్పుడు ఈ రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ.1,630 కోట్లు ఈ రాష్ట్రానికి ఎందుకు రిలీజ్ చేయకుండా ఇప్పటికీ పది నెలలు అయినా కాలయాపన చేస్తున్నారు. దానికి అయ్యే వడ్డీని ఎవరు కడతారు, వడ్డీ డబ్బులు ఎవరు ఇస్తారు.

పోలవరానికి రూ.4,000 కోట్లు ఇవ్వాలి, డీపీఆర్లు పంపినా ఆమోదించడం లేదు, ఈ నాలుగు వేల కోట్లకు అయ్యే వడ్డీ ఎవరు ఇస్తారు. కేంద్రప్రభుత్వమే నిర్మించాల్సిన బాధ్యత ఉన్న పోలవరం

ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డబ్బులు, ఇక్కడున్న ఈ స్టేట్ ఫండ్స్ నుంచి ఖర్చు పెడుతుంటే దానికి అయ్యే వడ్డీ డబ్బులు ఎవరు ఇస్తారు?

అంతేకాకుండా రెండు నుంచి ఐదో ర్యాంక్ వరకు చూసుకుంటే 28 స్కీములున్నాయి. ఆరు నుంచి పదో ర్యాంక్ వరకు చూసుకుంటే నాలుగు స్కీములున్నాయి. అంటే ఈ దేశంలోనున్న అనేక సంస్థలు ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న రాష్ట్ర కార్యక్రమాలు గానీ Centrally Sponsored Scheme లో గానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇన్ని అవార్డులు ఇచ్చి, తిరిగి ఈరోజు అదని, ఇదని మాట్లాడుతున్నారు.

గౌరవ సభ్యులకు నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందాక నేషనల్ హైవేస్ గురించి మాట్లాడారు. సభ్యులు విష్ణుకుమార్ రాజ గారు తెలుసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ దేశంలో ఒక భాగం, భారతదేశం రాజ్యాంగానికి కట్టుబడిన రాష్ట్రం. ఇక్కడ ఉన్న నాలుగువేలు పైబడిన కిలోమీటర్లు, ఏడు వేలకు పైబడి తీసుకున్నాం, 3,000, 4,000 కిలోమీటర్లు తీసుకున్నాం, we have given మీరు తీసుకోవడమే కాదు, మేము ఇవ్వాలి, it is the right of the States, it is not the right of the Centre. మా హక్కులను మీరు కాలరాసేవిధంగా మాట్లాడడం అవమానకరం. కేంద్రానికి నేషనల్ హైవేస్ క్రింద తీసుకోమని ఈరోజు మేము ఇచ్చాం, కానీ ఎన్ని నిధులు ఇచ్చారు, కేవలం రూ.5,900 కోట్లు ఈ రాష్ట్రానికి ఇచ్చారు. ఇందాక వారు (బీజేపి సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయలు ఇచ్చారని మాట్లాడుతున్నారు. మీరు చూపించండి, ఏ రోడ్డుకు ఎంత గ్రాంట్ ఇచ్చారో చూపించండి. పక్కనున్న మహారాష్ట్రకు రూ.50,000 కోట్లు, గుజరాత్‌కు రూ.50,000 కోట్లు, అక్కడున్న మెట్రో రైలుకు వేల కోట్ల రూపాయలు ఇస్తారు, తెలంగాణకు మొన్న, కర్ణాటక రాష్ట్రానికి జరిగిన ఎన్నికల ముందు రూ.15,000 కోట్లు మెట్రోరైలు ఇస్తే, విశాఖపట్నంలోనున్న మెట్రోరైలుకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా?

మెట్రోరైలుకు ఇవ్వరు. ఢిల్లీ టు బాంబే కారిడార్‌కు రూ.18,000 కోట్లు ఇచ్చి, చెన్నై కారిడార్‌కు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? మేము ఏమి పాపం చేశాం, ఇక్కడ మమ్ములను అప్పు తీసుకోమంటున్నారు. EAP, AIB నుంచి మీరు అప్పు తీసుకోండి, మీ రాష్ట్రాలకు, బీజేపి పాలిత రాష్ట్రాలకు, గుజరాత్‌కు కేంద్రప్రభుత్వం నిధులన్నీ దోచుకు వెళతారా? ఈ రాష్ట్రం నుంచి కట్టించిన పన్నుల రూపంలో వచ్చిన డబ్బుల్ని మీ రాష్ట్రాలకు మీరు ఇష్టం వచ్చినట్లు ఇచ్చుకుంటారా?

(బెల్)

మా రాష్ట్రంలో మాత్రం మేము అప్పులు తెచ్చుకొని కట్టుకోవాలా?

MR.SPEAKER: Please conclude.

శ్రీ కూన రవికుమార్ : ఈరోజు వారు (బీజేపి సభ్యులనుద్దేశంచి) చెబుతున్నారు పది సంస్థలు పెట్టామని చెబుతున్నారు. వాటికి వారు ఇప్పటివరకు ఇచ్చింది ఎంత, రూ.11,000 కోట్లు అవసరమైతే రూ.699 కోట్లు ఇచ్చారు. ఈరోజు ఆ భూములకు ఖరీదు కడితే రూ.11,000 కోట్లు ఉంది, అసలు వారికి ఎందుకివ్వాలి. కడప ఫ్యాక్టరీని ఎలాగైతే మీరు (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి) చెయలేదో, ముఖ్యమంత్రి గారు ముందుకొచ్చి కడప ఉక్కు ఫ్యాక్టరీని గానీ, దుగ్గరాజపట్నం పోర్టును గానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలా తీసుకుంటుందో అలాగే ఇన్‌స్టిట్యూషన్స్‌ను కూడా మీకు ఇచ్చే భూముల్ని మేము ఏ వరల్డ్ బ్యాంక్‌లో పెట్టి అప్పు తీసుకొచ్చినా మా పిల్లలకు మంచి చదువు ఇచ్చుకోడానికి ఈరోజు అవకాశం ఉంటుంది.

(బెల్)

మీరు వాస్తవాలు మాట్లాడండి. ఈరోజు మోదీ గారు కక్షపూరితమైన చర్యలను విడనాడాలి.

(బెల్)

ఈరోజు వారికి నేను ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పార్లమెంట్‌కు ఉంది. పార్లమెంట్‌లో ఆరోజు చట్టాన్ని చేసేటప్పుడు భారతీయ జనతా పార్టీ (బీజేపి) ఎలాంటి పాత్ర వహించిందో ఈరోజు దానిని అమలు చేయడానికి ముందుకు రావాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రజానికానికి, మనకు అన్యాయం చేసిన వ్యక్తుల్ని, అన్యాయం చేసిన పార్టీలను, ఈనాడు బీజేపితో నడుస్తున్న జగన్మోహన్ రెడ్డిని గానీ.. రాష్ట్ర ప్రజలు, రాష్ట్ర పౌరులు మంచి విజ్ఞతతో ఉన్న వాళ్లు రాబోయే రోజుల్లో వారి విజ్ఞత ప్రదర్శించి ఈ రాష్ట్రాన్ని కాపాడమని ఈ సభ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన, చట్టంలో పొందుపరచిన అన్ని అంశాల్ని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని మీద్వారా కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాను.

3.40PM

శ్రీ కాలవ శ్రీనివాసులుః అధ్యక్షా, ఈరోజు అత్యంత ప్రధానమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత అవసరమైన ఒక విషయాన్ని గురించి మనం చర్చించుకోవడం దానిని కూడా మన సహచర సభ్యులు, కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టే విధంగా మాట్లాడటం దురదృష్టకరం. ఇది మనం కోరుకున్న విభజన కాదు. రాజధాని లేకుండా అప్పులు నెత్తిన పెట్టుకొని ఇక్కడికి వస్తే మనల్ని ఆదుకుంటారని మనం నమ్మి, ఎన్నో ఆశలతో ఆయనకు వినతి పత్రాలు ఇచ్చాం. శాసనసభలో తీర్మానాల రూపంలో పంపించాం. అట్లాగే పార్లమెంటులో మన సభ్యులు గట్టిగా నిలదీశారు. చివరికి అవిశ్వాస తీర్మానం కూడా పెట్టాల్సి వచ్చింది. ఇంత తీవ్రమైన చర్యలకు ఎందుకు ఒక మిత్రపక్షంగా నాల్గున్నర సంవత్సరాల ముందు ఉన్న ఒక రాజకీయ పార్టీ ఒడిగట్టాల్సి వచ్చిందనేది ఆత్మవిమర్శ చేసుకోకుండా ఈరోజుకి కూడా నరేంద్రమోదీ గారి నయవంచనను, నిస్సుగుగా, నిర్లజ్జగా ఈరోజు సపోర్టు చేస్తున్నారంటే చాలా బాధనిపిస్తోంది. అడుగడుగున మనకు అన్యాయం జరుగుతోంది. విభజన చట్టంలోని ఏ అంశం కూడా అమలు కావడం లేదు. అట్లాగే వీళ్ల కానీ వైఎస్సార్ సిపి గానీ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యేక హోదాని పణంగా పెట్టారు. నేను రాయలసీమ నుంచి వచ్చాను. మాకు కెబికె లాంటి ప్యాకేజీ ఇస్తామన్నారు. బుంథేల్ ఖండ్ లాంటి ప్యాకే జీ ఇస్తామన్నారు. 2014 ఫిబ్రవరి 20వ తేదీనే గౌరవ ప్రధాన మంత్రిగారు ఆరోజు హామీ ఇచ్చారు. కానీ ఈరోజుకు ఏడు జిల్లాలకు మాకు ఇచ్చింది 1050కోట్ల రూపాయలు అయితే దాంట్లో రూ.350కోట్లు వెనక్కి తీసుకున్నారంటే ఎంత అన్యాయం. ప్రధాన మంత్రిగారి అనుమతి లేదని అంటే సాదసీదగా జరగాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక లావాదేవీలను ప్రధానమంత్రి కార్యాలయం రాజకీయ జోక్యం చేసుకోవడం అనేది ప్రజాస్వామ్యానికి ఎంత ప్రమాదకరమో ఒకసారి ఆలోచన చేయమని మీ ద్వారా నేను గౌరవ సభ్యులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ఒక రాష్ట్రానికో, ఒక పార్టీకో సంబంధించిన వ్యవహారమో, విషయమో కాదు, రెండు ప్రభుత్వాల మధ్య నడిచే ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన అంశం. మనకు నిబంధనలు, చట్టాలు ఉన్నాయి. వీటికి అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థికవ్యవహారాలు నడుస్తు ఉంటాయి..దాంట్లో కూడా ప్రధానమంత్రి కార్యాలయం రాజకీయంగా జోక్యం చేసుకోవడం అనేది చాలా దుర్మార్గమైన అంశమని మీ ద్వారా నేను మనవి చేస్తున్నాను. ఈరోజు బుందేల్ఖండ్ ప్రాజెక్టులో మా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు రూ.4015 ఒక్కొమనిషికి వస్తే, మరి మనకు కేవలం రూ.428 మాత్రమే వస్తోంది. ఎంత వ్యత్యాసం ఉందో రూ.24,350కోట్లు ఈఏడు జిల్లాలకు అవసరమని మనం ప్రతిపాదనలు పంపించినా కూడా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం వాటిని పరిగణలోకి తీసుకోకుండా మనకు ఈరోజు తీరని అన్యాయం చేస్తున్న విషయాన్ని ఈరోజు మీద్వారా నేను సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. అట్లాగే విభజనంతరం ఏర్పడిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన

ప్రభుత్వ రంగ సంస్థలు షెడ్యూల్ 9,10లో ఉన్న సంస్థలు. షెడ్యూల్ 9లో అయితే 89 సంస్థలు ఉన్నాయి. వీటికి సంబంధించి 72 సంస్థల విభజన మాత్రమే ఇప్పటి వరకు జరిగింది. ఇంకా చాలా విషయాలు అసంపూర్ణంగా ఉన్నాయి. అట్లాగే షెడ్యూల్ 10లో అయితే 142 సంస్థలున్నాయి. మరి ఈరెండు షెడ్యూల్స్‌లో ఉన్న సంస్థలకు సంబంధించి దాదాపు లక్ష తొమ్మిది వేల కోట్ల రూపాయలు విలువైన ఆస్తులున్నాయి. ఇంతవరకు వాటి విభజన విషయంలో కేంద్రం ఒక్క నిర్ణయం కూడా వెలువడించలేదు. నేను అచ్చెన్నాయుడుగారు, గౌరవనీయులు యనమల రామకృష్ణుడుగారు అనేక సార్లు స్వయంగా గవర్నర్ గారి దగ్గర కూర్చొని, తెలంగాణా ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడినప్పటికి కూడా వాళ్లు ఎంత సేపు మాకు అసెంబ్లీ ఎప్పుడు హ్యాండోవర్ చేస్తారు? సెక్రటేరియట్ ఎప్పుడు హ్యాండోవర్ చేస్తారని అడుగుతున్నారు తప్ప మనకు విభజన చట్టంలో హక్కుగా రావలసిన ఈ అంశాలకు సంబంధించి ప్రస్తావన చేస్తే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న గవర్నరు గారు నిస్సహాయత వ్యక్తం చేస్తారు. అసలు మారు మాట్లాడరు. అంటే వేల కోట్ల రూపాయలకు సంబంధించి ఆస్తులు మనకు రావాల్సి ఉన్నా, వాటి విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఇట్లాంటి విభజన విషయంలో తగాదా వచ్చినప్పుడు పెద్ద మనిషిగా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వాటిని పరిష్కారం చేయాలని విభజన చట్టంలో ఉంది. దాన్నే మనం అడుగుతున్నాం.. కానీ ఈరోజు కేంద్ర ప్రభుత్వం ఆ పెద్ద మనిషి పాత్ర పోషించడానికి కూడా కనీస శ్రద్ధ కూడా తీసుకోవడం లేదు. రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజన చట్టం అమలులో ఇబ్బందులు ఏర్పడుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు మన రిస్క్‌కి రావడం లేదు. మనకు న్యాయం చేయడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదు. న్యాయం చేయకపోగా, ఈరోజు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారంటే చాలా బాధన్పిస్తోంది. భారతీయ జనతా పార్టీ 23.02.2018లో కర్నూలు కేంద్రంగా రాయలసీమ డిక్లరేషన్ ఇస్తారు. దాంట్లో ఏమంటారంటే "ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్ర రాజధాని రాయల సీమలో ఏర్పాటు చేయమని " అడుగుతారు. అసెంబ్లీ భవనాలను అక్కడ నిర్మించమంటారు. అట్లాగే సెక్రటేరియట్, ముఖ్యమంత్రి నివాస భవనం కూడా రాయలసీమలో నిర్మించమనేది వీళ్ల డిమాండ్.. 20వేల కోట్ల రూపాయలు ఒక ప్యాకేజీ రాయలసీమకు ఇవ్వమని వీళ్లు డిమాండ్ చేస్తారు. మనకు విభజన చట్టాల్లో ఉండే అంశాలను అమలు చేయరు కానీ ప్రాంతీయ విబేధాలు మనం ఇప్పటికే విడిపోయి తెలుగు జాతీ గౌరవాన్ని తగ్గించుకున్నాం. నలభై రెండు పార్లమెంట్ స్థానాల్లో పార్లమెంట్ సభ్యులుగా ఉండే తెలుగు వాళ్లంతా 25మందిమి అయిపోయాం. మన సంఖ్య ఢిల్లీలో తగ్గిపోయింది. ఇప్పటికే మన గొంతు చిన్నబోయింది. దానిని మూగబోయే విధంగా వీళ్లు చేస్తున్నారు. రాయలసీమ డిక్లరేషన్ అనేది భారతీయ జనతా పార్టీ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు పరాకాష్ఠ అని నేను

అనుకుంటున్నాను. అంటే ప్రాంతాల మధ్య వారి సెంటిమెంట్స్‌ని రెచ్చగొట్టి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి శాంతిభద్రతల సమస్యగా మార్చాలనేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో జతకట్టిన భారతీయ జనతా పార్టీ. నేను ఎందుకు ఇది అంటున్నానంటే జగన్మోహన్ రెడ్డి ఏమి ఆచరిస్తారో నరేంద్రమోదీగారు అదే ఆలోచన చేస్తూ ఉన్నారు. అదే నరేంద్రమోదీ గారు ఏమి ఆలోచన చేస్తున్నారో జగన్మోహన్‌రెడ్డి గారు అదే ఆచరిస్తూ ఉన్నారు. వీళ్లిద్దరికి నేరుగా సంబంధాలు... రాజుగారికి తెలుసో తెలియదో నాకైతే తెలియదు కానీ నేరుగా సంబంధాలు.. మనం ఒకటే ఆలోచన చేయాలి. ఈరోజు మనకు రూ.350కోట్లు తీసుకున్న కేంద్రం అక్కడ వెనుకబడిన ప్రాంతాలకు అక్కడ రూ.700కోట్లు విడుదల చేస్తుంది, తెలంగాణా రాష్ట్రాని కి, అక్కడ ఎలెక్షన్లు ఉన్నాయి. అక్కడ చంద్రశేఖర్ రావుగారికి మేలు జరగాలని...అట్లాగే ఇక్కడ జగన్మోహన్‌రెడ్డిగారి మీద చిన్న కోడి కత్తితో గీత గీస్తే ఎవరో ఆయన అభిమాని, దానిని ఎన్ఐఏకి అప్పజెపుతుంది. జాతీయ దర్యాప్తు సంస్థ అంటే దాని ఉనికి ఏంటి? దాని ప్రతిష్ఠ ఏంటి? దానిని ఎందుకు ఏర్పాటు చేశారు? మూడు నాలుగు రాష్ట్రాల్లో ఏదన్నా మాదక ద్రవ్యాలకు సంబంధించో, స్మగ్లింగో, ఉగ్రవాద చర్యలో, తీవ్రవాద చర్యలో, దేశ రక్షణకు సంబంధించో, దేశ సార్వభౌమాధిపత్యానికి విఘాతం కలిగే చర్యలు ఎవరైనా కలిగిస్తే అట్లాంటి కేసులు దర్యాప్తు చేయడానికి ఉన్న ఒక ప్రతిష్టాత్మక మైన సంస్థలను దేశ స్థాయిలో ఏర్పాటు చేస్తే జగన్మోహన్‌రెడ్డిగారి మీద జరిగిన కోడి కత్తి దాడి కేసు ఎన్ఐఏకి అప్పగించడం అనేది ఎంత దుర్మార్గమైన చర్యో ఒకసారి ఆలోచన చేయాలని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాజు గారు కూడా అడ్వకేట్ ఆయన లాయర్, ఆయనకు లా తెలుసు. ఒకసారి ఆలోచన చేయండి. ఇది సమంజసమా? కోర్టు తీర్పు వెలువడక ముందే మీరు ఒక నిర్ణయం తీసుకొని ఈ కేసు మేము దర్యాప్తు చేస్తున్నామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటి? అంటే జగన్మోహన్‌రెడ్డి గారి మీద ఏదో జరిగిందనే అభిప్రాయాన్ని కలిగించడం ద్వారా జగన్మోహన్‌రెడ్డిగారికి రాజకీయంగా లబ్ధి చేకూర్చాలా, ప్రజల్లో ఒక సానుభూతి వచ్చేవిధంగా మీ వ్యవహార శైలి ఉందో లేదో ఒకసారి ఆలోచన చేయమని నేను అడుగుతున్నాను. ఇది చాలా సీరియస్ అంశం. మామూలు అంశం కాదు. మీ చర్య ఇక్కడ జగన్మోహన్‌రెడ్డికి లబ్ధి చేకూర్చే విధంగా ఉందా లేదా? రాజకీయంగా వీళ్లిద్దరు ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నారా లేదా అనేది ఆలోచన చేయండి. అంటే ఇంత దుర్మార్గంగా రాష్ట్ర ప్రయోజనాలను, ప్రతిష్టాత్మకమైన సంస్థల గౌరవాన్ని కూడా మీ రాజకీయాల కోసం పణంగా పెడుతున్నారంటే ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉండదు. ఈరోజు చూస్తున్నాం. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా నరేంద్రమోదీ గారి నిరంకుశ విధానాల పాగ.. ఒక విప్లవకారుడు చెబుతాడు "నియంతృత్వ మేదైనా నిలువదేన జగతిపై దురాత్ములైన హిట్లరాజులు లొరిగిపై రురువుపై అని" ...

మ.3.50

నరేంద్ర మోదీగారు ఎంత, ఆయన మద్దతు పొందుతున్న జగన్మోహన్‌రెడ్డి గారు ఎంత? పెద్ద పెద్ద నియంత్రలే కాలగర్భంలో కలిసిపోయారు. నియంతృత్వం ఏదీ కూడా ఈ భూప్రపంచం మీద ఎంతో కాలం నిలిచిన దాఖలాలు లేవు. అదే గతి నరేంద్ర మోదీగారికి కూడా పడుతుంది. మాణిక్యాలరావు గారు మాట్లాడుతూ చెప్పిన దానికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చాలా ఇళ్లు ఇచ్చిందని బ్రహ్మాండంగా చెప్పారు. చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 20,18,390 ఇళ్ల నిర్మాణం చేపడితే దానిలో కేంద్రం ఇచ్చినది కేవలం 1,26,000ఇళ్లు మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి రూ.32,676కోట్లు ఖర్చు చేస్తుంటే మన రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద ఖర్చు పెడుతున్నది రూ.29,387కోట్లు. మొత్తం రూ.32,676కోట్లలో రూ.29,837కోట్లు తీసివేస్తే కేంద్రం నుంచి పీఎంఏవై గ్రామీణ్ కింద అందుతున్న సహాయం కేవలం రూ.2,800కోట్లు మాత్రమే. మన రాష్ట్రంలో నివసించేవారిలో దాదాపు 20,98,513 మంది నిరుపేదలు, నిరాశ్రయులు ఇంకా ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్నారు, వారికి ఇళ్లు కేటాయించమని రాష్ట్ర ప్రభుత్వం పదే పదే కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

నేనే స్వయంగా రెండుసార్లు దిల్లీకి వెళ్లి వెంకయ్య నాయుడుగారి ద్వారా చెప్పించాను, తోమర్‌గారిని కలిశాను. అక్కడున్న అధికారులకు పదే పదే విజ్ఞప్తులు చేసినప్పటికీ కూడా ఇంకా గ్రామాలలో లక్షా ఇరవై వేల ఇళ్లు కావాలని కోరాం. నేను గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఇళ్లు నిర్మించే బాధ్యతను తీసుకున్నాను కాబట్టి గ్రామాలలో ఇళ్ల గురించి చెబుతున్నాను. పట్టణాల విషయం నేను మాట్లాడడం లేదు. 20,98,000 మందిలో కూడా ఇప్పటికే అన్ని ఆధారాలతో సహా 10,91,956 మందికి సంబంధించిన వివరాలు రిజిస్ట్రేషన్ చేశాం, వారి ఆధార్ నంబర్లు, మొబైల్ నంబర్లు కూడా ఇచ్చాం. కేంద్ర ప్రభుత్వం ఏయే నిబంధనలు పెట్టిందో ఆ విధంగా 10,91,956 మందికి సంబంధించిన రిజిస్ట్రేషన్ చేశాం. అయినా ఒక్క ఇల్లు కూడా ఇవ్వడం లేదు. 2022నాటికి దేశంలో నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మిస్తామని చెబుతున్నారు కాబట్టి మాకు సంవత్సరానికి ఐదు లక్షల ఇళ్లు అయినా మంజూరు చేయమని కోరుతున్నాం. దానిగురించి ఏమీ చెప్పకుండా మనకు మంజూరుచేసిన 1,20,000 ఇళ్లు కాకుండా ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా కూడా ప్రధానమంత్రిగారికి, కేంద్ర ప్రభుత్వానికి మనసు కరగడంలేదు. అందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నారు. (బెల్)

కేంద్రం సహకరించినా, సహకరించకపోయినా ఈ రాష్ట్రంలోని ప్రత ఒక్కరికీ ఇళ్లు నిర్మించాలని పది లక్షల ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం అప్పులుచేసి తన సొంత నిధులతో నిర్మిస్తున్నది. గౌరవసభ్యులు

రాజుగారు, మాణిక్యాలరావు ఈ విషయాలన్నీ తెలుసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఈ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షకు, కక్షపూరితమైన విధానానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు ఈరోజు రోడ్లపైకి వచ్చి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం నరేంద్ర మోదీగారు కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేయగా ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. ఆ ఆశలన్నీ ఆవిరయ్యాయి. దానితో చాలా ఆందోళన చెందాం. కానీ ఆందోళన ఇపుడు ఆగ్రహంగా మారింది. ఆంధ్రుల ఆగ్రహంతో బీజేపీ మాడి మసైపోయే కాలం దగ్గర పడింది. ఎందుకంటే బీజేపీ పార్టీ దుర్మార్గులతో, అవినీతిపరులతో చేతులు కలిపింది. అవినీతిపరులకు అండగా నిలుస్తున్నది. స్వయంగా సీబీఐ కేసులలో నిందితునిగా ఉన్న వ్యక్తికి ప్రధానమంత్రి కార్యాలయం ఎర్ర తివాచీ పలికి స్వాగతం పలుకుతున్నది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ వ్యవస్థను ఎక్కడకు తీసుకెళ్తున్నారో అర్థం కావడంలేదు. రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి రాజకీయ స్వప్రయోజనాలకోసం వాడుకొంటూ ఒకవైపు ముద్దాయిలకు, దోషులకు, దొంగలకు, దోపిడీదారులకు ప్రధానమంత్రి కార్యాలయం తలుపులు బార్లా తెరచి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతకాలం ఈరకమైన నియంతృత్వ విధానాలు, రాచరికపు విధానాలు చెల్లుబాటవుతాయని మీద్వారా ప్రశ్నిస్తున్నాను.

మన రాష్ట్రంలోని వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేందుకు మన రాష్ట్రంలో పదకొండు నెలలు చర్చించి ఎస్టీలుగా గుర్తించమని ఈసభలో తీర్మానంచేసి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికి పద్నాలుగు నెలలైనప్పటికీ ఇంతవరకు దానిని కనీసం కేంద్రం చూసిన పాపాన కూడా పోలేదు. ఈదేశంలోని పురాతనమైన 33 గిరిజన తెగలకు సంబంధించిన వాల్మీకి బోయలను గురించి సమగ్రంగా అధ్యయనం చేసిన తరవాత శాస్త్రీయంగా ఒక నిర్ణయం తీసుకొని చట్టసభలో తీర్మానం చేసి పంపిస్తే దానిమీద ఇంతవరకు చర్చ లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన ప్రతి ప్రతిపాదనను వారు కసిగా అణగదొక్కుతున్నారు, వాటిని చెత్తబుట్టల పాలు చేస్తున్నారంటే ప్రజాస్వామ్యం పట్ల వారికి ఏమాత్రం నమ్మకముందని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించేందుకు పంపిన ప్రతిపాదనలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని మీద్వారా కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా మనకు ప్రతి విషయంలోనూ తీవ్ర అన్యాయం చేస్తున్నది. ఈ రాష్ట్ర ప్రజానీకానికి చంద్రబాబు నాయుడుగారి నాయకత్వం చాలా అండగా నిలచింది కాబట్టి ఈ రాష్ట్రం ఇంకా నిలదొక్కుకుంటున్నది. రాజకీయ కుట్రలకు, కుతంత్రాలకు ఈ రాష్ట్రం బలైపోతున్నది.

ఈ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెట్టడానికి ముఖ్యమంత్రిగారి నేతృత్వంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు ప్రయత్నిస్తున్నది. అటువంటి ముఖ్యమంత్రిగారి మీద కూడా బురదజల్లే కార్యక్రమాన్ని చాలా మంది పెద్దలు తీసుకుంటున్నారు. సోము వీర్రాజుగారు రాసిన లేఖ గురించి కేంద్ర మంత్రిగారు మాట్లాడుతూ ఫరవాలేదు, నేను సహాయం చేస్తానని చెప్పారంటున్నారు. ఈ రాష్ట్రంలో అభివృద్ధిని అడ్డుకోవడానికి ఆవిధంగా లేఖలు ఎందుకు రాశారని ప్రశ్నిస్తున్నాను. ఈ రాష్ట్రానికి మీరు ద్రోహం చేస్తున్నారా, న్యాయం చేస్తున్నారా అని అడుగుతున్నాను. రాసినా కేంద్ర మంత్రిగారు ఒప్పుకోలేదు కదా గౌరవసభ్యులు అంటున్నారు కానీ ఆవిధంగా లేఖలు ఎందుకు రాశారో చెప్పాలి. రాయడం తప్పా, ఒప్పా అని వారు చెప్పరు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనుంచి పార్లమెంట్ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, బీజేపీ నుంచి సోము వీర్రాజుగారు కేంద్రానికి లేఖలు రాస్తారు. కావున ఇద్దరి ఆలోచనలు, కుట్రలు ఒకటే. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడానికి కలసి కుట్రలు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలోని పేద ప్రజలు బాగుపడకూడదని ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పేదల పట్ల వారికి ఎందుకంత బాధ, కసి ఉందని నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో భాగం కాదా? ఈ రాష్ట్రం బాగుపడుతుంటే గుజరాత్ కంటే ముందుకు వెళుతున్నామని వారు బాధపడుతున్నారు. వారెందుకు బాధపడుతున్నారు?

ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సమర్థవంతమైన పాలన అందిస్తున్నది కాబట్టి ప్రజలు మళ్లీ మళ్లీ మా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నందుకు వారు కుట్ర పన్నుతున్నారా? వారికెందుకు అంత కడుపు మంట అని ప్రశ్నిస్తున్నాను. ఇన్ని రకాల కుట్రలు ఒక నాయకుని మీద, ఒక రాష్ట్ర ప్రభుత్వం మీద, ఒక రాష్ట్రంమీద ఎందుకు చేస్తున్నారు, ఏమి సాధిస్తారని ప్రశ్నిస్తున్నాను. సువిశాలమైన అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చున్న ఒక వ్యక్తి ఒక రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని అందిస్తున్న ఒక వ్యక్తిని అణగదొక్కడానికి తనకు కోట్లాది మంది ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటే ప్రజాస్వామ్యానికి అది పెను ప్రమాదమని తెలియజేస్తున్నాను. కాబట్టి రాష్ట్ర ప్రజలకు పవిత్రమైన చట్టసభద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మనమందరం కలిసి ప్రజాస్వామ్యాన్ని, ఈ దేశాన్ని రక్షించుకోవడానికి కోట్లాదిమంది ప్రజల త్యాగఫలితంగా మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలను దక్కించుకోవడానికి మనమందరం కలసికట్టుగా నరేంద్ర మోదీగారి నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, అలా పోరాడుతున్న చంద్రబాబు నాయుడుగారి వెనుక నిలిచి ఆయన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేద్దాం. రాజ్యాంగ వ్యవస్థలను పరిరక్షించుకుందాం,

ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న పెను ప్రమాదం నుంచి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని మీద్వారా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, implementation of A.P. Reorganization Act లఘుచర్చపైన మంత్రి అచ్చెన్నాయుడుగారు ప్రభుత్వ తీర్మానాన్ని ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మోదీగారు చూపిస్తున్న వివక్ష పట్ల శాసనసభలో చర్చించడం జరిగింది. ఈ చర్చలో 16మందికి పైగా పాల్గొన్నారు. వారందరికీ ప్రభుత్వం తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. 2014లో అపుడు కేంద్రంలోని జాతీయ పార్టీలు దక్షిణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బలవంతమైనదని, చంద్రబాబు నాయుడుగారు బలమైన నాయకుడని, ఆయన బలంగా ఉంటే ఢిల్లీలో వారి ఆటలు సాగవని రాజకీయ స్వార్థంతో మనకు ఇష్టం లేకపోయినా, మనం కోరుకోకపోయినా మన రాష్ట్రాన్ని రెండుగా విభజించిన సంగతిని తెలుగు ప్రజలు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు గుర్తు చేసుకోవాలని నేను కోరుతున్నాను.

4.00 PM

అధ్యక్షా, చాలా సందర్భాల్లో మనం చర్చించాం. విభజన ఏ రకంగా జరిగింది, ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి నష్టం జరిగింది, విభజన తరువాత జరిగిన పరిణామాలు కూడా అనేక సందర్భాల్లో చర్చించుకోవడం, అనేక రూపాల్లో మనం మాట్లాడుకుని నాలుగున్నర సంవత్సరాలైంది. అయితే ఈ దేశానికి రెండే, రెండు పార్టీలు, ఒకటి కాంగ్రెస్ పార్టీ, రెండు బిజెపి పార్టీ, ఒకసారి ఆ పార్టీ అధికారంలో ఉంటే, రెండవసారి ఇంకొక పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంటుంది. ఆరోజు మనకు ఇష్టం లేకపోయినా రాజకీయ స్వార్థంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విడదీసింది. రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగింది. అటువంటి సందర్భంలోనే సార్వత్రిక ఎన్నికలు వచ్చిన సంగతి కూడా గుర్తు పెట్టుకోవాలి. అయితే ఆరోజు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని, రాష్ట్రం దగా పడిందని, దగా పడిన రాష్ట్రానికి కేంద్రంలో ఒక ప్రభుత్వం అండగా ఉంటే జరిగినటువంటి నష్టాన్ని మనం పూరించుకోగలమనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీకి వ్యక్తిగతంగా నష్టం జరుగుతుందని తెలిసి, తెలుగుదేశం పార్టీకి సీట్లు తగ్గుతాయని తెలిసి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎలో, మోదీ గారితో, భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకున్న సంగతిని కూడా ఒక్కసారి గుర్తు చేసుకోవాలి. మోదీ గారితో కలిసి చంద్రబాబు నాయడు గారు వెళ్లారు కాబట్టే ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చారని చెప్పి

కొంతమంది బిజెపి నాయకులు, కొంత మంది వై.ఎస్.ఆర్.పార్టీ నాయకులు అవగాహన లేకుండా చాలా సందర్భాల్లో మాట్లాడుతున్నారు. వాళ్లందరికీ ఒకసారి క్లారిఫై చేయాలి.

అధ్యక్షా, 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు రాష్ట్రంలో జిల్లా పరిషత్తులకు, మండలాలకు, మునిసిపాలిటీలకు ఎన్నికలు జరిగాయి. ఆరోజు తెలుగుదేశం పార్టీ ఏ ఒక్క రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేస్తే ఆరోజు విజయ దుందుభి మ్రోగించాం. నియోజకవర్గాల వారీగా ఓట్లు మనం లెక్కపెట్టుకుంటే సుమారుగా 120 స్థానాల్లో తెలుగుదేశం పార్టీకి ఆధిక్యత వచ్చింది. అయితే తరువాత రాష్ట్ర ప్రయోజనాల గురించి, రాష్ట్రం దగా పడింది. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని బిజెపితో పొత్తు పెట్టుకుంటే 15, 20 స్థానాలు తగ్గిన సందర్భం కూడా ఒకసారి నేను జ్ఞాపకం చేస్తున్నాను. అయితే కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని బిజెపి పార్టీ, ఎన్డిఏతో కలిసి పోటీ చేశాం. ఆరోజు ప్రధానమంత్రి అభ్యర్థిగా మోదీ గారు ఆరోజు భారతీయ జనతా పార్టీగా, వారి పార్టీ మేనిఫెస్టోలో కూడా నిజమే, ఆంధ్రాకు దగా జరిగింది, రాష్ట్రానికి అన్యాయం జరిగింది. మేము అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తాం, ఆరోజు రాజ్యసభలో ఆనాడు ప్రధాన మంత్రి గారు మన్మోహన్ సింగ్ గారు 5 సంవత్సరాలంటే, దానికి మరో 5 సంవత్సరాలు కలిపి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తాం, విభజన చట్టంలో 0.1 శాతం కూడా తేడా లేకుండా మనసా, వాచా కర్మణా చట్టాన్ని అమలు చేస్తామని సాక్షాత్తూ భారత ప్రధాన మంత్రిగా ఒక జాతీయ పార్టీకి చెందిన వ్యక్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి వివిధ సభల్లో మాట్లాడి ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చిన సంగతిని మోదీ గారు, భారతీయ జనతా పార్టీ గుర్తు పెట్టుకోవాలి. మేము విశ్వసించాము. చంద్రబాబు గారు, మోదీ గారు కలిస్తే జరిగిన నష్టాన్ని పూర్తిస్తారు, విభజన చట్టంలో అంశాలన్నీ అమలు జరుగుతాయి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని రెండు పార్టీలను కలిపి అధికారంలోకి తీసుకు వచ్చిన సందర్భాన్ని ఒక్కసారి రాష్ట్ర ప్రజానీకానికి గుర్తు చేస్తున్నాను. అధికారంలోకి వచ్చాం. చాలా ఆనందపడ్డాం. మనం నమ్మిన పార్టీ, మనం సహకరించిన ప్రభుత్వం, ఢిల్లీలో వచ్చింది, మనకు కష్టాలు తీరతాయని మనం ఊహించాం. ఈరోజు నాలుగున్నర సంవత్సరాలైంది. మోదీ గారితో నాలుగు సంవత్సరాలు కాపురం చేసిన తరువాత, ఈరోజు చంద్రబాబు నాయుడు గారు స్వార్థంతో బయటకు వచ్చారని కొంత మంది మాట్లాడుతుంటే ఈరోజున ఒక ప్రజా ప్రతినిధిగా బాధపడుతున్నాను. మాకు స్వార్థం దేనికి? మాకేమి అవసరం ఉంది? చంద్రబాబు నాయుడు గారికి ఈ రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది జనాభా జీవితాంతం రుణపడినా సరే ఆయన రుణం తీర్చుకోలేము. రాష్ట్రానికి ఆర్థికంగా ఇబ్బందులున్నాయి, రాష్ట్రానికి రాజధాని లేదు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ అడుగడుగునా అడ్డు పడుతున్నది. కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, మోదీ గారు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నా సరే ఇన్ని కష్టాలున్నటు వంటి రాష్ట్రంలో ప్రజలకు కష్టం తెలియకుండా పరిపాలించినటువంటి చంద్రబాబునాయుడు గారికి రాష్ట్ర ప్రజల తరఫున హృదయపూర్వకంగా ఒక సభ్యుడిగా అభినందించాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నాలుగున్నర సంవత్సరాలైంది. ఈరోజు నేను చాలా బాధపడ్డాను. మీరు ఈరోజైనా సరే ఒక గౌరవం తీసుకు వస్తారని అనుకున్నాను

(బిజెపి సభ్యుల నుద్దేశించి). మీరు ఇప్పటికే ప్రజల్లో చాలా పలుచన అయిపోయారు. ఇది నేను అనడం కాదు. మీ హృదయాలను అడిగితే తెలుస్తుంది. మీ మనసులను అడిగితే తెలుస్తుంది. బిజెపి పార్టీ అన్నా, కమలం గుర్తన్నా ప్రజల వద్దకు వెళితే ప్రజలు ఛీ కొడుతున్నారని మీకు తెలిసినా సరే ఆత్మాభిమానాన్ని చంపుకుని మీ పార్టీ గురించి ఈరోజు ఈ రకంగా మాట్లాడటం పట్ల నాకు ఒక బాధ, ఆవేదన కలిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు విష్ణుకుమార్ రాజు గారి ప్లేసులో నేనుంటే ఈరోజే శాసనసభ సాక్షిగా పార్టీకి రాజీనామా చేసేవాణ్ణి. ఎందుకంటే ఈరోజు మీరు ఎంఎల్ఏ అయ్యారంటే, ఈరోజు మీరు విశాఖపట్టణంలో గెలిచారంటే కారణం బిజెపికి ఓట్లు వేస్తే ఎంఎల్ఏగా, లోక్‌సభ సభ్యుడిగా గెలిస్తే విశాఖపట్టణానికి రైల్వేజోన్ వస్తుందనే ఉద్దేశంతో ఓట్లు వేశారు తప్ప ఏదో మనం గొప్పవాళ్లమని, లేకపోతే మనం ఏదో అందగాళ్లమని మనకు ఓట్లు వేయలేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఈ రాష్ట్రంలో విభజన చట్టంలో అంశాలు అమలు చేయకపోయినా, ఈ రాష్ట్రానికి నష్టం చేసినా, సాక్షాత్తూ ఆ పట్టణంలో గెలిచిన శాసనసభ్యుడిగా విభజన చట్టంలో పెట్టి నాలుగు సంవత్సరాలుగా ప్రతీ సంవత్సరం చందమామ రావే, చందమామ రావే అన్నట్లుగా ఇస్తున్నాం, ఇస్తున్నాం అని ప్రతీ రోజూ చెప్పి చివరి బడ్జెట్‌లో కూడా ఇవ్వకపోతే ఈరోజు మీరు రాజీనామా పార్టీకి చేస్తే మా అందరి కంటే ఈరోజు ప్రజలలో ఒక మంచి వ్యక్తిగా నిలిచి పోయేవారు. కానీ ఎందుకు ఇలాగ చేస్తున్నారో నేను బాధపడుతున్నాను అని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మేము చేసిన తప్పేంటి? నాలుగున్నర సంవత్సరాలుగా నేను ముఖ్యమంత్రి గారిని ఒకసారి అడిగాను. ముఖ్యమంత్రి గారూ అమరావతి రాజధాని ఫౌండేషన్‌కు ప్రధానమంత్రి గారు వచ్చారు. మేము కూడా అక్కడున్నాం. నలభై సంవత్సరాలు సీనియారిటీ ఉన్న నాయకుడు. మచ్చలేని నాయకుడు. అనుభవం ఉన్న నాయకుడు. సాక్షాత్తూ ఒక ప్రధానమంత్రిగా మోదీ గారు వచ్చిన తరువాత 22 సార్లు సార్, సార్ అని పిలిచారు. సార్, సార్ అన్నిసార్లు పిలిచారంటే కనీసం ఇగో కూడా తప్పించుకుని రాష్ట్రానికి న్యాయం చేస్తారని ఆ ఆలోచనతో నేను అన్నాను తప్ప ఇంకొకటి కాదని ముఖ్యమంత్రి గారు చెప్పిన సంగతిని ఒక్కసారి గుర్తు చేసుకోమని కోరుతున్నాను. మేము ఏమి అడిగాం. తెల్లవారినప్పటి నుంచీ మాట్లాడుతున్నారు, మీరు అడిగినవి ఇచ్చాం. అడగనివి ఇచ్చాం. చట్టంలో లేనివి ఇచ్చామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారు. ఒకసారి మీరు అడగాలి. రాజ్యాంగబద్ధంగా మనం కూడా ఈ దేశంలో పౌరులం. ఈ దేశంలో ఒక రాష్ట్రం మనకు ఉంది. ఈ రాష్టంలో మనం కూడా కేంద్రానికి పన్నులు చెల్లిస్తుంటే మనకు రావలసిన 42 శాతం వాటా చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా మనకు రావాలి. ఆ వాటాలో వచ్చిన నిధులు తప్ప ప్రత్యేకంగా ఉన్నటు వంటి NREGS గానీ, కొన్ని ప్రాజెక్టులలో మనం తెలివి ఉపయోగించి చేసుకున్న కార్యక్రమాలు తప్ప రాష్ట్రం విడిపోయిందని,కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని ఒక్క పైసా నాలుగున్నర సంవత్సరాల్లో ఇవ్వలేదనే సంగతిని గుర్తు పెట్టుకోమని చెబుతున్నాను.

4.10 PM

ఏ విషయంలో మీరు చేశారు? ఒక్క విషయంలో ఈ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక్క కార్యక్రమం చేశామని చెప్పమంటే చెప్పలేని పరిస్థితి. ఒకప్రక్క ఇంకొకళ్లు మాట్లాడతారు. చంద్రబాబు నాయుడు గారిది రెండు నాలుకల ధోరణి అని, మొన్నటివరకు ప్రత్యేక హోదా అన్నారు, ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకున్నారు, కేంద్రంలో ఉన్న అరుణ్‌జైట్లీగారు ప్రకటిస్తే అందరూ డబ్బా కొట్టాం, అందరం పొగిడామని మాట్లాడుతున్నారు. వాస్తవం, పొగిడాము. పొగడలేదని చెప్పలేదు. సాక్షాత్తు 130 కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక ప్రధానమంత్రి, ఒక వ్యక్తిగా అబద్ధమాడాలంటే మనకు ఒక ఆత్మ ఉంటుంది. సాక్షాత్తు 130 కోట్ల జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాన మంత్రి మోది గారు అబద్ధమాడతారంటే మనమేమైనా నమ్ముతామా? మనమేమైనా ఊహిస్తామా? ఆరోజు మోదీగారు మీకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నాకు ఉంది. కానీ 14వ ఆర్థిక సంఘం ఒక నిబంధన పెట్టింది ఇవ్వకూడదని, ఒక్క ప్రత్యేక హోదా తప్ప అందులో ఉన్న ప్రతి అంశాన్ని ఒక్క పేరు తప్ప, ప్రతి అంశాన్ని కలిపి ఒక ప్యాకేజీగా ఇస్తామనంటే చంద్రబాబు నాయుడు గారు దానికి అంగీకరించడం తప్పా అని నేను అడుగుతున్నాను. పోనీ అది చెప్పారు దానిని కూడా ఇవ్వకుండా ఇంకొక రెండు సంవత్సరాలు మాయ మాటలు చెప్పి, దానిని కూడా కాలయాపన చేశారు. ఈరోజు చాలా మంది అంటున్నారు. చంద్రబాబు నాయుడు గారు, తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టింది. ఆ పార్టీతో ఈరోజు అంటకాగుతున్నారని కొంత మంది తెలివి తక్కువ వాళ్లు విమర్శిస్తున్నారు. ఈరోజు నేను ఈ శాసన సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఈ దేశంలో ఉన్న తెలుగు వారికి తెలియజేస్తున్నాను. ఆరోజు 1982లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ పుట్టింది వాస్తవం. ఎందుకు పుట్టింది? ఆరోజు ఢిల్లీలో తెలుగు వారి ఆత్మగౌరవం నడిబజార్లో అవమానపడుతున్నప్పుడు, రాజ్యాంగ వ్యవస్థలన్నీ కుప్పకూలినప్పుడు, తెలుగు దేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టింది. 36 సంవత్సరాల తర్వాత ఆరోజు కాంగ్రెస్ పార్టీ దేశానికి, తెలుగు వారికి ఎంత అన్యాయం చేసిందో అంతకంటే ఎక్కువ అన్యాయం ఈరోజు బీజేపీ – మోదిగారు చేస్తున్నారు కాబట్టే 30 సంవత్సరాలపాటు వ్యతిరేకంగా ఉన్న కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు ఏదైతే ప్రత్యేక హోదాగానీ, విభజన చట్టంలో ఉన్న 18 అంశాలు గానీ, ఒక్కటంటే ఒక్కటి కూడా మీరు నెరవేర్చారా? అని అడుగుతున్నాను. ఈరోజు పోలవరం ప్రాజెక్టు, కొంత మంది అద్దె మైకులుంటారు. వారికేమి పని ఉండదు. వారి పేరే అద్దె మైకు. ఆంధ్రప్రదేశ్‌కి రావడం చంద్రబాబు నాయుడు గారిని విమర్శించడం, ఏదో ఒక అభాండం వేయడం వెళ్లిపోవడం తప్ప, అందులో

పూర్వాపరాలు ఎవరూ ఆలోచించిన పరిస్థితులు కనిపించలేదు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు అంట, అది కేంద్రంలో ఉన్న ప్రభుత్వమే చేయాలి. చంద్రబాబు నాయుడు గారు లంచాల గురించి రాష్ట్ర ప్రభుత్వం చేయిస్తుందని కొంత మంది అవివేకులు మాట్లాడతారు. మాకు అవసరం ఏమి ఉంది. ఈరోజు నేను అడుగుతున్నాను. స్వతంత్ర్య భారతదేశంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో ప్రభుత్వాలు, ఈ దేశంలో అనేక ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా ప్రకటించారు. ఆ విధంగా ప్రకటించిన ఏ ప్రాజెక్టునైనా కనీసం అయిదు శాతం, పది శాతం, పదిహేను శాతమైన ఎక్కడైనా పనులు జరిగాయా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఆ రోజు నీతి అయోగ్, ఈ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావాలంటే రాష్ట్రంలో ఉన్న చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యపడుతుందని, ఆ ప్రాజెక్టును మనకు ఇస్తే ఈరోజు రికార్డు స్థాయిలో మన గౌరవం పెరిగింది. పోలవరం ప్రాజెక్టు గిన్నీస్ రికార్డుల్లో ఎక్కిందంటే మనందరం గర్వపడాలి. ఏదో దేవినేని ఉమానో చంద్రబాబు నాయుడో, అచ్చెన్నాయుడో కాదు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అయిదు కోట్ల మంది జనాభా గర్వపడే విధంగా పోలవరం ప్రాజెక్టును తీసుకెళ్లితే దానికి హర్షించడానికి నోరు రాకపోతే సైలెంట్‌గా ఉండాలి తప్ప రాత్రింబవళ్లు కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు గారిని, ప్రభుత్వాన్ని విమర్శించడం సమంజసం కాదు. దానికి న్యాయంగా రావాల్సిన బిల్లులను కూడా ఆరేడు మాసాల నుంచి ఇవ్వడం లేదు. డీపీఆర్ ఇవ్వడం లేదు. దాని గురించి మీరు మాట్లాడి ఏదైనా ఒకటి సాధిస్తే దాని వల్ల మీకు మంచి జరుగుతుంది తప్ప స్వార్థం గురించి మాట్లాడితే ఉపయోగాలుండవని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు అమరావతి గురించి చాలా మంది మాట్లాడారు. చాలా సమయం అయ్యింది మనందరం వెళ్లాలి. నేను దాని జోలికి పోవడం లేదు. ఇప్పటికైనా సరే, భారతీయ జనతా పార్టీ చిట్టచివరి బడ్జెట్లోనైనా సరే ఆంధ్రప్రదేశ్‌కి ఈ సహకారం అందిస్తున్నాం, ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలు చేస్తామని, ఏదైనా ప్రకటన వస్తుందని అనుకున్నాం. కానీ ఉదయం పీయూష్ గోయల్ గారు బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. ఎంత బాధ అంటే, ఇంత ఆవేదనతో కేంద్రం మనకు అన్యాయం చేసిందని ధర్మపోరాటాలు చేసి, దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి చంద్రబాబు నాయుడు గారు పోరాటం చేస్తుంటే, ఆ పోరాటాన్ని చూసైనా మన రాష్ట్రం పేరు, మన రాష్ట్రానికి ఈ సహాయం చేస్తామని, ఎక్కడైనా ఒక ప్రకటన వస్తుందని చూస్తే ఆంధ్రప్రదేశ్ అనే ఒక్క ప్రకటన ఈరోజు వినిపించలేదంటే ఇది మన ఆత్మగౌరవానికి తగిలిన దెబ్బ కాదా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు చేసిన తప్పేంటి? చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి చేసిన అన్యాయం ఏమిటి? మీరు అన్యాయం చేస్తున్నా రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ అడుగడుగునా అడ్డు పడుతున్నా

అన్నింటినీ అధిగమించి ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా ఉండటమే చంద్రబాబు నాయుడు గారు చేసిన తప్పా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఉన్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారి సాక్షి పేపర్‌ని చదివితే ప్రత్యేక హోదా మా పేటెంట్ హక్కు అంటున్నాడు. ప్రత్యేక హోదా పోరాటాన్ని నేనే మొట్టమొదట మొదలుపెట్టానంటున్నాడు. అందులో కూడా రాజకీయ స్వార్థం ఉంది. నేను అడుగుతున్నాను. నీకు ప్రత్యేక హోదా పేటెంట్ హక్కైతే, నీవే ప్రత్యేక హోదా గురించి పోరాటం చేశావంటే, నేను ఈ శాసనసభ ద్వారా అడుగుతున్నాను. నీవు పాదయాత్రను ప్రారంభించావు. ప్రారంభించిన ప్రతి ఊర్లో చంద్రబాబు నాయుడు గారు, మోది గారు ఒకటైపోయారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారు. ప్రత్యేక హోదా గురించి చంద్రబాబు నాయుడు మాట్లాడటం లేదని, ప్రతి రోజు నీవు మాట్లాడావు కాదా! ఎప్పుడైతే భారతీయ జనతా పార్టీ అన్యాయం చేసిందో, మోది గారు ఎప్పుడైతే మన మీద కక్షతో అన్యాయం చేశారో, మొట్టమొదట ఎన్‌డీఏ నుంచి బయటకొచ్చాం. మీరు ఎక్కడైనా చూడండి, ఒక ప్రాంతీయ పార్టీ, ఒక ముఖ్యమంత్రి, సాక్షాత్తు ప్రధాన మంత్రి మీద ఒంటికాలుతో పోరాటం చేస్తున్నారు. ఎక్కడైనా సరే ఇటువంటి పరిణామం ఉందా? ఈ రాష్ట్రంలో అయిదు కోట్ల మందికి జరిగిన అన్యాయం గురించి, నాకేమైనా పర్వాలేదని ఒంటికాలుతో పోరాటం చేస్తుంటే, ఈరోజు జగన్మోహన్‌రెడ్డి, ఎప్పుడైతే బీజేపీ నుంచి మనం బయటకొచ్చామో, ఆ రోజు వరకు మమ్మల్ని తిట్టేవాడు, మొత్తం రికార్డ్స్ ఉంటాయి చూడండి. ఏ పాదయాత్రలో ఎక్కడ మాట్లాడినా సరే, మేము – బీజేపీ కలిసి ఉన్నంతవరకు, ప్రతిరోజు ప్రత్యేక హోదా గురించి, ప్రతి రోజు చంద్రబాబు గురించి మాట్లాడేవాడు కదా! మేము బయటకు వచ్చిన తర్వాత పాదయాత్రలో ఇచ్చాపురం వరకు వచ్చాడు. ఒక్కరోజైనా సరే, బీజేపీ గురించి గానీ, ప్రత్యేక హోదా గురించి గానీ, ఈ రాష్ట్రానికి కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్న అన్యాయం గురించి గానీ, ఒక్క రోజంటే ఒక్క రోజైనా మాట్లాడాడా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను.

ఈరోజు బీజేపీ ప్రధాన పార్టీ అయితే, వైఎస్ఆర్ పార్టీ సిస్టర్ పార్టీగా తయారైయ్యింది. ఈ రెండు పార్టీలకు అనుసంధానం చేయడానికి ప్రక్కనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనుసంధానకర్తగా తయారయ్యాడు. మీ ముగ్గురు కలిసి చంద్రబాబును ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. చంద్రబాబు నాయుడ్ని ఇబ్బంది పెట్టాలంటే, మీ ముగ్గురే కాదు ఎవరి తరం కాదు. ఎందుకంటే అయిదు కోట్ల మంది ఆంధ్రులు అభిమానించే నాయకుడు కాబట్టి, ఈ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామి రాష్ట్రంగా తయారు చేస్తున్న నాయకుడు కాబట్టి, మీరెంతమంది ఒక్కటైనా సరే చంద్రబాబును ఏమి చేయలేరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు మీరు అన్యాయం చేశారు. చివరివరకు పోరాటం చేశాం. ఇక

మాకున్నదేమిటి? రేపు మోది గారిని గద్దె దించాలి. మాకు అనుకూలమైన ప్రభుత్వాన్ని ఢిల్లీలో గద్దెనెక్కించాలి. ఈ నాలుగున్నర లేక అయిదు సంవత్సరాలు ఈ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వడ్డీతోసహా మనం తీసుకురావాలని ఈరోజు ధర్మ పోరాటం మనం చేస్తున్నాం.

4.20 PM

వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సిస్టర్ పార్టీగా తయారైంది. ఈ రెండు పార్టీలకు అనుసంధానం చేయడానికి ప్రక్కనున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగారైన శ్రీ కె. చంద్రశేఖరరావు గారు ఆయనొక అనుసంధాన కర్తగా తయారయ్యారు. మీ ముగ్గురు కలిసి చంద్రబాబు నాయుడు గారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కానీ, చంద్రబాబు నాయుడు గారిని ఇబ్బంది పెట్టాలంటే, మీ ముగ్గురే కాదు ఎవరి తరం కాదు. ఎందుకంటే, ఐదు కోట్ల మంది ఆంధ్రులు అభిమానించే నాయకుడు కాబట్టి. ఈ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా తయారు చేస్తున్నటువంటి నాయకుడు కాబట్టి మీరెంత మంది ఒకటైనా సరే చంద్రబాబు నాయుడు గారిని ఏమి చేయలేరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు మీరు రాష్ట్రానికి అన్యాయం చేశారు. మేం చివరి వరకు పోరాటం చేశాం. ఇక మా ముందు ఉన్నదేమిటి? రేపు రాబోయే ఎన్నికల్లో శ్రీ నరేంద్ర మోదీ గారిని గద్దెదించాలి. మాకు అనుకూలమైనట్టి ప్రభుత్వాన్ని కేంద్రంలో, ఢిల్లీలో గద్దెనెక్కించాలి. ఈ నాలుగున్నర, ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రానికి జరిగినటువంటి నష్టాన్ని వడ్డీతో మనం తీసుకురావాలని ఈరోజు మనం ధర్మపోరాటం చేస్తున్నాం. ఆ దిశగా దేశంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలను ఏకం చేస్తున్నాం. ఎప్పుడైతే రాజకీయ పార్టీలన్నీ ఏకమయ్యాయో, నరేంద్ర మోది గారికి వణుకు పుడుతోంది. ఈరోజు మీరందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పర్యటనల పేరుతో వస్తున్నారు. పూటకొక మంత్రి పర్యటనకు వస్తున్నారు. రోజు తప్పించి రోజు ఒక మంత్రి పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ అమిత్ షా గారు బస్సు యాత్రను నిర్వహిస్తారట. నరేంద్ర మోది గారే సాక్షాత్తు గుంటూరుకు వచ్చి బహిరంగ సభ పెడతారట. కానీ, మీరు తల క్రిందకు పెట్టి కాళ్లు పైకి పెట్టినా సరే మీ పార్టీ వాళ్లు కనీసం వార్డు మెంబర్‌గా కూడా గెలవలేరు. (భారతీయ జనతా పార్టీ సభ్యుల వైపు చూస్తూ ప్రసంగాన్ని కొనసాగించసాగారు) ఆ విషయం మీకు కూడా తెలుసు. (ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు) ఈ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే, ఎం.పి. కాదు, గ్రామ పంచాయతి సర్పంచ్‌గా కాదు, చివరకు వార్డు మెంబర్‌గా కూడా గెలవలేరనేది మీకు కూడా తెలుసు. అయినా సరే ఈ రాష్ట్ర పర్యటన నిమిత్తం ఎందుకు ఇంత మంది కేంద్ర మంత్రులు వస్తున్నారు? ఎందుకు ప్రధానమంత్రి గారు పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వస్తున్నారు? ఎందుకు సమావేశాలు పెడుతున్నారంటే, చంద్రబాబు నాయుడు గారిని దెబ్బతియ్యాలి. తద్వారా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి లబ్ధి చేకూర్చాలని ఈ లాలూచీ రాజకీయంతో మీరు రాజకీయాలు చేస్తుంటే మీరు మనుగడ సాధించలేరని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ మధ్య చంద్రబాబు నాయుడు గారు అందరినీ ఏకం చేయాలని దేశం మొత్తం తిరుగుతూ ఉంటే, వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు దాన్ని కూడా విమర్శిస్తున్నారు. ఏమనంటే, చంద్రబాబు నాయుడు గారు

ఉదయం పూట మమత బెనర్జి గారి దగ్గరకు వెళ్లి టిఫిన్ చేస్తారు, అఖిలేశ్ యాదవ్ గారి దగ్గరకు వెళ్లి టీ త్రాగుతారని మాట్లాడుతూ చివరకు దాన్ని కూడా అడ్డం పెట్టుకుని విమర్శలు చేస్తున్నారు. కానీ, నేను వారిని అడుగుతున్నాను. చంద్రబాబు నాయుడు గారు ఎక్కడకు వెళ్లినా సాదరంగా స్వాగతం పలికి ఆయన్ను ఆహ్వానిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారిని నేను అడుగుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్ప నీవు ఏ రాష్ట్రానికి వెళ్లినా సరే కూర్చున్నవాడైనా సరే మిమ్మల్ని చూసి లేచి నిలబడతాడా అని అడుగుతున్నాను. అదే నీకు, చంద్రబాబు నాయుడు గారికి ఉన్నటువంటి తేడా అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. దానికి కూడా ఉదాహరణగా కేంద్రంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమైన ఎన్.డి.ఎ. పైన సాధారణంగా ఉన్నటువంటి ఒక ప్రాంతీయ పార్టీ ఈ దేశ చరిత్రలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ప్రాంతీయ పార్టీ కేంద్ర ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన పరిస్థితిని మనం ఎప్పుడైనా చూశామా? కానీ, చంద్రబాబు నాయుడు గారు ఒక ప్రాంతీయ పార్టీగా ఇరవై మంది ఎం.పి.లతో అవిశ్వాసం పెడితే పదహారు పార్టీలు ముందుకు వచ్చి సపోర్ట్ చేశాయి. అది నాయకుడికి ఉండాల్సిన లక్షణాలు. అది నాయకుడి మీద ఉన్నటువంటి విశ్వాసమనేది గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు ఉదయమే గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. మీరు కూడా చాలా గొప్పలు చెప్పారు. ఈరోజు నేను ఎంత బాధపడుతున్నాను. అందులో విష్ణుకుమార్ రాజు గారు కూడా ఉన్నారు. మేమంతా వెనుకబడిన ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం మరియు విశాఖపట్టణం జిల్లాలతో పాటు రాయలసీమ జిల్లాల నుంచి వచ్చినా వాళ్లం. కేంద్రం బుందేల్‌ఖండ్ ప్యాకేజీ అన్నారు. దాని పరిస్థితి, ఊసే లేదు. కనీసం రూ. 350 కోట్లు అన్నారు. ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కు తీసుకున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. దాని గురించి మళ్లీ చెప్పనవసరం లేదు. అంటే, ఇవన్నీ కక్షపూరిత చర్యలు. గొప్పగా 11 ఇనిస్టిట్యూషన్స్ రాష్ట్రానికి ఇచ్చామని చెబుతున్నారు. కానీ, 11 ఇనిస్టిట్యూషన్స్ ను ఏర్పాటు చేస్తున్నామని పేపర్లల్లో చెప్పి, మనం భూమి ఇచ్చి, కాంపౌండ్‌వాల్స్ కడితే, మరి ప్రక్కనే మా సోదరులు మాణిక్యాల రావు గారు ఉన్నారు. వాళ్ల ఊరైన తాడేపల్లిగూడెంలో కూడా ఒక ఇనిస్టిట్యూట్ వచ్చింది. కానీ, నీవు ఎప్పుడైనా ఇనిస్టిట్యూట్ ఏర్పాటు పూర్తి అవుతుందని అనుకోగలవా ఈ రకంగా నిర్మాణం జరిగితే? (ఆ సందర్భంలో భారతీయ జనతా పార్టీ సభ్యులైన శ్రీ పైడికొండల మాణిక్యాల రావు గారి వైపు చూస్తూ గౌరవ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు ప్రసంగించసాగారు).

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు: పూర్తి అయిపోయింది.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు: ఏమంటే, అది మా తప్పు అని అంటారు. నీవు ఎప్పుడైనా సరే, నీ లైఫ్‌లో ఈ రకంగా నిధులు కేటాయిస్తే మీ ఊరిలో ఏర్పాటు కాబోతున్నటువంటి కేంద్ర ప్రభుత్వ ఇనిస్టిట్యూట్ నిర్మాణం పూర్తి అవుతుందని మనం ఊహించగలమా, కలగనమనగలమా? ఇవన్నీ పేరుకు మాత్రమే కార్యక్రమాలన్నీ చేస్తున్నారు. ఏది ఏమైనా సరే, నేను ఒకటే ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

ఈరోజు ప్రజలెంతో ఆవేదనతో ఉన్నారు. ప్రజలెంతో కోపంతో ఉన్నారు. ఒక సామాన్యమైనటువంటి జె.ఎ.సి. (జాయంట్ యాక్షన్ కమిటీ) ఈరోజున నిరసన తెలియజేసే కార్యక్రమం నిమిత్తం బంద్‌కు పిలుపునిస్తే, ఈరోజున ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకువచ్చి సహకరించిన కారణంగా బంద్ విజయవంతమైందంటే దానికి కారణం ఐదు కోట్ల ఆంధ్రులే. ఈ విధంగా వారి ఆత్మ రగిలిపోతోంది. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసింది. దానికి జగన్మోహన్ రెడ్డి కలిసి వత్తాసు పలుకుతున్నాడు. ఓ.కె. కావాలంటే రాజకీయాలు చేసుకోవచ్చు. ఎలక్షన్స్‌లో పోరాటం చేయెచ్చు. కానీ, రాష్ట్రానికి అన్యాయం జరుగుతూ ఉంటే ఒక్క మాట కూడా మాట్లాడనటువంటి వ్యక్తి మనకు ఈరోజున రాష్ట్రంలో ప్రతిపక్షనాయకుడని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఉదయమే గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నీ చెప్పారు. మళ్లీ నేను చెప్పనవసరం లేదు. ఏది ఏమైనా సరే, నేను ఒకటే రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. చివరకు ఈనాడు కేంద్రం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కూడా మన రాష్ట్రానికి ఒక పైసా కూడా నిధులు కేటాయించలేదు. కానీ, ఇవ్వకపోయినా పర్వాలేదు. ఈరోజు దేశంలో బి.జె.పి.కి వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకటౌతున్నాయి. ఈరోజు మా నాయకుడు ఢిల్లీ వెళ్లారు. ఈ సమావేశం జరుగుతోంది. రేపు భవిష్యత్తులో ఢిల్లీలో బి.జె.పి. వ్యతిరేక ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తుంది. తప్పనిసరిగా ఆ ప్రభుత్వం మన నాయకుడి సహకారంతో వస్తే మన కష్టాలన్నీ తీరుతాయని ఆ రకంగా మనమందరం సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈరోజు రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలు ఒకే మాటతో ఉండాలి. ఎవరైతే చిత్తశుద్ధితో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నారో, ఎవరైతే రాష్ట్ర ప్రగతికి, సంక్షేమం కోసం సహకరిస్తున్నారో, ఎవరైతే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్నారో వారికి మీరందరు కూడా నిండు హృదయంతో ఆశీర్వదించాలని, గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మీరెప్పుడూ అండగా ఉండాలని శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తూ, కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం మనకు చేసినటువంటి అన్యాయానికి, ఈరోజు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు విషయంలో మనకు చూపించినటువంటి వివక్షకు ఇప్పటికే నాలుగుసార్లు శాసనసభ ద్వారా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. కానీ, ఉలుకు లేదు, పలుకు లేదు. చిట్టచివరిగా మరొక తీర్మానం చేసి కేంద్రానికి పంపిద్దాం. ఈ తీర్మానానికైన కేంద్రం చలించైనా సరే కనీసం మన రాష్ట్రానికి కొంతవరకైనా న్యాయం చేస్తారని చెప్పి నేను అనుకుంటూ, మీరు అనుమతిస్తే, ఈ తీర్మానాన్ని సభలో ప్రవేశపెడతానని చెప్పి గౌరవ సభాపతి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, I request Minister for Transport and B.C.Welfare to move the Resolution.

శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు: స్పీకర్ సార్,

"ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్ష పూరిత తీరు పట్ల శాసనసభ తీర్మానం

'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014' లోని అంశాలు ఆనాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష పూరిత తీరు పట్ల రాష్ట్ర శాసనసభ తీవ్ర ఆందోళనను నిరసనను వ్యక్తం చేస్తున్నది.

విభజన చట్టం ప్రకారం రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఆర్థిక సాయం చేయాలి, రాష్ట్రానికి రైల్వేజోన్ రావాలి, ఉక్కు కర్మాగారం స్థాపించాలి, ఓడరేవు రావాలి, పెట్రో కెమికల్ పరిశ్రమ ఏర్పాటు కావాలి, అనేక విద్యా, పరిశోధన సంస్థలు ప్రారంభించాలి, ఉమ్మడి రాష్ట్రంలోని సంస్థల విభజన పూర్తి కావాలి. విభజన బిల్లు రాజ్యసభలో ఆమోదింపచేయడానికి ఆనాటి ప్రధానమంత్రి ఆరు హామీలతో కూడిన ప్రకటన చేశారు. అందులో ముఖ్యమైనవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం, 2014-15 సంవత్సరానికి రెవిన్యూ లోటును భర్తీ చేయడం, బుందేల్‌ఖండ్, కోరాపుట్-బోలంగిర్-కలహండి తరహాలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేకసాయాన్ని అందించడం.

రైల్వేజోన్ ఇవ్వడం కుదరదంటున్నారు. ఉక్కు కర్మాగారం లాభసాటి కాదంటున్నారు. ఓడ రేవుకు అభ్యంతరాలు పెడుతూ తాత్సారం చేస్తున్నారు. పెట్రో కెమికల్ పరిశ్రమకు సుమారు ఐదు వేల కోట్ల రూపాయల వయబిలిటీ ఫండింగ్ భారం రాష్ట్రం భరించాలంటున్నారు. విద్యా సంస్థల శాశ్వత భవన నిర్మాణాల కోసం అరకొర నిధులు కేటాయించారు. అందువలన ఇవి వచ్చే ఇరవై యేళ్లకైనా పూర్తవుతాయా అన్న సందేహం కలుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలోని సంస్థల విభజన నత్తనడక నడుస్తోంది. విజయవాడ, గుంటూరు పట్టణాలకు డ్రైనేజి కోసం ఇచ్చిన డబ్బు కూడా రాజధాని అమరావతికి ఇచ్చినట్లు చెప్పడం శోచనీయం. యుటిలైజేషన్ సర్టిఫికేట్లు ఇచ్చినా ఇవ్వలేదన్నట్లు ప్రకటనలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఇస్తున్న సాయం నామమాత్రంగా ఉంది. ఇచ్చిన రూ.350 కోట్లు తిరిగి వెనుకకు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధం. బుందేల్‌ఖండ్, కోరాపుట్-బోలంగిర్-కలహండి తరహా సాయం ఇవ్వలేదు.

రాష్ట్రం పట్ల కేంద్రం అవలంబిస్తున్న ఈ కక్షపూరిత ధోరణిని శాసనసభ తీవ్రంగా ఖండిస్తోంది. పోలవరం మన రాష్ట్రానికి జీవనాడి. మన ప్రజల చిరకాల స్వప్నం. ఏడు ముంపు మండలాలను మనకు బదలాయించిన తర్వాత కేంద్రం నుంచి అందాల్సిన సాయం మందగించడం దురదృష్టకరమని శాసనసభ భావిస్తోంది. మనం ఖర్చు చేసిన రూ. 3,818 కోట్లు కేంద్రం నుంచి ఇంకా రావల్సి ఉంది. ఇంతే కాకుండా రివైజ్డ్ డి పి ఆర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తూ పోలవరం ప్రగతికి కేంద్రం మోకాలడ్డుతున్న వైనాన్ని ఈ శాసనసభ తీవ్రంగా ఆక్షేపిస్తోంది.

పదునాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సుల దరిమిలా ప్రత్యేకహోదా ఇవ్వడం సాధ్యం కాదని, ఇప్పుడు హోదా కలిగి ఉన్న రాష్ట్రాలకు కూడా కొనసాగించబోమని కేంద్రం చెప్పింది. హోదా బదులు దానికి సరిసమానమైన ప్రయోజనాలు కలిగించే ప్రత్యేక సహాయాన్ని ఇస్తామన్నారు. అయితే ఈ ప్రత్యేక సహాయం నుంచి మన రాష్ట్రానికి రావల్సిన నిధులు అసలు రాకపోగా, ప్రత్యేక హోదా రాష్ట్రాలకు పన్ను రాయితీలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు కొనసాగిస్తున్నారు. పదునాల్గవ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వద్దంటూ ఎక్కడా చెప్పలేదనీ, అది తమ పరిధిలోని అంశం కాదనీ ఆ సంఘం అధ్యక్షులు, సభ్యులు బహిరంగంగా చెప్పారు.

ప్రత్యేక హోదా ఇవ్వద్దని ఆర్థిక సంఘం చెప్పనప్పుడు, రాయితీలు ప్రోత్సాహకాలు ప్రస్తుత హోదా రాష్ట్రాలకు కొనసాగిస్తున్నప్పుడు మన రాష్ట్రానికి ఎందుకు నిరాకరిస్తున్నారని కేంద్రాన్ని ఈ శాసనసభ ప్రశ్నిస్తోంది.

చట్టంలో పేర్కొన్న అంశాలు, రాజ్యసభలో ఇచ్చిన హామీల అమలు అసంపూర్తిగాను, ఆలస్యంగాను జరగడం పట్ల రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి 29 సార్లు ఢిల్లీ వెళ్లి ఈ విషయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి పదే పదే తీసుకువెళ్లినా కేంద్రం నిర్లక్ష్యం ప్రదరిస్తోంది. రాష్ట్రానికి చట్టపరంగా దక్కాల్సిన అంశాల పట్ల కేంద్ర ప్రభుత్వంలోని బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వారు హేళనగా మాటాడడాన్ని ఈ శాసనసభ తీవ్రంగా పరిగణిస్తోంది.

కో ఆపరేటివ్ ఫెడరల్ వ్యవస్థలో కేంద్రానికి అన్ని రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి పట్ల బాధ్యత ఉంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల అభీష్టానికి విరుద్ధంగా, అన్యాయంగా విభజన జరిగి కష్టాలలో ఉన్న నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల ఆ బాధ్యత మరింత ఎక్కువ. మనం నిలదొక్కుకుని, దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా ఎదిగేంత వ రకు కేంద్రం చేయూత అందించాలి. కాని అందుకు భిన్నంగా వివక్ష పూరిత ధోరణిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటం దుర్మార్గంగా ఈ శాసనసభ భావిస్తుంది. చట్టంలో లేనివీ, పార్లమెంటు సాక్షిగా ప్రధాని ఇచ్చిన హామీలలో లేనివీ మనం అడగడం లేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలు, ఆనాటి ప్రధానమంత్రి రాజ్యసభలో ప్రకటించిన రాయితీలతో కూడిన ప్రత్యేకహోదాతో పాటు న్యాయమైన డిమాండ్లని కేంద్రం ఇప్పటికైనా గుర్తించి న్యాయం చేయాలని, సత్వరమే అమలు చేయాలని కోరుతూ శాసనసభ తీర్మానిస్తున్నది."

4.30 PM

MR. SPEAKER: Resolution moved. Now, the question is:

"ప్రత్యేక హోదా, విభజన చట్టం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వ వివక్ష పూరిత తీరు పట్ల శాసనసభ తీర్మానం.

'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014' లోని అంశాలు ఆనాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష పూరిత తీరు పట్ల రాష్ట్ర శాసనసభ తీవ్ర ఆందోళనను నిరసనను వ్యక్తం చేస్తున్నది.

విభజన చట్టం ప్రకారం రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఆర్థిక సాయం చేయాలి, రాష్ట్రానికి రైల్వేజోన్ రావాలి, ఉక్కు కర్మాగారం స్థాపించాలి, ఓడరేవు రావాలి, పెట్రో కెమికల్ పరిశ్రమ ఏర్పాటు కావాలి, అనేక విద్యా, పరిశోధన సంస్థలు ప్రారంభించాలి, ఉమ్మడి రాష్ట్రంలోని సంస్థల విభజన పూర్తి కావాలి. విభజన బిల్లు రాజ్యసభలో ఆమోదింపచేయడానికి ఆనాటి ప్రధానమంత్రి ఆరు హామీలతో కూడిన ప్రకటన చేశారు. అందులో ముఖ్యమైనవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడం, 2014-15 సంవత్సరానికి రెవిన్యూ లోటును భర్తీ చేయడం, బుందేల్‌ఖండ్, కోరాపుట్-బోలంగిర్-కలహండి తరహాలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక సాయాన్ని అందించడం.

రైల్వేజోన్ ఇవ్వడం కుదరదంటున్నారు. ఉక్కు కర్మాగారం లాభసాటి కాదంటున్నారు. ఓడ రేవుకు అభ్యంతరాలు పెడుతూ తాత్సారం చేస్తున్నారు. పెట్రో కెమికల్ పరిశ్రమకు సుమారు ఐదు వేల కోట్ల రూపాయల వయబిలిటీ ఫండింగ్ భారం రాష్ట్రం భరించాలంటున్నారు. విద్యా సంస్థల శాశ్వత భవన నిర్మాణాల కోసం అరకొర నిధులు కేటాయించారు. అందువలన ఇవి వచ్చే ఇరవై యేళ్లకైనా పూర్తవుతాయా అన్న సందేహం కలుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలోని సంస్థల విభజన నత్తనడక నడుస్తోంది. విజయవాడ, గుంటూరు పట్టణాలకు డ్రైనేజి కోసం ఇచ్చిన డబ్బు కూడా రాజధాని అమరావతికి ఇచ్చినట్లు చెప్పడం శోచనీయం. యుటిలైజేషన్ సర్టిఫికేట్లు ఇచ్చినా ఇవ్వలేదన్నట్లు ప్రకటనలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి ఇస్తున్న సాయం నామమాత్రంగా ఉంది. ఇచ్చిన రూ.350కోట్లు తిరిగి వెనుకకు తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధం. బుందేల్‌ఖండ్, కోరాపుట్-బోలంగిర్-కలహండి తరహా సాయం ఇవ్వలేదు.

రాష్ట్రం పట్ల కేంద్రం అవలంబిస్తున్న ఈ కక్షపూరిత ధోరణిని శాసనసభ తీవ్రంగా ఖండిస్తోంది. పోలవరం మన రాష్ట్రానికి జీవనాడి. మన ప్రజల చిరకాల స్వప్నం. ఏడు ముంపు మండలాలను మనకు బదలాయించిన తర్వాత కేంద్రం నుంచి అందాల్సిన సాయం మందగించడం దురదృష్టకరమని శాసనసభ భావిస్తోంది. మనం ఖర్చు చేసిన రూ. 3,818 కోట్లు కేంద్రం నుంచి ఇంకా రావల్సి ఉంది. ఇంతే కాకుండా రివైజ్‌డ్ డి పి ఆర్ ఆమోదించకుండా కాలయాపన చేస్తూ పోలవరం ప్రగతికి కేంద్రం మోకాలడ్డుతున్న వైనాన్ని ఈ శాసనసభ తీవ్రంగా ఆక్షేపిస్తోంది.

పద్నాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సుల దరిమిలా ప్రత్యేకహోదా ఇవ్వడం సాధ్యం కాదని, ఇప్పుడు హోదా కలిగి ఉన్న రాష్ట్రాలకు కూడా కొనసాగించబోమని కేంద్రం చెప్పింది. హోదా బదులు దానికి సరిసమానమైన ప్రయోజనాలు కలిగించే ప్రత్యేక సహాయాన్ని ఇస్తామన్నారు. అయితే ఈ ప్రత్యేక

సహాయం నుంచి మన రాష్ట్రానికి రావల్సిన నిధులు అసలు రాకపోగా, ప్రత్యేక హోదా రాష్ట్రాలకు పన్ను రాయితీలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు కొనసాగిస్తున్నారు. పదునాల్గవ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వద్దంటూ ఎక్కడా చెప్పలేదనీ, అది తమ పరిధిలోని అంశం కాదనీ ఆ సంఘం అధ్యక్షులు, సభ్యులు బహిరంగంగా చెప్పారు.

ప్రత్యేక హోదా ఇవ్వద్దని ఆర్థిక సంఘం చెప్పనప్పుడు, రాయితీలు ప్రోత్సాహకాలు ప్రస్తుత హోదా రాష్ట్రాలకు కొనసాగిస్తున్నప్పుడు మన రాష్ట్రానికి ఎందుకు నిరాకరిస్తున్నారని కేంద్రాన్ని ఈ శాసనసభ ప్రశ్నిస్తోంది.

చట్టంలో పేర్కొన్న అంశాలు, రాజ్యసభలో ఇచ్చిన హామీల అమలు అసంపూర్తిగాను, ఆలస్యంగాను జరగడం పట్ల రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి 29 సార్లు ఢిల్లీ వెళ్లి ఈ విషయాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి పదే పదే తీసుకువెళ్లినా కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. రాష్ట్రానికి చట్టపరంగా దక్కాల్సిన అంశాల పట్ల కేంద్ర ప్రభుత్వంలోని బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నవారు హేళనగా మాట్లాడడాన్ని ఈ శాసనసభ తీవ్రంగా పరిగణిస్తోంది.

కో ఆపరేటివ్ ఫెడరల్ వ్యవస్థలో కేంద్రానికి అన్ని రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి పట్ల బాధ్యత ఉంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల అభీష్టానికి విరుద్ధంగా, అన్యాయంగా విభజన జరిగి కష్టాలలో ఉన్న నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల ఆ బాధ్యత మరింత ఎక్కువ. మనం నిలదొక్కుకుని, దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా ఎదిగేంత వ రకు కేంద్రం చేయూత అందించాలి. కాని అందుకు భిన్నంగా వివక్ష పూరిత ధోరణిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటం దుర్మార్గంగా ఈ శాసనసభ భావిస్తుంది. చట్టంలో లేనివీ, పార్లమెంటు సాక్షిగా ప్రధాని ఇచ్చిన హామీలలో లేనివీ మనం అడగడం లేదు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలు, ఆనాటి ప్రధానమంత్రి రాజ్యసభలో ప్రకటించిన రాయితీలతో కూడిన ప్రత్యేకహోదాతో పాటు న్యాయమైన డిమాండ్లని కేంద్రం ఇప్పటికైనా గుర్తించి న్యాయం చేయాలని, సత్వరమే అమలు చేయాలని కోరుతూ శాసనసభ తీర్మానిస్తున్నది."

(PAUSE)

The motion was adopted, and the resolution was carried.

(ఈ సందర్భంలో భారతీయ జనతాపార్టీ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు తమ స్థానం నుండి మాట్లాడుతూ, Sir, I against..... అన్నారు. అనంతరం తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు.)

MR.SPEAKER: No, we are going by voice of majority.

SRI.P.VISHNUKUMAR RAJU: Ok. But, we have reservation, therefore, kindly record our dissent on this. Due to various reasons, this is politically motivated

resolution and for that purpose... దీనిలో రాసింది కూడా అధ్యక్షా విపక్ష పూరిత ధోరణి అని రాశారు. అది వాస్తవం కాదు. అట్లాగే విద్యాసంస్థలు, శాశ్వత భవనాల నిర్మాణం గురించి అరకొర నిధులు ... (ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది.)

MR.SPEAKER: Raju garu please listen, that's why I said those who are for the resolution please say Aye, they said Aye. Those who are against please say No, you said No. So, I went by the majority and the resolution has been adopted.

Now, the House is adjourned to meet again on coming Tuesday at 9.00 AM.

(**Then the House adjourned at 04.34 p.m. to meet again at 9.00 a.m, on Tuesday, the 5th of February, 2019)**

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”